శ్రీ రస్తు.

శ్రీమత్తరహరివంశము.

శ్రీనాచన సోమనాథ ప్రణీతము

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N11107

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
11107

చెన్నపురి:

వెల్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము.

All Rights Reserved

B

894.8271
SUN

PRINTED BY
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SONS
AT THE 'VAVILLA' PRESS,
MADRAS.



			ప్ర	ల	ణ	ము	లు
ంచీకరణము, ఆంధ్ర తాత్పర్యసహితము		...		0		3	
వకంఠమాలిక, సటీక		...		0		4	
నారదపురూరవసంవాదము, పద్యము		...		0		3	
మహావాక్యదర్పణము, ఆంధ్ర తాత్పర్యము		...		1		8	
మహావాక్యరత్నావళి	,,	...		2		8	
వాసుదేవమననము, తెనుఁగువచనము		...		1		8	
వ్యవహారపంచకము, సాంధ్ర తాత్పర్యము		...		0		2	
విచారచంద్రోదయము	,,	...		0		10	
వేదాంతస్తోత్రపంచకము	,,	...		0		6	
సదాముక్తిసుధార్ణవము, సాంధ్ర తాత్పర్యము, చిన్నసైజు		...		0		10	
సనత్సుజాతీయము, సటీక		...		0		8	
శంకరవిజయము, సవ్యాఖ్యానము		...		2		8	
శివగీతా, సాంధ్ర తాత్పర్యము, చిన్నసైజు		...		1		0	
శ్వేతకేతూపాఖ్యానము, ఆంధ్ర తాత్పర్యసహితము		...		1		8	
శ్రీరామగీతా	,,	...		0		8	
సౌందర్యలహరి, ఆంధ్ర టీకాతాత్పర్యము		...		0		8	
హఠయోగప్రదీపిక	,,	...		అచ్చు			
శాంతివిలాసము, ఆంధ్ర తాత్పర్యసహితము		...		0		6	
సుకాష్టకము		...		0		2	

వైద్యగ్రంథములు

అనుపానమంజరి		...	0	12	
అజీర్ణమంజరి		...	0	4	
చరకసంహిత, సూత్రస్థానము	I	...	6	0	
,, శారీర, ఇంద్రియ, నిదాన, విమానస్థానములు	II	...	5	0	
,, చికిత్సాస్థానము	III	...	8	0	
,, సిద్ధి-కల్పస్థానములు	IV	...	3	8	
ద్యశతశ్లోకి		...	0	6	
రాజమార్తాండము, ఆంధ్ర తాత్పర్యము		...	0	10	
యుర్వేదసారసంగ్రహనిధి		...	3	0	

అష్టాంగహృదయము, సూత్రస్థానము	...	ఆచ్చు	
డిటో చికిత్సాకల్పస్థానములు	...	5	0
డిటో శారీరనిదానస్థానములు	...	3	8
డిటో ఉత్తరస్థానము	...	6	0
కాలజ్ఞానము, ఆంధ్రతాత్పర్యసహితము	...	0	4
రావణకుమారతంత్రము ,,	...	0	6
గదనిగ్రహము ... ,,	...	2	8
ఘృతతరంగము ,,	...	1	4
చికిత్సాసారము ... ,,	...	2	8
జాడీజ్ఞానము	...	0	4
బసవరాజీయము	...	*	
భేషజకల్పము, సాంధ్రతాత్పర్యము	...	0	8
దేహతత్త్వనిర్ణయము, సాంధ్రతాత్పర్యము	...	0	4
మశూచికము (Small-pox)	...	0	4
హోమియోపతి గృహవైద్యం	...	1	0
లోలంబరాజీయము, సద్వైద్యజీవనము, ఆంధ్రతా॥	...	0	12
వస్తుగుణమహోదధి, తెనుగువచనము	...	6	0
వృక్షాయుర్వేదము ,,	...	0	6
శార్ఙ్గధరసంహిత, క్రొత్తకూర్పు ,,	...	5	0
శార్ఙ్గధరకృతత్రిశతి	...	0	8
సుశ్రుతశారీరము	...	2	8
షడ్రసనిఘంటువు, అభిధానరత్నమాల	...	0	12
సహదేవపశువైద్యశాస్త్రము, తాత్పర్యము	...	0	6
సర్వౌషధిగుణకల్పము ,,	...	2	8
సూతికాచికిత్స, డా। వరదప్పనాయుడు	...	1	4
దేశీయవైద్యవిజ్ఞానము	...	1	0

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎన్ట్లనేడ్, చెన్నపురి.

AOUA102B108

పీఠిక

నాచనసోమన

ఉత్తరహరివంశమును తెనుఁగున రచియించిన యీకవి నియోగి బ్రాహ్మణుఁడు; ఆపస్తంబసూత్రుఁడు, భారద్వాజగోత్రుఁడు; నాచన కుమారుఁడు.

దేశము

విద్యానగరాధిపతి యగు సంగమబుక్కభూపాలునిచే నేటి కడప మండలమందలి పెంచుకలదిన్నెగ్రామమును బ్రతిగ్రహించుటచే నీకవి కడప మండలమువాఁడయి యుండవచ్చు ననవచ్చును. హరివంశముగాక వసంత విలాస మని మఱియొక గ్రంథమును గూడ నీకవి రచియించెను. లక్షణ గ్రంథములం దుదాహృత మగు నీక్రిందిపద్యమునుబట్టి తత్కృతిపతి మాచయ బ్రహ్మఁడని యెఱుఁగ నగుచున్నాఁడు.

ఉ. శ్రీచన్నుంగవక్రేవఁ గ్రొమ్మెఱుఁగులక్ శృంగారపుందోఁటుకున్
బ్రాచీనం బగుచున్న వింశతి నఖప్రాఢిక్ సుధాంభోధివే
లాచంద్రోదయ మైనదేవుఁడు కృపాలంకారచిత్తంబునన్
జూచుక్ మాచయబ్రహ్మధీమణిఁ గవిస్తోమైకచింతామణిన్.

ఈ మాచయబ్రహ్మని శాసనము పల్నాడుతాలూకాలోని కారెమపూఁడిలో నున్నది *కావున నీకవి గుంటూరుమండలమువాఁడేని శాపచ్చును.

కాలము

ఈ కవికాలమును గూర్చి పలుపగవు లున్నవి. ఇంతదాఁక నెవ్వరును సముచితమయిన సిద్ధాంతమును నెలకొలుపలేదు. వాదస్వరూపము నింఘుక

---

* అది నేఁ జూచితిని; కాపి వ్రాసికొని రాలేదు.

వివరించి నాకుఁ దోఁచినసిద్ధాంతము నెఱిఁగింతును. ఎపిగ్రాఫికా కర్ణాటికాలో నాచనసోముని కాలము నిర్ణయించుటకుఁ దోడ్పడుశాసనములు రెండున్నవి. ఆరెండును నేకదానమునే పేర్కొనుచున్న యేకశాసనమునకే భిన్నప్రతులు; నాగరిలిపితోనున్న తామ్రశాసనములనుండి యెత్తఁబడినవి. మూలప్రతి బింబము లాగ్రంథమునఁ గానరావు. కావున నిప్పు డందుఁ గానవచ్చుచున్న శాసనపుత్రికలలోఁ గొన్ని యక్షరములు పాఠకప్రమాదమునఁ జేరి|యుండవచ్చు ననవచ్చును. సంగమరాజుకుమారులు, హరిహర, కంప, బుక్కరాయ, మారప, ముద్దపనాము లయిదుగురిలో నడిమివాఁడగు బుక్కరాయుఁడు, విద్యారణ్యకృతమయిన విద్యానగరమున రత్నసింహాసనమునసుండి రసభూనయ నేందు రసాభ్రనయనేందు (రెండుప్రతులందు రెండువిధములుగా నున్నది) సంఖ్యాకమయిన శకాబ్దమున, తారణచైత్ర శుక్లనవమినాఁడు అష్టాదశపురాణ ములత త్తాత్పర్యము నెఱిఁగినవాఁడు, అష్టభాషాకవిత్వ శ్రీమహితుఁడు, నాచన కుమారుఁడు నగుసోమునకు గుత్తిదుర్గమందుఁగల పెంచుకలదిన్నెగ్రామమును దానముచేసెను అనిశాసనసారము. రసభూనయనేందు, అనఁగా 1216అగును. రసాభ్రనయనేందు, అనఁగా 1206 అగును. శక1216గాని 1206గాని తారణవత్సరము కాదు. మఱియు నీకాలమునకు దాతయగు బుక్కరాయల యునికియే తెలియరాదు. మఱియు నాకాలమునకు విద్యారణ్యులు విద్యానగర మును నిర్మింపఁజేయనే లేదు. శక 1258 అగు ధాతృనామసం॥ వైశాఖ శుద్ధసప్తమినాఁడు పుష్యనక్షత్రయుక్త సింహలగ్నమున విద్యారణ్యులనిదేశ మున విద్యానగరము నిర్మింపఁబడినట్లుగా *కాపలూరుశాసనము చెప్పుచున్నది. దీనినిబట్టి చూడఁగా నిప్పుడు చెప్పిన రెండుశకకాలములు సరిగావని యేర్పడు చున్నది. తారణవత్సరము సరిగా శక 1266 సంవత్సరమున వచ్చుచున్నది. అప్పటికి విద్యానగరనిర్మాణము జరిగి యెనిమిదివత్సరము లగును. కావున పయి శాసన మీ 1266 కాలమునే తెలుపునదిగా నుండవలెను.

---

* నెల్లూరి శాసనములు 1 వాల్యం 15 నెం॥ తామ్రశాసనము.

శ్లో. "ఆలంకృతే శకస్యాబ్దే రసర్తునయనేందుభిఃి, తారణాబ్దే వైత్ర మాసే నవమ్యాం శుక్లపక్షకే" అని యుండవలసిన శ్లోకము శాసనముచెక్కిన వారో, చదివినవారో తప్పుటచే 'రసభూ' రసాభ్ర' అనునపపాఠము లేర్పడి యుండునని నేను తలంచుచున్నాండను. నాగరిలిపివ్రాత 'రసర్తు' అనునది 'రసభూ' గాను 'రసాభ్ర'గాను పొరపుచ్చుట సంభావ్యమే.

కాని దొరతనమువారి పరిశోధనలవలన బుక్కరాయలు శక 1274 నాటికి రాజ్యమునకు వచ్చినట్టును నంతకుంబూర్వ మాత్రని యన్నయగు హరి హరరాయలు రాజ్యమేలుచున్నట్టును దెలియవచ్చును. రాజ్యమునకు రాక పూర్వము బుక్కరాయలు దానము సెట్లు చేయంగల్గు నని యొకయాక్షేప మున్నది. దీని కిట్లు సమాధానము చెప్పవచ్చును.

ఎపిగ్రాఫికా కర్ణాటికా వాల్యుం. 9, హసన్ జిల్లా చెన్నరాయపట్నం తాలూకా శాసనము నెం. 256-లో హరిహరరాయలు రాజుగానున్నను, వాస్తవమునకు విద్యానగరమును నిర్మింపఁ జేసినవాఁడు పేరు పెట్టినవాఁడు బుక్కరాయలే యనియున్నది. అన్న హరిహరుఁడు రాజుగా నున్నను సర్వ సమర్థుఁ డయిన తమ్ముఁడు బుక్కరాయఁడు యువరాజుగా నుండుటచే నిట్లు దానశాసనము వెలయింపఁ దగినవాఁడే యగును. ఇదియొక గొప్పయాక్షేపము గాదు.

ఇట్లు చూడఁగా నాచనసోమన క్రీ. 1344 లో నున్నవాఁ డగు చున్నాఁడు. ఎట్లా ప్రగ్గడకంటె నీతఁడు ప్రాచీనుఁడు గాఁడు. సమకాలము వాఁడుగాని యించుక తర్వాతివాఁడు గాని యగును.

బిరుదములు

సకలభాషాభూషణ, సాహిత్యరసపోషణ సంవిధానచక్రవర్తి, నవీన గుణసనాథ బిరుదముల నీతఁడు హరివంశగద్యమందు చెప్పికొన్నాఁడు. చిన్నయ్యసూరిగారు 'అలికంబున యక్షిని డాఁచినట్టి సర్వజ్ఞుఁ'డని యీతనిఁ బ్రస్తుతించిరి. అది మొదలుగాఁ గొంద ఱీతని సర్వజ్ఞ బిరుదాంకుఁడనుచున్నారు.

ఉత్తర హరివంశము.

ఇప్పు డుపలబ్ధమై ప్రకటితమై యున్న యీ యుత్తరహరివంశమునే కాక పూర్వహరివంశమునుగూడ నీతఁడు రచించి యుండవచ్చు నని కొంద ఱందురు. రచించె ననికాని లేదనికాని యొత్తిపలుకుటకుఁ దగిన యాధార ములు గానరావు. ఇందు గ్రంథావతరణిక గానరాకుండుట, పూర్వభాగకథాను స్మరణముండుట, పూర్వహరివంశమునుగూడ నీతఁడు రచించియుండుటకు హేతువులందురు. బ్రహ్మశ్రీ నడుకుదుటి వీరరాజుపంతులుగా రిట్లు వ్రాసినారు.

"సోమునఁడు పూర్వహరివంశమును రచించిన ట్లొండు రెండు నిదర్శన ములు గానవచ్చుచున్నవి. శ్రీమదోగిరాల జగన్నాథకవి రాజుగారు తమ సుమనోభిరంజనకావ్యము వ్యాఖ్యానమున నాచనసోమనాథుని యీ క్రింది ప్రయోగము నుదాహరించినారు.

శతతాళదళ్ళ్రహ్రదమున్ననుఱికెఁ. సుమద్వి. 48. ప. వ్యాఖ్య.

ఈపాదముగలపద్యము ఉత్తరహరివంశమున లేదు. ఇది శ్రీకృష్ణుఁడు యమునానదియందలి కాళియనాగరాజు హ్రదమున నుఱికినఘట్టములోని దని తోఁచుచున్నది. నలువదిమూఁడేండ్లక్రిందటఁ గవియే ముద్రింపించుకొన్న గ్రంథములోని దీ యుదాహరణము. ప్రక్షిప్త మనుటకుఁగాని లేఖకప్రమాద మనుటకుఁ గాని వలనుపడునది గాదు. కాళియునిమడువున శ్రీకృష్ణుఁడుఱికినది పూర్వహరివంశములోని కథ యైయున్నది.

నలువదియేండ్ల క్రిందటివఱకును గల యిమ్మహాగ్రంథ మిప్పుడే మయ్యెనో యని భాషాభిమానుల కెవ్వరికి విచారము గలుగకుండును? మొన్నటి జగన్నాథకవి యఁట! సోముని హరివంశపు నిండుప్రతియఁట! నేఁడు గాన రాదఁట! కాలమా! శ్రీజగన్నాథకవిగారి కుటుంబము గోదావరీమండలము లోని ఫెంచివారి యామానుకడనున్న నీలపల్లెగ్రామమునకు వెడలిపోయినట్లు వినియుంటిని. మహనీయు లెవ్వరైన దాని యునికిని గనుగొందురుగాక యని వేఁడుచున్నాఁడను."

ఇట్లు వ్రాసిరి. కాని శతతాళదఘ్నహృదము పేరు పింగళి సూరనార్యుఁడు రచించిన కళాపూర్ణోదయమంఁ సుగాత్రీశాలీనులకథలో నున్నది. కాని పద్యపాదము భిన్నవిధము గలది.

ఓగిరాల జగన్నాథకవిగారు ప్రామాదికముగా దానిని హరివంశమందలి దానిఁగా స్మరించి యుందురేమో!(అప్పకవి- 'ఒకనాఁడిందుధరుండు' ఇత్యాది పద్యమును దెనాలిరామలింగని యిందుధరోపాఖ్యానమందలిదానిఁగాఁ జెప్పి నట్లుగానే.)

కవిలోకచింతామణిలో వెల్లంకి తాతంభట్టు నాచనసోమనాథునిదిగా నీక్రిందిపద్యము నుదాహరించినాఁడు—

క. ఆపాదశిరోలంకా,రాపాదితచారుతాభిరామాత్మీయా
రూపాలోకనతుష్టా, కూపారకుమారికాముకురమణిబింబా!

ఇది యుత్తరహరివంశమునఁ గానరాదు. (ప్రథమాశ్వాసాంతమందలి దేమో!) పూర్వహరివంశ మాతఁడు రచించియున్నచో నందలి దయియుండు నేమో! లేక వసంతవిలాస మనిపేరుగల గ్రంథాంతరమందలిదేమో! సోముని వసంతవిలాసమందలివిగాఁ గొన్నిపద్యములు లక్షణగ్రంథములందును బ్రబంధ రత్నావళిలోనుగాననగును. ఈక్రిందివి తాళచౌపద వసంతవిలాసములోనిదిగా లక్షణగ్రంథములందుఁ గానవచ్చుచున్నది.

వీణాగానము వెన్నెలతేట
రాణమ్మాఱఁగా రమణులపాట,
ప్రాణమైన పినబ్రాహ్మణునీట
జాణలు మెత్తురు జాజఱిపాట.

సోమనాథుఁడు తనగద్యమున "బుధారాధనవిరాజితిక్కనసోమయాజి ప్రణీతం బైన మహాభారతకథానంతరంబున...నాచన సోమనాథ ప్రణీతం బైన" అని తిక్కనతర్వాతఁ దనపేరే పేర్కొనఁదగిన దన్నట్లు తనయభి

మతమును దెల్పుకొన్నాఁడు గాని విద్వల్లోకము, తిక్కనతర్వాత నెట్టా ప్రైగ్గడనే పేరొక్కన్నది. కవిత్రయమని నన్నయ తిక్కన యెట్టినలకే పేర య్యేను. వారు ముగ్గురు సమానసమ్మానార్హా లగుటచేతనే యిట్లు పేర్కొవలసెను. ఎట్టాప్రైగ్గడ కవితకుఁగల ప్రసాదగుణము సోమనాథుని కవితకు లేదు.

అప్పకవి సోముని హరివంశములోనిదానిఁగా నీక్రిందిపద్యము నుదహరించినాఁడు.—

శా. నాతోమార్కొనలేరు నిర్జరపురీనాగేంద్రబృందారకా
రాతుల్ మున్నుగ దేవసంఘములు పోర స్థిరసంగ్రామకుం
డీత్రైలోక్యమునందుఁ గల్గఁడు రణం బెచ్చోట లేకుండఁగాఁ
జేతుల్ వేయుం వృథాభరం బగుచువచ్చెఁ దేవ యీమేనికిఁ.

ఇది బాణాసురుని కథలో (౫ ఆశ్వాసము) నిది కాఁదగును. కాని యుత్తరహరివంశపు వ్రాతప్రతులలో నిది గానరాదు.

మన నాచనసోమన తెల్గుహరివంశమునకు మూలమయిన సంస్కృత హరివంశమున్నదేమో యెఱుఁగరాదు. ఇప్పుడు ముద్రిత మయియున్న హరివంశమునకు నీతెల్గునకు మిక్కిలి భేదములున్నవి. అందలికథలు పెక్కు లిందుఁ జేరనేలేదు. ఉన్న కథలుగూడ వెనుకముందులుగా నున్నవి. సంస్కృత హరివంశమున హంసడిభకకథ గ్రంథాంతమం దున్నది. ఇందు చతుర్థాశ్వాసమున నున్నది. సంస్కృతమున హంసడిభకకథకు మిక్కిలి పూర్వమం దున్న బాణాసురకథ తెల్గునఁగట్ట కడపటిదిగా నున్నది. మూలముననుండి కొన్నికథలను మాత్రమే కయికొని సోమనాథుఁడు తర్వాతి ప్రబంధరచనకు మార్గదర్శకముగా నవీనగుణసనాథుఁడై యీహరివంశము నిచ్చమెచ్చునట్లు రచించి యుండునని నేను దలఁచుచున్నాఁడను.

నన్నయ్యభట్టారకుని ధారాశుద్ధియును, తిక్కన భావగాంభీర్యమును గలయికఁజెంది మనసోమనాథునికవిత నాశ్రయించిన పనవచ్చును. కొన్ని

చోట్ల శయ్యాసౌభాగ్య మతిమాత్రమై యర్థంపుసొంపును గొంత కొఱఁతపటి
చిన దనియు ననఁదగియున్నది.

మ. గనయంబుం గొనయంబు నెన్నడుముతోఁ గర్ణావతంసంబుతోఁ
జనుదోయిం గనుదోయి సాయకముతో సంధానహస్తంబుతోఁ
జెనకం జేయుచు నేయుచుండె సతి లక్ష్మీభూతవై తేయత
ర్జనగర్జారవజర్జరాంగరుధిరాసారంబు తోరంబుగాఁ. ఆ. 1, 157

శా. ఈరూపంబున సంస్కృతిం దొఱఁగి మీకేచింతలం జెంతలం
జేరఁగోరక యూరకున్న నిట విచ్చేయంగఁజేయం గడుం
బారం బేదని వంతయుం గలిగెనే బాలార్కబింబంబులో
నారం గూరిన యంధకారమన నాహా సాహసం బెట్టిదో!
చతుర్థాశ్వాసము. 85

శా. ధారాస్ఫారకృపాణబాణపటలీధారాహతిం దచ్చతు
ర్ధారీణోణితఫాణిత ద్రవనిపీతప్రీతులై తన్నుఁ జె
న్నారం బన్నగయక్షరాక్షసు లమర్త్యవ్రాతచేతస్స్ఫరత్
స్ఫారస్ఫోరవిహారఘోరనటనారభాటస్ఫుటాటోపులై. షష్ఠాశ్వాసము. 52

ఈకవీశ్వరునిరచనము పెక్కుపట్టులఁ దిక్కనసోమయాజి రచనమును బుడికిపుచ్చుకొన్నట్టు గానవచ్చును. భారతమున సంజయునిరాయబారమును, ఉత్తరహరివంశమున హంసడిభక కథలో జనార్దనుని రాయబారమును బోల్చి చూచిన నీవిషయము తేటపడఁగలదు. మఱియుఁ దిక్కనవోలె నీతఁడుమాటలు తేటగానున్నను లోఁతుగా నాలోచించినఁగాని యర్థము గానియట్లుగా ననేక పద్యముల రచియించినాఁడు. హంసడిభకోపాఖ్యాన మీగ్రంథములోని కథలలో నెల్ల హృద్యతమమై విరాజిల్లుచున్నది.

తెలుఁగువాఙ్మయమున నితరకవు లెవ్వరును సాధారణముగాఁ బ్రయోగించి యెఱుఁగని యుపమానములను, అర్థాంతరన్యాసములను దృష్టాంతములను నీతఁడు ప్రయోగించెను.

బీరపుఁబొత్తముఁ గట్టుకొనిపోయె, పువ్వులువేడుకైనఁ గడివోయిన వాళ్ళడువంగవచ్చునే, ఎంతదఱిఁగిన మిరియాలుం జొన్నలసరిపోవే, కొట్టెవ్వఁడింటికంబముసేసెఁ, *నోఁచినవారిసొమ్ము లవినోమనివారికి వచ్చునే ధరఁ.

పిఱుగు చిట్లినభంగిఁ, బీలుగు వెట్టిగినమాలెకుఁ గంబంబుగాదు, చెఱువు విడిచి కాలువఁ బొగడంజనునే, ఎదిరికిన్నడఁచువాఁడు, తనకుఁదగరంబు సఱచు టెంతటిభరంబు- ఇత్యాదులు. ఈకవియుద్ధవర్ణనలు తత్కాలపు యుద్ధములఁ జూచి చేసినట్లున్నవి.

ప్రాచీనాంధ్రకవికృతులలో దురవబోధము లనఁబడువానిలో సోమనాథునికృతి ప్రధాన మయినది. అప్రతీతపదప్రయోగాభిమానముచేతను, శయ్యానైగనిగ్యసంపాదన ప్రీతిచేతను, అనుప్రాసవిన్యాసాభిరతిచేతను, నీతఁడు తనకృతికి బెక్కుబట్టులందు దురవబోధము గావించెను. అందును వచనరచనలో మఱియుఁ గవికుఁదనముఁ జూపెను. ఆంధ్రకవులలోఁ జిత్రకవిత్వములు వెలయించినవారిలో నీతఁడే ప్రథముఁడుగాఁ గానవచ్చుచున్నాఁడు. అచ్చతెలుఁగు పద్యములు, నిరోష్ఠ్యపద్యములు, అనుప్రాసపద్యములు నీతనికృతిలోఁ గానవచ్చుచున్నవి. ద్విత్రిచతుష్పాదసపద్యముల నీతఁడు చెప్పినాఁడు గాని యందు కందములందు రెండేసి చరణములకే యాప్రాసము లుండుట విశేషము.

---

*ఇదేచరణము సమస్యగా మైలమభీమనిపేర నెవరో పూరించినారు. ఆపూర్తికూడ నీతనిది యయినను గావచ్చును. అది యిది:—

ఉ. యాచకకల్పభూరుహుఁడు సుగుణాంబుధి మైలమభీమఁ డీల్గినఁ
జూచివరించె రంభ, యెడఁజొచ్చెఁ దిలోత్తమ; వారి నిద్దఱిఁ
ద్రోచె ఘృతాచి, ముగ్గురకు దొడ్డడికయ్యము పుట్టె నంతలో
నాఁచుకుపోయె ముక్తికసతి నవ్వరి యద్దఱఁ జూచి సిర్జరుల్.
(నోఁచినవారిసొమ్ము లవినోమనివారికి వచ్చునే ధరఁ.)

అచ్చతెలుఁగు.

సీ. తొలుకారు మెఱుఁగులతోఁటలో నాడెడు
రాయంచగోదమతో రాయఁజాలి
యిరులబండారంపుటింటికిఁ బెట్టిన
బొండుమల్లెలకోటఁ బోరగెలిచి
బలుమంచుఁగంబాల బలసిరాఁజుట్టిన
క్రొత్తమంజిడిబాగుఁ గొఱఁతచేసి
పాలపెన్నురువుగుబ్బలిమోఁద నెలకొన్న
సిందువెన్నెలముగ్గ నిగ్గుఁజెఱచి
గీ. జడల గ్రొన్నెల మెడఁబాఁప సరిగెదొడలఁ
బొడలతో లేనవెలిమిడిపూఁతమించఁ
బొడమి ప్రేఁజేనిముందటఁ బొడవు సూపెఁ
బొడువలంచెల్లఁ బొడఁవైనబోఁటువేల్పు.

ద్వితీయాశ్వాసము. 171

నిరోష్ఠ్యము.

చ. చసిచని కాంచె నంత బుషిసంహతి ... ...
... ...

ప్రాసవిశేషములు.

క. ఆరిగరమున నేఁదాల్చిన, నరిగరము నగేంద్రధీరుఁడైనం జెడఁడే
యరి దిరమై నన్నడుగుట, యరిది రమై కాభిలాషులగు నృపతులకుఁ.

చతుర్థాశ్వాసము. 162

ఈకవి ప్రయోగించినపదములు కొన్ని యితరత్ర గానరాకున్నవి. శబ్దరత్నాకరమునఁ జేరనిపదము లీకవికృతిలోఁ బెక్కులున్నవి.

'గండారపుబొమ్మ' అనుపదము నీతఁడు ప్రయోగించినాఁడు. శబ్దరత్నాకరమున నిదిలేదు. దీనికిఁ బలువురు పలుదెఱఁగులనర్థము చెప్పుచున్నారు. దేశ్య

నామార్థకోశమున, 'గండారపుబొమ్మనఁగా, మండలమున 'వృష్టిబొమ్మ' అని యమన్నది. ఇట్టివి యీ కృతిలోఁ బెక్కు లున్నవి.

బమ్మెరపోతరాజాదు లీకవీశ్వరునిరచనల ననుకరించిరి. శ్రీరాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు, వేలూరి శివరామ శాస్త్రిగారు, నడుకుదుటి వీరరాజు పంతులుగారు మొదలగువా రీకవీశ్వరుని దేశకాలములనుగూర్చియుఁ గవితా రీతులనుగూర్చియు నిదివఱకుఁ గొంత విపులముగా విమర్శనుల వెలయించిరి. ఆయా సమయములందు నేను వానిని జూచితినిగాని యీలఘుపీఠిక వ్రాయు నాఁడు నాకు శ్రీవీరరాజు పంతులుగారు సాహిత్యపరిషత్పత్రిక 12, 13 సంపుటములందుఁ బ్రకటించిన 'సోమునిహరివంశము' అను వ్యాసమే చూడఁ గల్గెను. పయిఁ బేర్కొనఁబడినవారు విలువగల విషయము లెన్నో వారివారి విమర్శనములందుఁ జెప్పిరి.

తంజావూరిలైబ్రరిలో నుత్తరహరివంశమునకు రెండు వ్రాతప్రతు లున్నవి. వానిఁజూచి నేను గొన్ని పాఠభేదములను గూర్చుకొంటిని. శ్రీవేంకట గిరిసంస్థానాధీశ్వరులపుస్తకశాలలో నొక వ్రాతప్రతియున్నది. అది ప్రాయికముగా బహుజనపల్లి సీతారామాచార్యులుగారికి వీరేశలింగము పంతులుగారికిఁ జేకుఱిన ప్రతిని బోలినదే. దానిలోఁ బ్రథమాశ్వాసము లేదు.

ప్రాచ్యలిఖితపుస్తకశాలలో నొకతాళపత్రప్రతి కలదు. పయిప్రతుల లోనిపాఠములుగూడఁ గొన్ని యీముద్రణమునఁ గైకొనఁబడినవి.

పాఠభేదములఁ గూర్చుటలో నాపలనఁగాని ముద్రణమున నచ్చు చిత్తులఁ జూచుటలో ముద్రాలయమువలనఁగాని యేవేసిదోషము లిందు దొరలి యుండవచ్చును. 'నడచుచుండు వానిచరణంబులకేకద రాళ్లుతాఁకుడుల్' అనున్యాయము నెఱిఁగి యిందుఁ బొడకట్టు తప్పిదములను సహృదయులు క్షమింపఁగలరు.

వేటూరి. ప్రభాకరశాస్త్రి.

దివిటీ. వంకదార - తిరుగుడు ద్వారము. (వక్ర ద్వారము) జావంకము - జాము చిహ్నము (యామాంకము). దీవస - ధైర్యము. కోహళి - శిగోవేష్ట నము. తసుకరి - దొంగ (తస్కరి). ఉవ్వాయి - సంతోషము. తెల్లంటు - బహుమానము. కనుమాగి - పర్వతము ప్రక్కప్రదేశము. ఒరిచంట - ఒక చన్ను. బిడలములు - వెరుపుపాత్రలు. కఱికుట్లు - కాల్చి పక్వము చేయు టకు కసిగయందు గ్రుచ్చిన మాంసఖండము. బంకు - శూరునివలె నటించు వాఁడు. మొగరించు - మోహరించు. కరాసి - కత్తి, చేతికత్తి. పేరణము - నాట్యవిశేషము. గొండిలి - కుండలీ నృత్యము. తొలుకారు - వసంతఋతువు. తొట్టులు - పశువులు. విమతులు - శత్రువులు. కసిమిరి - తీట; దురద. గుజ్జుమెణకరి - పొట్టి వడుగు, బ్రహ్మచారి. రచ్చమ్రాను - రథ్యావృక్షము; రచ్చయందు నీడకొఱకు పెంచిన వృక్షము. మంగళుడు - అంగారకుడు. వీరమద్దియము - మట్టియలు. పెరిగిన - తెగిపోయిన. ఆలజాలము - మోన పదము. చేఁప నీటిలో వెళ్లునప్పుడు కనబడి తక్షణమే మాయమగుమార్గము. లజ్జబండ - సిగ్గుమాలినవాఁడు. మత్తికాఁడు - కాముకుఁడు. మంటబోదులు . అగ్నిహోత్రసమానులగు యోధులు. చతుర్థీరీ-నాల్గవది. బరులు-ప్రక్కలు- ఉత్తరదోఃకరము - మల్లయుద్ధవిశేషము. తె ఉత్తరడొక్కరము. వాళ్ - పువ్వులు. దిశాపట్టము - దిక్కుల పాలుచేసి. జాలి - గొడవ. వెట్టి - కూలి. విభాళించి - బాధించి. (రాయవిభాళా! అని బిరుదములలో నుండును) కడవసములు - తోళ్లు. నిషన్నులు - కూర్చున్నవారు. ఉద్దమనీయవస్త్రము - ఉదికినధోవతి. ఆషాఢ - మోదుగుదండము. రాంభ - వెదురుదండము. ఎయ్యదుకొను - వెంబడించు. అయిదుతాణములు- అయిదుస్థానములు. (ఆలీఢ, ప్రత్యాలీఢ, సమపద, వైశాఖ, మండలములు) ఊచనకట్టి - జొన్నకట్టి.

జాతీయములు, సామెతలు.

తలపువ్వువాడ దని.

బీరపుఁ బొత్తము గట్టుకొని పోయెఁ బోయినపోకై.

బవరమున నొక్కరుఁడు నేఁదు పల్లువోలె.

లంజమాటలు

చిల్కవోయినం బంజర మేమిసేయ? రసభంగముసంగతి లోన మెత్తురే.

పువ్వులు వేడుకైనఁ గడివోయిన వాళ్ ముడువంగవచ్చునే.
మిరియాలుం జొన్నలు సరిపోవే.
కనకవ నవ్వరే - హేళన సేయరా.
కొట్టెవ్వఁ డింటి కంబము సేసెన్.
శిరసుండఁగ మోఁకాలను సేసలు వెట్టుట.
త్రిదివసుఖమ్ము - మూన్నాళ్ళమొచ్చట.
చీమ చిటుకన్నను.
నరంబులు తోఁడియు - నరములు తోడుకొనుట - కూలీయము.
మడి మంచయ్యె.
మళ్లా మడియై.
పోయిన పోకై - తిరిగి రాకుండుట.
తోక చుక్కయపోలె.
చేయాడక మూర్ఛవోయె.
మాతప్పు నీచవులం బెట్టికానంగ.
గతజల సేతుబంధనంబు.
కాలంబు గడవ నెవ్వరికి నశక్యం బవి.
కడుపాఱి మిముం గని పాఱవైచు తల్లికి.
అప్ప లప్ప లనంగ.
మాడిన నేమి చేసెదవు మంత్రపు నీళులు సల్లవచ్చునే.
పాటిడు బండ్లకు కాళ్లసాపఁగా.
నీళుల ముంచిన పాలముంచినన్.
కడుపు చల్లని కాంతల.
జీలుగు వెఱిగిన - మాలెకంబము గాదు.
కెందమ్మి కోహళి.
అలజాలము నీటిలో నాడుజాడ.
కన్నుండ కనుపాపం గొన్నట్లు.
ఉత్తరదోఃకరము.
దీవసపడుట.

శ్రీరస్తు



ఉత్తరహరివంశము

నాచన సోమనాథప్రణీతము

ప్రథమాశ్వాసము



సర్వమంగళాకుచ
వాసంతీవకుళగంధవదనమాలా
వాసుకివిలాస వేద
వ్యాసమునిమనోనివాస హరిహరనాథా. 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

క. హరివంశ ప్రథమకథాం
తరమునఁ గలవింతలెల్లఁ దప్పక మదిలోఁ
దిరమయ్యెఁగదా మీఁదట
నరవర! యేకథలొకో? వినం బ్రియ మనుడున్. 3

క. జనమేజయుఁ డిట్లను న
మ్మునితో; బలదేవులాఁవు మును విని మఱియుం
దనియదు మది ముద మొదవఁగ
వినఁ గోరెదఁ జెప్పవే వివేకనిధానా. 4

క. ఘనబలుఁ డుదగ్ర తేజుం
డనఘుఁ డనంతుఁ డన విందు మాదిమకథలం
దనుటయు వైశంపాయన
మునిపతి భూపాలచంద్రమున కిట్లనియెన్. 5

శా. పాతాళాధిపుఁ డైనశేషుఁడు ప్రలంబఘ్నుండు నారాయణ
ప్రీతిం బుట్టినశంకరుం డని జనుల్ పేరొక్కచో నంధకో
ద్భూతస్నేహముఁగామపాలతయుఁదప్పుం దప్పుఁగాకేమి ప్ర
ఖ్యాతిం బొందఁడె పాండురాంగమహిమ్న హాలాహాలస్వ
[కృతిన్. 7

వ. మఱియును.

సీ. కడిమి జరాసంధగంధసింధురముఁ ద
ద్బంధుమండలి[1]తోన పాఱఁ దోలె
బలియు నాగాయు(యి?)త[2]బాహు జగత్ప్రాణ
తనయు గదాకేలి దర్ప మడఁచె
[3]వీఁకతోడ పరాటవీఖేలనమ్మున
ధీరుఁ బ్రలంబనై తేయుఁ జంపెఁ
దెగువ రాసభరూపు ధేనుకాసురుఁ బట్టి
విన్నాణమున మేను విఱిచి వైచె

---

1 యునుబా. 2 ప్రాణు. 3 విస్మయవికచాటవీఖేలనంబున.

గీ. నగరపరిఖాపయఃపూరణంబు సేయ
సీరముఖమునఁ గాళిందిఁ [1]జీఱి తెచ్చి
మెఱసి మూఁడులోకంబుల మేటిమగలు
రాయనేరుఁ [2]దవరాముతోడ.

సీ. కౌరవాధీశ్వరుకన్యకారత్నంబుఁ
గామించి సాంబుండు గజపురంబు
సొచ్చి మ్రుచ్చిమి సేయఁ జూచిన నెఱిఁగి యా
రారాజు వానిఁ గారాగృహమున
[3]గృహీతునిం జేయ నెఱిఁగినవార్త వే
గమ విని నగరంబు గంగలోనఁ
[4]ద్రవ్వి వైచెద నని తనభూరిహాలమున
నెత్తి [5]యెత్తేఁపె నయ్యేటినీరు

గీ. పటిపెఁ బట్టణ మిట్టట్టు వడఁ గదల్చి
కొడుకుఁ గోడలి రావించి కోటవెలికి
వియ్య మని శిష్యుఁ డని కాచి విడిచె నతని
సీరపాణితో రాజులు చెనఁటి వారె. 9

గీ. అతఁడు నాఁగట నెత్తినయంతనుండి
యేటిదిక్కున కంతయు నెగసియుండు
హస్తినాపురి; యదియేల యమున నాఁటఁ
గోలె మధురాపురము చుట్టికొంచుఁ బాఱు. 10

క. హలపాణిమహిమ చెప్పం
గలవా రెవ్వరు పురాణకథలఁ గఱీయుం

---

1 జీల్చి. 2 బల. 3 సె నవ్వా. 4 పటిపిన. 5 క్కంతకంతకు.

దెలిసికొనుము నేఁ జెప్పక
నిలిచినచోటులు వివేకనిర్మలబుద్ధిన్. 11
క. అనుటయు నాజనమేజయ
జనపతి యిట్లనియె రుక్మి సచ్చిన మగుడం
జని యాదవనగరంబున
జనార్దనుం డేమి సేసె సౌజన్యనిధీ. 12
వ. అనుటయు వైశంపాయనుం డిట్లనియె. 13
మ. తనవీటఁ గహరి యుండ రాఁకుసులు రత్నస్వర్ణసందోహముఁ
వినతిం గప్పము దేరఁబుచ్చికొనెఁదద్విఖ్ను ంబుఁ గావించినఁ
వనదత్తాఖ్యుల దైత్యులం దునుమ నోర్వంజాల కంభోరుహా
సనుచేతఁ నరకుండు లబ్ధవరుఁడై చాలెం గ్రియాహానికిన్.
మ. అతఁడంతంతకువాలివాలుబలిమిఁ హాలాహలాహంక్రియా
దుర్భతభంగిఁ వివిధాస్త్రధారలు సమిద్భూమిఁ వెలార్చుం
బ్రభా,పతితీవ్రద్యుతి సోదరాప్తరథినీపాదాతకుంతంబులం
బ్రతివీరప్రమదాకపోలఫలకప్రాంతాలకాంతంబులన్. 15
మ. ధనదాంతఃపురతారహారములు యాదఃపాలబాలాఘన
స్తనకాశ్మీరము ధర్మరాట్కులవధూసంవ్యానకౌశేయముఁ
దనుజేంద్రారివరావరోధదయితాధమ్మిల్లమాల్యంబులుఁ
గినుకం దెచ్చి ఘటింపఁ జూచు జయలక్ష్మీనిత్యనైపథ్యమున్. 17
వ. ఇట్లు వర్తించి వర్తించి దిగ్విజయంబు సేయుతలంపున.

నరకాసురుఁడు స్వర్గమువీఁద దండయాత్ర వెడలుట.

సీ. ఒకనాఁడు దనుజనాయకుసేన[1]తో దివ్య
థామంబుపై కటు దాడివెట్టి

---

1 గూడి దివ్యపురంబుపై దాడివచ్చి యేచి.

వజ్రిమందిరముకవాటంబుఁ దనవింటి
కొప్పునఁ బొడుచుచుఁ గ్రూరసింహ
నాదుఁ డై సమరంబు నా కిమ్ము చాలవే్
జయ మిమ్మనుఁడుఁ బాకశాసనుండు
నైరావతం బెక్కి యమరసైన్యంబుతో
నగరంబువెలి కేఁగి మగతనంబు
తో. మిగులఁ దద్దైత్యవాహినిమీఁద నడచె
నప్పు డుభయబలంబులు నసికుఠార
కుంతతోమరశూరికాదిఘోరశస్త్ర
ఘట్టనంబున నసమసంగరము సేయ. 18

గీ. అచలగతి నుండె దనుజసైన్యంబు మిగులఁ
బరగి [1]దైవసైన్యంబుచేఁ దరల దయ్యె
దనుజసింహానాదములు డెందములు సొరఁగఁ
దిరుగఁబడఁ జొచ్చె నమరకుంజరబలంబు. 19

క. అట్టియెడఁ [2]సుకబల మి
ట్టట్టు వడం జేసి దనుజు లసిముసలగదా
ఘట్టనముల బలమర్దను
కట్టెదురన నెఱపి [3]రసమకౌతుకమతు లై. 20

క. అరగయ్యంబున దివిజులు
దిరుగుముపడి రింకమీఁద ధృతి చెడి తిరుగుం
బురుహూతుఁ డనుచుఁ దమవా
రరసినఁ దలపువ్వు వాడ దని సంతసిలన్. 21

---

i నమకుద్గణాము. 2 సుకబలము నట్టిట్టు సకంగఁజేసి యసి. 3 పఱిసి ;

చ. నిలు నిలు మంచు దానవుల నిర్జరనాథుఁ డదల్చి వింట మం
టలగతిఁ దూపులుం జటులటంకృతులుఁ నిగుడారఁ బోరన
ల్కొలఁది నుదారసారరణకోవిదబాహులు లోకపాలకుల్
గలసిరి కారుచిచ్చునకు గాడ్పులుదోడగుచంద మొందఁగన్.

వ. వా రెవ్వ రంటేని. 23

గీ. వచ్చె యక్షగుహ్యకులతో వైశ్రవణుఁడు,
దోఁచె దారుణభుజగయాదోబలముల
తోడ వరుణుండు, కాలమృత్యువులతోడ
నడచె దండధరుండు, దానవులమీఁద 24

వ. అప్పుడు. 25

గీ. ముర నిశుంభ హయగ్రీవ నరకముఖులు
బరవసంబునఁ దలపడ్డ బవర మచట
భీకరం బయ్యె నుద్భట లోకపాల
రచిత సమకాల బాహువిక్రమముచేత. 26

వ. ఇట్లు సంకులసమరంబు చెల్లుసమయంబున వరుణుతోడ
హయగ్రీవుండును దండధరునితోడ నిశుంభుండును బురు
హూతుతోడ నరకుండును గుబేరునితోడ మురుండును
మఱియుం దక్కినగీర్వాణులతో నితరపూర్వగీర్వాణులుం
దలపడి పరిఘ ప్రాస ముసల పరశు తోమర శక్తి ప్రము
ఖంబు లగువివిధాయుధంబుల నొండొరుల గండడంగించు
సమయంబున. 27

గీ. కినుకఁ బాశహస్తుఁడు హయగ్రీవు నొంచె
మర్మభేదిబాణాసారమహిమ నతఁడు

గిరివిథంబున నచలుఁ డై వరుణుమీఁద
శితశరపరంపరా [1]సారశతము లేసె. 28

క. వీసిన వరుణుఁడు దనుజు శ
రాసారములోన ముంచె నత: డాతని బా
ణాసనము తూర ప్రంబున
నేసెను లస్తకము విఱుఁగ నింద్రుఁడు సూడన్. 29

వ. ఇట్లు ఖండితం బైన కోదండంబు సకాండంబుగా దిగవిడిచి.

చ. వరుణుఁడు వై చెఁ బాశమున వై చిన నబ్బలితంపుఁగైదువుం
గరమునఁ బట్టి దానవుఁడు క్రమ్మఱి వై చెఁ దదస్త్రమంబుధీ
శ్వరునకు నొవ్వి సేయద సిజప్రభుఁ డంచు సురారి రేఁగి ని
ష్ఠురగద [2]నూఁచివై చినఁగడుఁ గవడిమ స్తముమీఁదఁ దాఁకినన్.

క. నెత్తురు గ్రక్కుచు మూర్ఛా
యత్తుం డై తెలిసి వరుణుఁ డని మొన నిలువం
జిత్తంబు లేక బీరపుఁ
[3]బొ త్తము గట్టుకొని పోయెఁ బోయినపోకై. 32

వ. ఇట్లు వరుణుండు పాఱి వెండియు నొక్కఁ డెస. 33

సీ. తఱిమి నిశుంభుఁ డంతకుమీఁద నిరువజే
నము లేసిన నతం డతనిమీఁద
నేసె సాయకశతం బింద్రుండు చూడ న
ద్దనుజుఁడారవిసూనుధనువు నఱకె
నతఁడు దండం బెత్తి యద్దైత్యుఁ బొరిపుచ్చ
[4]నాదిగొనంగ బాణాసనంబు

---

1 పరశ్శతము. 2 వూంచి. 3 బొ త్తనమటుగట్టితొలఁగెఁ. 4 నయిది.

వైచి వాఁడసితోడ వైవస్వతునివీఁద
నడచె నద్దేవదానవులు కడఁగి
తే. జోడు గానికైదువులఁ బోరాడి రచట
ముందఱి సురాసురులబలంబులు గడంక
వాసవుఁడు [1]బలుఁడును బోరువడువు దోఁప
నట్లు గదిసి జయోల్లాస మతిశయిల్ల. 34

మ. గదదట్టించినిశుంభుమస్తకమునక్కాలుండువ్రేయఁ మెయిఁ
సదరం బైననొకింత కన్దిరిగియుఁ ధాతాసిచే వాఁడు జో
డుదెగఁ వ్రేసినమేను[2]వ్రస్సియముఁడాటోపంబుఁజైత్యమున్
బ్రదులఁ యామ్యబలంబులావలనికిఁ భీతిం దొలంగించినన్.

క. ఇట్టిక సూఁడినవాఁ[3]డో
యెట్టిడుకొన్నాఁ[4]డో యనుచు నుల్లసమాడం
బట్టగుచు మగిడి చూడక
పట్టణమున కేఁగె లజ్జ బండతనమునన్. 36

వ. మఱియు నొక్కదిక్కున. 37

గీ. శ్రీదుఁ డుద్ధతి మాణిభద్రాదు లైన
యక్షులును గుహ్యకులును విద్యాధరులును
మొనసి తోతేఱఁ దాఁకె నమ్మురునితోడఁ
జేరి నడవ డెబ్బదివేలు [5]పౌరవులును. 38

వ. ఇట్లు (నడచి) శరపరంపర లా దనుజేంద్రుపయిం గురిసిన. 39

చ. మురదనుజుండు[6]పౌరవసమూహమునుం గని రాజ రాజుపై
శరనికరంబు వుచ్చి తనచక్కినయొక్కిన యక్షగుహ్యకుల్

---

1 బలిపోరిన. 2 డస్సి. 3 డా. 4 డ వ. 5-6 కా.

విరియఁగ ఖడ్గపాశముల వ్రేసిన వచ్చినత్రోవ వట్టి [1]కా
తరమున మాణిభద్రసహితంబుగ వచ్చినవారు పౌరులున్.

గీ. కైదు[2]వులు విడిచి యొడళ్లు గగురుపొడువ
నంత నంతఁ గకాపిక లైన వారిఁ
గని ముఱుండు కుబేరునిఁ గదిసి యేసెఁ
బ్రతిభ [3]యాశీవిషోపమబాణతతుల. 41

చ. చను[4]మటిలందువడిమునఁ జఱుపాంతములందు తెప్పలఁ
మునిఁగినబాణజాలముల ముప్పిరిగొన్నభయంబు ఖేదముఁ
మనముననిండఁగాఁదొడఁగి మార్కొనలేక కుబేరుఁ డేఁగెన
ద్దనుజుల నింత చేసినవిధాతకు గోడనఁ బోవుచాడ్పునన్.

గీ. మఱియు దానవసైన్యంబు మాఱు లేక
యొప్పి తప్పిననిర్జరయోధవరులఁ
దోలి తొప్పఱవెట్ట నింద్రుండు నిలిచె
బవరమున నొక్కరుఁడు [5]నేఁదుపల్లువోలె. 43

ఉ. దేవత లెల్లఁ బాఱిన మదిఁ రణకౌతుక ముల్లసిల్ల నై
రావణదంతి నెక్కి నిజరాజితకార్ముకఘోరశింజినీ
రావము సూప నేపునఁ బురందరుతో నరకుం డెదిర్చె నా
నావిధసింహనాదుఁడయినాగముపైఁ జనుసింగమో యనన్.

మ. ఇటురాచూతువు చేతిలావసుచు మ్రోయించె గుణంబప్పుడు
త్కటసం[6]గ్రామము సెల్లె నిద్ధఱకు ధైర్యస్వామి నారాచమొ
క్క[7]టియేసెం దెగనిండఁజాఁపిహరిమైఁగాఁడ్కసు రేంద్రుండునె
త్తుటజొత్తిల్లుచుమూర్ఛవోయికరిపైఁదూలెవిచైతన్యుఁడై.

---

1 కా. 2 వ. 3 నా. 4 మిన. 5 నేదు. 6 రంభముసూప నీడుగని. 7 టనే.

సీ. అంతలోనన[1] తేఱి యమరేంద్రుఁ డెనిమిది
బాణంబు లతనిపైఁ బఱపి మఱియు
రథము డెబ్బదిట సారథిఁ దొమ్మిదిట నేసి
పడగ శాతక్షుర ప్రమున నఱికి
సూతు నంతట శితాశుగపరంపరచేత
జనుఁ గూడ ననిచి రథ్యముల నార్లు
శరములఁ జంపి తచ్చాపంబు క్రూరభ
ల్లమున ఖండించిన నమరవైరి

తే. విరథుఁ డై చేతఁ గరవాలు వెలుఁగుచుండ
దాఁటి గజకుంభములఁ గాలఁ దన్ని వజ్రి
వఱ్ఱు మదరంట వ్రేసిన వ్రాలె నతఁడు
మీఁదమీఁదనె ప్రాణంబు మిడు[2]కుచుండ. 46

వ. ఇట్లు వ్రేసి. 47

గీ. కటికికుంభస్థలం బొక్కఘాతఁ గొన్న
మురిసి హరి మూర్ఛదేఱికమున్న పాఱె
నది రయంబున దనుజుఁ డల్లంత నుఱికెఁ
జూప అగ్గింప విక్రమాటోపలీల. 48

వ. ఇట్లు సంగరవిజయోత్సాహంబున సింహనాదంబుచేసి వరుణ సైన్యవార్ధిబడబానలుండును దండధరసేనావనదవానలుండును హరసఖవీరభటహరిణశార్దూలుండును సురరాజభూత పరివారవారివాహపవనుండును ననుకైవారంబులు సెలంగ నరకాసురుండు.

---

1 నఁ డెలిసి. 2 కమిడుక.

క. సమరమున గెలిచి పగతుర
సమస్తసంపదలు నేర సంతోషమునం
దమవారు మిగుల నుబ్బఁగ
నమరావతి సొచ్చె విభవ మరయుతలఁపునన్. 50

వ. ఇట్లు సొచ్చి. 51

సీ. నృత్తగీతంబులు నిస్సాణపటహాసం
జాతంబులును లేనిచదుకములును
గాశ్మీరనికరంబుఁ గల్హారపుష్పోప
హారంబు లేనిసౌధాంగణములు
మణితోరణంబులు మహనీయశృంగార
[1]వారణంబులు లేనివాకిళ్ళులును
గర్పూరధూమంబుఁ గాంతాకటాక్ష ని
రీక్షలు లేనిగవాక్షములును
తే. గదళికాదుకూలంబులుఁ గంపమాన
చమరవాలంబులును లేనిచంద్రశాల
లునుఁ గనుంగొని ప్రమదకల్లోలలోల
మానసుం డయ్యె దిక్పాలమర్దనుండు. 52

వ. మఱియును మగలు దిగవిడిచి పోవుటయును మానంబుతోఁ
డన క్రమ్మంది మందిరంబుల నడంగియున్నమగువలఁ దెగువ
తోడ వెడలం దిగిచి తెచ్చి చక్కనివారి నేర్పఱిచి యొక్క
యెడం గూడఁబెట్టుధూర్తదనుజులును, గడచిపోవచ్చిననొడి
చి కచభరంబులు వట్టికొన్న నన్నన్న! నీచెలియల నని విడి
పించుకొని కన్నీరు దొరుగుమొగంబులఁ బయ్యెద లొత్తు

---

1 వారంబులును.

గొనియేడ్చుసుదతుల నదలించునిర్దయ్ తేయులును, సవరని పాపలం దడవితడవి తమయేలికకుం గానికగా నీవలయునని గొనిపోవచ్చినఁ బైపడి విడువఁ జాలక పెనంగుతల్లులఁ బ్రల్ల దంబునం ద్రెళ్లంద్రోచి తిట్టుచు సైకపుంబై దలిమూఁక లగ పడెనని చెలంగు ఘాతుకత్ తేయులును, వెండియుం గడు సరి దానవులు మిసిమిగల పసిఁడి కాసచేసి పడఁద్రోసి గాసిం బఱచినప్రాసాదంబులునుం జతురు లగు దితిసుతులు దమ తమనికేతనంబులకుం గొనిపోవుటకై విఱుగకుండం బెఱి కించి సుకుమారకులతలల కెత్తి(ంచి)న ఘటితమణికోటి కోటీమండితకవాటసంఘాతంబులును, వారువంబులు గంధే భంబులు లేనిదివిజవైరులు మగిడి పోవునప్పటికి మసలక మనోవేగంబుల నెక్కించుకొని చనవలసి(పొలసి)నం బోవ నీక దామెనలం గట్టినదివ్యవిమానంబులును, విఱిగినరత్న స్తంభంబులుఁ, విటతాటనంబు లగు హేమకుంభంబు లును, బగుల నడిచినపట్టెలుం,బైపడం దిగిచిన పెట్టెలు,నోడు పఱచినచిందంబులు, నొరగం ద్రోచినదారబందంబులును, దప్పిపడిననూపురంబులుం, దల్లకెడవైన గోపురంబులును, నిలువునఁ గూలినమేడలు, నెఱిదప్పినవాడలుం, బాఱవైచిన దివాస్త్రంబులునుం, బలుచోట్లం బడినశస్త్రంబులునుం, జూచి చిఱునవ్వున నరకాసురుండు భాసురం బగుజంభారి మందిరద్వారంబుం బ్రవేశించి వాహనంబు నవతరించి కక్ష్యాంతరంబులు గడచి యంతక మున్న యంతఃపుర కాంతలు దొలంగుట యెఱింగి యచ్చట సభామండపమున నున్నయున్నతరత్నసింహాసనంబున నాసీనుం డై. 53

నరకాసురుఁ డూర్వశిని రావించి సంభాషించుట

ఉ. ఊర్వశిఁ దోడితెమ్మనుచు నొక్కనిఁబంపఁ బనుం డ్రువాఁటి సా
పర్వణసౌధవీథులయుపాంతములం దిరుగంగనంతకుం
బూర్వసురేశ్వరుండు సురపుంగవుగద్దియమీఁద నుండి గం
ధర్వులపాటవించుఁ బ్రమదంబునఁబొందుచునున్నయత్తఱిన్.

క. తడవం బోయిన దైత్యులు
పొడగని యూర్వశి! తోలంగిపో నేల నినుం
దోడితె మ్మనె మారా; జడె
బడిబడి వచ్చెదరు వేగ పనివిను మనినన్. 55

ష. అజ్జోటి దిట్ట గావునం దలంకక వచ్చునప్పుడు మునుముట్టిన
భయకారణంబున. 56

సీ. తొడవు లూడ్చిననైనఁ దొయ్యలి[1]రూపుతోఁ
జిన్నపోయినపట్లు సెన్ను మీ[2]అ
విరులు వుచ్చిననైన వెలఁదిపెన్నెఱితావిఁ
బాయనిజవ్వాది బయలుమెఱు[3]య
బూఁత రాల్చిననైనఁ బొలఁతుకమైచాయ
గవుసెన[4]లోనున్న క్రమము దెలుపఁ
మడుఁగు మాసిన నైన మగువపిఱుందుసో
యగము చూపఱిచిత్త మాఁకగొలుప[6]

తే. మురిపముల నుజ్జగించిన[7]ముగుదనడపుఁ
గలికిచూపుల వీడొక్కన్న కన్నుఁగవయుఁ

---

1. మేనిలో. 2 ఱు. 3 యు. 4 వుచ్చిన. 5 పు. 6. పు 7 ముదురు.

జిఱునగవు నోసరించిన చిగురమోవి
నింతి మది భీతి వెలు[1]పలి కెఱుక సేయ. 57

క. దనుజేంద్రుఁ డాతలోదరిఁ
గనుఁగొని చొల్లెంబు నిమురుఁ గ్రమ్మనఁ బైకొం
గనువుపఱుచు గేదఁగిరే
కు నఖంబులఁ జీఱు [2]గులుకుఁ గోర్కులఁ దేలున్. 53

క. అత్తెఱఁ గంతయు నూర్వశి
చిత్తంబున నెఱిఁగి వాఁడు చేతోజ•తా
యత్తుం డై తనుఁ బిలువం
బుత్తెంచుట తెలిసి లోనఁ బూనినలజ్జన్. 53

ఉ. తోరపుఁజన్నుదోయిపయిఁ దొంగలి తెప్పలదాఁచి చూపు నీ
హారము లేనికొమ్మెఱుఁగులై నిలువంగొలు వల్లఁ జొచ్చియ
చ్చేరువకంబమున్ గదిసి చిత్తరువో కరువో యనంగ గం
డారపుబొమ్మవోలె నచటం గద లించుక లేక యుండఁగన్.

ఉ. ఆలలితాంగిఁ జూచి నరకాసురుఁ డిట్లను బాకశాసనుం
డామములో ననుం గదిసి యంతక పాశికుబేరయుక్తుఁ డై
తోలుపులం బడెఁ సతులుఁ దోడనె డాఁగిరి దైత్యభీతలై
[3]ప్రోలు దొలంగి తేమిటికిఁ బొత్తులదానవు నీవు తొయ్యలీ.

ఉ. నాకపురంబులో మెఱసి నందనకేళిఁ జరించి దివ్యకాం
తాకరతాలవృంతసముదాయసవీరము సోఁక రాజ్యముం
గైకొని నేఁడు దిగ్విజయగౌరవధన్యుఁడ నైననాసభ
నీకనుదోయివెన్నెలలు నిండక కోర్కులు నాకు నిండునే.

---

1 వీడుటె. 2 నొడలు గులుకుచు నిక్కుఁ (మెచ్చుఁ). 3 పోలఁ దొ

మ. అవె సుత్రామరథంబు; లల్లవె కుబేరానేకపశ్రేణు; ల
ల్లవె వార్ధింద్రుతురంగమంబు; లవె ప్రేతాధీశవీరావళుల్
దవులం బాఱినఁ బట్టితెచ్చి రనిలో ద్వై తేయు[1] లేసొమ్ము లిం
దువిదానీకుఁబ్రియంబు! గైకొనుమునీయుల్లంబు దెల్లంబుగన్.

ఉ. కొఁగిటి కాస చేసి నొడికారితనంబున నిన్నుఁ దేల్చి రా
రాఁ గొఱగానివాఁడ నయిరామలలో నగుఁబాటు దేనునీ
కేఁ గలుగంగ సంపదల కేల విచారము పద్మగంధి? నీ
లోఁగిటఁజేర్పనేయుభయలోకసుఖంబులునన్నుఁబొందినన్.

వ. అనుటయు నక్కాంత చింతాక్రాంత యై యొక్కింత దెలిసి
యతనితో ని ట్లనియె. 65

చ. చతురవచోవిలాస గుణసాగర! సాగరమేఖలావనీ
పతియగునీకు నింతు లొకబ్రాఁతియె? సీ విటు గోరుఁ బెల్లనా
యతులితభాగ్య; మింత నిజ;మైనఁ గలంగకమున్న వైభవో
న్నతి మెఱయంగ వచ్చి యొకనాఁడయినఁ ననుగారవించితే.

ఉ. నావుడు దానవేశ్వరుఁడు నవ్వుచు నూర్వశితోడనిట్లనుఁ
నీవిటు దూఱి నేర్తు వని నేరమి వెట్టితి గాక యేను మీ
దేవత లున్నవీటి కరుదెంతునె మిండఱికంబుచేఁతకై?
లావున రాక వే ఱొకతలంపున వచ్చినఁ గీడు పుట్టదే? 67

చ. అనుటయుఁబూర్ణచంద్రముఖియద్దనుజేంద్రునితోడనిట్లనుఁ
మనమున నింతమాత్ర మనుమానము గల్గిన నిందు నిమ్మెర
మ్మనుట పొసంగ; దొక్కదినమైనను నీవిహరించుచోటికిఁ
ననుఁ బిలిపింప వైతి తగునా చన వింతకు నాకుఁ జెల్లదే?

వ. అనుటయు నతండు. 69

---

1 లీసొమ్ములం.

క. పగవాఁ టడ దేవేంద్రుఁడు
మగువా నీ వతనికొలువుమానిసివట నిఁ
దగవు చెడి పిలువఁ బనుచుట
మగతనమే యిట్టిలం జెమాటలు గలవే. 70

వ. అనుటయు నచ్చెలువ విచారించి. 71

ఉ. లంజియ నౌదు నేను విను లావున నీ యమరేంద్రు గెల్చి న
న్నుం జెగవట్టి తె మ్మని వినోదముచేసితిగాక చిత్త మె
ల్లం జెడి యుండ రిత్తయొడలం జనిచేరునెచిల్క-వోయినం
బంజర మేమి నేయ? రసభంగము సంగతిలోన మెత్తురే. 72

ఉ. నవ్వులమాటలో నిజమె నాకములోన ననేకకన్యకల్
మవ్వపుఁదీఁగెలం దెగడు మానిను లుండఁగ సంతనెన్నఁడో
జవ్వన మస్తుకొన్న [1]గడసాని ననుం గవయం దలంచితే
పువ్వులువేడుకైనఁగడినోయిన[2]వాళ్ మఁడువం[3]గవచ్చునే. 73

వ. అనుటయు. 74

క. అంజెదవుగాక ననుఁ జెం
తం జేరఁగనీక యెంత[4]దఱిఁగిన మిరియా
లుం జొన్నల సరి పోవే
లంజెతనములందుఁ గొమిరెల్క గెలువ వశే. 75

గీ. అనుడు నవ్వామలోచన యతనిఁ జూచి
చిఱుతనగవుల తెప్పల సిగ్గు దేర్చి
నీవు రాజవు! మాటలు నిన్నుఁ గడవ
నాడ నేర్తునె, విన్నప మవధరింపు. 76

---

1 కడసారె. 2 వేన్న. 3 దలంతురే. 4 దఱిసి.

చ. శతముఖుఁ డోడె నీవతనిసంపద కంతకు రాజవైతి త
చ్ఛతురవిలాసినీ[1]గణము సంతతసేవ యొనర్చు నీమనో
హితముగ నింక నేననఁగ నెంతటిదానమహీశమహోమునుల్
క్రతువులు సేయుచోటి కధికారివిగాని కొఱంత యేటికిన్ ?

క. యాజకులు యజ్ఞభాగ
భాగ్యిజిష్ణునిఁ జేయ నిన్ను భావజ[2]సౌఖ్యా
వ్యాజపదరాజుఁ జేసెదఁ
దేజమునూ వలపు దెలుపుఁ దెఱవల కెందున్. 78

వ. అనుటయు నతండు. 79

చ. అవునిదివోలు వాసవుఁడు నంతకుఁడుఁ బ్రచేత వరుణుండుఁ బార్వతీ
ధవసఖుఁడుం బ్రతాపమునఁ దత్పద మేలెద రంచు నిట్టి నే
నవిహితయాగభాగములహంకృతిమైఁ గొనకున్న నూర్వశీ
కవకవ నవ్వరే త్రిదశకాంతలు వింతలు సేయు నాపనిన్. 80

వ. అని యొడంబడి యావెలంది వీడ్కొలిపి యమరావతీపురం
బునం దడవి తడవి చక్కనికన్యకాజనంబులం బట్టించి
తెప్పించి యందంద నందనపాదపంబులు వెఱికించి తెప్పించి
యొనిమిదివేల యేనుంగులం గైకొని మాహిష్మతీపురంబు
నకు వచ్చి మఱియును. 81

గీ. త్వష్టకు నుదాహరకుఁ జతుర్దశి యనంగ
నొక్క-కూఁతురు గలిగినయిక్కు వెఱఁగి
[3]గంధగజరూపమునను నక్క-న్యఁ దెచ్చి
కవసి నరకాసురుండు సౌఖ్యములఁ దేలి. 82

---

1 మణులసంగతిసేవయొనర్చు. 2 సుఖనీరాజ. 3 కదిసి గంధర్వ్వఁ
ఁనుచు నక్క-న్యఁ దెచ్చి (కదిసి కందర్పురూపునం గన్యఁ దెచ్చి.)

క. నాకంబునయంచును భూ
లోకంబునయందు ధనములు మణులు వైత్యా
నీకంబు దేర మంచివి
గైకొని యాచంద్రముఖికిఁ గానుక యిచ్చెన్. 83

వ. వెండియు గంధర్వదేవ నూనుష కన్యకలం బదాఱువేలు
న్నూఱుగుర నప్సరోగణంబు (లేడింటిం) జెఱలువట్టి తెచ్చి
మణిపర్వతంబునం బుఁంబు చేసి కావలివెట్టికొని యుండె
నట్టియెడ. 84

మ. మురవైత్యుండు దపోవసానమునవై ముఖ్యంబముఖ్యంబుగా
[1]వరదత్తాపరనామధేయమున దేవవ్రాతముం గిట్టి ము
ష్కరుఁడై కుండలముల్ హరించె నదితిం గారించిధై తేయు లె
వ్వరుఁబూర్వంబుననింత చేయరనుచుఁ వారింపవారింపఁగన్.

క. ఆకుండలములు నరకుసిఁ
జేకొమ్మని యిచ్చి యతనిచేఁ దాఁ బడసెఁ
నాకొడుకులకుఁ బదుండ్రకు
నీకావలి యొసఁగు మనుచు నిచ్చలుఁ గొలువన్. 86

మ. అతఁడుఁ వారికి నాత్తరక్షయును గన్యారక్షయుం జేయనై
హితులందోడుగఁబెట్టియిచ్చెమహిలోనింపారఁబ్రాగ్జ్యోతిషా
ర్పితుఁడై తచ్చతురంగరక్షకు హయగ్రీవుఁ నిశుంభుంబొన
ర్చుతఱిం బంచజనుఁ మురుం బనిచెధీరుండై జగంబేలుచున్.

క. ఆమురుఁడు రాక్షసకుల
స్వామి [2]సుకృతి వానిఁ జంప వచ్చుటకుఁ బరం

---

1 వరదంతావళ. 2 బలుఁడు.

ధామపతి పుట్టు సుజన
క్షేమంకరుఁ డగుచు దేవకీగర్భమునన్. 83

క. మునినరకాసురు లిరువురు
సుర లరిగెడుత్రోవ లుడిపి సుత్రామభయం
కరులై మునిగణమానస
సరోవరంబులు గలంచి చరియింతు రిలన్. 89

నరకాసురుఁ డధ్వరభాగంబు లిండని ముని బాధించుట

మ. ఒకనాఁ డూర్వశిమాటపొందు నకుండూహించినాకాధినా
యకునిందాపసముఖ్యులధ్వరముచేయంబూనిరావించుచో
టికి దాఁ బోయి [1]ధరామరావతులు రెంటింగొంటివిూకెల్లనే
లికనై యుండెదయాగభాగములుపాలింపఁ విభుండ నెయ్యెదన్.

శా. పాశం బాఱఁగఁ దోలి యంతకు దిశాపట్టంబు గావించి పూ
ర్వాశాధీశ్వరు వెన్నడిం జని ధనాధ్యక్షున్ విభాళించి కే
లీశస్త్రాస్త్రవిహారసార మెచటఁ లేకుండ నిర్మించితిఁ
విూశాస్త్రంబుల నింక నెవ్వరి కగుఁ మేలైనయజ్ఞాంశముల్.

క. స్రుక్కులకుఁ దగుదుఁ బూజల
కెక్కినమంత్రార్థవిధుల కెల్లం దగుదుం
బెక్కుల యేను వెలిగా
స్రుక్కక యాగముల కొకరు సొరఁ గలవారే. 92

చ. అనుటయు సంయముల్ బదరికాశ్రమవాసులుగూడివానికి
ట్లనిరి సురాధినాయకుఁడ యాగము లేలెడువాఁడుగాక లా-

---

1 ధరామరేశ్వరులదండింబిల్చి (ధరామరామరుల వెట్టింగొంటి).

వునఁ బడునయ్యశ్వపేర్మి? యలవుం దగవుం దలపోయకేలకూ
డనిపని సేయఁ[1]జొత్తు? వకటా వికటాచరణంబు పాడియే.

క. మనుజాశను లట బలు లట
మును లట యాగంబు లట నమో విశ్వసృజే
[2]విన మింతకు ము న్నెన్నఁడుఁ
గని కని కొట్టెవ్వఁ డింటికంబము సేసెన్. 94

వ. అనుటయు నద్దనుజుండు. 95

క. ఏలిక నౌదు మఖాంశ
శ్రీలకు; నొరుఁ దడవ నేల? శిర సుండఁగ మోఁ
కాలను సేసలు వెట్టుట
బేలుఁదనము గాక మీకుఁ బెద్దఱికంబే. 96

క. త్రిదివసుఖమ్ము మఖమ్మునఁ
గదియించుఫలంబుఁ దనకుఁ గాననిపయ్యెం
బెదిరికి వర మిచ్చు ననుట
చదురే యతఁ డేఁగె మును దిశాపట్టముగాన్. 97

వ. అనుటయు నమ్మునీంద్రులు విడియునాడం దలంచి యతని
తోడ. 98

ఖా. పాపాత్తుండవు దానవుండవు నినుం బొటించియాగార్హ్వాఁగా
జేపట్టం దగునేమునీంద్రులకు మాచేఁ జెల్లదీకల్ల దు
ర్వ్యాపారంబులు ధర్మకర్మములలో వర్తించునే? నావుడుం
గోపాటోపగజంబు మానససరఃకోలాహలోత్సాహి గాన్.

---

1 జూతు. 2 విన మెన్నఁడుఁ బుట్టము న్నిట్టివి, కన మెవ్వఁడు గోర బిట్టి కర్జము సేయన్.

చ. తనపరివారమున్ బిలిచి దానవుఁ డాశ్రమసంభృతార్థముల్
గొనుఁడు పరంపరాకమునకున్ మును యజ్ఞపశుప్రజంబులం
దినుఁడు కుమారికావితతిఁ దెండు బలాత్కృతినంచునమ్మహా
మునులకు నెగ్గు చేసి మదమోహమునం దనవీటి కేఁగినన్. 101

వ. తదనంతరంబ.

సీ. జడలు [1]కంపలు పట్టి జరగనీ కున్నచో
విడిపింప శిష్యుల వెదకువారు
జన్నిదంబులు కాలిసంకెల లై పడ్డఁ
దెగఁ దన్ని మిన్నక తిరుగువారు
ముందటిని కూఁకడి మొలత్రాడుఁ దవిలిన
తోఁక [2]గోచులవెంటఁ దూలువారు
దగ యెత్తి పోలేక దండంబు లటు వైచి
"హా విధీ" యని చేతు లాఁచ్చువారుఁ

తే. గడవసంబుల మోఁదిన గలఁగువారు
వల్కలంబులు దోఁచిన వంగువారుఁ
జెఱులువోయినవారలఁ జీరువారు
నై మునీంద్రులు గలఁగి రయ్యాశ్రమమున. 102

చ. నరకునిచేత నిత్తెఱఁగునం బరిభూతికి భాజనంబు లై
హరి కెఱఁగింత మీబవరికాశ్రమమర్భకబాధలంచు న,ప్ప
రమమునీంద్రులందఱు గృపాపరతంత్రనియాదవాన్వయాం
బురుహారివాకరుం గొలువఁబోయిరి వేడుకతోడుపాటుగాన్.

గీ. అరుగునెడ భరద్వాజ కాశ్యప వసిష్ఠ
వామదేవ జాబాలి కణ్వ బృహదశ్వ

---

1 క్రవ్వలు. 2 గోఁచు.

ధూమ్రముఖ్యులు దనుజారి తోల్మి చవులు
గన్నబదరీఫలంబులు గానుకలుగ. 104

క. తెం డనుచు దుష్టదానవ
ఖండితయాగోపకరణఘనభారంబుల్
దెం డనుచు [1]వేగమే చను
దెం డనుచుఁ శిష్యులకును దెలియఁ బలుకుచున్. 105

నిరోష్ఠ్యము.

చ. చని చని కాంచె నంత ఋషిసంహతి సారసకేసరాంతరా
సనసరసాలిసంగఁ దటచందనశాఖిచలత్తరంగఁ గాం
చనసరసీజలార్ద్రియతిసంచితసైకతలింగ గంగ నం
జనగిరిగాఢగంధగజసంగతశృంగరథాంగ నత్తఱిన్. 106

క. ఆనిమ్నగలోనఁ గృత
స్నానులయి మునీంద్రులమలినస్వాంతశరీ
రానూనుమహిమము లగుచును
దానవరిపుఁ గానఁ జనిరి ద్వారావతికిన్. 107

ము. చని వా రందఱు దేవతారచిత పంచస్తూథరాంతస్థలం,బున
నొప్పారెడువీడుచొచ్చిమనముప్పొంగం[2]గదాశార్ఙ్గా, వి
నుతింబొందుసభక్తనిపుణులగుచుఁ[3]వేవేగఁ బ్రద్యుమ్నుఁడా
సనపాద్యాదిసపర్యలం దనుపఁగా సంప్రీతచేతస్కు లై.

చ. అచటికి దానవాంతకుఁడు నంతటిలోఁజని యానుపూర్వతో
నుచితవిధోపచారముల నూఱటగాఁ గుశలానుయోగవా
క్యచతురతస్తుదం బెసఁగ నందఱి ధన్యులఁ జేసి భక్తిన,ప్ర
చలితుఁడయ్యవారలునుపాయనముల్ మునుసూపిపిమ్మటన్.

---

1 గూడరాఁ జ. 2 సుదాశార్ఙ్గా. 3 విచ్చేయ నైనేయుఁడా.

మునులు నరకునియాగడములు శ్రీకృష్ణునకు విన్నవించుట

క. నరకుఁడు యాగంబులకున్
జొరకుఁడు మీ రనుచు ఋత్విజుల నడుచుటయున్
సరకులఁ జూఱాడుటయును
వరకులకన్యకలఁ బట్టి వాఁ డేఁగుటయున్. 110

వ. విన్నపంబుచేసి తమ కెచ్చిన విధ్వస్తోపకరణంబులు విచ్చి
చూపి. 111

మ. అది నాయుద్గమనీయవస్త్ర మది నాయాహార్యరాంభద్వయం
బది నాస్రుక్స్రువపాత్రవర్గ మది నాయజ్ఞోపవీతవ్రజం
బది నాదారవయంత్రపీఠ మది నాయైణోత్తరీయాజినం
బది నారాంకవకంబళంబని పదార్థాలోకనవ్యగ్రులై. 112

వ. వేఱువేఱ యెఱింగించి. 113

క. నారాయణ! నీమన్ననఁ
గారణముగ నేము బవరికావనభూమిం
జేరితిమి నరకుఁ డిమ్మెయిఁ
గారించెం దనకుఁ జేటుఁగాలంబునకున్. 114

క. నీతోఁ జెప్పినయంతకు
మాతలఁపులు దుఃఖజలధిమగ్నంబులు గా
కాతల నాతలఁ కేలా
ధాతయుఁ దెలియంతకుఁడ వెల్లతగవుఁ దెలియవే. 115

వ. అని మునిలోకంబు శోకంబు గ్రోధంబును బోధంబు సడ
లింపం జేయ నిలింపవైరితెఱుం గెఱింగించుటయును. 116

మ. అరుణాంభోరుహపత్రనేత్రుఁడుసముద్యద్భ్రూకుటీభంగభా
సురఫాలస్థలుఁడుం జలాచలమనఃక్ష్మాలాయమానవ్యథా

పరివేషాననభాసుమండలుఁడు నై ప్రత్యక్షరౌద్రంబునఁ
నరకాలంభవిజృంభణంబునెఱపెఁ నారాయణుండాకృతిన్.
వ. అప్పు డప్పరమపురుషుం గొనియాడం దలంచి యత్తాపసో
త్తము లి ట్లనిరి. 118

సీ. పన్నగంబులరాజుఁ బగవాఁడుఁ గూడి నీ
శయనంబుఁ బయనంబు సంతరింప
దుగ్ధవారాశికూఁతురు నాలుఁ గూడి నీ
శరణంబుఁ జరణంబు సవదరింపఁ
దామరపగవాఁడు దయితుండుఁ గూడి నీ
బడిచూపుఁ గుడిచూపుఁ [1]బరిఢవింపఁ
జందురుచెలికాఁడు సయిదోడు గూడి నీ
యుల్లంబు మొల్లంబు నుపచరింపఁ

తే. గంపమానమనోధ్యానగతులు మాన
కేకతం బున్నమునులకు నేకతంబు
లేక పొడగాన వచ్చునీలీల గాన
నన్య లేనాఁట ధన్యలే యంబుజాక్ష. 119

గీ. అనుచుఁ గొనియాడి వందన మాచరించి
మునులు సంతోషవార్ధిని మునిఁగి యాడఁ
గొలువునం దున్నయాదవకోటి యెల్ల
మొగుపుఁగేలు ఫాలంబున మోచియుండె. 120

గీ. ఇట్లు మ్రొక్కినమునియాదవేంద్రసమితి
సాతసము నొంద నరకునిఁ జంపువాఁడ

---

1 బరికరింప.

నందఱును జూడ నని పంత మూఁపుహారికి
మఱియు మ్రొక్కుచు సంయము ల్మగిడి చనిరి. 121

క. తదనంతరంబ రాముఁడు
మొదలగు యాదవుల కెల్ల మోదము వెఱిఁగొ
ఱది మొలవఁ జక్రధరుపై
వదలక వినువీఁ బుష్పవర్ష ము గురిసెన్. 122

ఉ. తోడన దివ్యగంధములతో సుఖశీతలమారుతంబు ద
ట్టాడవియ త్తలంబుగలయంతటఁగారు మెఱుంగుమూఁకకొ
జోడగుకాంతి పర్వమఱిచుట్టులఁబాయుతొలంగుమంచుబె
ట్టాడెడుమాట లుప్పతిలె నంతటిలో గగనాంతరంబునన్.

ఇంద్రుఁడు నరకునిదుండగములుని వేఁడింపఁ గృష్ణునికడకుఁ బోవుట.

క. ఈరీతిఁ దోఁచి నంతట
నైరావణదంతి నెక్కి యమరులతో జం
భారి చనుదేఁ యాదవ
వీరులు నిలుచుండి రధికవిస్మయమతు లై. 124

క. వాసవుఁ డేనుఁగు దిగి, సిం
హాసనముననుండి దిగి జనార్దనుఁ, డనోశ
న్యాస క్తిఁ గౌఁగిలింపఁగ
నాసభవారలకు ముదము నచ్చెరు వయ్యెన్. 125

వ. ఇట్లు పరస్పరపరిరంభణం బాచరించిన యనంతరంబ జంభా
రకుండు. 126

శా. రాముంగౌఁగిటఁ జేర్చి[1]సాత్యకిని నా ప్రద్యుమ్ను నక్రూరునిం
బ్రేమంబారఁగఁ గౌఁగిలించి వరుస బేర్వేర భోజాంధక

---

1 సత్యకసుతుఁ రాజేంద్రు నమ్యాహుఁ

స్తోమం బెల్ల వయోవిశేషగతి రాఁ దోడ్తోఁ బరీరంభలీ
లామాధుర్యమునఁ సుఖాంబునిధిఁ దేలం జేసెనెయ్యంబునన్.

మ. హరిచేయించినయర్ఘ్యపాద్యమధుపర్కాద్యోపచారంబులఁ
హరి సమ్మోదము మోమునం బొడమఁగా నర్ఘాసనాసీనుఁడై
కరమద్దేవుకపోలఫాల[1]చిబుకగ్రై వేయసంక్రీడకుం, దిరుగం
జేయుచు నొయ్యనొయ్యఁజెవికిందియ్యంబుగాఁబల్కుచున్.

క. సరసీరుహసంభవుచే
నరకుం డేవరము వడసి నమ్మినవాఁడో
పురములు గైకొని [2]కొఱఁకుల
తెరువులఁ బట్టించె నన్ను దిక్పాలకులన్. 129

వ. అంతనుండి. 130

చ. చొరనిబిలంబులుఁ వెడలఁజూడనిక్రఁతలుఁ గాలు రాపడం
డిరుగనిత్రోవలుఁ విడియఁ దీర్పనిగొందులు నాలు బిడ్డ లే
కరయనిరేలుఁ జీమ చిటుకన్నను విప్పనిమూఁకలుం బయిం
జిరుఁగనిచీరలుం గలవె చేరినయీసుకకోటి కచ్యుతా. 131

వ. నాతెఱంగు వినుము. 132

శా. లోకాలోకనగంబు[3]డింపలకుఁ గల్లోలాహతాంభోధివే
లాకుంజంబులకుం జనం జనఁగ నాలా[4]వెంత చింతాభరం
బాకంపంబు మనంబునం బెనుపఁగా నైరావతోచ్చైశ్శ్రవ
స్స్వీకారంబున దిక్కులం దిరుగ వచ్చెఁ దేవకీనందనా.

వ. అది యట్లుండనిమ్ము. 134

---

1 ఫలక. 2 కొండల. 3 డాపలకు (దెంపలకు; డింపులకు; చెంపలకు. 4 వేది.

క. ఇటమీఁద నాకు నరకుఁడు
కుటిలమతిం గీడు చేయఁ గోరెడు నతనిం
జటులతరచక్రధారా
త్రుటితశిరఃకమలుఁ జేయు తోయజనాభా. 135

క. ఈవైనతేయు నెక్కినఁ
గావింపఁగ రానిపనులుఁ గలవే నీకున్
గోవింద! తిరుగు నీతఁడు
దేవతలకుఁ దిరుగ రానితెరువున నైనన్. 136

చ. అనుడు జనార్దనుండు నరకాసురుఁ జంపుట కింత యేల నీ
కనిమిషనాథ! మ న్న బదరికాశ్రమతాపసపం క్తిముందటం
గినిసి ప్రతిజ్ఞ చేసి రణకేళికి నప్పుడ పోవువాఁడ నై
పనివడి నేఁ దఁ చితి సుపర్ణుని నాతఁడు వచ్చె నింతలోన్.

శ్రీకృష్ణుఁడు సత్యభామతో నరకాసురుని వధింపఁ బోవుట

ఉ. నావుడు నింద్రుఁడుబ్బ యదునాయకుఁడప్పుడ సత్యభామతో
నావిహగేంద్ర నెక్కి వివిధాయుధుఁ డై వియదంతరంబుపై
త్రోవఁ జనంగ నాతఁడుఁ దోడన యభ్రగజంబు నెక్కిసం
భావనఁ గొంతదవ్వరిగి పాసి చనం దనవీటిచోటికిన్. 138

గీ. హరియు మాహిష్మతీపురి కరుగుదెంచి
రక్షగాఁ జుట్టి తిరిగెడురాక్షసులకుఁ
దొలుత జముఁబొనసమునింటిత్రోవ చూపి
పాంచజన్యంబు చేనంది బలము మెఱసి. 139

గీ. కత్తివాతులతో నూరు గాచి తిరిగి
యాడు [1]మురుపాశెములఁ గాంచె నాఁటివేల
వానిలోనిపిశాచముల్ వచ్చి వచ్చి
పొదువ నన్నింటిఁ దునుకలప్రోవు చేసె. [చి [2]మాఁ

మ. కని శౌర్యమురుఁడంత నూర్కొని గదాఘాతంబులన్నొం
దనవార్ష్ణ్యద్భుతశక్తివై చుటయుఁ గోదండంబుసారించి య
ద్దనుజాఘాతి శితక్షురప్రమునఁ దత్కంఠంబు ఖండించి శం
ఖనినాదంబునభూనభోంతరభయోత్కంపంబుగావించినన్.

ఉ. అంత నికుంభుఁ[3]డెయ్యుకొనియాశుగముల్ దనమీఁదనేయఁదై
త్యాంతకుఁ డంతకంతకు గదాహతి నొవ్వఁగ సత్యభామదు
ర్దాంతమదంబుతో ఘనగదం గడు బెట్టుగ వైచె దైత్యున
త్యంతరయంబునన్ రుధిరధారలు గ్రక్కరణాంగణంబునన్.

క. ఆలోకించి మురాంతకుఁ
డాలోనన నెరపరంపరాంభోనిధిక
ల్లోలములఁ దేల్చి వానిం
గాలుని కందిచ్చె రౌద్రఘనవాయుగతిన్. 143

శా. కేలీచక్రముఁ డైనచక్రికిహయగ్రీవుండు మారొక్కఁన్న వా
భీలాయోధన మయ్యె నయ్యెడ శరప్రేంఖద్గళో ద్వేలకీ
లాలాలోలము చేసి వానితల నేలం గూల వైచెఁ జయ
శ్రీలోలుండుము దారిపంచజనుఁబం చెంవత్సహాయుండుగాన్.

వ. ఇట్లు విజృంభించి దనుజాంతకుండు. 145

---

1 మురపాశములఁ. 2 యం,తన చక్రం బటుమీఁద వైచుటయు. 3 డాదిగొని.

క. ప్రాగ్జ్యోతిషంబు గదిసి స
ద్భృజ్యోటుక్కృతులు లేక దితిజులమోదన్
దృగ్జ్యోత్స్న జేవురింపఁగ
దిగ్జ్యోగగనాంతరంబు దివురఁగ నార్చెన్. 146

క. విని కడఁగి యసుర లెనుఁబది
యెనిమిదివే లొక్కమొగిన యొత్తిన హరియుం
గినిసి విశిఖంబు లేసిన
మొనపడు గగనంబు మొయిలు మూఁగినమాడ్కిన్. 147

వ. ఇట్లు మధుసూదనుం డేయుసాయకంబులు గాలువలు గట్టి గట్టిమెయిమఱువులు సించియుఁ గాయంబులు నొంచియు, మర్మంబులు గీఱియు, మహీతలంబులు దూఱియుఁ, బ్రేవులు వెఱికియుఁ, బెనుమూఁకల కుఱికియు, సీసకంబులు వగిలించియు, శిరంబులు నొగిలించియుఁ, గైదువులు గఱచియుం, గరవాలంబులు సఱచియు, నెత్తురులు సిమ్మియు, నెఱ్ఱలు గ్రుమ్మియుఁ, జరణంబులు దొలిచియుఁ, జర్మంబు లొలిచియు, బాహుదండంబులు గత్తరించియు, బయ్ళ్లకు నొత్తరించియుఁ, బలుగండలు సెండియు, బరులురాసి మండియు, గుండెలు ద్రుంచియుఁ, గుత్తుకలు ద్రెంచియు, నురంబులు గాఁడియు, నరంబులు దోఁడియు, నుదరంబులు వ్రచ్చియు, నూరువులు గుదిగ్రుచ్చియు, మకుటంబులు విఱిచియు, మదంబులు చెఱిచియు, జంఘలు సెల(లి)సియు, జఘనంబుల బల(లి)సియుఁ, బాణులం బెనంగియుఁ, బ్రాణంబుల మ్రింగియుఁ, జట్టులు వాపియుఁ, జమత్కారంబులు మాపి

యుఁ, బైపయిం దోఁచిన నేచినదనుజబలంబు చలంబుకొని పోరి పోరిలోఁ దునుకలయ్యెనుఁ దుమురయ్యెను నింతింత లయ్యెను నిసుమంత లయ్యెనుఁ జిటుకుగ్గయ్యెనుఁ జిదురుప లయ్యెను మం చయ్యెను మడివంచయ్యెను రూపు చెడి తిరుగుడువడి వాహినులు చిక్కువడి చిందఱవందఱై మతిచెడి మల్లామడి యై యేపుడెగి [1]యవురు సవురై యనువుదప్పి యదవద యై యంతంత విచ్చి యరవరలై పాఱలేక పలపలనై వెఱఁగుపడి వెలవెల్లనై చిడువముడిపడి చెల్లాచెదరై పొడవడంగి ప్రోవునొక్కండై పోవిడిచినఁ బోయినపోకై పోయినం గని దనుజనాయకుండు తనమొన కభయదాయకుండై నిజకథ నిహితబహువిధసాయకుం డై చాలుఁ జాలుఁ బోకుపోకు నిలునిలు మని యదలించి కోదం డంబు ధరియించి గొనయంబుసారించి సారథికి రథవేగం బుపదేశించు సమయంబున. 148

క. కమ్ములఁ దవిలెడు నేనిక
కొమ్ములు నెమ్ములును సుభటకోటులయమ్ముల్
నెమ్మనమునూఁకు నెఱుపఁగ
నుమ్మలికపుఁగింకఁ గొంక కురవడి నేసెన్. 149

మ. దనుజుం డేసినసాయకంబులు గరుత్మంతుండు పక్షావళీ
ఘనకాంతవీథుల [2]నిలిచి వీఁక మేను వొంగంగ హరి
మ్మని జాడించినలాగు వేగమునుగా నాయంపచా లేసె నా
తనిపైసారథిపై హయంబులపయిం [3]దట్టాడఁ బెట్టాడుచున్.

---

1 యెప్పురుసట్టియు. 2 విజిచి. 3 దట్టాడు చిట్టాడుచున్.

సీ. క్రేగంటిచూపున [1]గిరిగొన్నసన్నగే
దంగిఱోకుల కన్నదమ్ము లగుచు
జడగొప్పులోను [2]నచ్చపుసజ్జకము లైన
విరవాడులకు వింతవిందు లగుచు
బిగువుఁజన్నులమీఁదఁ బెనుపడం బైనచెం
గలువక్రొవ్వీరుల సంగడము లగుచు
[3]గేలికి హరి వైవఁ గేలఁ దాలిచిన సం
పఁగిబంతికొనల జోపాప లగుచు

తే. [4]వేగ నరకాసురుం డేయువేగిరంపు
బాణములఁ బ్రాణములు సత్యభామ మేనఁ
గుసుమశృంగారముల కెల్లఁ గ్రొత్తసేయ
నెనిమిదిదెఱంగు లై సొబ గినుమడించె. 151

క. పగలిటిభానుఁడు వోలెను
ధగధగ యనుమొగము దివుర దనుజుం డేసెన్
జగదేకనాథుమీఁదను
దెగ నిండఁగ దిగిచి యొక్కదివ్యశరంబున్. 152

క. అరచందురుడెందములోఁ
జొరఁబాఱి వణంకుతోఁకచుక్కయపోలెన్
నరకుం డేసినబాణము
హరినిటలతటంబు నాటియల్లలనాడెన్. 153

సత్యభామ నరకాసురునితోఁ బోరాడుట

ఉ. కాఁడినయమ్ముచే సొలసి కంసవిరోధి శిరోధి వ్రేలఁ జే
యాడకమూర్ఛవోయె భుజగాంతకుఁ డొక్కఁడకొక్కలాగునం.

---

1 గెఱి. 2 న్నచంపకసజ్జక. 3 గెలిచిన. 4 వెఱచి.

దోడుగఁ దాలవృంతములఁ దూఁకొని చల్లనిగాలిచల్లఁ దో
డ్తోడనె సత్యభామ విభుఁడుం గనుఁగొప్పులు విచ్చెఁజెచ్చెరన్.

ఆ. అట్లు సేద దేఱి యరవిందనయనుండు
సత్యభామఁ జూచి చంద్రవదన!
శార్ఙ్గ మింద నీవు సమరంబె కోరు[1]దు
నవసరంబు వచ్చె ననుచు నిచ్చె. 155

ఉ. ఇచ్చినఁబొంగియచ్చెలువయింపుసుదెంపులలోనమానమున్
మచ్చరమున్ బెనంగ మురమర్దనుపై నరకాసురేంద్రుపై
నచ్చపుఁజాయలం గువలయచ్ఛదగుచ్ఛవిషచ్ఛటావళిన్
మెచ్చనివానిఁ గీలొఁకొలిపె మేలపుఁజూపుల వాఁడితూపులన్.

మ. గనయంబున్ గొనయంబు నెన్నడుముతోఁ గర్ణావతంసంబు
తోఁ,జనుదోయిం గనుదోయిసాయకముతోఁ సంధానహస్తం
బుతోఁ,జెనకం జేయుచు నేయుచుండె సతి లక్ష్మీభూతధై తే
యత,ర్జనగర్జారవజర్జరాంగరుధిరాసారంబు దోరంబుగన్.

క. అరవిందనయన శరముల
సరవిం దనయనువు చూఱఁ జాపము గుడుచై
పరివేషము గలచంద్రుని
సరివేషము దాల్చె మొగము జగము నుతింపన్. 158

చ. కమలముఖీకటాక్షకటకాముఖపాణినఖోపకారి వి
భ్రమమణిపుంఖరింఖదభిరామరుచుల్ గర మొప్పెఁ జెక్కులం
జెమటలఁ బత్త్రభంగములు చిందఁబవందఁబు లైనఁ దోన సం
భ్రమమున వీరలక్ష్మి సమరక్రమరక్షకు వ్రాసెనో యనన్.

---

1 చో.

శాసత్రాజిత్తనయాకరాంతరధనుర్జ్యారావ మైరావతీ
సూత్రానర్గళనిర్గత స్తనిత మై సుత్రామచాతప్రభా
పాత్రభ్రూలతికావిలాసముల కొప్పం గప్పు శాజ్ఞాంబుము
ష్ప్రతిక్రూరమహాశనుల్ దనుజరాడ్గాత్రంబు గోత్రంబుగన్.

సీ. తంత్రీవినోదంబు తడవు సైఁపనివ్రేళ్ల
గొనయంబు తెగలపైఁ గోరు కొసుట
యద్దంబుపిడి ముట్ట నలయుపాణితలంబు
లస్తకం బిజీయించు లావుకలిమి
చెలికత్తె నొత్తిలి చీర లేనియెలుంగు
సింహానాదంబుచేఁ జెదర కునికి
ప్రమదనర్తనకేలిఁ బ్రిధ్వంపనిపదం
బైదుతాణంబుల నలఁతఁ బడమి

తే. సోయగపుఁజిత్రరూపంబుఁ జూచుచోట
వేసరువిలోచనంబులు వికృతదైత్య
లక్ష్య మీఁజీంచుటయు మొక్కలం[1]పుగెలుపు
గైకొనియె సత్యభామ సంగ్రామసీమ. 161

ము. అరిఁజూచుఁ హరిఁజూచుఁజూచుకమలందందమందారకే
సరమాలామకరంద[2]బిందుసలిలస్యందంబు లందంబు లై,తొ
రుగంబయ్యెదకొంగొకింతదొలఁగం దోడ్తో శరాసారముఁ
దరహాసామృతపూరముం గురియుచుం దన్వంగి కేళీగతిన్.

ఉ. ఊఁచినకట్టి వంపనిపయోరుహలోచన మింట మంటలం
బూఁచినబాణజాలమునఁ బూర్వసుపర్వపురాణగర్వముఁ

---

1 పుఁదెంపు (బు దెలుఁప). 2 ఘర్మ.

వేఁచిచంచదమ్ము విపులవీరరసంబున నాత్మచిత్తమున్
దోఁచినచందమున్ దెలియఁ దోఁచిననచ్చర లిచ్చ మెచ్చఁగా.

ఉ. అక్కమలాయతాక్షి నరకాసురుపై సరి నేసె బాణముల్
పెక్కుదెఱంగులయ్యసుర భీకరుఁడై నడుమాఱుతూపులన్
గ్రక్కునఁ బార్శ్వమేడుసిశిఖగాఁబులనొంచిన సత్యభామ గెం
పెక్కినమోము లేనగవుటీరికలం దళుకొత్త నత్తటిన్.

గీ. [1]గొడుగుకామయు విల్లుసుఁ బడగతోన
తుమురు సేసి రథ్యంబులఁ దునిమి వైచె
నతివ యతఁ డొండుకోదండ మందికొన్న
నటకె వేఁటె విల్లెత్తిన విఱుగ నేసె. 165

క. గద విసరి వైచె నరకుఁడు
వదలక సతి దునిమె శక్తి వైచెను దితిజుం
డది ముదిత దుమురు సేసెను
దుదిఁ బరిఘము వైచె నతఁడు దొయ్యలి విఱిచెన్. 166

మ. సతి వ్రై తేయపతిన్ని శాతవిశిఖాసారంబుల నొంపఁ దే
వతులుఁ సంయములున్ను తించిరఁ తినాస్వామోక్షితత్రాతను
ద్ధతినేసెం [2]దలనేలఁగూలనొకట్ట వ్రై క్ష్యంతకుండిచ్చెలా
లితకంఠాభరణంబుతో నతివకుఁ లీలాపరీరంభమున్. 167

ఉ. ఏఁచు సుపేంద్రునిఁ బదక మిమ్మని రుక్మిణిమున్న, దేవుఁడుం
బూఁచినపూఁపుదప్పటకుఁబోకులఁబోవుచునుండునమ్మెయిఁ
డాఁచినసొమ్ము చేరె నిచటఁ మదిఁ గోరనిసత్యభామకుఁ
నోఁచినవారిసొమ్ము లవి నోమనివారికి వచ్చునే ధరన్. 168

---

1 గొడగు. 2 దెగనిండ గోల.

వ. ఇవ్విధంబున సత్యభామచేసినసంగరంబునకు సంతోషించి.

గీ. చెలువచెక్కుల నెలకొన్న చెమట దుడిచి,
తరుణినుదటఁ బైకొన్నకుంతలము లొత్తి,
రమణికుచమధ్యమునకు హారములు ద్రోచి,
పొలఁతిపయ్యెదకొంగు పైఁబొందుపఱచి. 170

మ. హరి యక్కామినిచేతివిల్లుగొని యేయం జొచ్చినఁ ధీరుఁడై
నరకుం డొండుశరాసనంబు గొని యన్యస్యందనం బెక్కి వే
తొరిగించెఁశరముల్ మురారిపయినైదుఁ రెండురెండై దులు
న్నరి నైదేసులు సత్యభామయెడలఁ సోపర్ణగాత్రంబునన్.

క. క్రమ్మఱి నేడుశరంబుల
నమ్మురరిపు నేసె విభుఁడు నద్దనుజాని చా
పమ్ముఁ దుమురు సేసెను ర
థమ్ముల సారథిని నంపథారలఁ బొదివెన్. 172

గీ. తనరథమునుండి యద్దైత్యవిభుఁడు
దాఁటి దనుజాంతకుని యురస్థలము వ్రేసి
తిరిగి [1]గరుకుని నడిచి యేతెంచి తోన
పరిఘమున వైచె నది శౌరి పగుల నేసె. 173

శా. తూలన్ వై చెసురారియొండొరులమీఁదంబాఁకయయ్యిద్ధలు
నైశ్శబ్దనోకహాముద్గరంబులను బాశప్రాసఖడ్గంబులన్
శూలవ్రాతగదాకదంబపరశుస్తోమంబులన్ భిండివా
లాలీఢట్టిసమాలికాపరిఘసాహస్రంబులం బోరుచున్. 374

---

1 గరుడసి.

శ్రీకృష్ణుఁడు చక్రము ప్రయోగించి నరకుని సంహరించుట

ఉ॥ అంతట దానవాంతకుఁ డహంకరణంబునఁ బేర్చి వేడ్కతో
వింత యొకింత సూపి పృథివీతనయుం దనయుగ్రచక్రవి
క్రాంతికి నిందుచేసె సదరంబుగ డెందము దాఁకి వ్రక్కలో
క్కంతగ నేలఁగూలె దనుజాకృతిత్రాసునఁదూఁపభూతముల్.

వ. ఇట్లు. 176

చ. అతిశితచక్రధార నర కాసురు వ్రక్కలు చేసి డాసి వై
వతపతి కింక రక్కసులవాఁడిమిపోఁడిమిమాల్చి గెల్చి యూ
ర్జిత విహగేంద్ర పక్ష పరిశీతల మారుత చారుతా నివా
రిత సమరాంత సంతత పరిశ్రమముఁడై హరియున్నయత్తఱిన్.

సీ. మూఁగువాఁనిచంద్రమండలంబునుఁ బోలె
వదనారవిందంబు వన్నె దఱుఁగ
మకరందమున నిండుమధుకరంబులుఁ బోలె
నేత్రోత్పలంబులు నీటఁదేల
నెఱి దప్పి వ్రాలిన నీతిమేఘమువోలెఁ
గచభారబర్హ మగ్గలను వీడఁ
దొడఁగి చాలఁ జలించు తొండంపుఁగవవోలె
నూరురంభా స్తంభయుగము వడఁక

తే. గడఁక లేనితనూవల్లి ఘర్మజలము
దళముగాఁ జిందఁ జెందనితాల్మితోడ
వగపుచిత్తరువో కళాళముకరువో
యనఁగ నొకకాంత గానంగనయ్యె నంత. 178

వ. ఇవ్విధంబున నవ్వామలోచన వసుదేవనందనుముందటనిలిచి.

శ. అమరారి చెవులముందఱ
గొమరారి వెలుంగునమృతకుండలముల న
త్తిమిరారిద్వ్యయ మన నె
త్తి మురారికిఁ జూపి యపుడు దెలియఁగఁ బలికెన్. 180

ఉ. ఏను వసుంధరఁ యదుకులేశ దయాకర సూకరాకృతిం
బూనిననాఁడు నీవు ననుఁ బొందినఁ బుట్టినవాఁడు వీఁడు నీ
చే నపరాద్ధుఁ డైన మఱి చెప్పెడి దెవ్వరి కింకఁ గింక లో
నూనఁగ నీక కుండలము లొప్పఁగ నొప్పన గొమ్మ క్రమ్మఱన్.

గీ. అకట యిచ్చినవాఁడు దయ్యంబ కొన్న
వాఁడు దయ్యంబ దీనికి వగవ నేల?
కాలపా[1]కంబు దప్పింపఁ గమలనాభ!
నానుదుఃఖప్రలాపంబునకుఁ దరంబె. 182

శ. తనయుని[2]కి పదిలముగ నా
తనయునికిం గలుగ దితనితనయునిఁ కైనఁ
వనజోదర యాదరమునఁ
గనుఁగొని ప్రాగ్జ్యోతిషంబు గరుణింపఁ దగున్. 183

మ. దివిజుల్ దల్లడిలం దదీయజనయిత్రీకుండలద్వంద్వముం
జెవులం బెట్టికొనంగ రూ పగుటసూచెం గాని యాతప్పు వీ
చెవులం బెట్టి కొనంగ రానిపురి గాసిం బెట్టి కట్టిండివా
సవుఁడెట్టుం దనుఁజంపఁజాలుటితఁ డిచ్చంజూడఁడిం ద్రానుజా.

గీ శత్రులకుఁ బుత్రులకు నొక్క సంద మగుట
పెద్దలకు మంచిగుణ మని పేరుకొ'నఁగ

---

1 శంబు దప్పదు...నకుఁ దలంచి. 2 కిం బదిలము.

సకలదానవసంఘుంబుఁ జంపినట్లు
కొడుకుఁ జంపితి మునికోటికోర్కిదీర్ప. 185

క. అట్టేల జగము లన్నియుఁ
బుట్టింపం బెంపఁ ద్రుంపఁ బురుషులు మిగు లై
పుట్టిన వేలుపవట నా
పట్టియెడం దగునె నడిమిపని మానుటకున్, 186

గీ. కన్నమోహంబు విడువదుగాన యేను
వగపుమై నెంత దూరిన వనజనాభ
నెలవులే దింక గతజలసేతుబంధ
నంబు చేసిన నాదట నవ్వుఁబాటు. 187

[1వ. అనిన విశ్వంభరుండు దేవీనరకాసురునకు వగవంబనిలేదు. వాఁడు సురమునివర్గంబునకు నెగ్గు చేసెం గావున వధియింప వలసె దుష్టశిక్షణంబును శిష్టరక్షణంబునుం జేయ నవతరించిన నాకుం బుత్రమిత్రాదు లని చూచుట ధర్మంబు గాదియర్థంబు సీయొజోంగినదియ యదియునుం గాక కాలంబు గడవ నెవ్వరికి నశక్యం బని యూఱడిలం బలికి నరకాసుర తనయుం డగుభగదత్తునకుం బ్రాగ్జ్యోతిషం బొసంగి వసుంధరాకాంత వీడ్కొని నిజపురంబునకభిముఖుం డై చనుదెంచు సప్పుడు వైనతేయుండు నభోమండలంబున మురళిభంజలి కాసుడాలవలితంబు లనుగతివిశేషంబుల రా నమందానం దంబున రైవతకసమీపంబునకు వచ్చుటయు హరిరాక యెఱింగి బలభద్రసాత్యకిప్రముఖసోదరులు బ్రద్యుమ్నసాం

---

1 ఈవచనము శ్రీవీరేశలింగముపంతులుగారి ముద్రణమున నున్నది. మాచినవ్రాత ప్రతులలో నయి గీతపద్యముమఱకే కలదు.

బానిరుద్ధాదిపుత్రపౌత్రవర్గంబును యదువృష్ణిభోజాంధ
కానీకంబునుం జతురంగబలసమేతంబుగా నెదురొక్కనుట
యుం బరస్పరవాహనావతరణంబులు చేయునెడం గృష్ణుండు
బలభద్రునకు నమస్కరించి గాఢాలింగనమ్ముఁ జేసి తనకు
మ్రొక్కిన సాత్యకి ప్రద్యుమ్న సాం బానిరుద్ధాదుల దీవించి
యదు వృష్ణి భో జాంధక వర్గంబులం దగుతెఱంగుల నా
దరించి బలభద్రాదులు నిజవాహనంబు లెక్కం డానును
గరుడాధిరోహణంబు చేసి వందిమాగధసందోహ స్తుతిరవం
బులును వేణువీణాగానంబులుఁ భేరీమృదంగాదినిస్వనంబు
లును రోదోంతరాళంబు నిండ నిండుఁ బేడుకతోఁ బురప్రవే
శంబు చేయునెడం జంద్రశాలికల బాలికలు నేసలు చల్లం
జామరాసిలంబులు మార్గశ్రాంతి నపనయింప రాజమార్గం
బు డఱసి నిజమందిరతోరణంబున సుపర్ణావతరణంబు చేసి
సకలజనంబుల నిజవాసంబులకు ననిచి సత్యాసహితంబుగా
నంతఃపురంబునకుం జని సముచితవ్యాపారంబుల సుఖంబుం
డె ననుటయు విని యభిమన్యుపౌత్రుండు సంతోషపులకిత
గాత్రుం డై ముసీంద్రా తరువాతివృత్తాంతం బెఱింగింపు
మనుటయు. 188

[1]శా. పారావారసగాధిరాజతనయాపాంగేక్షణోదంచిత
శ్రీరాజత్ఫులకావళీవరతనుప్రీతిప్రకాశాంతరా
కారుణ్యామృతవర్షిభాషణపథా కళ్యాణరత్నాకరా
దూరీభూతతరాంతరాయనిచయా దష్టాత్తశిక్షాపరా. 189

---

1 ఈపద్యము షష్ఠాశ్వాసాంతమందునున్నది.

క.[1] చక్రపరశ్వథయుతదో
ర్వ్యక్రమజితదానవేంద్ర వివిధవినోదా
పక్రాంతహృదయ భావ్యా
శక్రప్రముఖామరౌఘ సతతనిషేవ్యా. 190

మాలిని.—

జలధిగిరినివాసా చంచదుద్యద్విలాసా
విలసితదరహాసా వృత్తసచ్చిద్విలాసా
ప్రళయబహుళరూపా పండితాంతఃప్రదీపా
దళితవివిధపాపా దైత్యసంహారికోపా. 191

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతంబైన శ్రీమహాభారతకథానంతరంబున శ్రీమత్సకలభాషాభూషణసాహిత్యరసపోషణసంవిధానచక్రవర్తిసంపూర్ణకీర్తి నవీనగుణసనాథ నాచనసోమనాథ ప్రణీతంబైన యుత్తరహరివంశంబునందు బ్రథమాశ్వాసము.]

---

1 ఈరెండు పద్యములు పంచమాశ్వాసాంతమందున్నవి.

ప్రాతప్రతులలోఁ బ్రథమాశ్వాసము సంపూర్ణము గాకుండుటచే శ్రీ కం. వీ. గారో మఱెవరో వచనమును గ్రొత్తగ రచియించియు, శి. ఆశ్వాసములనుండి యీమాశ్వాసాంతపద్యములఁ గయికొనియుఁ సంపూర్ణపఱిచియుందురు.

శ్రీ హరి

ఉత్తర హరివంశము

ద్వితీయాశ్వాసము



పార్వతీకుచాగ్ర
రోపితము క్తేందుకాంతరోచిర్నిచితా
కూపారశైలహరణ
[1]ప్రాపితమణిరుచిసనాథ హరిహరనాథా! 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

మ శరతల్పంబున నున్న శాంతనవునా[2]జ్ఞం దత్పరుండై యుధి
ష్ఠిరుతో నగ్గునుఁ డిట్లనున్ హరిఁ బ్రశంసింపంగ[3]రా రేమునీ
శ్వరులున్ ద్వారకకేఁగుబోయితిఁ గదా సంబంధులంజూడనా
డరుదా దేవునియందుఁగంటి నొకకృత్యం బెప్పరుం జేయరున్. 3

క. ఆపట్టణమున నుచిత
వ్యాపారతఁ గుకుర వృష్ణి యదు భోజ సమూ
జాపాదితపూజుఁడ నై
యాపురుషోత్తమునిఁ గొలిచి యే నున్నయెడన్. 4

---

1 వ్యాపారణరుచి. 3 జ్ఞాత. 2 లే.

{ శ్రీకృష్ణునియొద్ద కొకబ్రాహ్మణుఁడు వచ్చి తనకుమారుని రక్షింప వేఁడుట. }

క. ఒకనాఁ డొకశాస్త్రములో
నొకక్రతు వొకనాఁటిదీక్ష కొనరినఁ గని థా
ర్తికుఁ డాహరి యది గైకొని
యొకచో నుండంగ విప్రుఁ డొకఁ డేతెంచెన్. 5

చ. అకట కుమారులార కడుపార మిముం గని పాఱవై చుత
ల్లికి నటు సూచుతండ్రికిబలే తొలుబొమ్మున లేవునోములూ
రక నసుఁ గన్నఁ బ్రామి విధిరత్న పుబొమ్మల నాఁచికొన్ననా
మొకమున ప్రేలుచున్న యవిమువ్వ్యగమూర్తులునంచునార్తుఁ 6

క. వెడ వీఁడెడుదోవతియును
బెడతలచేతులు వడంకు పెదవులు తూఁగా
డెడువెండ్రుకలును బైపై
వెడలెడు కన్నీరుఁ గలుగు వేషముతోడన్. 7

క. ముందట నిలిచి మురాంతక
మందరధర భక్తలోకమందార దయా
కందళితహృదయ సుమని
వందితపాదారవింద వసుదేవసుతా. 8

గీ. దేవదేవ రక్షింపవె దివ్యమూర్తి
యనుచుఁ బలుకునవ్విప్రునియార్తభంగి
చూచు[1]మురవైరి శోకంబుఁ జూడలేక
వెడలె నాకసు గన్నీరు వేయు నేల. 9

---

1 నప్పుడు మురవైరి చూడ్కి కేల.

వ. అట్టియెడ దేవదేవుం డమ్మహీదేవున కిట్లనియెఁ. 10

క. ఏలయ్య భూసురోత్తమ!
దూలెదు నీయట్టివార దుఃఖాంబుధిలోఁ
దేలుదు రే మముబోంట్లకుఁ
దాలిమి లేకున్నఁ దెలుపఁ దగువా రయ్యున్. 11

క. మేలుం గీడును వచ్చుం
గాలముతో రెంటిచేతఁ గలఁగరు ధీరుల్
తేలుచు మునుఁగుచు నితరులు
జాలిం బడుదురు వివేకసంగతి లేమిన్. 12

వ. అనుటయు నవ్వాసుదేవునకు భూసురోత్తముం డిట్లనియెఁ.

క. ఓపురుషోత్తమ! యెట్లు ప్ర
లాపింపక యుండుదుఁ జలంబున విధి నా
పాపల మువ్వురఁ దోడ్తోఁ
జూపోపక చంపెఁ దత్ప్రసూతిదినములన్. 14

మ అవి యెల్లం గడచన్న నేఁడు దుదగా నస్తోకక్షత్రంబు గౌ
రవముఖ్ మోదముఖేదముఖ్ బెరయగర్భంబిమ్ములందాల్చినఁ
నవమాసంబులు నిండె గుండెవగిలెఁ నాకంతలోఁగొంతలో
కవినోదంబుల కీఫలంబు చవి [1]దక్కంజేసి రక్షింపవే. 15

సీ. తడి యొత్తుచీరతో దాది కౌఁగిటఁ జేర్చి
చూపంగఁ గన్నారఁ జూడ నైతిఁ
దడవి యూడకమున్న, తట్టాడు మని పట్టి
వడఁకంగ నెజ్జపై వ్రాల్వ నైతి

---

1 దాఁకం.

నల్లంతదవ్వుల నప్పలప్ప లనంగ
నెమరుగాఁ బఱతేర నైత్త నైతి
వియ్యాలచే నిచ్చి వేడుక నను వారు
తిట్టింప విని దప్పి దేర నైతి
తే. నకట మిథ్యామనోరథుం డైతిఁ గాని
కొడుకులం గని దమవారు గొండనేయ
నుండ లేదయ్యె సంపద లుబ్బె నేని
లేబరమ కాదె బిడ్డలు లేనిబ్రతుకు. 16

క. ఈగర్భము రక్షించిన
నాగౌరవ మేమిఁ జెడక నారాయణ! నా
నాగుణసంపన్నులలో
సాగుదు నటు గాక యున్న సమయుము వగలన్. 17

చ. అనుఁడు నొకింత లేఁతనగవాననపద్మము గారవింప మ
న్ననఁ గృప సేయునేఁ డొకదినంబునుదీక్షితుఁడైననాకు; రా
ననువగు నెల్లి భూసురకులాగ్రణి! యిన్నివిధంబులందు నీ
తనయునిఁ గాతు, నన్నహరిఁదప్పకచూపియతండు దీనుఁడై.

ఉ నేఁడు ప్రసూతికాలమున నీవు గదాధర! మద్గృహాంబునన్
వాఁడిమితోడ నుండి జమువాకిలి గట్టి మదీయసంతతిం
బోఁడిమితోడఁ గాచి ననుఁబుణ్యునిఁ జేసినఁగాక యింతలో
మాఁడిన నేమి చేనెవపు మంత్రపునీళులు సల్లవచ్చునే. 19

అర్జునుఁడు విప్రార్భకరక్షణార్థము తా నడుగఁ గోరుట.

క. అనవుడు నెనఁ జింతిల్లిన
వనజాక్షుని తెఱఁ గెఱింగి వసుధామరుప్ర

ర్థన దీర్ప నన్నుఁ బనుపుము
పనివినియెద నంటి లావుఁ బంతము మెఱియన్. 20

మ. విని విశ్వంభరుఁ డల్ల నవ్వి కరుణావిర్భూతచేతస్కుఁ డై
నను బ్రీతిం గడగంటఁ జూచి విజయా! నా చేత[1] నెబ్బంగినే
పని యైనం గడతేఱుఁగాని యిది నీపంతంబులం దీఱునే
యనినఁ మో మరవాంచితిఁ వినయలజ్జా యత్తచిత్తుండనై.

మ. ధరణీదేవునిదైన్యముఁ నిజసనోదర్శ్రీయానిష్ఠయుఁ, విర
[2]సోల్లాసమదాననావనతియుఁ వీక్షించి పద్మాక్షుఁ డు,ద్ధురతం
దోర్దోర్దోనిపాస్ఫురాముఁడును బ్రద్యుమ్నుండుఁదక్కంబురం
దరపుత్త్రా మనవీటిలోనఁ గలయోధవ్రాతముఁ నావుడున్.

మ. యదు వృష్ణ్యంధక భోజ సైన్యములతో నభ్రంకషారావభి
న్నదిగంతద్వీపమండలుండనయి కృష్ణశ్రీపదాంభోజముల్
మదిలో నిల్పి మహీసురావసథ మ్యగ్రామమధ్యంబునం
బదిలుండై తఁ బ్రసూతివేళయమునిం బ్రత్యర్థిరాఁజూచుచున్.

క. ఎఱిసంజ దాసనంబుల
తెఱఁగయ్యెను, గూబ లెల్లదెసలఁ జెలంగెఁ,
వఱిడు లఱిచె, నుల్కలు వడె,
నెఱి చెడి సురగాలి విసరె నిలువక పెలుచన్. 24

గీ. అట్టిరొడ సైన్య మెల్లఁ గట్టాయితంబు
చేసి [3]యేనును గాండీవశింజినీని

---

1 నీచేతనే. 2 లో. 3 యేనుగాండివము శింజినినినాద, భరితభధరితభూ.

నాద మేదుర భూనభోంతరుండ నగుచు
[1]నస్మహీదేవునిగృహాంగణమ్మునందు. 25

ఉ. ఉండునెడ భయంబున మహోద్ధతిఁ గొందఱు వచ్చిపట్టుప
ట్టుం డిటతెండు పొండని కఠోరభసంబున నాడుమాటలుం
బాడియుఁ బొల్లవోయెనని బ్రాహ్మణిలోపలనేడ్చ నేడ్పనొం
డొండ కడంగితచ్ఛిశువు నుద్భవముఁ మరణంబుఁ దెల్పినన్.

స్రగ్ధర. గాండీవారావధుంపాఘుటితభయదివౌకఃపురాంతఃపురం
ధ్రీ,గండాభోగస్రమాంభఃకణకలుషితగంగాతరంగాభిషం
గా,ఖండాస్తాఖండపాలీ కబళితసకలాకాశసీమానిశాంతో
ద్దండాతిక్రాంతగర్భాంతకయమభటసంతానముంగాననైతిన్.

గీ. పోయె బాలుండు యదువృష్ణిభోజబలము
జిన్నవోయెను జూడ వచ్చినజనంబు
డించి పోయెఁ మదీయగాండివము లజ్జ
వోయెఁ గొనిపోయె [2]భూసురపుత్త్రు జముఁడు. 28

వ. ఇవ్విధంబున గాండివస్ఫులావు వస్ఫయినం గ్రస్ఫునుస్ఫలికం
బున విన్న నైననన్నుం జూచి యవ్విప్రుండు. 29

{ నిజకుమారుని యముఁ డపహరింపఁ గా
బ్రాహ్మణుఁ డర్జునుని దూఱుట }

క. ఓపార్థ! నిన్ను నమ్మితిఁ
బాపని రక్షింప కిట్లపార్థుఁడ వైతే
నాపాలిపారిజాతము
గోపాలకచక్రవర్తిఁ గొని రా నైతిన్. 30

---

1 కణఁగి శరణీసురునిగృహాంగణమునందు. 2 గడసారెవోయె శవము.

చ. పిలిచితి నన్న నిన్ను నతిభీతుఁడ విప్రుఁడ నమ్మినాఁడ నీ!
పలు కన్నతంబుగాఁదగునె పాఱెడుబండ్లకుఁ గాళ్లుసాఁపఁగా
నలవడు నన్న పోటుమగఁ డై యిటు చేసితిగాక యాసతో
నిలుతు మురారి న న్నచట నీళులముంచినఁ బాలముంచినన్.

క. మే లైనను గీ డైనను
నాలవపా [1]లాభలము ధనంజయ రక్షా
శీలునకుఁ జేరు నీ వీ
బాలుని రక్షింప [2]వట్టిఫల మందఁదగున్. 32

క. నీ వేమి సేయు దీగాం
డీవము నీ కిచ్చి [3]యిమ్ము డెప్పర మైనన్
లావు గలదంచుఁ బలికిన
భావముచేఁగాదె కోలుపడితిఁ గుమారున్.

గీ. అనుచు ననుచారి యై విప్రుఁ డరుగుదేఱఁ
దేర గాండివ మిడి యస్మదీయమహిమ
మహిమ డుంగ మడుం గగునమనసు మాయ
మాయ గన్నులఁ గ్రమ్మఁ గ్రమ్మఁటితి నేను. 34

క. ఈరూపునఁ బొలివోయిన
వీరముతో వృష్ణిభోజవిభు లేతేరన్
ద్వారవతి కరిగి నిలిచితి
నారాయణు నెదుర ఖేదనమ్రముఖుఁడ నై. 35

---

1 లరయఁగా. 2 నట్టిఫల మందఁదగున్. 3 యితఁడు...గలఁడంచు.

{ విప్రకుమారుల నుజ్జీవింపఁజేయుటకై కృష్ణుఁడు పార్థసహితముగాఁ బోవుట }

సీ. అట్లున్న నన్ను నొయ్యన గారవించి యా
భూసురోత్తముఁ జాల బుజ్జగించి
నీకుమారకుల నేలోకంబునం దున్నఁ
దెత్తు; నీ కిం తేల ధృతి గలంగ?
ననుచుఁ బీతాంబరుం డనుపమాభరణుఁ డై
శార్ఙ్గ కౌమోదకీ చక్ర నంద
కాది ప్రహరణంబు లరదంబుపైఁ బెట్టి
దర్వీక రాహితధ్వజము మెఱయ

తే. దారుకుని డించి సారథిత్వంబు నాకు
నొసఁగి భూసురసహితుఁ డై యొప్పు మెఱసె
గృతనలాహకసైన్యసుగ్రీవమేఘు
పుష్పసన్నాహ మగురథంబున మురారి. 36

వ. ఇవ్విధంబున వసుదేవనందనుండును నేమును రథగమనోచి
తం బగుపథంబున విततమనోరథుల మై వెడలి మద ముదిత
మాధవ మహిళా మంజు శింజాన మంజరీ కోలాహల హళ
హళిత హంస సందోహ సందిహ్యమాన కుముదదళాళింద
కళిందనందనీసందర్శనంబువలనను లాటీవధూటీ కటక
నికట విశంకట తట నట త్కారస సంచయ చంచుపుట విపా
టిత కమల ముకుళ పుట కుటీర పటీయః కేసర కడంగరీయ
భ్రమర విభ్రమ భ్రమణ భాసుర భాగీరథీవిలోకనంబువల
ను మనంబు రంజిల్ల మచల్లకంబు మట్టి మ్లేచ్ఛంబు మెట్టి

దరదంబు దాఁటి కాశ్మీరంబు గడచి సైంధవం బనుసంధించి
నారదంబు పరిభ్రమించి హిమాచలం బెక్కి హేమకూ
టంబు ద్రొక్కి నిషధం బతిక్రమించి నిమిషంబున. 37

చ. కదిసితి మంత దంతపరిఘుద్విపఖండితజేవదారువ్రు
మదనవినోదకంధళితమానసమానసవాసభీరువ్రుం
బ్రదరపదాచ్యుతక్రకచపాటితలస్తకదేశచారువ్రు
ముదితచమూరువ్రు ఫలితమూలనమేరువు నాసుమేరువున్.

గీ. కడచి వర్షాచలంబునుం గడచి మఱియు
నెడ నెడం గలవిపినంబు లేఱు లద్రు
లన్నియును దాఁటి కంటి ముద్యత్తరంగ
నాకడోలాకరంబు రత్నాకరంబు. 39

గీ. అతఁడు నెదురుగ వచ్చి మురాంతకునకు
నర్ఘ్యమిచ్చి లోకేశ నా కానతిమ్ము
చేయఁ గలకార్య మనుటయు సింధురాజ
తెరువు [1]విడు నాకు నుత్తరదిశకు ననిన. 40

ఉ. నావుడుఁ గంసవైరికిఁ బ్రణామముచేసి పయోధి యిట్లనుఁ
దేవ భవన్నియోగమునఁ దేఁకువదప్ప దొకండు నాపయిం
బోవఁగ లేఁడు కాల్నడ విభుండవు నీవు చనంగ నంతయుం
ద్రోవ యగున్ సమాశ్రితుఁడు దూలిన నెవ్వగసీకుఁబుట్టదే.

గీ. అనుడు విప్రార్థమై నాకు నరుగవలసి
త్రోవ వేఁడితి మఱి నిన్ను దేవతలకుఁ

---

1 విడుము నా కుత్తరదిక్కు కనియె.

దేటి చూడంగ రా దన్నఁ దెలిసి జలధి
రథము చనునంత శోషింపుఁ బథము గొనుము. 42

చ. అసుడు మురారి యిట్లను మహోంబునిధీ! తగదింక నింక నీ
కనితరగమ్యధైర్యము ననర్ఘ్యమణిప్రకరంబు నెవ్వరుం
గనుఁగొన నేల నేల నొడికంబుగ నేఁగినమాడ్కి నాహరుల్
చనియెదునంబుపూరముశిలాసదృశంబుగఁ జేయునావుడున్.

క. ఆపాఠావాహము లా
యా పై రథ మరుగునంత త్రోవ విడిచినఁ
వే పఱపితిఁ దురగములఁ గ
ళాపాండిత్యంబు హరితలంపున కెక్కన్. 44

వ. ఇత్తెఱంగున నుత్తరసాగరం బుత్తరించి చిత్తం బలర గంధ
మాదనంబు సేరి. 45

గీ. వచ్చునెడ జయంతం బన వైజయంత
మనఁగ నీలంబు నా రజతాచలం బ
నఁగ మహామేరుకైలాసనగము లనఁగ
నింద్రకూటంబు నా వచ్చె నేఁడగిరులు. 45

గీ. వివిధవర్ణరత్నప్రభావితతి మెఱయఁ
దమ్ముఁ బనిపంచు మనిన మాధవుఁడు భూధ
రములఁ గృపఁ జూచి మాయందు రథము నడవఁ
దెఱపి యిం డన్న నవియు నత్తెఱఁగు చేసె. 47

క. అంతట నేడునగంబులు
నంతర్ధానంబు [1]చేసి యట చనఁగా న

---

1 చేసె నట.

త్యంతభయంకరకర్దమ
సంతమసంబున రథంబు సాగక నిలిచెన్. 48

మ. మఱియుంజీకటికొండచందమయిన మాకెల్లఁబాతాళము
ద్దఱియంజొచ్చు తెఱంగుదోఁచెనచటఁ దైత్యాంతకుండుద్ధతి
న్నఱకెం దత్తినిరంబు నంబుధములోనం దోఁచుదంభోళిద
1గ్గఱుచుట్టం బన విక్రమక్రమణచక్రక్రీడ శోభిల్లఁగన్. 49

శా. ఆకాశంబు వెలుంగఁ దోఁచె నట పో నత్యద్భుతాకారుఁడై
రాకాచంద్రదివాకరానలశిఖారత్న ప్రభాజాలరే
ఖాకాంతిం బురుషుం డొకండచట లోకం బెల్ల నిండించినన్
మాకన్నుంగవ లిట్టిరూపమని నమ్మం జాలవయ్యెన్న పా. 50

క. నను నవ్విపుత్రిని నచ్చో
నునిచి జగన్నాథుఁ డఖిలయోగనిధి జనా
ర్దనుఁ డాతేజములో2నం
జనఁ జొచ్చె న్మగుడఁ దెచ్చెఁ జచ్చినసుతులన్. 51

తే. ఎవ్వఁ డేయేఁట బుట్టె నయ్యేటిశిశువయసు
సుతుల మువ్వుర నాఁడు గన్నతనిఁ గూర్చి
యిచ్చె నలువురసుతుల మహీసురునకు
వచ్చితిమి ఋణంబున ద్వారవతికి నేము. 52

— ఆ కృష్ణుఁడు విప్రకుమారులఁ దెచ్చి యిచ్చి ద్వారకకు వచ్చుట. —

మ. దివసార్ధంబునఁ బోయి వచ్చుట ధరిత్రీనాథ చిత్రంబు భ
క్తవిధేయుం డగుదేవదేవుని ప్రసాదం బెట్టిదో యేముబాం

---

1 గ్గఱుచందంబున. 2 జొచ్చెను దెచ్చెఁ జచ్చినట్టిశిశువుల మిగుర్చఁ.
3 ప్రాయమైన.

ధవులంగ్రమ్మఱఁ జూడఁగంటిమి ప్రమోదంబారనద్దేవుఁడుఁ
వివిధార్థంబులతోడ వీడుకొలిపె న్వీపుల్ం గృతాహారునిన్.

ఆ. బంధుభోజనంబు భాస్కరపూజయుఁ
బొందుపడఁగ నేనుఁ బొత్తు గలియఁ
గెలన వృష్ణిసాత్యకులుఁ బంతి గుడువంగ
యదుకులాబ్ధిచంద్రుఁ డారగించె. 54

వ. తదనంతరంబ సభామండపంబున నుచితకథావినోదంబులు
సలుపు చున్న యన్నారాయణునకుం బ్రణమిల్లి మెల్లన
యిట్లంటి. 55

తే. సాగరమునీరు పేరుట శైలకులము
తెరువు లిచ్చుట చీఁకటి నఱికుపడుట
దివ్యతేజంబు దోఁచు టద్దిట్టి నీవు
సొచ్చుట కుమారులం గొని వచ్చుటేమి ! 56

క. అతిదూర మైనమార్గము
కతిపయపదగమ్య మైనకతమునఁ దెలియ నా
నతి యీవే యనుడును స
న్నుతిఁ గైకొని దానవారి నా కిట్లనియెన్. 57

సీ. అపుడు తేజోమయం బైనయూపంబు మ
త్ప్రకృతి యందుఁ జరాచరంబు దోఁచు
మడుఁగు నప్పురుషుండు మద్దర్శనకుతూహ
లముగ నవ్విప్రబాలకుల మ్రింగె
వారు కారణముగా వత్తు నే ననియంధ
తమసంబు నేన భేదకుఁడ నేన

యచలంబు లేన రంత్రాపాది నేన పా
గర మేన సంస్తంభకారి నేన.

తే. పంచభూతాత్మకంబు ప్రపంచ మిందుఁ
గలిగినది లేనియది లేదు కల దనంగ
నున్న యదియెయు సర్వంబును నుచితగమ్య
మిది రహస్యంబు దెలిపితి నెఱుఁగు పార్థ. 58

తే. అక్షరత్రయరూప మై యఖిలయోగ
మూల మగుప్రణంబు నామూర్తి సుమ్ము
నీకుఁ జెప్పితి; నత్యంతనియతమతికిఁ
దప్ప నీమంత్ర మొరులకుఁ దగదు తెలుప. 59

చ. అని పరమోపదేశముగ నానతి యిచ్చినయంతనుండియు
న్వానజనాళాతు భక్తజనవత్సలు 1వేదశిఖావతంసపా
వనపదపల్లవుం ద్రిదశవల్లభసేవితు నాశ్రయింతు నా
మనమున ఘోరదుర్దశలు మట్టిన సంపద మిన్ను ముట్టినన్.

క. అన విని ధర్మతనూజుఁడు
జనపతులును గృష్ణుఁ జిత్తసరసిరుహాములం
దునిచి పులకాంకురమ్ములు
మొనయఁగ నానందబాష్పములు వెడలంగన్. 61

శ. అని చెప్పినవైశంపా
యనునకు జనమేజయుఁడు ప్రియం బారఁగ ని
ట్లను మురవైరిపరాక్రమ
మనఘూ విన వలతుఁ జెప్పుమా పరిపాటిన్. 62

---

1 దేవ.

వ. అనుటయు వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె.

సీ. మడియించె వక్రాఖ్యు మాహిష్మతీనాథు
నరకాసురునిఁ జంపె నాకవిభుని
ధట్టించి పారిజాతము దెచ్చె లోహిత
హ్రదమున వరుణు [1]నూటార్చె నూలు
చెట్టలు సైరించి శిశుపాలు నటుకె శో
ణితపురంబున నగ్ని నీలలోహి
తుని గెల్చె బాణునిఁ దోలె వార్ధిఁ గలంచి
పాంచజన్యంబు చేపట్టె రూప

తే. [2]డంచె నాజరాసంధుఁ బాండవుల మనిచె
గాండివం బిచ్చె నరునకు ఖాండవమునఁ
దల విఱీచెఁ గాలయవను మైందద్వివిదుల
సుబ్బడఁచె జాంబవంతుని యుక్కుమడఁచె. 64

శా. చేసెఁ దౌత్యము యాదవాన్వయమురక్షించెంగురుక్షోణినా
థా! సాందీపునిపుత్రునిఁ జనకుఁజైతన్యంబుఁ బొందించెఁగా
దే సాల్వాం బడవైచె సౌంభకముతో దేశాధిపోవగ్రులఁ
గాసిం బెట్టి విశాపుఁ జేసె నృగునిం గంసారి సామాన్యుఁడే. 66

వ. అనుటయు జనమేజయుండు.

క. ఎన్ని తెఱంగుల ముందఱ
విన్నను మురవైరిమహిమ విన నింపగు నా
వెన్నుఁడు గైలాసమునకుఁ
జన్న తెఱఁగు శివునిఁ గన్నచందముఁ జెపుమా. 67

---

1 నో. 2 డఁచె జరాసంధు మనిచెఁ బాండవుల నేర్చె, ఖాండవం బిచ్చె నరునకు గాండివంబు.

మ. పరివాదాస్పదవాదమోదమదిరాపానంబుచే మత్తు లై
హరిమేలంచుహరుండుమేలనుచునాహాకొందతోపొందెలుం
గరు కైలాసనగంబునందు మును లేకత్వంబు భావించి రా
మురవైరింబురవైరిఁబాపుటమహామోహంబుద్రోహంబగున్.

క. పదునాలుగులోకంబులుఁ
బొదలింపం ద్రుంపవలసి పొడవులు రెండై
తుదిఁ దా రొక్కటి యగుదురు
వదరలఁ జేయుదురు భేదవాదుల నెల్లన్. 69

తే. పుండరీకాక్షునకు శూలి పూజలిచ్చి
సంయములు చూడ బదరికాశ్రమమునందు
నాఁగ విందు మయ్యీరువురనాటకంబుఁ
జెప్పి చెవులకుఁ బండువు సేయు మనఘ. 70

వ. అనుటయు వైశంపాయనుం డాజనమేజయున కిట్లను జనా
ర్దనుండు రజతాచలంబునకు నరుగుటయు నద్దేవుండు నిశ్చల
తపశ్చరణంబుల నుండుటయు నవ్విభుని దివ్యముని గంధర్వ
దేవతానివహంబు చూడ వచ్చుటయు నచ్చట హరుం
డానారాయణునకు వరం బిచ్చుటయు నయ్యీరువురయేక
త్వంబు సకలలోకంబులుఁ దెలియుటయుం దెలియం జెప్పెద
నాకర్ణింపుము. 71

శా. కంసారాతి మురామరారినరకక్రవ్యాదముఖ్యాసుర
ధ్వంసాపాదనవీతకండకవటీ ద్వారావటీ రుక్మిణీ
హంసీహారమృణాలహారిభుజమధ్యస్ఫారకాసారుఁ డై
సంసారార్ణవసారమస్మథసుధాసారంబునం దేలఁగన్. 72

సీ. యమునాతరంగడోలాధిరోహణమున
[1]డంబుమీఁ దెడుమరాళంబువోలె
హరినీలమణిమనోహరమందిరస్తంభ
ములఁ వినోదించుకీల్బొమ్మవోలె
దళితనీలోత్పలదళదామసంగతిఁ
గొమరారుసంపంగిగుత్తివోలెఁ
చరణతమాలపాదపశిఖాశాఖలఁ
జెలువారువలరాచచిలుకవోలెఁ

తే. పారిజాతగోవర్ధనోత్పాటనమున
బలిమితోడనైన మురవైరిబాహాయుగము
తెప్పగా మన్మథాంబుధిఁ దేలుచుండె
రమ్యగుణమణి రుక్మిణీరమణి ప్రీతి. 73

రుక్మిణీదేవి తనకు సుపుత్రునుగ్రహింపుమని శ్రీకృష్ణుని వేఁడుట

శా. ఆరామాతిలకంబు మన్మథవినోదైకాంతగేహాంబులో
గారామై యొకనాఁడు లేనగవు శృంగారంబుగాఁ గన్నులం
బారం జేవనిలజ్జ దోఁప హరికిం బాదప్రణామక్రియా
ప్రారంభం బగుభక్తిఁ గుట్మలితహస్తాంభోజమై యిట్లనున్.

గీ. అఖిలలోకైకనాథ! నీయట్టిరూప
విక్రమౌదార్యశౌర్యవివేకనిలయు
నొకకుమారుని దయచేసి యుర్వీలోనఁ
గడుపుచల్లనికాంతలఁ గలుపు మన్ను. 75

వ. ఈవరంబు నాకు వైతేని. 76

---

1 దళుకొత్తుపసిఁడిసెత్తమ్మివోలె.

క. ముసు రుక్మిణి తన్నడిగిన
దనుజాంతకుఁ డేవరంబుఁ దప్పక యిచ్చుం
దనయుని నడిగిన నీఁ డని
జను లాడఁగఁ జెవులు నేఁడు సంకటపడవే. 77

క. కాచికొని కొడుకు నడిగె నఁ
[1]టే చనవున నాలు మగఁడ[2]టే వర మిచ్చెం
జూచెద మనుసవతులచే
నీచులుకఁదనంబు చేకనీకుము కృష్ణా. 78

చ. అనినము రాంతకుండు దరహాసము మోమున దొంగలింపనో
పనజదలాక్షి నీకుఁ దగవా యిటు లాడుట నన్న నీవె చే
డిన నటు చేయకుండఁ ఘటిల్లునె చేసిన నెవ్వరైన మె
చ్చనిపనియేసు జేయుదునె సంతసమందుము కోర్కిఁ దీర్చెదన్.

క. తనవలచుకాంత యేపని
మనమునఁ దలఁచినను జేయుమగవాఁకి న
వ్వనితబిగియారుకౌఁగిలి
దినదినమును మదనకామధేనువు గాదే. 80

క. పుత్త్రులకలిమియె శుద్ధక
ళత్త్రమునకు లక్షణంబు లక్షణవతు లై
పుత్త్రవిహీనతఁ బొరసినఁ
బాత్త్రములే సతులు పతులు పాటించుటకున్. 81

శ. మానిని వినవే 'పున్నా
మో న్నా నరకా త్త్రాయతే' యనుట పుత్త్రార్థం

---

1 టో. 2 జో.

పైనది సీకోరిక నా
మానస మలరించె వేదమాంగ్లోచిత మై.

వ. అని పలుకుచు నాలీలావతివిలోచనంబులం బొలయులజ్జా
వినయదరహాసంబులకుం దనమేలంబునుం గరుణయు సమే
ళంబున నెదురొక్కొన నారాత్రి వరలాభంబునం బ్రభావిభా
సిత యగునద్దేవితో వినోదించి. 83

మ. మఱునాఁ డంధకభోజవృష్ణియదుసామంతాగ్రణీసేన గం
దెఱిగాసాత్యకిరాముఁ డుద్ధవుఁడుహార్దిక్యుండు లోనైనకొం
దఱుమాత్యుల్ దనుఁజుట్టి రానమరెనాస్థానంబునంగృష్ణుఁడా
కఱికంఠుండు పరీతపారిషదరేఖం [1]జూచుచందంబునన్. 84

క. అప్పరమపురుషుఁ డందఱిఁ
దప్పక కనుఁగొని ప్రసాదదరహాసములక్
ముప్పిరి గొనుభూషణముల
నప్పటి కప్పటికి వేడ్క లలర నిటులనున్. 85

మ. శిశుతాకేళిఁ దొడంగి గర్వితులఁ గేశిం గంసుజాణూరునిక్
శిశుపాలున్ నరకాదులం బరువడిం జెండాడి సప్తార్ణవీ
రశనారాజవిరాజితక్షితిసతీరత్నప్రభామూలికా
విశదాత్మీయగుణోల్లసన్నృపయశోవిక్రాంతిఁ జెల్లించితిన్.

చ. పగినవాఁడు నేఁడు ధరఁబౌండ్రుఁడు రాజులయందభంగుఁడై
నరకుఁడుఁ దాను మిత్రములు నాకును వానికి సాటిగానియె.
వ్వారికిఁ దరంబుగాదు యదువంశము మ్రింగుదునంచునుండునీ
శ్వరుఁడు గణంబులం గలసివచ్చిననంబుధి[2]లోనఁజొచ్చినన్.

---

1 బూఁచు. 2 లోను సొ.

వ. ఇంతసెప్పుటకుఁ గతం బేమి యనుతలంపు గలదేని(ంజెప్పెద) వినుండు

శా. చూడం బోదు గజాపనీతకటఖర్జూభూర్జ ఖర్జూరలీ
లాడోలాసుఖలేఖలోకమహిళాలంకారహారక్షణ
క్రీడాతారకితాంతరాళతరళశ్రీకంఠకంఠప్రభా
చూడాచంద్రకళాకిలాసము సతీశుద్ధాంతకైలాసమున్. 89

ఆ. బదరికాశ్రమంబుఁ బావనమునిలబ్ధి
విశ్రమంబు నచట విమల యోగ
దీపికాప్రకాశతేజోమయాకారు
భుజగహారు హారుని భువనగురుని. 90

క. కనుఁగొని నాతలఁచినపని
యనువుపఱిచి మఱిచి యైన నలయక వేగం
బున వత్తు వచ్చునంతకు
మనవీ డేమఱక కాచుమత ముచిత మగున్. 91

సీ. కోట [1]సింగారించి కొత్తళంబుల నెల్ల
సట్టళ్లు వన్నించి యాళువరికిఁ
బందిళ్లు వెట్టించి [2]పైకొమ్మ లెగయించి
గుండుదూలము వసికొయ్యఁ గూర్చి
యగడిత లీఁతనీ రలవడఁ ద్రవ్వించి
వెలిచుట్టిరా [3]ములు వెలుగు వెట్టి
డంచనంబులు దద్దడంబులు నెత్తించి
పలుగాఁడితలుపులు బలుపు చేసి

---

1 నిగ్గా. 2 పైకొమ్మపెట్టించి. 3 వదుర్వెలుగు.

తే. బాళెము లెట్టి క్రొంకులు బ్రద్దపరులుఁ
గత్తి గొంతంబు లొడిసెళ్లుఁ గత్తళములు
నారసములును విండులు నగరిలోనఁ
బెట్టి పెట్టుఁడు నడు[1]హట్టి[2]మట్టిలావు.

క. ఈకోటకు నొకనిక్కిన
వాకిలి సారించి యానవాలుగఁ జారుల్
రాకలఁ బోకలఁ జక్రముఁ
జేకొని రక్షకులతోడఁ జెప్పి చనఁ దగున్.

మ. పురిచుట్టు న్నిచరుండు సారణుఁడు నీభోజాంధకుల్లూడి క
త్తెరగాయంబుల గండముం[3]గిళుల సందిం గొమ్మకొమ్మన్నిరం
తరముఁ- [4]సోదనవేవె లెత్తి చనుఁ డుత్తాలధ్వజాభీలగో
పుర భేరీరవభిన్నవైరిహృదయాపూర్ణంబుగా రాత్రులన్. 94

వ. అని పలికి సాత్యకిం గనుంగొని. 95

మ. శరకోదండకృపాణకంకటశిరస్త్రాణంబులం బూని సం
గరసన్నాహవిహారి వై నగరరక్షోదక్షతం జూపు శా
ర్వరి నిద్రం బెడఁబాసి వాదనిగమవ్యాఖ్యానముల్మాని యె
వ్వరిచేత న్నగుఁబాటు జేక పరభావజ్ఞుండ వై తమ్ముఁడా. 97

వ. అనుటయు సాత్యకి యి ట్లనియె. 97

ఉ. దేవర యానతిచ్చినగతిం గృతకృత్యుఁడ నైతి వీటికిం
గావలి వెట్టి పొండ్రవిభుకన్నులు గట్టి ప్రలంబవైరికిఁ
జేసి యొసర్చి నీ కిచట సిద్ధఫలంబులు గోరి యుండెదఁ
దేవత లైన నా కెదిరి ధీరత మైమయిఁ బోవ నేర్తురే. 98

---

1 నెట్టి. 2 గట్టి. 3 గడల. 4 సాపన. 5 న వార్చి.

వ. అనియె నట్టియెడ నమ్మహీధరధరుం డుద్ధవాచార్యున కి
ట్లనియె. 99

ఉ. తండ్రులుమీరుమీకునయతత్త్వముఁజెప్పెదమన్నమమ్మునే
మండ్రజనంబు,లూఅడు బృహస్పతిమీయెడ, నేనులేనిచో
వెండ్రుకయంత మోసమును వేచి దురంబునకెత్తి వచ్చు నా
పొండ్రుఁడువానిచేతనుబంధులు చిక్కకయుండఁగావుఁడీ.

వ. అనిపలికి హలాయుధుం గనుంగొని. 101

మ. గదచేతం గొని యున్న [1]నిన్నమవ దిగ్దంతావళశ్రేణియుం
[2]గదియంజాలదుచాలదు స్థిరముమత్తైక్కలాసయాత్రాంతరో
న్మదపొండ్రక్షితిపాలసంగరము ధీమన్మంత్రిసామంతస
మ్మదశక్తి న్వీముఖప్రమాదమతి వై మర్దింపుమీ శత్రులన్.

గీ. అనుటయు హలాయుధుం డియ్యకొని నృపాల
సంఘమును దాను వీడ్కొని చనియె నపుడు
హరియుఁ గైలాసయాత్రకు ననువు చేసి
తలఁచె సోపర్ణ శతకోటితరణివర్ణ. 103

వ. అంత. 104

శ్రీకృష్ణుఁడు గరుత్మంతుని నెక్కి కైలాసంబునకుఁ బోవుట

మ. హరిదంతద్వీపదంతకుంతశిఖరాహంకారనిశ్చితని
ర్ఝరరాజార్జితవజ్రజర్జరితవిచ్ఛాయైఁరోమచ్ఛవి
స్థిరవిద్యుత్ప్రతిపక్షవక్షుఁడయి వచ్చెఁ వైనతేయుండుభా
స్కరబింబప్రతిబింబమంబరము మ్రింగంబొలుచందంబునన్.

గీ. వచ్చి నిజపాదపంకజావనతుఁడైన
వైనతేయుఁ గనుంగొని వాసుదేవుఁ

---

1 నీయెదుర. 2 గదలం.

డల్లఁ గరపల్లవంబున నాదరంచి
పయిన మెఱఁగించి యెక్కి నప్పుడువిభుని. 106

వ. ఇవ్విధంబునవివిధగతిసంచరణచాతురీధురీణగరు డాధిరోహణంబున నతిత్వరితంబుగా సముల్లాసంబునం గైలాసంబుఁజేర వచ్చునప్పుడు. 107

సీ. వాచంయమోత్సంగవత్సలసాంగ
ముచపాలస్థూలయూపశతము
ప్రాగ్వంశబంధురబహుగంధసాన్నాయ్య
మాగ్నీధ్రముఖ్యర్త్విగాశ్రయంబు
సుత్రామసఖయాయజూకసామాజికం
బాతిథేయమయోటజాజిరంబు
పటుధవిత్రపవిత్రతపవనోజ్జ్వలత్రేత
మఘమర్షణజ్ఞశౌకాంచితంబు

తే. సంతతబ్రహ్మ[1]చర్యసుస్నాతకంబు
పరమయోగినిరాకృతపాతకంబు
హస్తికైతివ్యాసహ్యపంచాననంబు
బదరికాకాననంబు చూపట్టి నెదుర. 108

సీ. పవనవేగవిశీర్ణపాదపాగ్రంబుల
జడియకుండఁగఁ బట్టుసామజములు
పూజార్థనియమితపుష్పవాటికలపై
మధుకరంబులఁ జోఁపుమర్కటములు
నవభృథస్నానపర్యంతనిర్మలత కై
కాసారములఁ గాచుకాసరములు

---

1 వర్చస.

నిజనిజోటజభాగనీవారసీమలు
సొరక కావలి యుండుసూకరములు

ఆ. గలిగి కంసవైరికన్నులపండు వై
చెలువు మిగిలెఁ బూర్ణకలశవిగళ
దాలవాలవారిహారి[1]తమునిదారి
కాశ్రమంబు బదరికాశ్రమంబు. 109

వ. మఱియుం దదాశ్రమంబు వలాహకంబునుంబోలెఁ గరకా
స్పదంబై కుంజరంబునుం బోలెఁ గుంభాభిరామంబై రంగ
స్థలంబునుం బోలె శైలూషశతరమ్యంబై యింద్రపదంబు
నుం బోలె నైరావతరుచిరంబై తరుణీముఖంబునుం బోలెఁ
దిలకవిరాజితంబై పరమయోగిహృదయంబునుం బోలె మో
క్షనిలయంబై పారావారంబునుం బోలె నమృతోత్పాదన
స్థానంబై మహాభారతంబునుం బోలె శతపర్వసనాథంబై
గగనంబునుం బోలె ఋక్షగణసంకీర్ణంబై కర్ణరథంబునుం
బోలె శల్యాధిష్ఠితంబై వేఱొక్కతెఱంగున రతిరమణరణ
విరహితం బనుటకుం దగి శంబరసత్త్వవర్ధనస్థానంబై యదృ
ష్టపుండరీకం బనుటకుం దగి రాజోదయనిధానంబై రామ
మనోహరం బనుటకుం దగి వైదేహీకృతపరివేష్టనంబై పరి
పుష్టవాజినికరం బనుటకుం దగి సంతతాహావనీయసూన
మహిమంబై గంధర్వనివాసం బనుటకుం దగి విష్ణుపదావ
లంబనమూలంబై వెండియు నొక్కచందంబున బుద్ధసిద్ధాంత
సంశ్రయం బయ్యెను నజినవాసస్థితిశోభితంబై పుణ్యజనే
శ్వరనివాసం బయ్యెను యమనియమవశంవదశాంతలోకం

1. తన్ను.

చై సమిద్భారధురీణసంకులం బయ్యెను నటమూలాభాతి
శయంబై యొప్ప నప్పుండరీకాక్షుండు తద్దర్శనంబున హృద
యంబు ప్రియంబునం బెనంగొన సాయంతనసమయంబున.

సీ. సంయమీశ్వరదత్తసంధ్యార్ఘ్యజలబిందు
జాలంబు నటత్రసమితి గెలువఁ
దాపసకృతదేవతానమస్కృతిహస్త
[1]ములు ముకులితపద్మముల జయింపఁ
బారికాంక్షీహుతాగ్ని బహుధూమపటలంబు
దిక్కర్ణతిమిరంబు ధిక్కరింప
స్నాతకవల్కలక్షాళనోద్ధతకాంతి
సాంధ్యరాగద్యుతి సంహరింప

గీ. ధైనుకాగమనోత్సుకతరళవాత్స
కారవంబును సామగానారవంబు
నంతఃంతకుఁ జెలఁగంగ హర్షలీల
నంబుజాక్షుండు సొచ్చె నయ్యాశ్రమంబు. 111

తే. గౌతమాత్రివిశ్వామిత్రకణ్వాజ్ఞ
వల్క్యజాబాలికాశ్యపవామదేవ
వైభ్యధూమ్రవాల్మీకిపరాశరాంగి
రఃపవిత్రాక్షశంఖకర్ణప్రభృతులు. 112

క. మునివరు లెదురుగఁ జని పా
వనలోచను లైరి గోపవల్లభసంద
ర్శనమునఁ గృష్ణుఁడు వారలఁ
గనుఁగొని సంభ్రమముతోడ గరుడని డిగ్గెన్. 113

---

1 పుటములు పంకజంబులజయింప.

వ. ఇవ్విధంబున నితరేతరసందర్శన సమయసముచితకృత్యంబు
లాచరించి తత్తాపసోత్తములు పురుషోత్తముం దపోవనము
ధ్యపర్ణశాలాంగణంబున నున్నతబ్రుసీసమాసీనుంజేసి యా
తిథేయపరిగ్రహణానంతరంబున నతనితో నిట్లని విన్న
వించిరి. 114

సీ. ఆకాశగంగ నీయడుగునఁ బొడమె నీ
కిట్లర్ఘ్యపాద్యంబు లిచ్చు టెంత
నిఖిలంబు రక్షింప నీరజోగుణమూర్తి
పని నీకుఁ గుశలసంప్రశ్న మెంత
కమలంబు నీనాభి గన్నది నీ కిట్లు
పుష్పాంతరంబులపూజ యెంత
యమృతంబు నీచేత నమరులు గుడిచిరి
నీకు వన్యాహారనియతి యెంత

తే. యెంచ మాభక్తి యెంత! మాయెఱుక యెంత!
మాతపోబల మెంత! మామనికి యెంత!
యింతసంతోష మెసఁగ నీ విచట నునికిఁ
గంటి, మిది మాకు భాగ్యంబుకలిమి గాదె. 115

క. నీవారము నీ విచ్చితి
నీవారము మాకు భోగనియతసుఖంబుల్
గావింపుము మాప్రియములు
గావింపుము నీవు భక్తిగమ్య మురారీ. 116

వ. అని పలుకుచు నద్దేవుని ననేకవిధంబులం గొనియాడి యా
దేవునిం గొలిచి వచ్చిన దివ్యమునిదేవతాసిద్ధవిద్యాధర
గణంబులకు నాతిథ్యం బిచ్చి యామంత్రణంబు చేసి

యమ్మురాంతకు వీడుకొని నిజనివాసంబులకుం బోయిరి
తవసంతరంబ. 117

శా. గంగానిమ్నగ దాఁటి యుత్తరతటీకాంతారపర్యంతభూ
మిం గంసారి పురారిఁ గోరి నియమోన్మీలన్నఃపద్ముఁ డై
భంగాపేతపయోధివోలె ననిలాపాయప్రదీపంబు నా,నం
గంబొప్పఁగనుండెఁదొల్లియుఁదపోవ్యాప్తిఁదానున్న చోన్. 119

వ. అట్టియొడ.

{ బదరికావనంబునఁ బిశాచద్వయంబు శ్రీకృష్ణునకు
దృగ్గోచర మగుట }

ఉ. కుక్కలువెంటఁ బడ్డ నొకకొన్ని మృగంబులు వాఁటె నెత్తురు
ల్గ్రక్కుచు నేలఁగూలెవిశిఖంబులునాఁటినఁ గొన్నియున్న వే
దిక్కు నెఱుంగవయ్యెఁగరదీపనికాయము చాయఁబర్వఁగా
గ్రక్కున వచ్చి రంతట వికారశరీరపిశాచసైనికుల్. 120

వ. అందులోన. 121

సీ. వికృతాననంబులు విరళదంతంబులు
నిడు పైనదౌడలు నిక్కుమెడలు
ముడివడ్డబొమలును ముమ్మూలముక్కులుఁ
బల్లవెండ్రుకలును బడికితలలు
బొక్కిటొమ్ములు లోఁతుఁబొట్టలు మిడిగ్రుడ్లు
గూసివీపులు నిడుఁ గ్రొంకివ్రేళ్లు
బూరకాళులు నీచఁబోయినచేతులుఁ
గోలమూఁపులు గుదిగొన్నతొడలు

తే. నతిభయంకరగతి సూప నట్టహాస
కహకహారావములతోడఁ గాననయ్యె

దావపావకక్షునశిఖాదగ్ధతాల
సాలసంకాశ మగుపిశాచద్వయంబు. 122

వ. అండు నొక్కరుండు. 123

ఉ. పిరిగొనఁ దాల్చు నెట్టముగఁబ్రేవులు చుట్టి,కపాలపాత్రలో,
విరియఁ గలంచుఁ గ్రొమ్మెదడు, వెండ్రిక లేఱి తొలంగ
వైచు,నెత్తురు చవిచూచుఁ, గండలుతుఱూ యసిక్రాయుఁ,
ద్రిశూలధారలం, జెరివినప్రేతమాలికలఁ జిమ్ముఁ, బిశాచ
విభుండు వేడుకన్. 124

వ. మఱి యొక్కరుండు. 125

(అచ్చతెనుఁగు)

చ. కఱచినపీనుఁగు న్వెడఁదకప్పెరయు న్తొలఁ బచ్చితోళ్ఱుల్ల
బుఱియల పేరులు న్తెదడువ్రాఁతకఱ్ఱుమ్మనిమూఁగునీఁగలుం
బెఱికినవాలు ఱొమ్ముపయిఁ బేరిననెత్తురు త్రేవుడుఁగడుఁ
బిఱుముల చూపులుం దఱుచు బీఱినరంబులుఁ గల్గురూపునై.

క. చనుదేఁగ నయ్యెరువురఁ
గనుఁగొని మురవైరి వారికలకలమున నె
మ్మనముం బడిలము చేయక
ఘనతరవిస్మయవికారకలితముఁ జేసెన్. 127

వ. తదనంతరంబ తత్క్షణకృతవేషవేతాళయుగళంబు నరులగళం
బులు దెగ నడిచినఁ దొరుగు రుధిరంబు చవిగొని రుచి
యగుటయు హరికి సమర్పితం బయ్యె ననుచు నద్దేవుని
సహస్రనామంబులు పేరుకొని. 128

శా. ఓనారాయణ యోమురాసురహరా యోభక్తచింతామణీ
యోనీలాంబుదవర్ణ యోగుణనిధీ యోలోకరక్షామణీ

యోనీరేరుహపత్త్రనేత్ర కృప నాయుల్లంబులో నుండవే
యో నా వే భవబంధముల్ చెఱుపవే యో దేవకీనందనా.

శా.గోవిందాయ నమో నమో భగవతే గోపాలభత్రే నమో
దేవేశాయ నమో నమో మురభిదే దిక్పాలకత్రే నమో
భావజ్ఞాయ నమో నమో మదహృతే పాపప్రహత్రే నమో
జీవస్థాయనమోయనంగశుభముల్ చేకూఱుమాకెప్పుడున్.

గీ. అనుచు నిరువురుఁ దనుఁ జేర నరుగుదేర
గారవంబున వారి నాకంసవైరి
మూచుచుండంగ నందగ్రజుండు గాంచి
పలికె నల్లన గంభీరభాషణముల. 131

ఉ. ఎక్కడివాఁడ వన్న కడు నీకపుఁగాఱడవిం జరించె దీ
చక్కనిమేను నీగరువచందము నెందును గాన మక్క టా
నిక్కమునూకుఁ జిత్తములు నీరగుచున్నవిక్రూరసత్త్వము
ల్దక్కలిగొన్నఁ జొక్కపడదే మదిలో ఁనుఁగన్నతల్లియున్.

శా.చేతోజాతుఁడు నీవు నేమఱువుదురో శీతాంశుచూడామణిం
బ్రీతుం జేయఁ దపంబు చేసెదో విచారింపంగ న ల్లేలగు
బాతాళంబును నేలయుం ద్రిదివమున్ బాలించుసిద్ధుండవో
నాతండ్రి నను నేల వచ్చినజగన్నాథుండవో చెప్పవే. 133

క. అనుటయుఁ బిళాచవల్లభు
దనభక్తునిఁ గా నెఱింగి దామోదరుఁ డ
ల్లనఁ గరుణ వొడమముకన్నులఁ
గనుఁగొని యిట్లనియెఁ బలుకుగారవ మొసఁగన్. 134

క. భూజనములు యదువంశము
రా జనఁగాఁ బరగుదు న్నిరంతరమును స
త్పూజయును దుష్టశిక్షయు
నాజన్మవ్రతము లఖిలనాథుఁడ నగుటన్. 135

గీ. నాకు నొకకోర్కి కైలాసనాథుచేతఁ
బార్వతీవల్లభునిచేతఁ బడయుతలఁపు
గలదు గావున బదరికాకాననంబుఁ
జూడ వచ్చితి మీ రిందు సొచ్చుటేల? 136

చ. వలదు మహామునీశ్వరులు వారె సదాశివచింతచేత ని
శ్చలగతి నున్న వా రిది పిశాచనివాసము గాదు మీరుఁ గు
క్కలుఁగవియంగఁబాతెడిమృగంబులఁజూచిసహింపరాదహో
నిలువుఁడు వేయునేలతగునే కఱకుట్లనుఁ జంకఁబొ త్తముల్. 137

శ. వెలి నుండుఁ డిచ్చటికిఁ గా
వలి నే నుండంగఁ జొచ్చువాఁడం గలరే
బలిమిఁ బిశాచంబులు మీ
రలిగిన నలిగితిరి చూడ నగునే మిమ్మున్. 138

వ. అనుచు నం దగ్రజుం డి ట్లనియె. 139

శా. ఘంటాకర్ణుఁడ నేను నాయనుజుఁ డీకాలాంతకుం డేము ము
క్కంటిం గొల్చుము కిన్న రేశుపనిఁ కైలాసశై లంబునఁ
జంట న్వచ్చినసాధమేయములు నీసై న్యంబులుఁ మా వె యే
వెంటం బోయితి మేమి? కాఱడవిలో వేఁటాడ రేయెవ్వరున్?

గీ. నీవు నీపోవుదెసఁ బొమ్ము నీకు మాకు
మాట లేటికి ననుచు నమ్మరులు జేఁడు

నచటఁ బ్రేవులు దర్భలు నాసనంబు
చేసి తనమానసంబునఁ జేర్చెఁ గృష్ణు. 141

క. తలఁపునఁ జూచినరూపును
వెలిఁ జూచినరూపు నొక్కవిధ మయి యున్నఁ
నెలకొని ఘుంటాకర్ణుఁడు
నలినాక్షుని నామకీర్తనం బొనరించెన్. 142

వ. అద్దేవుని సుతియించునప్పుడు. 143

సీ. తొమ్మండ్రుగొడుకులఁ దొలివేలుపులఁ జేయఁ
బొడమించు దేవుబొడ్డుఁ దమ్మి
మూఁడుత్రోవలఁ బాఱి ముసీ్మటిగరిత గాఁ
బరగు నేదేవునిపాదతటిని
పండ్రెండురూపు లై పగలింటిరాజు గా
వలఁతియే దేవునివలనుఁగన్ను
వేయిమానికపుదివ్వెలతోడఁ బడగలు
మ్రాల్చు నేదేవునిమలకపాన్పు

తే. మునులకెల్ల నేదేవునిమూర్తి వెలుఁగు
హృదయగేహంబులో దీప మెత్తినట్లు
హరి మురారి నద్దేవు మహానుభావు
మనసులోఁ గంటి భవములు మానునంటి. 144

వ. అనుచు విలోచనంబులు దెఱిచి చూచి. 145

సీ. పుండరీకములతోఁ బురణించుకన్నులఁ
గారుణ్య మనుతేనె గడలుకొనఁగఁ

---

1 మ్లాఁ.

మందారశాఖతో మలయఁ జాలెడు కేల
బాంచజన్యం బనుపండు మెఱయ
నుదయాద్రితటము[1] తోనుద్దించుసురమునఁ
గౌస్తుభం బనుదివాకరుఁడు దోఁప
నాకలోకంబు[2]తో నవ్వుపాదంబున
నాకాశనది యనునమృత మొప్ప
తే. నమృతధారాధరము మాటలాడినట్లు
భాగ్యదేవత రూపు చేపట్టినట్లు
లలితగతి నున్న సద్గుణాలంకరిష్ణు
విష్ణుఁ బొడగంటి భవముల వీడుకొంటి. 146
117
వ. అనుచుం బ్రణామంబు చేసి.
క. పకపక నవ్వుచు నొకవి
ప్రికళేబరమాంస మెల్లఁ బుచ్చి పునుకపా
త్రికలోనఁ గడిగి పెట్టుచు
నకుటిలమతిఁ 'గృష్ణ! నీకు నర్పిత' మనుచున్.
గీ. ఆరగింపవె దేవ! మాయందు విందు
వేలు పన్నఁ బాటింతురు విప్రమాంస
మిచట మత్ప్రీతిసేసి న న్నేలికొనుము
భక్తిగాని నీ కేమియు బ్రాఁతి గాదు. 149
క. నావుడు మురారి నవ్వుచు
నావేదుఱు నూఱడించి యనుచితము మఁహీ
దేవునిఁ జంపుట యనుచుం
గైవెక్కినవానిమేను కరమున నిమిరెన్. 150

1 న నుద్దించు. 2 ను నవ్వు.

వ. నివురుటయును. 151

క. తామరకేకులుఁ గన్నులు
సామజహస్తములుఁ దొడలు శశిమండలముల్
మోమును మెఱిపును నొడలును
సోమింపఁగ దివ్యరూపసుందరుఁ డయ్యెన్. 152

క. అంటినమాత్రన హరిచే
ఘంటాకర్ణుండు మెఱసె గంధర్వపదం
బంటినగతి సిద్ధపదం
బంటినగతి దివ్యతేజ మంటినకతనన్. 153

శ్రీకృష్ణుఁడు ఘంటాకర్ణున కింద్రపద మిచ్చుట

చ. అతనికిఁ బ్రీతి నిట్లను మురారి బలారిపదంబు నీకు ని
చ్చితి నతనిం దొలంగ విధి చేసినవాఁడమ రావతీపురీ
పతివని నేఁడ నీనుదుటఁ బట్టము గట్టితిఁ గొంతగాల మి
ట్లతిశయభోగమొంది పరమాత్మునిఁగూడఁగ రమ్ము పిమ్మటన్.

క. నీతమ్ముఁడు నీమాపున
నీతోడన కూడ వచ్చి నిర్జరరాజ్య
స్వాతంత్ర్యముఁ గని పిమ్మట
నాతత్త్వముఁ గూడ వచ్చు నాకాధిపతీ. 155

చ. అని వర మిచ్చి వానివిషయంబునకు న్మదిమెచ్చి పెండియుం
గొనుము వరంబు నీ వనినఁ గోరె భవచ్చరణారవిందభా
వనకు మదాత్మ యింత గడవ న్మరభంజన వేయునేల యీ
జననమునందు నిట్లి నిను సంస్తుతిసేయఁగ నిమ్ము నావుడున్

శా. సంతోషించె మురారి యంతట భవిష్యన్నాకలోకాధిరా
ట్ర్శాంతుక్షశ్రుడు దోడికొంచుఁజనఘుంటాకర్ణుఁడ్లోఁగు వృ
త్తాంతం బంతయుఁ గృష్ణుచేత విని సాంద్రానందపూరావృత
స్వాంతం బయ్యె ముసీంద్రలోకమునసస్సందర్శనాహ్లాదియై. 154

వ. ఇవ్విధంబున నారాత్రి సంయమీశ్వరులకుం గన్నులపండు
వునకుం దోడు సెవులపండువును జేసి మధుసూదనుండు
మఱునాఁడు మహామునుల వీడ్కొని వచ్చి వచ్చి. 155

ఉ. వాసుకిహారసంతతనివాసము వాసరవల్లభప్రభా
న్యాసము నాసముద్రరశనాకృతిహాసము నాత్మకీర్త్యను
ప్రాసము దత్తదిక్తటనిరాసముఁ గంసవిరోధి గాంచెఁ గై
లాసము నభ్రవిభ్రమకిలాసము మేరుతటీవిలాసమున్. 156

వ. కనుఁగొన్న నన్నగంబు కన్నులకు నందక మిన్నంది నంది
కృతనాందీ సందానితవందనమాలాసందోహావిహారబ్ధృండా
రఁసుందరీ హారఘటితనటనారంభ విజృంభితరంభాకుచకుంభ
సందర్శనసంభావన సుభగంభావుక కుబేరకుమారసంభ్రమా
వతరణ కరణచరణఝుణఝుణాయమాన మణిమంజీరజ్ఞాపిత
సోపానపథోపగమ్యంబై రమ్యంబై వెండియు వెండియుం బ
సిండియుం దడంబము ననుటకుం దగి కుంద గిరిమల్లికాకుము
దసముదయదాయాదసదాదితేయ నదీసుమేరుశిఖరవిసరవిస
రదుదీచీముఖ ప్రవాహావిహారమాణవిరించి పురమహిళా
పయోధరకుంకుమపరాగరాగచ్ఛవిచ్ఛురిత తరంగపరంపరా
పరార్థ్యఫేనపటలపల్లవితవిగతరజతరుచిరుచికత రాధిత్యకాది
త్యకాఠ్యాయనీరమణశిరోభూషణశశాంకశకల విలాసనిస్తం
ద్రచంద్రికావిచరదవాచీముఖకోచిత్ర్కరీపరీత పరిసరపరివ్యాప్త

తపనీయతటద్యుతినిపతదిత రేతరకాంతివినిమయంబై మునిమ
యంబై పాతాళంబును మూలంబును మేలంబు లాడు నసి
యాడుట కొనియాడుటగా దని తెలుపందెలుపగుసహజప్ర
కాశంబునకు నవకాశం బొసంగక భవానీసేవానిపుణపుణ్య
జనేశ్వరపురపురంధ్రీపునఃపునరాగమనరాగమనః ప్రియపద
పల్లవపరిచయపరితఃప్రకటితప్రవాళప్రభావిభావ్యమానదశా
వనభుజాపరిఘసంఘాతవిఘాత విఘట్టితవసుధాసన్ధిబన్ధవివరవి
నిర్గచ్ఛద్ధర్వీకర సార్వభౌమఘణామణి కిరణచ్ఛురణప్రావరణంబై
వరణంబై దురితంబులం జొరనీక ఛందంబుగా కుండియు జగ
తీధృతిప్రకృతిప్రతిష్ఠాంచితంబై దంతావళంబుగాకుండియుం
గటకరవిగ్రహావిహారదానోన్నతంబై కాంతారూపంబు గా
కుండియు నలకాహితపుష్పకచామరాఢ్యముక్తాభిరామం బై
యట్లునుం గాక సంసారిముం బోలెఁ బ్రస్థాపధిపూర్ణోదరం
బయ్యెను సకలాశాభరితం బై యనాత్మజ్ఞుండునుం బోలె
చుర్వర్ణసానుభవం బయ్యెను నున్నతవంశధ్వనిముఖరం బై
యట్లుంగాక జామదగ్న్యుండునుం బోలె భృగుసంతతివర్ణ
నీయం బయ్యెను భూభృద్విగ్రహనిరూఢం బై నిఖిలనిర్జర
లోకమకుటరత్నరాజినీరాజితపాదం బై రాజకళాధరుఁడిడం
బించి యున్న నప్పుడప్పురుషోత్తముండిట్లని విచారించు.

సీ. ఖం దుండుహారునూళి నిందుండు పెద్ద యై
నెత్తంబు నిండువెన్నెలలు గాయ
సీగిరిరాజుపై నీఁగిరి గాఁబోలు
నఖిలదేవతలు నేకార్ణవమున

నిచ్చట విహరింప నిచ్చట సంయమీ
శ్వరులకు మోక్షంబు సందియం బె
యీనగాగ్రంబున నీన గాఁడినయంత
శిల నైన మిన్నేఱు సెలవ కున్నె
తే. యీవనము లీకెలంకులు నీనగంబు
లీకొలంకులుఁ గలుగ సిం హేభశరభ
హరిణశార్దూలగంధర్వయక్షసిద్ధ
గణగణాంగనాగణనలు గానఁబడునె. 161

శ్రీకృష్ణుఁడు ద్వాదశవర్షంబులు తపస్సుచేయుట

మ. అనుచుఁ దద్ధరణీధరాధివరకూటారూఢుఁడై మానసం
బనుకాసారమునుత్తరంబున విహంగాధీశ్వరుఁ డిగ్గి గ్ర
క్కున వల్కంబుజటాభరంబునమరంగూర్చుండిచర్చించెబా
వనదేశంబున శౌరి ద్వాదశసమావాప్తిం దపఃప్రాప్తిగాన్. 163

వ. అట్లు విచారించి.

క. ఫాల్గునమాసము మొదలుగ
ఫల్గునసఖుఁ డతులతరతపశ్చరణమునఁ
వల్గదరివర్గహాయఖుర
ఫల్గువు గా నీక మనసు పదిలము చేసెన్. 164

గీ. పుష్పములు గోయుఁ జక్రంబు భుజగవైరి
నటికు నిత్యము ల్గ్లేశములు నందకంబు
తెచ్చుఁ బొంచజన్మము గాచు దెసలు శార్ఙ్గ
మెదుర నిలుచుండు గద సేయు నెల్లపనులు. 165

క. దిన మొకొక్కటి యొక్కఁగ
వనజాక్షుం డుపవసించి వత్సర మెల్లం
జనఁగా నొకొక్కయేఁ డె
క్క నుపాసం బుడిగి యశనకర్మము నడపున్. 166

శా. పంద్రెండేఁడులు నీగతిం జనఁగ జంభద్వేషిముఖ్యామరుల్
మంద్రాటం బిది యేల చెప్పుదము కామధ్వంసికిన్నే మముల్
గుంద్రా యైనఁ జెమర్చు నింత కకటా గోపాలచూడామణిన్
గంద్రోకానరొ వారు చెప్పఁదగదా కైలాసవాచంయములో.

గీ. అనుచు గంధర్వసిద్ధవిద్యాధరాను
గమ్యమాను లై బవరికాకాననంబు
వలనిమునులుఁ దోఁ జనుదేర వచ్చి కనిరి
నిశ్చలధ్యానపరిపూర్ణు నీలవర్ణు. 168

క. కని యాకైలాసతటం
బున నమరులు తమనిమానములు డిగ్గి జనా
ర్దనుఁ దిరిగి వచ్చి కొలువఁగఁ
గనువిచ్చె నతండు నియమగతి చెల్లుటయున్. 169

వ. అట్టియెడ. 170

(అచ్చ తెలుఁగు)

సీ. తొలుకారు మెఱుఁగులతోఁటలో నాడెడు
రాయంచకొదమతో రాయఁ జాలి
యిరులబాడారంపుసింటికిఁ బెట్టిన
బొండుమల్లెలకోటఁ బోర గెలిచి
బలుమంచుఁగంబాల బలసి రాఁ జుట్టిన
క్రొత్తమంజిడిబాగుఁ గొఱంత చేసి

పాలపెన్నురువుగుబ్బలిమోఁద నెలకొన్న
నిండువెన్నెలమ్రుగ్గు నిగ్గు చెఱిచి
తే. జడలఁ గ్రొన్నెల మెడఁ బొఁపసరిగఁ దొడలఁ
బొడలతోఁ లేన వెలిమిడిపూఁత మించఁ
బొడమి ప్రే తెనిముందటఁబొడవు సూపఁ
[1]బొడువులం డెల్లఁ బొడువైనబోఁటువేల్పు. 171

(అచ్చతెలుగు)

ఉ. ఏనికతోలుఁపచ్చడము, నెమ్ములగుబ్బసరంబు, నంపపూఁ
దేనియతియ్యవిల్లుఁ గొని త్రెంచినబొట్టుఁ బలుంగునెట్టము
స్వీనుల[2]చూపుపెండెమునఁ,దవిల్చినమంచముకోటికైదువుం,
బూనినప్రాఁతవేల్పుఁ గని,పోకులఁబోయిన వెన్నుఁడిట్లనున్.

సీ. కలారమకరందకలితమందాకినీ
లహరీపరీతకోలాహలంబు
బాలేందుచంద్రికాపరభాగశోభాస
రాగసంభావితారగ్వధంబు
సేవాసమాసన్నసిద్ధసీమంతినీ
తాలవృంతోత్తాలతాండవంబు
కావ్యయనీదత్తకర్ణావతంసక
ర్వారఖండామోదపూరితంబు
తే. మారుతంబు నామీఁదట మలసియాడ
గలుగునొకొ నాకు నొకనాఁడు కన్నులార
శివుని జూచుపుణ్యం బనుచింత నెఱియ
మొదలివేలుపుఁ బొడఁగంటి మ్రొక్కఁగంటి.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No. 173

1 బొడవులండెల్లఁ బొడవైన బోఁటు. 2 చూపుఁ గొం.

సీ. తరుణపల్లవరాగతామ్రవిస్ఫుల్లతా
భాసురం బగుజటాభార మెఱిఁగి
నిబిడసంతమసాతినీలబాలతమాల
పరిపంథి యగుకంఠభాగ మెఱిఁగి
తారముక్తాహారధవళశారదనీర
దాకార మగునిర్మలాంగ మెఱిఁగి
ద్రవశాతకుంభగౌరకుసుంభకుసుమఖం
డనశీల మగుఫాలనయన మెఱిఁగి

తే. యెఱిఁగికొన వచ్చు నటమీఁద హృదయకమల
కర్ణికాభద్రపీఠంబుఁ గదియఁ జేర్చి
వరసుధాభిషేకంబునఁ బరమయోగి
సార్వభౌముండ వగునిన్నుఁ జంద్రమౌళి.. 174

సీ. లలితనిద్రుమలతాలావణ్య మగుజటా
జూటంబుఁ జిగురాకుజొంప మైన
సాంద్ర తారకవిలాసం బగుపురుహూత
పురపురంధ్రిలసేస పూవు లైన
విశదకాదంబినీవిభ్రమం బగువియ
త్సింధుతోయము పూవుఁదేనె యైనఁ
దరుణభానుసమంచితం బగునుష్ణీష
ఫణిఫణామణికోటి ఫలము లైన

తే. నైనపారిజాతంబు మూలాలవాల
జాత మగు నైన నభిలాషజాత మెల్లఁ

జేతిలోనికి వచ్చు నిచ్చిత్ర మిచట
నాత్తలోఁ గంటిఁ గన్నార[1]నంటికొంటి. 175

తే. కుజము కుంజరముచేఁ గూలునో కూలదో
కూలుకుంజరము నీకుజము గూల్చె
మ్రానుఁ బేరేటిచే మడుఁగునో మడుఁగదో
మడుఁగు పేరేటి నీమ్రానుఁ మడిఁచెఁ
గాలునో యొకనిచేఁ గాలదో సాలంబు
గాలునీసాలంబు గాల్చె నొకని
దునియునో పరశుచేఁ దునియదో వృక్షంబు
తునియునీవృక్షంబు తునిమెఁ బరశు

తే. వనుచుఁ దమలోనఁ జర్చించు నమరవరుల
కభిమతార్థఫలార్థ మై యంద వచ్చు
పారిజాతంబు నామ్రోలఁ బండియుండ
నందఁ గంటి నాకోర్కుల నందఁ గంటి. 176

మ. అనుచుఁ లోచఃపుండరీకములలోనానందబాష్పాంబువుల్
తనుసీమం బులకాంకురంబులుఁ బ్రమోదంబుం బ్రకాశింప న
వ్వనజాక్షుండు చెలంగుచుండఁగనిసర్వజ్ఞుండుయోగీంద్రవా
జ్ఞనసాగమ్యుఁడుకేలుగేలఁగదియన్నన్నించెఁగృష్ణుంగృపన్.

క. ఇత్తెఱఁగున నయ్యిరువుర
చిత్తముగతి నొడలుఁ గలసి సిద్ధాంతపరా
యత్తు లగుమునులయెఱుకకు
విత్తై చెలువారె జమిలివేల్పని తెలుపన్. 178

వ. అట్టియొడ. 179

---

[1] నందు.

సీ. అభ్రంకషం బైనయాలపోతు నితండు
త్రుంచినాఁ డీతండు పెంచినాఁడు
సాధుసమ్మతముగా సామజంబు నితండు
గాచినాఁ డీతండు ద్రోచినాఁడు
బర్హిర్ముఖార్థమై పర్వతేశు నితండు
దాల్చినాఁ డీతండు వ్రాల్చినాఁడు
ఫణిపరంపరతోడిపన్న గేంద్రు నితండు
మెట్టినాఁ డీతండు సుట్టినాఁడు

తే. నేఁడు నాఁడును నాఁడును నేఁడు మనకుఁ
జూపఁ జెప్పంగ జెప్పంగఁ జూపఁ గలిగె
ననుచుఁ గొనియాడుసంయమిజనుల కోదవె
రజతగిరిమ్రోఁద హరిహరారాధనంబు. 180

సీ. సారసంబున లేవ నారసంబునఁ జావఁ
బద్మాసనుఁడు వీరిపాలఁ గనియె
రూపు గంటఁ జెలంగఁ జూపు మంట లనంగఁ
బంచబాణుఁడు వీరిపాలఁ గనియె
వరములు వడయంగ శిరములు గెడయంగఁ
బంక్తికంఠుఁడు వీరిపాలఁ గనియె
గేహరక్ష నటింప దేహశిక్ష ఘటింప
బాణాసురుఁడు వీరిపాలఁ గనియెఁ

తే. గనియెఁ జిత్రంబులకు వీరు గలసియుండి
మనుపఁ జెల్లుపంగఁ జెల్లుపంగ మనుప నేర్తు
రెల్లలోకంబులకు దైవ మేక మగుట
హరిహరాత్మక మెఱిఁగితి మనిరి సురలు. 181

శివుఁడు సాక్షాత్కరించి కృష్ణునకుఁ బుత్త్రు నొసంగుట

చ. ప్రమథులు సప్తమాతృకలుఁ బార్వతియు స్మరవైరి తాపసో
త్తములు నుతింప నయ్యెడ సుధాకరఖండవతంసుఁ డిట్లనుఁ
దమతమలోనిచూడ్కిఁదముఁదారకనుంగొనుమాడ్కినింత
గా,లము నినునీవచూచి[1]తి తలంపున నీవును నేనకావునన్.

మ. యదువంశాంబుధిచంద్ర! నీమదిఁగుమూరాపేక్షనాలోనెఱుం
గుదు నాకీచన వీఁ దలంచియ తపోఘోరక్రియ న్నెచ్చఁగాఁ
బిదపం జెప్పెడివాఁడ వై తగుఁ దగుఁ బ్బృందారకశ్రేణికిఁ
హృదయాహ్లాదముగా మదీయమకుటం బెక్కిఁభవత్పాద

క. నీకొడుకు నీకు నిచ్చితిఁ [ముల్.
గైకొనుము విరించిచిట్టకాలకు లో నై
నాకుఁ బగ యగుట నంగము
లేకున్నాఁ డతఁడు కొఱఁత లే దతనిపయిన్. 184

వ. అది యెట్లనిన వినుము. 185

మ. హిమవత్కూటమునఁ దపోమహిమతో నేనున్న నాఁడమ్మహీ
భ్రమ నాకుం దనకన్యఁ జూపి పరిచర్యాకారిణిం జేసినఁ
రమణీరత్నము నన్ను సంతతము నారాధించె సద్భక్తిసం
భ్రమభావంబులు విభ్రమభ్రమణవిభ్రాంతిందొలంగింపఁగన్.

ఉ. అత్తఱిఁ దారకుం డనుమహాసురుఁ డీసురసంఘము న్మదో
న్మత్తవిహారుఁ డై గెలిచి నాకము చూఱగొనంగ వాసవుం
డెత్తినభీతి బ్రహ్మకడ కేఁగి ప్రణామము చేసి ఖేదముం
దత్తఱిపాటుఁ జెప్పిన విధాతృఁడు నాతనితోడ నిట్లనున్.

---

1 తె తలంచిన.

మ. దనుజేంద్రుండు తపఃప్రభావమున నత్యంతస్థిరస్వాంతుఁ డై
నను మెప్పించి వరంబు వేఁడఁ దన కెన్నండుఁ వినాశంబులే
క నికామవ్యవహారుఁ డై తిరుగ నొఁగా కంటి నేనుంద్రిలో
చనసూనుం డొకరుండుదప్పఁజెఱుపఁ శక్తుండు గాఁడెవ్వఁ
[డున్.

క. అని వానివరములోనన
మునుముట్టుగఁ గొంత నెగులు మోవఁ బలికినఁ
విని దనుజుఁడు మీఁ దెఱుఁగక
చనియెఁ జితేంద్రియుల కేటిసంతతి యనుచున్. 189

చ. అమరపతీ పతివ్రతల కాదిమదైవత మైనపార్వతిం
బ్రమథవిభుండు గైకొనెఁ గృపాపరతఁ బరిచర్య సేయ నీ
సమయమునందు మన్మథుఁడు సాగి శరాసనకౌశలంబునఁ
హిమగిరిరాజకన్యపయి నీశునిచిత్తముఁ జేర్పనోపినన్. 190

క. ఆరమణికి సుదయించుకు
మారుఁడు సేనాని యగుచు నమర్త్యులు వొగడఁ
దారకుని గెల్చి తిరముగ
నీరాజ్యము నిలుప నోపు నిక్కం బనుడున్. 191

శా. జంభారాతి విజృంభమాణహృదయోత్సాహై కసాహ
య్యుఁడై, యంభోజాసనుపంపునఁ జనిప్రసూనాస్త్రుఁదలం
చెన్నటా, [1]రంభస్తంభనదంభఖేదవిహారద్రంభాపరీరంభణ
స్తంభాసంభవగుంభరత్నరచనాస్థాన[2]స్థలస్థేముఁ డై.

193

వ. ఆలోన.

---

1 రంభాస్తంభనదంభఖేదవిలసద్రం. 2 స్థి.

సీ. మకరంద మాని మైమఱచిన గొనయంబు
వెడమ్రోయఁ గడివోనివింటితోడ
జలజకేసర రాజి జల్లెడమూఁకగా
దాఁటువతారిరథ్యములతోడఁ
గర్ణికారపు మొగ్గ కనకంపుకుబ్బగాఁ
గోయిల నోరూరుగొడగుతోడ
రతికన్నుఁగవ మచ్చరము సేయు నెకెక్కొంబు
వడఁక వీతెంచుసేవకులతోడ

తే. వలపుఁదూఁపులు కరసాన వాఁడి చేసి
మండు నెలతోడఁ దనమేనమామ యైన
నిండు నెలతోడ వలరాజు నిరవేందు
సభకు నేతెంచె భుజబలోత్సాహ మెసఁగ. 194

క. ఇవ్విధమునఁ బొడసూపిన
పువ్వులవిలుకానిఁ జూచి పురుహూతుఁడు లే
నవ్వాడర వేయుఁగన్నులు
నువ్విళ్లూరంగ నున్నయుత్పలవన మై. 195

సీ. సముచితోపచారములతో సంతసంబు
మనమునకుఁ జేయ నచట మస్తథుండు
[1]నిర్జరాధీశ ననుఁ బంపు నీకుఁ జేయ
వలయుపని యేది కడ తేర్చి వత్తు ననుఁడు.

చ. త్రిపురహరు న్వారింపఁ దగుదేవి ధరాధరకన్య డగ్గఱి
దపముఁ గలంప నం దొకఁడు తారకుఁజంపనిలింపలోకమ్ము

---

1 కణఁగి నిర్జరాధీశ నాకతనఁ జేయ.

గృపఁ దిలకింపఁ బెంపఁ బరికింపఁగలాఁ డుదయించు నందువే
దపుగనివేల్పు సెప్పినఁ బదంపడి నిన్నుఁ దలంపఁ జొప్పడెన్.

క. అత్యాపసోత్తమునిమఁ
ద త్తఱపా టొదవఁ జేయఁ దగ్గొఱులకుఁ గా
ది త్తెఱఁగు సీక చెల్లు ను
దా త్తగుణా యనుడు నతఁ డుదగ్రమదమునన్. 193

వ. తదనంతరంబ రంభాదిరంభోరుకరకిసలయవికీర్ణకల్పతరుకుసు
మకేసరవిసరద్ధ్వజేష దంభధూమధూసర శిరోరుహాంబుల
వలనను జంభాసురవిస్ఫంభనపరిరంభరాగనిర్భరనయన సహా
స్రప్రభాపటలకపటకీలాకలాపపరీత దేహప్రభావిహారంబుల
వలనను రతిఫిరచిత మంగళాచరణగోరోచనా రుచిరదక్షిణ
భుజానిక్షేపణలక్షణలక్షీతమాక్తికాక్షీతకైతవస్ఫులింగ సం
గరసమయోచితవైకక్ష్యంబులవలనను వాతాయనవివరవితీ
ర్ణదితిసుతారాతినగరచతురయువతిముకుళితకరకర్ప్వారపూర
వ్యాజనిచిత భసితవితానవిస్తారితపతాకాపటపల్లవంబులవల
నను ఃరితః ప్రతిపదముఖరబృందారకబృందజయజయారావ
పరిపూరితవీరరసావేశ వేల్లితభుజాస్ఫాలనకోలాహలచ్ఛద్మగ
ద్గదశబ్దప్రతిరవ విభావితగోపురప్రదేశంబులవలనను మొద
లన మదీయలోచనానలంబునకు నాహుతి యగుటఁ దెలు
పుచు నమరావతీపురంబు వెడలె నచ్చందంబునం బచ్చవి
ల్తుండు నన్నుం గలంచుటకు సకుకట్టి తానును సమయుట
వీ రిందఱు నెఱుంగుదు రిది పిదప నేఁ దెలిసి యపరాధం
బు గా కుండుటకు నామనంబున ననుతాపంబు వొడమిన.

ఉ. వగఁ బొందంగ విరించి దేర్పినఁ గృపావంతుండనై మన్మథు
న్మగుడ నైసితి నీకుఁ బెద్దకొడు కై మద్భక్తుఁ డై చెప్పనొ
ప్పగుఁ బ్రద్యుమ్నుఁ డనంగ నీధర సహోజాతుఁ తపస్సిద్ధికిం
దగు మేలిచ్చుట గాదు పూర్వవిహితార్థం బింత కింతేటికిన్.

శ్రీకృష్ణుని శివుండు కొనియాడుట

శా. అనుచుం గరములు మొగుపఁగ
ముమ్ముట్టఁగ మొగిడె నమరమునిపారిషదా
వనిధరతనయాకరములు
పినాకి గొనియాడఁ దొడఁగెఁ బీతాంబరునిన్. 201

సీ. ప్రకృతిసంజ్ఞికము గారణము ద్రిధాభూత
మది ప్రధానమునను నాత్మ యయ్యె
సత్త్వరజ స్తమోజాత మై జగదండ
మంతెకుఁ గారణం బనఘ నీవ
ప్రకృతియందు మహత్తు ప్రభవించె నం దహం
కారంబు వొడమెఁ దత్కల్పితములు
పంచభూతములు శబ్దస్పర్శగంధరూ
పరసంబులును బాదపాణిపాయు

తే. వాగుపస్థములుఁ దదీయవర్తనములు
మనసు గలయఁగ నివి సాంఖ్యమతమునందుఁ
దత్త్వములు వీని కంత[1]కుఁ దాఁప వీవు
పనులు వీనికిఁ దగుభంగిఁ బనుప నేర్తు. 202

గీ. బ్రహ్మయై రాజసమున నుత్పత్తిఁ గూర్చి
విష్ణుఁ డై సాత్వికమ్మున వృద్ధిఁ గూర్చి

---

1 కు దాఁప.

రుద్రుఁడై తామసంబున రూపు మాపి
చూపుదు చరాచరంబుఁ గౌస్తుభవిభూష. 203

క. ఖింద్రియములగోచరముల
కుం ద్రోవలు చేసి భక్తకోటులలో నె
ల్లం ద్రిమ్మరునాత్మవు రవి
చంద్రవిలోచన వివేకచైతన్యనిధీ. 204

A. బ్రాహ్మణులు మోము రాజులు బాహుయుగము
వైశ్యు లూరులు తక్కినవారు పదము
లుదయపథములు సేయ నీయొడలు మెఱయు
నీవు విశ్వేశ్వరుండవు నీలవర్ణ. 205

క. రవిచంద్రశిఖిమరుద్వా
సవదిగ్వాయదంతరిక్షసర్వంసహాలుక
భవదక్షిహృదోజోఘ్రా
ణవదనకర్ణోత్తమాంగనాభిపదోత్థల్. 206

సీ. విశ్వాలోకవ్యాప్తి విష్ణునామముఁ దాల్తు
మధు వింద్రియములు దన్మధనమున
మధుసూదనుండవు మా యన విద్య ద
త్పతివి మాధవుఁడవు దపముచేత
నగుదు తపస్వివి హరణ మింతకుఁ జేసి
హరి వైతి నారంబు లన జలంబు
లం దయనంబు నీ కగుట నారాయణ
త్వము వహించితి బృహత్త్వంబు బృంహ

తే. ణాముసు జూపుట బ్రహ్మ వైనాడ వింద్రి
యము లగు హృషీకములు దదీశాఖ్యఁ గలిగి
నది హృషీకేశపదము శ శ్వతి సుఖం బ
ఖిలమునకుఁ జేసి శంకరాకృతి భజింతు. 207

గీ. వసనము దివంబునన కాన వాసుదేవుఁ
[1]డన మననమున ముని యన యతనమునను
యతి యనఁగ భూతనితతి నీయందు నెప్డు
నునికిఁ గనితి విశ్వంభరాఖ్యను మురారి. 203

క. కపదంబున బ్రహ్మయు నీ
శపదంబున నేనుఁ బరఁగి జన్మింపఁగ నీ
కుపగతము కేశవత్వము
ప్రసన్న మఖిలజగదీశ్వరత నీశతయున్. 209

గీ వామనం బణుపు తదాఖ్య వామనుఁడవు
వేదములు త్రినామములు దద్విక్రమమున
నీత్రివిక్రనామంబు నెగడె వాణి
వెలయు గోసంజ్ఞ నెఱిఁగి గోవిందుఁ డయితి. 210

సీ. అగుదు ఛందముల గాయత్రి వర్ణంబుల
యం దకారము రుద్రులందు నేను
ననలుండు వసువులం దాదిత్యులందు వి
ష్ణుండు వాస్తోష్పతి సురలయందు

---

1 డనఁగ మానసంబునను ముని యనఁగ యతన
మున యతి యనంగ నీయందు భూతనివహా
మునికి గలుగ భూతావాసుఁ డన మురారి.

గజములలో నింద్రగజము పక్షులలోన
గరుడుఁడు నరులలో నరవరుండు
నిర్జరవరులలో నీరజాసనుఁడు వృ
క్షముల నశ్వత్థంబు శైలములను

తే. మేరుగిరి దేవమునులలో నారదుండు
దైత్యులందుఁ బ్రహ్లాదుండు ధనదవిభుఁడు
కిన్నరులయందు వాసుకి పన్నగముల
లోన మృగములలోనఁ బంచాననంబు. 211

సీ. నీయంద జనియించె నీయంద నిఖిలంబు
నడఁగె నీవాదిమధ్యాంత మగుట
నేన నీవన నీవ నేనన వర్తింతు
మిరుపుటశబ్దార్థ మేకరీతి
నీనామములు నాకు నానామములు నీకు
జేసినపూజ నాకుఁ బూజ
నిన్ను నొల్లనివార నన్ను నొల్లనివార
లెచట నీయునికి నా కచట నునికి

తే. చెల్లినది చెల్లు చున్నది చెల్ల నున్న
యది సమస్తంబు నీవ నీ కనభిగమ్య
మేపునను లేదు వేదంబు లెఱుఁగు నవియు
నీవ నానపస్కారంబు నిన్నుఁ జేరు. 212

వ. అని పలికి సకలదేవతామునిసంఘంబులం గనుంగొని వారి
తో నిట్లనియె. 213

క. ఏ మిరువురు నేకం బిది
సామర్గ్యజాశాదితత్త్వసారము హరిచేఁ
గామార్థధర్మమోక్ష
శ్రీమహిమలు మీతపంబు నేర్చు ఫలంబుల్. 214

క. ప్రణవాత్మకు నవ్యయు హరి
ననిమాదివిభూతికారణాంతఃకరణుం
బ్రణతించువారు చేసిన
ప్రణామములు నన్నుఁ జేరుఁ బరమార్థముగాన్. 215

గీ. ఖిదియ పరమోపదేశంబు హితము సకల
మంగళము నిత్య మోంకారమంత్రమయము
శ్రీకరంబు నిశ్రేయససిద్ధి నిగమ
సారము తపఃఫలంబు నిశ్చలపదంబు. 216

వ. అని యద్దేవుని నుద్దేశించి. 217

సీ. ప్రణుతింతు నో న్నమో భగవతే వాసుదే
వాయ నమో భక్తవత్సలాయ
సూర్యాత్మనే నమ స్సోమాత్మనే నమఃప్రణవాత్మనే నమో బ్రహ్మణే న
మో రుద్రనామ్నే నమో విష్ణవే నమో
మూలప్రకృతయే నమో వసుంధ
రాదిభూతగణాసుహారిభాసే నమో
మాయామయాయ నమ స్సహస్ర
శీ. బాహునేత్రశిరఃపాదవస్తయే న
మో వషట్స్వధాస్వాహాత్మ మూర్తయే న

మఃస్వభావశుద్ధాయ నమఃప్రహరణ
ధారిణే నమో యనుచు ననుదాహరింతు. 218

గీ. ఆద్యబీజాయ విశ్వాగ్రే ఒక్షరాయ
నిర్గుణాయ గుణాత్మనే నిర్మలాయ
హరిహరాత్మనే ప్రవరదివ్యాయ యజ్ఞ
సూకరాయ నమో యనుచు న్నుతింతు. 219

క. అని వినుతించి మహేశుఁడు
మునులు వినఁగ నిది పురాణముఖ్యస్తోత్రం
బనవరతముఁ జదివిన వ్రా
సిన విన్నను సకలకార్యసిద్ధి ఘటించున్. 220

మ. అనుచుంబారిషదాంబికాసహితుఁడై యంతర్హితుండై త్రిలో
చనుఁ డేఁగెం దదనంతరంబ సుమనస్సంఘంబు గోవిందువం
దనపూర్వంబుగవీడుకొన్నమునులత్యానందులై యిచ్చలున్
జనిరాకృష్ణుఁడుఁ దాగ్రుస్త్రినెక్కి మగిడెం జక్రాదిసన్నద్ధుఁడై. 221

ఉ. చక్రపినాకమండన భుజాకృతభండన దైత్యఖండనా
విక్రమనర్తన ద్రుపదవీపరినర్తన మూర్తికీర్తనా
శక్రమణిప్రభాసిత నిశాకరభాసిత వర్ణభాసితా
నక్రపమత్తవారణ ఘృణారసకారణ కృత్తిధారణా. 222

క. చికురాభరణకిరీట
ప్రకటజటాజూటఘటితబవ్రాఫణీంద్రా
మకరాకరగిరితనయా
ముకురీభవదేకపంచముఖషట్చంద్రా. 223

మాలిని.—

నిగమశిఖరవేద్యా నిర్వికారానందవిద్యా
విగతశుగనవద్యా విర్భవద్ధ్యానవేద్యా
జగదధికృతరక్షా సారసంసారశిక్షా
ద్యగణితకృతసాక్షా దద్భుతాకారదీక్షా. 224

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజితిక్కనసోమయాజి ప్రణీతంబైన శ్రీమహాభారతకథానంతరంబున శ్రీమత్సకలభాషాభూషణసాహిత్యరసపోషణసంవిధానచక్రవర్తి సంపూర్ణకీర్తి నవీనగుణసనాథనాచనసోమనాథ ప్రణీతంబైన యుత్తరహరివంశంబునందు ద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము

క. శ్రీదుర్గాకుచదుర్గ
శ్రోదాంభోహారయష్టివిభ్రమశాలీ
శ్రీవత్తాభయమదనా
శ్లోదవ్రీడావినోద హరిహరనాథా. 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

గీ. వాసుదేవుండు బకరిపావనము సొచ్చి
ముందటి తెఱంగునన తాను మునులుఁ గూడి
నవవినోదకథాగోష్ఠి నడపె నంత
నంతరంగంబు ముద మంద నంతలోన. 3

ఉ. ఇక్కడఁ బొండ్రభూపతి విహీనవివేకతఁ జేన యొక్కఁగా
నెక్కడివాసుదేవుఁ? డిల నే నొకరుండున వాసుదేవుఁడ
ట్కిన వాఁడు నందకసుపర్వనశార్జ్గగదాది హేతుల
[1]స్రుక్కక పట్టినఁ దెసలఁ జుట్టిన నిర్మలకీర్తి పట్టునే. 4

చ. అని తనవంగడం బగుధరాధిపమంత్రిపదాతివర్గముం
బనివడి కూడఁబెట్టి శతభారసువర్ణము దండ మెవ్వఁ డై
నను ధర వాసుదేవుఁ డనునామమున న్ననుఁ బిల్వకున్నఁబా
యనిపగ వాసుదేవుఁ డని యాదవుఁబిచ్చినఁ జాటి చెప్పితిన్.

క. నాచేతిచక్ర మిందఱుఁ
జూచితిరో చూడరో విశుద్ధతరా యో
మేచకితసహస్రం
బౌచక్రముఁ దోలఁ జాలు నతిభర మగుటన్. 6

తే. నందకము గూల్చు యాదవునందకంబుఁ
బొంచజన్యంబుచేతఁ దత్పాంచజన్య
మడఁగు శార్ఙ్గంబుచేఁ జెడు నతని శార్ఙ్గ
మిసుము సేయదె గద గోప్పుఁ డెత్తుగదను. 7

ఉ. నావుడు నేమియుం బలుక నాలుక యాడనిపాటి యైనథా
త్రివరకోటి యుండ నొకదిక్కున మంత్రులు గూడి యిస్సిరో
యావసుదేవసూనుసరి యా యితఁ డంచుఁ దొలంగి రెల్లచో
లావున నీతఁ డెక్కుడని లజ్జలు మానిరి ధూర్తసేవకుల్.

శా. ప్రాలేయాంశుమరీచినిర్మలతనూభాగంబుఁ గృష్ణాజిన
వ్యాలోలాంచలయజ్ఞసూత్రములు నంసాసక్తవీణాలతా

---

1 స్రుక్కక పట్టునే దెసలు చుట్టునె నిర్మలకీర్తిపట్టికన్.

లాలిత్యంబు లలాటికారుచులుఁ గ్రాలన్నారదుం డిచ్చలం
గైలాసంబుననుండివచ్చెఁగలహోత్కస్వాంతుఁడచ్చోటికిన్.

క. వచ్చిన మునిపతి కర్హ్ణ
మిచ్చినపిదపఁ మహీశు లెల్లను వినఁగా
మచ్చరపువాసుదేవుఁడు
[1]పెచ్చారితనంబు ప్రొనుపిల నిట్లనియెన్. 10

{ పౌండ్రకవాసుదేవుఁడు వాసుదేవుని
నారదునిముందఱ నింఁదించుట }

మ. మునినాథా!నిఖిలంబునీకుహృదయాంభోజాతగంధంబుదో
పనియర్థంబులు లేవు నాకు సరి చుపం జాలుదే యాదవుం
డనుమానింపక వాసుదేవుఁ డని మిథ్యాగర్వరథ్యావిడం
బనుఁ డైన [2]వినిపింతుఁగా కతని కీపంతంబుఁ జెల్లింతునే.

మ. కలరే రాజులలో మదీయకరచక్రక్రీడ సైరింపఁ బె
ద్దల భీష్మాదుల ధిక్కరింపఁ దగ దెత్తం జాల రీకైదు వో
రలు వో నాడకు గోపవీరు నొరు పేరం జీరుమీ విక్రమా
ఢ్యులలో నేనును వాసుదేవుఁడ నతండుఁ వాసుదేవుండఁ కే.

వ. అనుటయు. 13

చ. మనమున నోకిలించి మఱుమాటకుఁ గింకిరిపాటు తోడుగా
మునిపతి యల్లనవ్వి విను మూర్ఖముఁ రాంతకుఁ బుండరీకలో
చనుఁ ద్రిజగన్నుతుఁ సుగుణసాగరుఁ జేరవు గాకఁ రిత్తో
బెనఁగుట మంటలో మిడుత బీరము సూపుట గాదె దుర్మతీ.

---

1 పిచ్చాలితనంబు మదిని బెనఁగొన ననియెఁ, టెచ్చాలితనంబు మొదటిల నిట్లనియెఁ. 2 నడపిం.

క. నీశంఖము సీచక్రము
నీశార్ఙ్గము నెఱుఁగమే యనిం గదిసినచోఁ
గేశవసాధనములు గళ
పాశంబులు నీకుఁ దొడరి బ్రతుకఁగ వశమే. 15

క. వీసుంగులాగు పండికి
మానిసిచందంబు నీరుమానిసికి నగుం
గాని గుణంబులు గలుగవు
పూనకు చక్రంబు చక్రి పూనఁగ నెదురన్. 16

ఆ. త్రుళ్లుఁ [1]బోత నీవు [2]తూలిపోఁ బలికిన
సార మేమి తఱుఁగుఁ జక్రమునకు
నిసుము కూడఁ [3]బొదుగ నిది చక్రమా యెత్తు
వచ్చుఁ గాక [4]నొరకు వచ్చు నెట్లు. 17

మ. అనినం బొండ్రుఁడు చిన్నవోయి హృదయం బల్లాడ నొం
డేమియు, స్తనుకం బాఱక నారదా కినుకకు స్తూలంబు నీ
మాట లై, నను శాపాస్త్రుఁడ వైననీకు నవమానం బేను
[5]జేయంగ నొ,ల్ల నిజేచ్ఛం జను మింక యాదవుల నెల్లం
ద్రుంచి మెచ్చించెదన్. 18

వ. అనుటయు నస్తునీంద్రుండు నెమ్మనంబునం దనికినయేవం
బును భావంబునం బొడమినరోషంబును మేలంబునం దెలు
పుచు వెలుపలికి వెడలె ని త్తెఱంగున నతఁ డుత్తలపడి బద
రికాశ్రమంబునకు వచ్చి వాసుదేవుం గని యతనితో ని
ట్లనియె. 19

---

1 గొంక; గోఁక. 2 దూలపో. 3 బోసి రిది. 4 యొరకు. 5 నే.

శా. దేవా! దేవర వేరు పెట్టుకొని ధాత్రి వాసుదేవుం డనఁ
బ్రావుం జేయుమి మాఁతిపొందఁ్రుడుదు రాలాపంబులఁ గ్రొవ్వి సి
గ్గేవం బేమియు లేక నీసముఁడ నం చేమేని వాక్రువ్వ మ
ద్భాగ్యం బుద్ధతరోషవహ్ని యగుడుఁ గట్టించితింబల్కులన్.

తే. ప్రహ్లదంబున నందకపాంచజన్య
శార్ఙకౌమోదకీసుదర్శనము లనఁగ
జిష్ణు
నలినలోచన నీసాధనములసాటి
చేసె నతఁడు విశ్వామిత్రసృష్టి వోలె. 21

క. అనుటయు నారాయణుఁ డను
మునినాయక వేగపడకు మూఢునిఁ బౌండ్రా
వనివిభుని నీవు సూడఁగఁ
దునుముదు [1]నేఁ డెల్లిలోనఁ దుత్తునియలుగాన్. 22

పౌండ్రుఁడు రాత్రివేళ వచ్చి ద్వారకను ముట్టడించుట

మ. అనినన్నారదుఁ డుబ్బె నట్టియెడఁ బౌండ్రాధీశ్వరుం డేకల
వ్యనృపానేకసహస్రసంఖ్యరథకట్యశ్వాస్తికాశ్వీయసై, న్య
సిరూఢిం జతురంగసైన్యముల సాహాయ్యంబుతో నాత్మవా
హిను లేతేర మురారిపట్టణముపై నేఁగె న్నిశీథంబునన్.

సీ. గర్జితానేకపోత్కటదానధారలు
జలరాశిరాణివాసముల గెలువ
వల్గదాజానేయవదనఫేనము లంటి
నేల చుక్కలతోడినింగిఁ దెగడ

---

1 నెల్లింటిలోనఁ దు.

సన్నద్ధపాదాతశస్త్రప్రభాపంక్తి
కరదీపరాజిపై గాలుద్రవ్వ
రథ్యా[1]ప్రతీకోత్థరవముచే గిరికోటి
పిడుగులనెఱిపిడిఁ బిఱుదుకొనఁగ

తే. నంధతమసంబు శ్వేతపించాతపత్ర
దీధితులు మ్రింగ వైజయంతీవితాన
మెడములకు నెడమీక మీఁ దెడముకొనఁగఁ
బరగి నడతెంచెఁ బౌండ్రభూపాలుసేన. 24

చ. పరిగొనివచ్చి యాదవులపట్టణమొక్కటఁ జుట్టుముట్టియా
హరిపొడగానరాఁడలహలాయుధుఁడెక్కడవోయెసాత్యకిం
బొరిగొనుఁడంచునార్పులును బొబ్బలునింగిఁ జెలంగఁబౌండ్ర
భూ,వరభటకోటితూర్పు దెసవాకిట భేరులమ్రోసిడాసినన్.

మ. కరదీపంబులతోడ సామజతురంగస్యందనౌఘంబుతో
వరవీరావలితో బహుప్రహరణవ్యాపారసన్నాహసు
స్థిరత సాత్యకియుఁ బహలాయుధుఁడుహార్దిక్యుండులోనైన
సం,గరరత్నాకరకర్ణధారులు గడంక న్వచ్చి రచ్చోటికిన్.

వ. ఇవ్వధంబున నుభయబలంబులుం గదిసిన సందడికయ్యం
బయ్యె నయ్యెడ కరులు గరులను దేరులు దేరులను దురం
గంబులు తురంగంబులను బదాతులు పదాతులనుం దలపడి
కత్తివాతియమ్ములం గత్తరించినం దత్తుమురు లగుకత్త
ళంబులును, ఘనగదాఘాతంబులం జిద్రుప లైనసీసకంబు
లును, ముసలప్రహారంబులం బజీయ లైనభటకర్పరంబు
లును, నిశితహేతివిదారణంబుల ఖండఖండంబు లైనశుం

---

1 ప్రణీతో; ప్రణీపో.

డాలశుండాదండంబులును, మొక్కలంబులంబరశుధారలం
జెక్కిన నిక్కడక్కడం బడిన పక్కెరలును, బ్రచండభిండి
వాలసంక్రీడనంబులం గలయం గ్రుమ్ముడువడ్డ రథాంగంబు
లును దుర్దాంతకుంతసంతాడనంబుల నింతింతలు తునియ
లై నకరిదంతంబులును నరవాయిగొనక సురియలం జెరివినం
దొరుగురక్తంబులును నెట్టుకొని సెలకట్టియల వైచిన
నిట్టట్టు గదలక తెట్టెలు గొనం గూలిన కాలుబలంబులును
గాలుబలంబులపైఁ బైకొనక యొక్కి పటవ[1]ణింపలేక తిరుగ
వచ్చినం జొచ్చి చక్కడఁచుటయుం జూఁపకట్టువడినఘూర్ణి
కంబులక్రింద మిలమిల మెలంగెడురావుతులును రావుతుల
మోహరంబునకు నోహటించినం బోనీక కరిఘటలం బురి
కొల్పిన [2]రాగవాగల నైరావంబునం దురగధట్టంబు నిల్పి
తెల్పికొని మగుడంబడి యడిదంబులు డుస్సి వ్రేసినం బూ
సినచందంబున నేలం గూలిన యేనుంగుపీనుంగులును,
నేనుంగులపీనుంగుల దిగ నుఱికి పాఱు మావంతులును,
మావంతులవిన్నాణంబులం బొంగి మ్రొగ్గుగజంబులగము
లపై యుగ్యంబులపగ్గంబుల వదలించి పోయినదియ వీథి
గాఁ దఱియ నుఱికినయరదంబులకు ద్వారదంబు లెదురొ
గ్గించి కడనొగలు వట్టి కరంబులం ద్రిప్పి వ్రేయించిన
సారథిరథ్యసహితంబు గాఁ జదిసినరథికులును రథికులకర
లాఘవంబునం బఱపురపరంపరలచేతం దొరుగురుధిరంబు
లు కాలువలు గట్టం గట్టలు గట్టి చూచుసైనికులును సైని
కులం బేరుకొని వాసి కెక్కించి పురికొల్పుకోలలవారియొ

---

1 ణివిప్ప. 2 రాగెవాగె; రాగవాగంబు నైరాగంబునం.

లుంగులును జెలంగుసింహానాదంబులును జటుపటహాభేరీ
భాంకారంబులును బుంఖానుపుంఖశంఖనాదంబులును బిరు
దకాహళకోలాహలంబులును బలంబులకుఁ జలంబులఁ బెను
పనినుపపొడి రాల నొండొరులయలుగు లలుగులఁ బడ
వ్రేసియు వీడం బోక డాసియుఁ బోకు పోకని యదలించి
యుఁ బాతంబులు ముదలించియుఁ జిలుపచిలుపనెత్తురుల
జొత్తిల్లిన నేలం గాలూఁదఁ నేరక జీరువాఱియు మూర్ఛల
మునింగి తేఱియుఁ గైదువుల ఘటించియు నెడగొని చొర
వచ్చిన చట్టించియు నంగంబుల హత్తియు నెమ్ముల నలియ
నొత్తియు సుభటసందోహంబులు గీలుబొమ్మలచందంబున
[1]మెలఁగాఁ దెఱుంగున [2]జొత్తుకడతలిలకైవడి సోమంబుల
పోలిక సంజీవనవిధిజ్ఞులవిధంబున నసువులదెసకు శంకింపక
పోరు నవసరంబున. 27

ఏకలవ్యుఁడు యాదవసైన్యంబు భగ్నంబు నొందించుట

శా. వీరాగ్రేసరుఁ డేకలవ్యుఁడు ధనుర్విద్యానవద్యుండు దో
స్సారఖ్యాతి నరాతిరాజులరణోత్సాహంబు దూరంబుగాఁ
బారావారవిహారమందరగిరిప్రారంభ[3]జృంభోద్ధతిఁ
దేరొప్పారఁగఁ బేరువాడి కలఁచెఁ ధీరోద్ధతానీకమున్.

సీ. అయిదుబాణంబులు హార్దిక్యునొడలమా
ర్గణదశకంబు సారణుమేన
సాయకపంచవింశతి శుకప్రభు నిశి
తప్రదరంబులదశక ముద్ధ

---

1 మెఱుఁగారు. 2 జొత్తుకడవలిలకైవడి వాహంబుల. 3 శుంభద్ధర్తి.

వాచార్యగాత్రంబునందు సప్తశరంబు
లానకదుందుభియంగకమున
నాశుగపంచకం బక్రూరకాయంబు
నం దెనుబదితొమ్మిదమ్ము లుగ్ర
తే. సేనుదేహంబునను గ్రుచ్చి చెలఁగి హస్త
లాఘవము వింతగా నేకలవ్యఁ డెచట
నెచట నున్నాఁడు సాత్యకి యెందువోయె
హలధరుం డని యదలించి యంతఁ బోక. 29

మ సమదానేకపచక్రవర్తి నవకాసారంబులో నాడుచం
దము చూపం గరదీపికానికరము దట్టించి రాజన్యసై
న్యముచెల్లాచెదర[1]య్యఁ గుంపులగుచో నవ్వీరుఁడస్త్రంబులం
జమరం జొచ్చిన నొచ్చి విచ్చిపఱి చెఁ జట్రాతిపై పోఁక లై. 30

క. సలిచప్పుడు లే కమ్మెయిఁ
దొలఁగినసైన్యంబు లెల్లఁ దొడిఁ దొడి నూరం
గలయఁబడి కోటదిక్కులఁ
బలుకక గుజగుజలు వోయెఁ బౌరులు బెగడన్. 31

శా. ఈచందంబున నేకలవ్యవిజయం బింతంత గా కున్న వీ
రాచారంబు నుతించి పౌండ్రకవిభుం డాత్మీయులం జూచి
చే, వీచెం [2]ద్రవ్వుఁడు కోట మేడలు పడన్వో[3]యుండుఁడా
యుండు లెం, డేచూ డెవ్వఁడు గొన్ననిత్తు నని లావెక్కిం
చె సంరంభి యై. 32

వ. అసుటయు నబ్బలంబునం గలవీరభటసంఘంబు లయ్యనస
రంబున. 33

---

1 య్యె మూఁకలగు. 2 ద్రోవుఁడు 3 పట్టుండు తెం.

సీ. వఁకదారకుఁ జేరి వాకిటి [1]దద్దడం
బులు సెర్చి కొమ్మల మ్రోఁకు వైచి
ప్రాఁకి లోపలఁ జొచ్చి పలుగాఁడిఁ దెఱచిన
[2]పంతగార్లకు మున్న బ్రద్దపరుల
తోన నిచ్చెన లెక్క [3]లోనికొ త్తళములోఁ
బరణించి చొచ్చినపోటుమగల
వాఁడి మెచ్చక యూళువరిమీఁదఁ [4]బాళెల
వారిఁ దాఁకించిన వాసిబిరుదు

తే. లచ్చెరువు నొంద మేడలు సొచ్చి యార్చు
దొద్దకార్లచేఁ బజీవోయెఁ దూర్పుదిక్కు
శాలవాటుల నేటుల అంతు మిగిలి
తజీవి రచ్చటి బలముఁ గొందఱు గడంగి. 34

ఉ. సామజవాజిముఖ్యబలసంతతి వీఁగిన వృష్ణివీరు లే
మేమనఁ జేవ లేక దమయిండులలోనఁ జొరంగ మందిర
స్తోమముగోపురంబుఁబడఁ ద్రోవఁగఁజప్పుడు మిన్నుముట్టినక్
దామరపాకునీరువలెఁ దల్లడమందిరి పౌరులందఱున్. 35

వ. ఇట్లు చటులతరపరాక్రమంబునం బ్రతిభటబలంబులు దలం
కం బొందభూపాలుండు యదువీరునగరంబుకలుకోట వికటంబు గా వలుదటంకంబుల నఱికించియు దంచనపుగుం
డ్లం బడవైచియుఁ [6]గొంకి క్రుమ్ముడుదగరు మొదలు
గాఁ గలసాధనంబులచేఁ జీకాకు పఱిచియు స్వస్తికసర్వతో
భద్రనందావర్తపిచ్ఛందకాదిహర్మ్యప్రాసాద సౌధంబులు

---

1 బద్దకం. 2 పంతగారలుమున్న. 3 దోని. 4 పల్లెల; బల్యాల. 5 దొద్దకాఱుచేఁబజీవోయెఁ. 6 గొంకుఁగొమ్మతగరు; గొంకుమన్నుతగరు.

రూపుమాపించియు వెన్ను దన్ని చూచునవసరంబున. 36

మ. హరివాక్యంబుఁ దలంచి సాత్యకి పురం బాత్మీయరక్షాస్థితిం
[1]జరపక్ వైరులు దొడ్డగొన్నపిదపక్ జక్రాయుధుం డెన్నునే
వరవీరావలిలోనఁ దమ్ముఁ డనునే వాక్రుచ్చి నన్నించు సం
గరసన్నాహము మీఱి నుద్ధతశతాంగస్ఫారనానాస్త్రుఁ డై.

క. దారకునిసుతుఁడు దనకుఁ
సారథిగా నరద మెక్కి శైనేయుఁడు దు
ర్వారుఁడు దీపపరంపర
బోరనఁ జనుదేర యుద్ధమున కేతెంచెన్. 38

గీ. రౌహిణేయుఁడు భుజబలోత్సాహ మెసఁగఁ
జటులరథమున శస్త్రాస్త్రసమితి నించి
మించి నడతెంచె నేనుఁగుమీఁద మెఱసి
యుద్ధవుఁడు వచ్చె నీతికి నుచిత మెజ్జఁగి. 39

వ. ఇవ్విధంబున నడచుదొరలం గని యదువృష్ణిభోజాంధకకు
కురుసైన్యంబులు గూడుకొని కృతవర్మప్రభృతిమహావీరులం
దలకడచి నిజతూర్యంబులు సెలంగ సింహనాదంబులు నింగి
ముట్ట నడిచి మునుముట్ట నప్పట్టణంబు చొచ్చి కడంగు
రిపుసేనలం దలపడియె నట్టియెడ. 40

శా. మాయంబాయఁగఁ బెట్టు దొగిక్రియసామంతావిజేయుం
డుశై, నేయుం డత్తరివైరివీరబలముక్ నిశ్శేషధూతంబుగా
వాయవ్యాస్త్రము నంబుదంబుగతిఁబోవనైచెఁ జొక్కా
కుతో, రాయక్ రేణుకణంబుతోఁ జెనయఁ గార్పాసంబుతో.
సాటిగాన్. 41

---

1 జరగక్...దొట్టికొన్న.

క. పరబలముఁ దోలి వెనుకొని
పురివెడలెను సకలసైన్యమును దనుఁ బొగడఁ
శరము కరంబునఁ ద్రిప్పుచు
బిరుదుమగలు వినఁగఁ బలీకెఁ బెద్దయెలుఁగునన్. 42

పౌండ్రకసాత్యకు లొండొరుల నధిక్షేపించుచుఁ దాఁకుట

ఉ. ఎవ్వఁడురోరి తాను నొకయొక్కఁడువీరుఁడపోలెరాత్రిమో
జివ్వకు వచ్చి మ్రుచ్చిమిగఁ జేరినవాఁడు దదీయమస్తముం
గ్రొవ్వినమచ్చరంబునన కూల్చెద వానిశరీరమాంసముం
గ్రవ్వికొనంగగృధ్రములఁగంకములంబరితృప్తిఁ దేల్చెదన్.
ఉ. నావుడుఁ గోపవేగముల నవ్వు మొగంబున నివ్వటిల్లఁ జెం
గావికనుంగవం బొడమఁగా వికటభ్రుకుటీకుటీలలా
టావిలఘర్మవారికణహారలలామవిలాసుఁ డై గుణా
రావము చేసి నిష్ఠురశరం బరివోసి కడంగి డాసియున్. 44
వ. ఏయ నొల్లక పౌండ్రుండు సాత్యకితో నిట్లనియె. 45
క. [1]అయ్యాదవగోపాలుం
డెయ్యెడ నున్నాఁడొ పసుల నెం దడఁచెనొకో
యయ్యన్న తమ్ముఁడవు నీ
వియ్యాడెడుబిరుదుమాట లెచటఁ జదివితో. 46
చ. మిడికెడు వాసుదేవుఁడనమీఁదు దలంపకయాదవుండొకం
[2]డుడుగఁడు వానిఁద్రుంతు సమరోర్వరలోనని వచ్చిపోరునే
పడుచులతోడఁ బౌండ్రుఁ డడిపంతమె నావిశిఖంబుమ్రింగు నీ
తొడిగినబాణమున్వెనుకతూణమునందుననున్న ప్రాణమున్.

---

1 ఆయా...డేయెడ...యీయన్న...వీయడిబీరంపు. 2 డుడుగక్ష వానిమంతు లవణోధ్ధములో నని.

గీ. చక్రి పొడమంగఁ బార్థివస్థానమయ్యె
నోరి మీవంశమందుఁ దాఁగోర్వఁజాలు
వారిఁ జూపుము కుమ్మరావమున రాగి
ముంత లేఱుంగఁ గలవె నీ కింతయేల. 48

వ. అనుటయు సాత్యకి కోపించి. 49

క. ప్రేలకు జీలుగు వెరిఁగిన
మాలెకుఁ గంబంబు గాదు మాటలు మిగులన్
[1]నాలుక గఱచినయంతనె
చాలునొ మగతనము జూప సాత్యకి యెదురన్. 50

క. గిరితోడ [2]నురభ్రకమును
హరితో [3]భషకంబుఁ జెనయునట్టిద కాదే
హరితోడ నీవు లావునఁ
బురణించుట పొండ్ర నీకు బోఁటేమిటికిన్. 51

ఉ. పన్నినవాఁడ వింకఁ జెడి పాఱకుమీ యని మూపలించి చే
సున్ననిశాతబాణము మహోద్ధతిమై నరిఁబోసి యేసినన్
గన్నుల నోరనెత్తురొలుకంగ శతాంగముమీఁద వ్రాలె నా
సన్నపరేతరాజఘనసౌధతలంబునఁ బవ్వళించె నాన్. 52

సీ. అంతలోన తేఱి యాతండు బాణము
లొమ్మిదింటఁ బదింటఁ దొలుత నేసి
సాత్యకినిటలంబు సాయకం బొకట భే
దించి నెత్తురువెల్లిఁ దేల్పనతఁడుఁ
దేరిపైఁ జదికిలఁ ద్రెళ్లి నిశ్చేతన్య
గతి నున్నదశసాయకముల సూతు

---

1 నాలుగు. 2 న కరిపోతము. 3 బుుషంబు.

నిరువదేనమ్ములఁ దురగచతుష్కంబు
మిడుకు మాలఁగ నేసి మిన్నుముట్ట

తే. నార్చినఁ దదారవంబున నతఁడు మూర్ఛ
దెలిసి యొకకోలఁ దెగనిండఁ దిగిచి యేసె
వానివక్షంబు వగుల జీవంబు లేదు
కల దనఁగఁ దేరు పరిబాణముల నొగిల్చె. 53

క. భల్లముల రెంటఁ డెక్కెము
ద్రెళ్లను సూతుతల డొల్లఁ దెగఁ గొని శరముల్
పెల్లు గురిసి చక్రంబున
బిల్లులుగా హరులు గూల బీరము నెఱపెన్.

వ. వెండియు. 55

గీ. సింహనాదంబు చేసిన సేద దేఱి
కనలి శరచాపములు గదాఖడ్గములును
గొన్ని సందిటఁ దనలాఘుకొలఁదిఁ బట్టి
నెగులు మోచినఁ బొందుండు నేల కుఱికి.

సీ. కొలఁది మీఱిన బాణకోటులు శై నేయు
పై నేసి పడవైచె బడగ రథముఁ
బదిశరంబుల నేసి బాణచతుష్టయం
బున రథ్యములఁ గూల్చి భుజబలంబు
నెఱియఁ జూపముతోడ నేలకు దాఁటి సా
త్యకి వానిగుణము బాణాసనంబుఁ
దునిమె నంతట వాఁడు దొడ్డకోదండంబుఁ
గొని శరంబుల నొంచె శినిమనుమని

ఆ. నతఁడు నైదు నైదు [1]నాఁటు నెన్మిదియును
వరము లేసి యేసి కెరలి పదరి
పలుక నంతలోనఁ బొండ్రుండు సాత్యకి
విల్లు ముట్టికొలఁది విఱుగ నేసె. 57

ఉ. వేఱొకచాప మెత్తియదువీరుఁడు డెబ్బది రెండుబాణముల్
మీఱినపొండ్ర భూవిభునిమేనికలంతట నాఁట నల్గడం
బాఱఁగ నేసి రేసె శలభ ప్రకరంబు మహీరుహాంబుపైఁ
డాఱుతెఱంగుచేసి యతిధైర్యము సూపె నతండు సైరణన్.

గీ. అర్ధచంద్ర బాణంబున యాదవేంద్ర
నేసి తోడన బలుదూపు లేదు వఱిపి
యతని వేగంబు మాన్పెఁ బంచాశుగముల
వృష్టివీరుండు పొండ్రునివిల్లు దునిమె. 59

మ. తనలావంతయు నిండఁబొండ్రుఁడు గదాదండంబుసారించివై
చిన శైనేయుఁడు నమ్మహాయుధము డాచేఁ బట్టినారాచ మే
యనతం డంతన పట్టి శక్తిదశకం బవ్వీరుపై నాఁటినఁ
ధనువల్లంతట వైచి సాత్యకి గదాదండంబు నొప్పఁగన్.

క. డగ్గఱి యేసినఁ బొండ్రుఁడు
స్రగ్గక గదఁ గొనుచు వ్రేటు సరగునఁ గొన్నఁ
మొగ్గరములోన నిరువుర
యగ్గలికలు మెఱసె గదలు నాకస మంటన్. 61

క. ఎత్తినగద లంకించియు
హత్తించియు బ్రమరి దిరిగి యడిచియుఁ బయిపై

---

1 నాఱును నాఱును, నెనిమిదియు శరంబు లేసి యేసి, పదరి పలుక నంతఁ బొండ్రుండు సాత్యకి.

నొత్తియుఁ దట్టియుఁ బట్టియు
మత్తగజద్వ్యయముఁ బోలె మలసి రిరువురున్. 62

క. ఈచందంబునఁ దెఱపులు
వేచియుఁ బయిఁ బూఁచి లాఁచి వ్రేసియుఁ బైపైఁ
ద్రోచురుధిరమునఁ దడిసిరి
పూచినమోదువులతోడఁబుట్టువు లనఁగన్. 63

వ. ఇట్లు సరిసరిఁ బోరునవసరంబున సాత్యకి సవ్యమండలప్ర
చారంబునఁ బొలసిన వాసుదేవుండు వలవంక శంకింపక
[1]పక్కళంబు గా నీక యర్ధభ్రమణంబునఁ గదిసి [2]పరిచాళికచే
సినశైనేయుం డత్తెఱపికి నాసచేయక ముఖచాళిచేసి [3]మురి
సి త్రుళ్ళగించిన నవ్వీరుండు దళది (ద్రిప్పి) వ్రేసి హాహా
యనుటయుం గైటభారితమ్ముండు గనలి నిలునిలు మని యద
లించి కటాక్ష్యావర్తంబున గదాదండంబు వెనుక కొదిగించి
మెయిచూపిననచొచ్చరవకు వాసుదేవుండు సీసకంబు [4]వూంచి
నశైనేయుండు కుదికిలి గదను డాకేలు దాపించినం
బొంచి చొచ్చినపంతంబునకుమెచ్చి పొండ్రుండు కంఠాభర
ణం[5]బుచాళెంబున గద ద్రిప్పి భుజమధ్యంబు వ్రేసినసాత్యకి
స్వస్తికంబుగా నొడ్డ[6]బొంకుబొంకనుటయు నానృపాలుండు
గదసుట్టి తివియ వచ్చిన యదువీరుండు తోడన యెత్తికొన్న
నిరువురగదలును మసకంబునం బెనంగుపాములపగిదిం
దాళించు పాసికలపోలిక[7]గ్రేతొట్టుకరళ్ళకై వడిఁగలయ బెర
యు నిరువురు మెయి మలంచి పాసియు డాసియుఁ దట్టియుఁ

---

1 పగళంబు. 2 యుప్పళి. 3 ముఱు, తూళగిం. 4 నం బొడిచిన.
5 బనుచాళింజన. 6 పోకుపోక. 7 గై.

బట్టియు హత్తియు నొత్తియు మలంగియుఁ దొలంగియు జడి
సియు నొడిసియుం దాఁటిఁయుం దూఁటియు విసరియుం గొస
రియు[1]నదలించియు ము(వ)దలించియులాసియు వ్రేసియుఁదఱి
మియు మెఱిమియునొండొరుఫుల దేహంబులురుధిరాసారంబు
నందడిసి కుసుమితకింశుకంబులం బురుడింప లత్తుక జొత్తిల్లిన
పుత్తళ్ల విడంబింప గైరికజలంబుల మునింగిన సింగంబులఁ
దలఁపింప నున్నసమయంబున. 64

గీ. ఆర్చి యెడవంక సాత్యకి యడ్డగింప
వాసుదేవుండు వలవంక వచ్చి యురయు
వ్రేయ నవ్వీరుఁ డచ్చోట వ్రేసెఁ దత్త
ఱించి పొండ్రుఁడు ధర మ్రోఁకఱిల్లఁ బడఁగ. 65

క. ఆలోన నెగసి పొండ్రన్న
పాలుఁడు శైనేయునిటలపట్టిక వ్రేయం
దూళి యతం డంత గదా
భీలాఘాతమున నతనిఁ బిలుకుర వ్రేసెన్. 66

సీ. అటు వ్రేటు వడి పొండ్రుఁ డంతకుండును బోలెఁ
బెడచాళి గద ద్రిప్పి విడిచిపాటు
వైచినఁ బడి యాదవశ్రేష్ఠుఁ డెన్నఁడేఁ
చచ్చినయట్లు భూశయ్య నుండి
గ్రమ్మఱఁ దెలిసి యగ్గద రెండుదునుకులు
చేసి సముద్భటసింహనాద
వదనుఁ డై యున్న నవ్వాసుదేవుఁడు సొచ్చి
యెడమచే సాత్యకి నిఱియఁబట్టి

---

1 నదల్చియు వదల్చియు.

తే. కుడికరంబునఁ బిడికిటఁ బొడిచె నురము
వృష్ణివీరుండు నేలతో వీపు మోప
నతని వైచిన నవ్వీరుఁ డతనిఁ గ్రింద
వైచె రెండుసైన్యంబులుఁ జూచుచుండ. 67

వ. ఇవ్విధంబున మల్లయుద్ధంబునకుఁ దొడంగి. 68

గీ. కడవరానకుఁ [1]జోడొక్కకరము హత్తి
జడికిమై బిడ గొని పట్టుసమునఁ దొడరి
తోరహత్తంబునకుఁ బోఁతమారిబొబ్బ
ణంబునను రింజ వట్టి విన్నాణ మెసఁగ. 69

వ. మఱియు వివిధంబు లగువిన్నాణంబుల నొడిచియు నెత్తులు
నలియఁ బొడిచియు మండి డాఁకించియుఁ గదలు సోఁకించి
యుఁ దల దల[2]నాగించియు భుజంబులు భుజంబులతో స్రగ్గిం
చియుఁ గక్షంబు కక్షంబుతో ఘట్టించియు వక్షంబు
వక్షంబుతో ఢట్టించియుఁ గరంబులు కరంబులతో నప్ప
ళించియుఁ బిక్కలు పిక్కలతో నుప్పళించియుఁ జరణంబులు
చరణంబులతోఁ డాఁచియు నడుము లాగించివైచియు లులా
యంబులు మలయుమూఁకలు బలులు వలపడ్డపోలికఁ గరులు
పోరాడుకయినడి సింగంబులు పెనంగుభంగి నుపక్రాయి[3]తో
నళువాయి నిడువురుం జవిసియుం గుదిసియు నచ్చలంబునం
జమురు చల్లినమంటలకయివడి బ్రత్తితాల్చినవడువున ని
మ్మపండు నలంచినపగిదిఁ బొదరసంబు మర్దించుపంతం
బునఁ [4]జొళంబు విఱుచుతెఱంగున మనసునం బలిమి లేక

---

1 జొచ్చిడొక్కరముహత్తి, చడికెమైబిడఁ(బెడఁ)గొని...బొత్తమారి జృంభ...వింజవట్టి. 2 భంగిం 3 లోనమవాయ. 4 బొళయంబుగా.

విసువక పరస్పరజయకాంక్షలం బరాక్రమించునవసరంబున.

ఉ. రెండుబలంబులందు నరరే యరరే యరరే యనంగ నొం
డొండఁ జెఱంగుసన్నుతులనుబ్బుదురీయదువీరుఁ జంపుఁబొం
ద్రుండనువారు సాత్యకి కఠోరభుజాపరిఘుండుఁ పొంద్ర భూ
మండలనాథుఁ జంపు ననుమానము లేదనువారుఁబోరిలోన్.

క. అట్టియెడఁ బుంద్ర నందను
ధట్టించి యదూద్వహుండు దశముష్టిహతిక్
బిట్టడువ నయిదుముష్టుల
నెట్టు వొడిచె నతఁడు నొడలు నెళినెళి యనఁగన్. 72

బలరాముఁ డేకలవ్యునితోఁ దలపడి పోరుట

గీ. అంతలో నేకలవ్యుండు హలధరుండు
నాహవోత్సాహసన్నాహ మతిశయిల్ల
నెక్కటెక్కటిఁ దలపడ్డ నేకలవ్యుఁ
డేసె బలభద్ర నమ్ముల నిరువదింట. 73

క. ప్రదరంబులు పదియింటం
బదియింటం బదిట రెంటఁ బరువడి నేసెక్
మొదల నరదంబు సూతుం
దుది నేసె న్నారి దునియఁ ద్రుళ్ళి చెలఁగుచున్. 74

ఉ. అంతటరాముఁడొండుగొనయంబమరశరముల్ నిషాదసా
మంతునిమేనిలోఁ బది యమర్చి తదీయధనుఃప్రకాండ మిం
తంతలుగా దశాశుగము లేసి పదింటను ముప్పదింటఁ ద
ద్దంతిబలంబు నేయుచుఁ బతాక ధరం బడ భల్ల మేసినన్.

సీ. ఆనిషాదేశ్వరుం డపరకోదండంబు
మధ్యమాంగుష్ఠప్రమాణదశక

ముగ మహామౌర్వికముగ ధరించి నిశాత
ముఖసాయకమున రాముని యురంబు
నెఱి నాట నేసిన నిట్టూర్పు నిగిడించి
యతఁ డేకలవ్యబాణాసనంబు
దశవిశిఖముల లస్తకము[1]చక్కటిఁ ద్రుంచె
నవ్వీరుఁ డొకనిశాతాసి వైవ
తే. నడుమ నయిదుబాణంబుల నటికె సీరి
వాఁడు సూతుపై నొకహేతి వైవ నదియుఁ
బదిశరంబులఁ దునిమె నబ్బలుఁ డతండు
ఘటలు చెలంగ నొకశక్తిఁ గనలి వైచె. 76

గీ. ఒడలు నొలియించి యదువీరుఁ డొడిసిపట్టి
యస్మవాశక్తిఁ గ్రమ్మఱ నతని వైచె
నురము గాడఁగ భూపతుల్ తిరిగి చూడ
వేగ నది చేసె నించుక వెలితిచావు. 77

వ. అట్టియెడఁ దదీయసైన్యంబు గజిబిజించిన. 78

శా. దృష్టారాతినృపప్రతాపకలుషోద్రేకోగ్రమై తాఁకె నం
దష్టాశీతిసహస్రనిష్ఠురనిషాదాధీశసైన్యంబు సం
క్షుబ్ధానోన్యభుజావిజృంభణరణత్కేయూరధారోన్నత
స్పష్టాసిత్సురికాకుతారపరిఘప్రాసత్సుర ప్రోద్ధతిన్. 79

వ. ఇట్లు దాఁకి బలభద్రుం బొదివి వివిధాయుధంబులంగనలించిన నవ్వీరుండు లయకాలశూలాయుధుండునుం బోలె హాలవిహారం బమర సమరంబు సలుప బలుపు మిగిలి మగత నంబునం దలపడి మడిసినముంగలివీరులం గనుంగొసియునుం

---

1 చక్కిఁ.

గడివోవనికడిమి నిగుడం దెగి నడచి మగుడం దెరువు లేక
నెగ డడిచినచందంబునం బొలియుబలుమూఁకలును నాఁటో
నిన బెబ్బులికి నబ్బినగిబ్బలవిధఁబున బహువిధవధంబులం
బడిన బలుమానుసులును నుసులు లేక మానంబు మనంబు
నకు ధనంబుగా వనంబునం గార్చిచ్చునం గమిరినయట్లు
రూపు నెడి పీనుంగుపెంట లగుచోట్ల శరంబులు రాలినను
శిరంబు వంపక కుంతంబులు వడినను బాతంబులు వదలక
ప్రాసంబులు వెడలినను రోసంబులు సడలక గదలు దొలం
గినను నెదలు సలింపక శూలంబులు వోయినను నోలం
బులు దలంపక చాపంబులు విఱిగినను దాపంబులం బొరలక
లావున నిక్కియుఁ బ్రేవులం జిక్కియు మెడలు వ్రగ్గి
యుఁ దొడలు స్రగ్గియుఁ బ్రక్కలు నలిసియు దొక్కలు ను
లిసియు వీపులు వగిలియు మూఁపులు నొగిలియు ముక్కు
లు చదిసియుఁ జెక్కులు చిదిసియు నెత్తురుల జొత్తిల్లి లత్తు
కపుత్తళులపోలికం గాలుగాలునం బెనంగ నిడుపొడువునం
గూలినయట్టల తెట్టలు గట్టలుగొన్న నెదురుదొట్టినరుధిరత
రంగిణీతటాకంబులనోలలాడుభూతబేతాళంబుల వైతాళం
బునకు నంతరంగంబు రంజిల్ల నయ్యాదవసింహంబు సింహ
నాదంబు చేసిన. 80

మ. హృదిఁజైతన్యమువొందఁ దెప్పిఱి నిషాదేశుండు సంరబ్ధతం
గదచేతం గొని కామపాలహలసంఘట్టక్షతాస్థియన్నై
న్యదశాదర్శనజాతరోషతఁ బ్రలంబారాతిజత్రుస్థలం
బదరన్వ్రేయఁగసీరియుంగదఁదదీయాంగంబునొప్పించినన్.

క. అయ్యారువురు గద లడరఁగ
వ్రయ్యం గ్రుయ్యంగ వ్రేయురవమున జలధుల్
వియ్యా లందఁగ మదమున
డయ్యక పోరిరి విశంకటబలోద్భటు లై. 82

క. ఆసమయంబునఁ బొండ్రుఁడు
వ్రేసెఁ గద వ్రేసినట్లు వృష్ణివిభుఁ డిరం
బై సాత్యకియును వానిం
జేసేతన వ్రేసెఁ బిడుగు చిట్లినభంగిన్. 83

క. వేవినయంతకు నలుపురఁ
జావంకంబులును బోలె సైన్యము హాహా
రావములతోడఁ జూడఁగ
దీవస వడయంగఁ దూఱ్ఱ తెలతెల [1]వాఱెన్. 84

వ. తదనంతరంబ. 85

సీ. కుంకు[2]ము హత్తించి కొనగోరఁ దీర్చిన
పురుహూతునిల్లాలిబొ ట్టినంగఁ
జక్రవాకములకుఁ జల్లఁగా మందు ద్రా
గించినచెంద్రపుగిన్నె యనఁగఁ
బార్వతీపతికిఁ బ్రభాతభూపతి గొన్న
యలరుగెందమ్మికోహళి యనంగఁ
దొలిదిక్కుఁ దొయ్యలి చెలులపైఁ జల్లంగ
నిండ ముంచినపైఁడికుండ యనఁగ

తే. మేరుధరణీధరంబుతో మేలమాడ
నుదయగిరిరాజు దల యెత్తెనో యనంగఁ

---

1 వేగెఁ. 2. మ

గ్రమముతో నించుకించుక గాన నగుచు
భానుబింబంబు గన్నులపండు వయ్యె. 86

—◆శ్రీకృష్ణుఁడు ద్వారకానగరమున కేతెంచుట◆—

ఉ. అంత మురాంతకుఁ బదరికాశ్రమవాసులు వీడుకొన్న ని
శ్చింతుఁ డతండు పత్త్రరథసింహము నెక్కి విమానపంక్తులం
తంతఁ దొలంగ వచ్చి నగరాంతికసంగరసంభ్రమారవం
బెంతయు దవ్వులం జెవులనించుక సోఁకిన సంశయించుచున్.

తే. హలధరునియార్పు సాత్యకియార్భటియును
బ్రతిభటనినాదముల దాఁటి పరగుటయును
దెలిసి కంసారి సంగరోద్రేకఘూర్ణ
మానసయనుఁ డై యిట్లని మదిఁ దలంచు. 83

చ. కటకట పుండ్రనందనుఁడు కన్నులఁ గానక వచ్చి వీటిపై
నిటు విడియంగఁ జాలెనట యింకిట యాదవకోటి కేటికిం
జటులపరాక్రమం బనుచుఁ జయ్యనఁ జేరి మురారియొత్తెను
ద్భటకుటిలారిహృత్పుటవిపాటన[1]ధన్యముఁ బాంచజన్యమున్.

క. ఆసినదము విని యాదవ
సేనలు పొంగారె నెదిరిసేనలు సల్లెన్
మానవపతితతి వందిజ
నానూనస్తుతులు చెలఁగె నచ్యుతుమ్రోలన్. 90

చ. గరుడని డిగ్గి వీడ్కొలిపి కంసవిరోధి పురంబులోపలం
దిరపడి దారుకుం బనిచి తే రలవాటుగఁ దేర నెక్కి సం
గరకుతుకంబుతో వెడలి గర్వితులెల్లను దల్లడిల్ల ని,ష్ఠుర
రవపాంచజన్యుఁడగు[2]డఁ నిగిడెఁ గనిపాంద్రుఁడ త్తఱిన్.

---

1 జ. 2 చుఁ నిగుడఁ.

క. శినిమనుమఁడు నిలు నిలు మని
వెనువెంటం దవిలి రాజవే నీవు ననుం
జెనకి యపకారితనమునఁ
జన వచ్చునె యనుడు శౌరి సాత్యకి కనియెన్. 92

మ. రణసంరంభము మాన్ప నేమిటి కనా రానిమ్ము రానిమ్ము వా
రణగర్వంబు మృగేంద్రసంచరణపర్యంతంబ నీగాలికిం
ద్రుణమిూతం డనుచున్ని జానుజునిఁ బ్రీతిం దేల్చినంబౌంద్రుఁడు
ల్బణరోషంబున వాసుదేవునకు నుల్లాసంబుతో నిట్లనున్.

ఉ. నీవును వాసుదేవుఁడవు నిక్కమ యేనును వాసుదేవుఁడం
బో వినువారి కైన నిది వోలునె యింతటనుండి ధాత్రిలో
గోవులఁ గాచి గాడిదల గొడ్డులఁ బోతులఁ జంపిరేని నే
జీవుల వాసుదేవుఁ డనఁ జెల్లునె లావునఁ బేరు సెల్లునే. 94

క. నాకును గద నీకును గద
నాకును నందకము నీకు నందక మహహా
నాకును జక్రము చక్రము
నీకును విలు నాకు విల్లు నీకుం దగునే. 95

మ. నిను నీవాకలఁ బోరిలో గెలిచెదఁ నేఁడెండు[1]వోవచ్చునీ
కనుమానింపక వాసుదేవుఁ డన నొయ్యారంబునం జెల్ల దె
వ్వనిఁగాఁజూచితి నన్ను నొక్కగుహలో వర్తింప సింహద్వ్వ
యం, బునకుం గూడునె యోడునే యొరునికిం బుండ్రక్షు
మాధీశుఁడున్. 96

ఉ. నావుడు నవ్వు నెమ్మొగమున న్నెగయంగ జనార్దనుండురా
రా వెడమాట లాడక దురాగ్రహ చెల్లదు వాసుదేవసం

---

1 ఁబో.

భావన నీకు నేఁ గలుగఁ బార్థివులెన్నరు గాక[1]యొన్నఁడున్
లావు గొఱంత గాక నిఖలక్రియచక్రము నీదుచక్రమున్.
గీ. వెండియును గైదువులు నీకు వేఱ కలుగుఁ
జేయ కలసొమ్ము లగుఁ బోర బెండుకంటె
లావు గల వని వింటిమి లజ్జకండ
యొడలఁ గలదేని బలుమాట లుడిగి నడవు. 98

సీ. అనుచు మురాంతకుం డాపాండ్రు నోకనిశా
తాశుగంబున నేసె నతఁడు బాణ
దశకంబుఁ గంసారి దాఁకించి దారకు
నిరువదేనమ్ముల నేసి తురగ
ములమేనఁ బదిశరంబులు గ్రుచ్చి వెండియు
హరిమీఁద డెబ్బది యమ్ము లేయ
[2]మురవైరి మానసంబున నగి వానిద
ర్పము గంద దొడ్డనారసము దొడిగి
తే. జలజనాభుండు కోదండచతురుఁ డగుచు
గుట్టములతోడ సారథిఁ గూలనేసి
వారెనయుఁ జక్రరక్షకిద్వయముఁ ద్రుంచి
కల్లు బిల్లలు చేసి వెగ్గలము నవ్వె.
గీ తేరిపని మానిషిన వాసుదేవుఁ డిలకు
దాఁటి ఖాతాసి వైచె మాధవునిమీఁదఁ
బదిశరంబులఁ ద్రుంచి గోపాలవిభుఁడు
ముద్దుఁడునుబోలె కన్నులు మూసికొనియె. 100

VARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc.No.

---

1 యొక్కెడక. 2 నగవుతోఁ గౌరిమానసమున వానిదర్పము మెచ్చి దొడ్డనారజముదొడిగి, స్థిరముతోడన సారథిశిరము నటికి, గుట్టములు నాలు గమ్ములఁ గూలనేసి.

చ. అతఁడొకశక్తివైచిన మురాంతకుఁడంతన రెండుసేసె న
క్షతమదలీల వాఁడు పరిఘుంబునవైచినఁద్రుంచెఁబౌండ్రభూ
పతి బహులోహభారదృఢభారదృఢారకఠోరచక్ర ము
ద్ధతిఁ గొని నీతలంబె యిది దాఁకిన నోర్వఁగ నంచు నేసినన్.

క. గగనమున వచ్చుచక్రముఁ
జిగురాకుం బోలెఁ జక్రిచేఁ బట్టి వడిన్
మగుడంగఁ ద్రిప్పి వైచిన
బెడగక మై ముఱిసి వాఁడు పెల్లుగ నార్చెన్. 102

క. కడు వెఱఁగంది మురాంతకుఁ
డొడి దప్పినపాము వోలె నుండఁగ వఁటి [1]దా
నొడిసెల జొన్నల కాడెడి
వడువునఁ బౌండ్రుండు ఱాల వైచెం బెలుచన్. 103

ఆ శ్రీకృష్ణుఁడు చక్రమునఁ బౌండ్రునితలఁ దునుముట

మ. అవినారాయణుఁడమ్ములందునిమెనానాస్త్రంబులం గ్రమ్మఱుం
గవియంజేసి యొకింత బీరము నెడం గారించి వై తేయచ
క్రవిదారక్రకచక్రమం బయినచక్రం బెత్తి తద్దేహముం
బవుల నై వ్రచినఁదుంగ వ్రచ్చినగతింబాసెంబ్రకాశంబుగన్.

వ. ఆసమయంబున. 105

చ. హలధరుఁ డేకలవ్యహృదయంబు గొనఁ ఘనశక్తి వైచినఁ
బలుగద వైచె వాఁడు బలభద్రునివఱ్ఱి మతండు రెండు సే
తుల గదపూన్చివైచె నతితోరపుమంటలుమింటనంటఁ బైఁ
బొలసినఁ దేరుడిగ్గి చెడిపోయె నిషాదుఁడు గాండిశీకుఁడై.

---

1 యఁ, వడిసెడిత్రొక్కుల-(కపియుం, గుడిచెడిజొన్నల.)

గీ. విఱిగి పాఱినఁ బో నీక వెన్నడించు
హలధరునిఁ జూచి వెగడొంది యబ్ధిలోన
నుఱికి దరి చేర రా కైదు యోజనములు
లావుతో నీఁది వాఁ డొకదీవి చేరె. 107

వ. ఇట్లు నీలాంబరుం డేకలవ్యపలాయనంబునం బరిపూర్ణ మనోరథుం డై మరలి యంతకు మున్న సంతనంబున సామంత సహితుం డై సభామండపంబునం బేరోలగంబున నున్న నీల వర్ణుం గలసె, సాత్యకియును సకలయదువీరసమేతంబుగా న య్యెడకు వచ్చె నవ్విధంబున విజయవిభవభాసురుం డై వా సుదేవుండు కైలాసయాత్రాప్రసంగంబు చేసి ఘంటాకర్ణ కాలాంతకులవృత్తాంతంబును గొనియాడి పార్వతీపతి ప్రస న్నుం డగుటయు వరలాభంబును సురలు సంయమములు హరిహరాభేదభావంబుఁ దెలియుటయు నెఱింగించి యెల్ల వారల నిజనివాసంబులకు వీడుకొలిపి యనంతరంబ యం తఃపురప్రవేశంబుచేసి సత్యభామారుక్మిణులసన్నిధిం దనస కలవృత్తాంతంబును జెప్పె నని చెప్పి వైశంపాయనుండు జనమేజయునితో నట్టియెడ నొక్కవిస్మయంబు వినఁ గల దవధరింపు మని యిట్లనియె. 108

కృష్ణుఁడు రుక్మిణీసత్యభామలతో జూదమాడుట

గీ. చక్రధరుఁ డట్లు రుక్మిణీసత్యభామ
లిరుగెలంకులఁ గొలువ ననేకగణిక
లంత నంత భజింప సత్యాముఖంబు
చూచి నెత్త మాడుద మనుచును గడంగి. 109

క. ఓతరుణి నేను నెత్తము
నీతో నాడునెడ రుక్మిణి గనుఁగొను, ని
న్నాతిమఱియాడ నీవుం
జూ తింతియ పంత మఁడఁగుచోఁ దెల్పుటకున్. 110

వ. అనుటయు నద్దేవి యి ట్లనియె. 111

గీ. వాదులానితోడ వాట్లీనితోడను
బూతుతోడఁ దిండిపోతుతోడ
నటమటీనితోడ నడియరితోడను
వెలకు నెత్త మాడ వెరవు గాదు. 112

క. జూదరివి సుమా[1]ళివి నెఱి
వాదివి [2]తసుకరివి గెలువ వచ్చునటే దా
మోదర నిను మా కనుటయు
నాదెసఁ గనుఁగొనక పిలువు మనె జాంబవతిన్. 113

వ. అనుటయు సత్యభామ సాసూయంబు గా వాసుదేవున కి
ట్లనియె. 114

క. కలిగె నొకజాంబవతి వె
న్నెలవడఁ [3]బడె దేల వలపు నీతల వేగెఁ
బులియ[4]క వే సవతులు గల
పాలఁతుల కేపాటు వడక పో రా దనియెన్. 115

క. చిత్తం బూరక కలఁచెదు
నెత్తము నాతోడ నాడ నేరుపు గలదే?
పొత్తు గలసి నీవును నీ
తత్తబళలు రండు గెలిచెదం బరువడితోన్. 116

---

1 నిసి. 2 తనకలివి (తనుకరివి). 3 బడ నేల. 4 కు.

ఉ. ఇంతయు నేల మీకు నెదు రెక్కటి[1]లోమునికింబదాఱు సె
ల్లింతుఁ [2]గడళ్లతాఁకున వెలిం బడ సారె గలప్పుడిత్తు గె
ల్పంతనసంగ్రహంబునసహారువు[3]తోఁ గను మాడిపోయినం
బంతముతోడొహారమునఁ బట్టుదుఁ బాసికబొమ్మగట్టుదున్.

చ. తొలితొలి రుక్మిణీరమణితో నెఱవాదివి నెత్త మాడుమా
గెలిచెదవేని మేలు సరికిం దగ నాడెద సూడు వట్టు నీ
కొలఁదియెఱుంగ మేయనుడుఁ గోపముగన్నులఁ గ్రోలినవ్వియ
చ్చెలువలతోడ శౌరి పొలిచెం జతురంతసమాసనంబునన్.

వ. ఇట్లు చతురంతాసనంబున నుండి సకలలోకనాథుండు సత్య
భామకు సాక్షిపదం బొసంగి రుక్మిణీసమ్ముఖంబుగా సమాసీ
నుం డైన నద్దేవియు. 119

సీ. [4]జోగిణి గొసరి [5]బైసుక వెట్టి పలకపై
సారెలు వోయించి సరము చూచి
తనకు లా గయిననెత్తంబు గైకొని పన్ని
పాసికల్ దాళించి షా కెఱిఁగి
లోహటంబులు మాని [6]లులిఁ గన్నఁ బడకున్నఁ
బరదాళ మని పోవుఁ బలక లిచ్చి
తప్పార్తుఁ జూ రెండుదాయంబులును గని
వారింపకుము పోటువ్రాలు గలవు

తే. పంత మడిగిన నీవలె భాగ మింతఁ
బోరఁ బెద్దదాయం బాడి పోరు వుచ్చి
వైచు నది ధన మునికి పో వచ్చు ననుచుఁ
బేరుకొని పాటుతఱి సరిబేసి యడిగి. 120

---

1 నొక్కటి. 2 పగ. 3 లోగమ. 4 జెగి. 5 వైసిక. 6 లులితంబువడఁ

క. అత్తీవం[1]చ తిగ దుగ యు
సత్తా దచ్చౌక వంచి చౌవం చీరై
దిత్తిగ యిద్దుగ బద్రలు
చిత్తంబునఁ దలఁచినట్లు చేతికిఁ దెచ్చున్. 121

సీ. దుగుణంబు సేసినతోడనే మూఁడని
వారించి లే దని వలుము సేసి
యూర కెత్తకు దాయ ముగ్గడించినఁ గాని
పట్టి వేయకు మని పటితళించి
వెడలినసారెలు వెనుకముందఱి చేసి
యెత్తినసారె పో నీక యార్చి
సమ మాయె రమ్మని సరస[2]వారలఁ బిల్చి
గెలుపుసుమాళంబు గెరలఁ జేయ

తే. బడిసి యీ వారైదు పూజించి పలకమీఁద
బలుపమున వ్రాసి వెలివ్రాయిఁ దొలఁగ వైచి
పన్ని పంచి యొక్కటి నాడఁ బంచి వ్రాలుఁ
దప్ప నో పత్రనయమునఁ దాన గెలిచె. 122

వ. ఇత్తెఱంగున నత్తరుణి కరకౌశలంబును దట్టినయుం బుచ్చి పెట్టువెరవును గెలుపులెక్కయు లోపలఁగలంగుటయుమో సపోక పంతం బడిగిన నిమ్మపండు వైచి యుఱికితి నని సరి సరి యన్న జొన్నల కని తాఁకె నన్నఁ గొన్నవారికి నని గెలిచితి నన్నమగనికి మున్నని పుడికిపుచ్చికొన్నట్టు గత్తరించినచందంబునఁ బందెంబు సఱచినవిధంబున మ్రొక్కిన దీవించినవిధంబున వెరవున నాడుటయు నాకపటనాటకసూ

---

1 చిత్తిగ దుగ; చవుక దుగ. 2 వారికి నిచ్చి.

త్రథారుం డంకించుకొని యుల్లసంబున సారెయొడ్డి తొమ్మి
దిదాయంబుల కిచ్చిన నచ్చెలువ యొక్కపలక తప్పుదా
యంబునకు నొకవ్రాయి విడిచెద ననుటయు నద్దేవుండు నా
దాయ మీరైదు వెనుక యోటంబు విఱుగు ననుటయు
నుదరిపడి యమ్ముదిత సవిలాసంబుగా వైచిన నాశౌరి గోరిన
దాయంబ పడినం బొంగి వెనుక సరి సరి యని యంతనుండి
విన్ననై యాడి యన్నాతి మిగుల నోడియుం దలంకక. 123

సీ. చేయుదు దుగుణంబు సెలవు లే కుండిన
నెక్కినపలకఁ బో నిచ్చుఁగాని
పలుకదు రోషించి పడనిపాసికలతో
నవదాయ మైనను నాడుఁ గాని
యొల్లదు గోపించి యొండునె త్తము వన్న
[2]నెచరంబు నేర్పని యెన్నుఁ గాని
నడుఁకదు వంచించి నయ మెక్కు డడిగిన
నిలుత మింతట నన్న నిలుచుఁ గాని

తే. పలక దఱుమక [3]బయసుక పల్లటిలక
బోటి దూఱక యాతొన పుచ్చు మనక
[4]క్రిందగెలిచినవ్రాలు లెక్కింపు మనక
తప్ప నాడక తొల్లింటిదారి చెడక. 124

క. ఇవ్విధమున రుక్మిణిముదిఁ
బువ్వుంబరిమళమునుబోలెఁ బొలుపుగ నెత్తం

---

1 డెక్కించుకొని. 2 నచరంబు...యరయు. 3 బైసిక. 4 యెంత లెక్కింపు మనక వ్రాయెక్కు డనక.

బువ్వాయి గలిగె శౌరికి
మవ్వము దిగఁ దొడఁగె గెలుపు మట్టం బయ్యెన్. 125

గీ. చాలు నని పాసె రుక్మిణి సత్యభామ
కరము గరమునఁ గీలించి కమలనాభుఁ
డిందు రమ్మని పిలువ నయ్యింతి నగుచు
నభిముఖంబునఁ బాసిక లందుకొనియె. 126

వ. పండెంబు చెప్ప రుక్మిణిం జాలించి. 127

సీ. ఒకదాయ మాడిన నున్నదాయం బాడు
మనక వాటులు రెండు గొని చెలంగి
కాననియాటఁ దాఁ గడచి పోయినఁ జెప్పి
నెత్తంబు వడ దని నేర్పు దెగడి
యొకదాయమునకును నొంటి దాఁకినఁ బోయి
యింక వైచెద నని యినుమడించి
పోయొడి నసి వ్రేయఁ బూఁచిన వారించి
చూచి[1]పో నిమ్మని సూటి చెఱచి

తే. సారె మోపును బొరలును సదర నిదర
మెఱఁగి లాగైనఁ గైకొని యించుకంత
పాసఁగ కుండిన రుక్మిణి బొంకు బొంక
శౌరిఁ బలుమఱు గెలిచె నాసత్యభామ.

క. నిష్కము మొద లెక్కొ ద్విచ
తుష్కాష్టకపోడశాదిదుర్వ్యాహశులా
నిష్కములు వెరుగఁగా శో
చిష్కశదోష్ణత మగుహృషీకేశుమదిన్.

---

1 పొమ్మనివ్రేటు సూటి.

వ. ఇట్లు విశ్వలోకేశ్వరుండు వినోదించునవసరంబున. 130

కాశీపతి ద్వారకపైఁ గృత్యను బనుచుట

ఉ. తాపముఁగోపముం[1]దలముదాఁకినఁబొం డ్రసహాయుఁడైనకా
శీపతి నైఁప లేక హరుచేఁ బడనెఱ పురిదేహదాహసం
దీపనిఁ గృత్య నాఁగ నొకదేవతఁ బావకకుండమధ్యకీ
లాపరిశోభితం గొలువులావులు వేలుపులైన మెచ్చరే. 131

క.మంటల మలఁచినరూ పై
మింట నడరి చూపు చూపు మ్రింగెదఁ గడు నాఁ
కొంటిం గలదే యాహుతి
యంటయు వాఁ డంటఁ బనిచె యాదవపురమున్. 132

గీ. ఒడల నేదిక్కు సూచిన యోజనంబు
మండుచుండఁగఁ దానును మగువ వోలె
ద్వారవతిసేర నబ్బారిఁ దల్లడిల్లి
పట్టణం బెల్ల నిట్టట్టు పడఁ గలంగె. 133

గీ. సాత్యకియు సీరపాణియు సంభ్రమించి
తమకుఁ జెప్పినవారును దారుఁ గూడి
పెద్ద లైనసావాసులఁ బిలిచి పంచి
రంతిపురములో హరి నెత్త మాడునెడకు. 134

వ. వారును దత్కృత్యాదర్శనంబు వెగడందినవారు గావున.

క. పెదవులు దడుపుచుఁ బదములు
గుదిగొనఁ దత్తఱపుమాట గుత్తుక దగులఁ
ముదుసలితనమున బెదరున
వదలినయంగములు మిగుల వడఁకఁ గడంకన్. 136

---

1 తలఁపు.

క. సకలజగన్నాయక నే
డొకలలన వపుఃకృపీటయోనిజ్వాలా
వికటచ్ఛటచ్ఛటారవ
నికారఘోరముగఁ జేరె నీపురమునకున్. 137

క. ఆఁకొన్నమృత్యువో వెలిఁ
బ్రాఁకినలయకాలరుద్రఫాలానలమో
యూఁకొనఁ దడ వయ్యెడు నది
సోఁకినచోఁ బుల్లఁ గాలుఁ జొర నిచ్చెదవే. 138

క. నావుడు దుగుణము సూ యిది
తీవంచన[1]యోఁడెఁ దప్పితే సరి యే మే
మీవెఱవకు మన[2]రో ప్రజం
బోవుఁ జుమీ పలకవ్రాయి పొదపొదఁ డనినన్. 139

వ. వాక లన్నారాయణదేవుండు నెత్తంబు తమకంబునం దత్త
ఱంపునొడువులఁ గలయం దవుకు నుత్తరంబిచ్చినపలుకులం
బురుషోత్తమునిచిత్తంబు దమమీఁద లే దని విచారించి
విన్నపం బవధారు దేవా యనుటయు నయ్యదుకులాంబుధి
సుధాకరుండు సకలకళాకుశలుండు గావున నత్తఱి సత్య
భామ పాసికలు దాలించి వైచిన. 140

గీ. దాయ మెత్తనో యీసారె బాఁక నీక
కట్టి గెలిచెద నిదె పాసి కల[3]నిదయ్య
ముల బటాబూక మిందేమి ముట్టఁ గలదో
పొంది వచ్చినవ్రాలకుఁ బోవుఁ గాక. 141

---

1 యొడ్డి త. 2 రోపో. 3 నువచ్చి పట్టెనో భూత మిందేమిపుట్టఁగలదో.

క. నావుడు సంతోషించిరి
సావాసులు వీరవచనచతురత సతా్యి
దేవియు నెత్తపుమాటలు
గా విని తెలిసికొని మెచ్చెఁ గంసారాతిన్. 142

శ్రీకృష్ణుఁడు కృత్యపైఁ జక్రముఁ బంపుట

మ. మతి నొక్కింతయు సంచలింపక నిలింపత్రాణపారీణుఁ డ
చ్యుతుఁడాకృత్య కకృత్య కారిణికి మృత్యుప్రాప్తిగాఁ బంచె ని
ర్గతబాష్పోదక దానధారపరిపురాటాక్షసార[1]విస్తారసం
తతపూరస్థిరమానమీనహరణాంతశ్చక్రముం జక్రమున్.

వ. అదియును శతకోటిశతకోటిసన్నిభం బై చిత్రభానుచిత్ర
భానుభావం బై సహస్రకిరణసహస్రకిరణనిపుణం బై సహ
స్రారుణమండలమధ్యదేవతా వివిధాయుధవిహరణవిద్యుల్లతి
కావిలాసం బై జపాకుసుమనికాశప్రకాశలక్షణం బై మంటలు
మింట నంట వెడలి కడలి వెడలినబడబానలకీలాకలాపంబు
చందంబునఁ గాలకూటవిషవహ్నిజ్వాలామాలికాభీలం బై
నీలకంఠనిటలతటనయనశిఖిశిఖాసహాయం బైన తెఱంగున
మెఱచి చఱచినం బురంబు సొర నేరక కృత్య కృత్యంబు
లేక మరలి పఱవం జొచ్చిన విచ్చలవిడిఁ దనమయంబుగా
గగనంబున నిగుడునచ్చక్రంబుం గనుంగొని. 144

క. సురగరుడయక్షవిద్యా
ధరకిన్నరదివ్యమునులు తద్దర్శనసం
స్మరణప్రణామపూజా
పరతంత్రతఁ దెమువు దొలఁగి బలసిరి చదలన్. 145

---

[1] ధీసార.

క. పురుహూతముఖ్యదిక్పా
లురు సేవింపంగ సకలలోకేశ్వరుఁ డం
బురుహాసనుఁడు గని నమ
స్కరించి వినుతించె నిజముఁ గై వారముగాన్. 146

సీ. గై తేయమదవతీధమ్మిల్లములతోడ
విరులనెత్తావికి వీడుకోలు
దనుజశుద్ధాంతకాంతాకటాక్షములతోఁ
గలికికాటుకలకుఁ గానివాని
దానవమానినీ స్తనకుంభములతోడఁ
బసుపుఁబయ్యెదలకుఁ బాయు తెరువు
గై త్యావరోధనదయితాధరములతో
సొబగువీడెములకుఁ జుక్కయెదురు

తే. చేసి సురసుందరీకరోశీరతాల
వృంతచలితాంతకుంతలవిలసదింద్ర
కులవధూటీలలాటికాకుంకుమంబుఁ
బసిలపటుపఁ జక్రంబ నీభరమ కాదె. 147

వ. అనుచుం జక్రంబు వీడుకొని కడచి పోవుటయు నాసుదర్శ
నంబు నుద్దేశించి. 148

మ. సతతంబు న్నుతియింతు జంతుమయసంసారక్రియారక్షణా
కృతశౌర్యక్షపితారిపక్షమగుటఁ సంగ్రామభీమభ్రమా
గతగేహాంతికదీర్ఘకాతటులుతక్కంత [1]చ్ఛిదాచ్ఛాదన
కృతజక్షాళితకేలితామరసరక్షశ్చక్రముం జక్రమున్. 149

---

1 చ్ఛిదాచ్ఛేదన.

క. అనుచుఁ గొనియాడి వనజా
సనుఁ డేఁగె సుదర్శనంబు సనుచో నెదురం
గని దనుజరాక్షసులు క్రో
ధను లై తన్నిశితధారఁ దగిలి తునియఁగన్. 150

ఉ. ఆపరమేశ్వరుండు జగదంబికతోఁ బ్రమథప్రజంబుతో
గోపతితోడఁ జక్రమునకుం జవమెక్కుడు పోదమంచుఁగా
శీపురి నుండ నొల్ల కతిశీఘ్రగతిన్ శతయోజనంబులం
దాపసయోగ్య మై పరగుతాలవనంబున కేఁగె నెమ్మదిన్.

క. కాశీపతినగరముపై
నాశాకాశావకాశహళహళితహతా
క్రోశజ్జనజాలం బై
కేశవచక్రంబు కృత్యకృత్యం బయ్యెన్. 152

ఉ. ఆపురుషోత్తమాయుధము నంతకము న్దనుఁగొన్న భీతిఁ గా
శీపతిఁ జేరి యుప్పతిలఁ జేసిన సిద్ధుఁడ వంచుఁ గౌఁగిటం
జేపడఁ బట్టి ముంబరముఁ జేసె దిగంబరవేషఁ గృత్యఁ ద
త్పాపపరాయణద్వయముఁ బావకచక్రమునీఱు చేసియున్.

చ. తనియక కాల్చె వెండియును దంతితురంగశతాంగసైనికా
వనిసురమండలాధిపతివైశ్యజఘన్యజమండలాను లే
పనకుసుమాంశుకస్తబకబంధవనాచలదుర్గరౌప్యకాం
చనతృణదారుగేహదృఢసంచలసూక్ష్మమహాపదార్థముల్. 154

గీ. ఆఱుయోజనములలోఁతు నందులో స
గంబు నలుసదరముఁ గాలికాఁ గాసి

యయ్యె ముప్పదియేండ్లు సిచ్చాఱు దింద్రు
చేత నవిముక్త[1]మయి చెల్లెఁ జితి యనంగ. 155

వ. ఇట్లు కాశీపురంబు దరికొలిపి కృతాస్త్రసంహరణంబునం గృత
కృత్యం బై సుదర్శనంబు దామోదరదేవునకుం బొడసూపి
సుఖం బుండె దురోదరపరాయణుం డైనయన్నా రాయణుం
డు గెలుపు నోటంబును సరిగా నద్దేవీద్వ్యయంబుతో వినో
దించుచు మఱియు వివిధాంతఃపురవనితావిహారంబులం
బ్రొద్దు పుచ్చుచు నుండె నచ్చక్రంబు వెండియు. 156

క. దైతేయకామినీసం
ఘాతము మగమొలక లైనకడుపులు డిగ సం
కేతించినట్లు చక్రము
పాతాళంబునకు నరుగుఁ బ్రతిపాస్త్రాసిన్. 157

క. నీయెడ నాయెడ నేయెడఁ
బాయఁడు కృష్ణుండు విష్ణుపరిచర్యాసం
ధాయకము చక్ర మాత్మం
జేయుము సత్పూజ లిష్టసిద్ధికి ననఘా. 158

వ. ఈచక్రప్రభావంబు భావంబునం దలంచినయతనికిం గార్యసి
ద్ధియు శరీరరక్షయుఁ జేకుఱు నిది నీకుఁ జెప్పితి సావధానుండ
వై యెప్పుడుం దలంచునది యనుచు నమ్మునీంద్రుండు. 159

ఉ. భావనభానుమండలవిభాసివిభాకరదివ్యభవ్యసం
ధానవిధానదక్షిణసుధాకరుణారసపూరహారిచే
తోనయనా తపోనిధి విధూతతమస్ఫురణాంతరంగని
ధ్యానపరాయణా పరమతత్త్వమయస్తవ వైభవోన్నతా.

---

1 మహిసుతేజిత యనంగ.

క. కరణస్వైరవిహార
స్ఫురణావిర్భూతదోషపుంజతమఃప్రా
వరణవిలీనస్వజనో
ద్ధరణసహస్రాంశుతేజ దైవసమాజా. 161

మాలిని. దురితజననహాన్యా దూరసంచారమాన్యా
పరిమితగుణధన్యా భక్తిరేఖావదాన్యా
పరమపదగ దివ్యాస్పందితస్వాంతభవ్యా
నిరుపమతనునవ్యానిందితాక్రాంతభావ్యా. 162

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీ మహాభారత కథానంతరంబున శ్రీమత్సకలభాషాభూషణ సాహిత్య రసపోషణసంవిధానచక్రవర్తి సంపూర్ణకీర్తి నవీన గుణసనాథ నాచనసోమనాథ ప్రణీతం బైన యుత్తరహరి వంశంబునందుఁ దృతీయాశ్వాసము.

చతుర్థాశ్వాసము

క. శ్రీహైమవతీకలహా
స్నేహవిరామప్రణామసీమంతపద
గ్రాహిసురసింధుకల్లో
రాహితసిందూరలాక్ష హరిహరనాథా. 1

గీ. హంసడిభకులు లోనుగా నఖిలధరణిఁ
బెరుగుకంటకకోటిచేఁ బేద లైన
నరపతులకీర్తిపటములు సిరుగకుండ
వెరవుతో నుద్ధరించినవేల్పు శౌరి. 2

క. నావుడు జనమేజయవిభుఁ
డావైశంపాయనుని మహాదేవు మదిఁ
నీవు గొనియాడుపలుకుల
భావము దనివోదు చెవులపండువులయ్యెన్. 3

క. హంసడిభకు లెవ్వరొకో
కంసారికి వారిఁ జంపఁ గారణ మేమో
సంసారసారవచనరి
రంసామతిఁ దత్కథాంతరము విన వలతున్. 4

క. అనుటయు వైశంపాయన
ముని జనమేజయనృపాలముఖ్యునితో ని
ట్లనుఁ దత్కథాప్రపంచము
వినిపించెద మొదలుకొని వివేకనిధానా. 5

క. ఎనుఁబదియెనిమిది వేవురు
దనుజుల కాధ్యుండు వక్రదనుజుఁడు దో డై
చనుదేర హంసడిభకులు
[1]చెనకిన వెసఁ దునిమె శౌరి చెప్పెద నదియున్. 6

సీ. సాల్వదేశంబున జనియించె బ్రహ్మద
త్తాభిధానుండు మూర్ధాభిషిక్తుఁ
డఖిలధర్మవిధిజ్ఞుఁ డాత్మభార్యద్వయం
బునకు బిడ్డలు లేమిఁ బొల్లవోయె
సంసార మనుచు నీశానునారాధించెఁ
బదియేఁడు లొండుసంభ్రమము లేక

---

1 తనుఁ జెనకినఁ దునిమె శౌరి తగ నది వినుమా.

పరమేశుఁ డతనిసద్భ_క్తికి మది మెచ్చి
కలలోన నొకనాఁడు గదిసి వరము
తే. వేఁడికొను మన్న నిరువుర వేఁడె సుతుల
శివుఁడు నిచ్చితి నంచు విచ్చేసె నంత
నతనిదేవు లిద్దఱును గర్భాభిరామ
మూర్తు లయి రన్న రేంద్రుండు ముద్దు సేయ. 7

ఉ. ఆసమయంబు నందమహితాత్ముఁడుమిత్రసహాయుండునాఁగథా
త్రిసుతుఁ డొక్కరుండు జగతీపతికిఁ గసఖుఁడై సుతోదయో
ల్లాసము లేక శ్రీపతిఁ దలంచుచుఁ దప్పక పంచవర్షముల్
చేసినపూజకుఁ హారియుఁజిత్తములోఁబొడసూపివిప్రితోన్.

ఉ. మెచ్చితి వేఁడికొమ్మనుడుమిత్రసహాయుండు కుమారుఁ గోరె నీ
కిచ్చితి నంచు నచ్యుతుఁడునేఁగె ధరామరుఁ డాత్మకాంతకుం
జెచ్చెరఁ దోఁచువేవిళలు చెప్పఁగఁ బల్మఱు వచ్చుబోటితో
ముచ్చటనూనెనల్లచనుముక్కులువెల్వోలఁ బాఱుచెక్కులున్.

క. ఈవిధమున గర్భిణు లగు
మూవురలో రాజసతులు మునుమును సుతులఁ
శై వాత్తులఁ గని రిద్దఱు
నావిప్రవధూటి వైష్ణవాత్తునిఁ గనియెన్. 10

ఆ. హంస డిభకు లనఁగ నన్నయుఁ దమ్ముండు
నధిపనందనులు జనార్దనుండు
విప్రతనయుఁ డిట్లు వీ రొక్కప్రాయంబు
వారు గూడి యాడ వచ్చువారు. 11

ఉ. వేదపురాణశాస్త్రపదవిం దిరుగం బవిలంబు గల్గి ధ
న్యాదిసమస్తశస్త్రవివిధాభ్యసనంబున ధీరు లై సదా

సాదినిషాదిరథ్యచితసత్క ళలందు విదగ్ధు లై మనో
మోదమునేయువిద్యలకు మువ్వురుజాణ లనంగనున్న చోన్.

హంసడిభకులు శివునిఁగూర్చి తపస్సుచేసి వరములు వడయుట

గీ. హంసడిభకులు హిమవన్న గాగ్రమునకుఁ
బార్వతీపతిఁ గోరి తపంబు సేయ
నరిగిరి జనార్దనుండు విద్యావివేక
నిధి మురారి నారాధించె నిజగృహమున. 13

క. వా రిరువురు నై దేఁడులు
నీరును గాలియును ద్రావి నిశ్చలతరచే
తో రాజీవభ్రమరము
గౌరీపతిఁ దలఁచి నిష్ఠ నైకొని యుండన్. 14

క. సన్నిధిఁ బన్నగహారుఁడు
పెన్నిధిఁ గని పొంగుచున్న పేదలక్రియ న
య్యన్నాదమ్ములఁ గని మీ
కెన్నఁగ నేవరము లిచ్చు యిచ్చెద వానిన్. 15

సీ. అనుడు వా రిరువురు నైకమత్యముతోడ
నమరాసురాదినై న్యాధిపతుల
కోడ కుండంగ మా కొకవర మీశాన
రౌద్ర మహేశ్వర బ్రహ్మశిరము
లనునస్త్రములు నభేద్యకవచములు దివ్య
చాపములును బరశ్వథవిశేష
ములుఁ గయ్యముల కేము పోవుచోఁ గాపుగాఁ
బ్రమథద్వయంబు మత్పార్శ్వములను

తే. వచ్చుటయు నీగి రెండవవరము నాఁగ
హారుఁడు వారికి నడిగినయట్లు యిచ్చి
భృంగిరిటిని గుండోదరుఁ బిలిచి వీరి
సమరములఁ గావుఁ డని పంచి చనియెఁ నంత. 16

చ. వరములు గన్న మోదమున వచ్చికుమారయుగంబు మున్ను
మా, తపితృవందనంబును బవంపడి మిత్రసహాభివాదనా
దరము జనార్దనప్రణయితాపరిరంభము నాచరించి సం
గరమున లేరు హంసడిభకప్రతివీరు లనంగఁ బొంగుచున్.

క. కవచధనుర్వ్రనికరము
నవిరళరుద్రాక్షమాలికాభరణములున్
ధవళవిభూతియు హరహర
శివశివ శబ్దములుఁ గలిగి చెలువయి యున్నన్. 18

క. పొలఁతుల రూపవతులఁ బెం
డిలి చేసిరి దొరలు హంసడిభకుల కమరం
గులపతి జనార్దనునకును
బలియించిరి ముగురు నేకపత్నీవ్రతముల్. 19

వ. ఇట్లు వరప్రసాదసమ్మదభరితహృదయ లై నిజజనకరాజ్య
విభవంబు విలసిల్లం జేయుచు వీరాభిమానవిజృంభితు లై
యొక్కనాఁడు వినోదార్థం బయ్యిరువురు కుమారులుం
గూడుకొని. 20

హంసడిభకులు వేఁటకుఁ బోవుట

క. కరితురగరథపదాతులు
పరివేష్టింపంగఁ గొలుచు ప్రజ ముందటి గా

సరస జనార్దనుఁడుం జన
నరిగి వేఁటాడ ధరణి యల్లల నాడన్. 21

క. వెలివాఱును గాలురులును
వలలుఁ దెరలు దీమములును వడిఁ దీరినకు
క్కలు నారెగోలలును మం
డలక్రోవులు వేఁట కారడంబుఁ బెనుపఁగన్. 22

వ. ఇట్లు వచ్చునెడ ముందట. 23

సీ. ప్రబలదంష్ట్రాగ్రపర్యస్తముస్తాస్తంబ
జంబాలశబలవేశంతపంక్తి
ఘనఘనాఘననీలఘనవనప్రతిఘాత
ఘనఘర్ఘణావభగ్నద్రుమంబు
ఘురఘురారవఘోరఘోణాప్రఘూణవి
ద్రాణచ్ఛదాచ్ఛన్నతాంతలతము
ఖననఘళాత్కారిఖరఖురోత్పాతత్రి
హల్యధాత్రీధ్వస్తయవసరాజి

తే. ఖేటభటభాషణోద్భటాఖేటచటుల
కుటిలకటుకటాక్షేక్షణక్షోభబధిర
మతిరభసభాసమానయానాభిమాన
రౌమవిక్రియాకులము వరాహకులము. 24

వ. అప్పుడు పందికదుపుల వెనువెంటం దవిలి కొందలింపం
జిందఱవందఱగాఁ జేసి యేసి యట చనఁ జన. 25

గీ. నల్ల [1]సేనపుగుండులు నడచినట్లు
[2]మంపు గొని మే దొట్టుంగక మలసి మలసి
[3]నెనరువారికి నుట్టుకంగ నెక్కి మన్నుఁ
బోతు లెడ చొచ్చె దాఁటెడు పొదలువోలె. 26

వ. ఇ ట్లన్నునం గన్ను గానక తిరుగు మన్నుఁబోతుల నున్న
యునికిన గ న్నంతటం బడ నేసి పోవం బోవ. 27

గీ. నీర ముంచిన సొరకాయ నెగసినట్లు
పేరుకొని వై చు[4]తెల్లంటుచీక వోలె
[5]నుంకుచెండువిధంబున నుత్తరించు
తములపాకు నిక్కెడుక్రియ దాఁటె నిట్టి. 28

వ. ఇవ్విధంబున నెగసినయిట్టి నాలుగుకాళ్లునుం ద్రవ్వ నొ
క్కమ్మున నేసి చనునెడ మఱియు నప్పటప్పటికిం జొప్పరుల
వలన నుప్పతిల్లిన చప్పుళ్లకుఁ దెప్పరం బైనతుప్పలం దూ
ఱుదుప్పులును (నిడువేఁటకార్లు) (వేఁటకుం) గడంగిన నడికి
నడికికడవారికి నెడగాకతొడిగినయమ్మునపడిపొరలుపిడుల
విడువక చిడిముడి పడుకడఁతులును నీఁటెలకుం బో టబ్బక
సూటిమెయి దాఁటియు నేట్లచే విటతాటం బైనలేటి
కదుపులును బిఱుంద [6]రొప్పచొఱగాఱకుఁ గాక వెఱచఱి
చి పఱచునెడఁ దెఱపి నుఱికినతొఱుద్రోక్కునం గుక్కల
చేఁ బఱపఱి ద్దైనయుఱుములును గొందఱుగొందఱు
ముందటం గొందలం బంది యందంద సందడిం గ్రిందు
మీఁదుగా వైచినం జిందఱ వందఱులుగా మ్రందినకుందే

---

1 సీసపు. 2 మ్రంపుకొని మెయ్యి. 3 నెనడువాతికి. 4 తెల్లంటి.
5 నుక్కుచెడక వేగంబున నుత్తరించు. 6 చొఱకాఱకుం గాక.

ళ్లును నేదెసఁ దొలంగినను నూదిపిఱిందిత్రాడై [1]యూది
గొని పాదులవారిచే[2]యాదులకాదులచే మూదలించినసీద
రంబులతోఁ బాదుకొనినయేదులును నివ్వలవ్వలనుండి యొడ
త్రివ్వకుండఁ ద్రవ్వినయోదంబులం బడి క్రొవ్వాఱక మవ్వం
బు నివ్వటిల్లం బట్టువడినచివ్వంగులునుం గలిగినం గనుంగొ
నుచు వెండియుఁ [3]గ్రీఁగాలి నోలిం జాలుకొలిపినకాలువల
లకుం బాలువడి లోలోపలం గళవళించియు దోడ్తోడ
జోడెంపువలలకు లేటివేడెంబు చేసినం గూడఁబడియును
మున్ను పన్నినకన్నెవలల సన్నసన్నం బోవక యన్ను
నం గన్ను దిరిగిపడి సన్నసున్నంబుగాఁ దన్నికొనియును
నడ్డగించి నించినయొడ్డువలలకు సడ్డించి వెడ్డునం బడక
గడ్డుఱొక్కియు మృగంబు లనేకంబులు వొలియుటయును వేఁట
చాలించి హంసడిభకులు నడవులం దిరిగి పరిశ్రాంతులై సేనా
సమేతంబుగా మగుడం దలంచి మధ్యాహ్నసమయంబున.

చ. కనిరి కుమారు లంత శశికాంతశిలాతలశీతలస్థలీ
వనఘనపాదపాదపనివారితవారితరంగరంగన
ర్తనపరివర్తనస్ఫారదదానసదానమదాళిమాలికా
తనువనజాతనూతనబలాకముఁ బుష్కరమట తటాకమున్.

క. కసి యాపద్రాకరమునఁ
దను పారెడునీరు ద్రావి తమసేనలుఁ దా
రును విశ్రమించి రాసే
చనకము లగుతరులనీడ సైకతములపై. 31

వ. అట్లున్నయొడ. 32

---

1 యెయిదికొను. 2 యాదలకాదలచే. 3 క్రిగ్గా.

క. మాధ్యందినసవనధ్వని
విధ్యుక్తస్వరముతోడ విన వచ్చుటయుక్
స్వాధ్యాయపరులు గావున
నధ్యాహారంబు వుట్టె నయ్యిరువురకున్. 33

క. ఊహించి యాశ్రమం బగు
నోహో యిం తొప్పునే సముచ్చారణ మం
చాహంసడిభకు లేసం
దేహము లే కందు సుమతి సముత్థితు లై. 34

ఉ. అచ్చట సేనలన్నిలిపి యాశ్రమవాసులఁ జూచువేడుకఁ
వచ్చిరి పాదచారు లయి వారు జనార్దనుఁ డేఁగుదేరఁగా
లచ్చి తనూవిలాసమున లావు ధనుశ్శరథారణంబుచే
నచ్చుపడంగఁ గాశ్యపమహాముని యజ్ఞ సమీపభూమికిన్. 35

క. అరిగి [1]సభాచార్యులకుఁ
బరిపాటి నమస్కరించి పదపడి వా రా
దరమునఁ జేయుసపర్యలఁ
బరితోషము నొంది కశ్యపప్రభృతులతోన్. 36

వ. హంసుం డి ట్లనియె. 37

క. మాతండ్రి రాజసూయమఁ
బ్రీతిం జేయఁగఁ దలంచి పిలువం బనిచెన్
భూతలమునఁ గలనృపతి
వ్రాతంబుల మీరు నరుగ వలయు నచటికిన్. 38

మ. ఋతినాతన్ముఁడు నేనుదిగ్విజయముం జేయంగ డాయంగడుఁ
బ్రతివీరప్రకరంబు డంబు మెయిఁ గప్పం బొప్పనం బీక యే

---

1 యచటిమునివరులకు.

NARLA MEMORIAL LIBRARY V.R.NARLA D.P.R.I. ACC. No.

కత మాడం గలరే నరేశ్వరశిరోగర్వంబు సర్వంబుఁ బా
పితి మీశానవరప్రసాదమున మాపెం పెల్లెడం జెల్లఁగన్.

క. అనుటయు వారందఱు హం
సునితో నిట్లనిరి రాజసూయమునకు మీ
జనకుఁడు దొడఁగినఁ జాలును
మునుముట్టిన వత్తు మిందు మోసము గలదే. 40

మ. అనినం దస్యునితో జనార్దనునితో హంసుండుసంతోషమొం
ది నిజేచ్ఛం జనుచోటఁ బుష్కరసరస్తీరోత్తరారణ్యపా
వనభూమిం బరమోపదేశమున దుర్వాసోమునీంద్రుండు శి
ష్యనికాయంబుఁ బ్రబోధవీథిఁ జనఁజేయఁ బ్రాయమైతోఁచినన్.

హంసడిభకులు దుర్వాసుని నవమానించుట

ఆ. కావిచీర ముసుఁగు కచ్చడంబును జూచి
బోడతలయు నిడుదబొట్టుఁ జూచి
గోచితోడి వెదురుఁగోలయుఁ జిక్కంబుఁ
గట్టియున్న బుట్టికాయుఁ జూచి. 42

వ. డాయం బోయి హంసడిభకు లతనితో ని ట్లనిరి. 43

క. మిడికెదు పెదవులు వ్రేళ్ళులు
మడిచెదు కనుదోయి మొగిడి మూకొదురఁగడుఁ
వెడవీఁక యొడలు చేసెదు
కడపల జపమునకు నేఁడు గలదో లేదో. 44

వ. అని పలికి యతఁడు పలుక కుండం దమలోన. 45

చ. తిరిసినకూడు దెచ్చి నలుదిక్కులబోడలు తిండిపెట్టఁగాఁ
బెరిగినపొట్టతోడ నొకవేఁటపయిం దొర వోలె నెవ్వరిఁ

సరకు గొనండుపట్టుకొని చాఁగఱి గొన్న బలేయెఱుంగుఁడ-
క్కరిబలుమోపుమోచునయగారితనం బిరువుట్టిగట్టినన్.

తే. బాంధవులఁబాసి తమయిల్లుపట్టు విడిచి
తల్లిదండ్రులు వగవఁ గైతవముతోడ
బోడతలలు గాఁ బడసిరిపొడువ లెల్ల
వీనిమాటలచేఁ గదా వెఱ్ఱులైరి. 47

చ. ఎఱుఁగరు గాక లోకమున నెవ్వరి కైనను మేలు సేయఁగా
నొఱపగునాశ్రమంబున సమున్నత మైనగృహాస్థధర్మముం
[1]బఱగడ వైచి గోచిగొని పాఱెడుపొల్లకు ముక్తిగల్గునే
పఱిగల నేఱినం గొలుచు పాఁతటికిం గలదే తలంపఁగన్.

వ. అని పలుకుచు నయ్యిరువురు నమ్మహాముని కిట్లనిరి. 49

సీ. [2]అఱుకువయెఱుకతో నాశ్రమం బిది మెచ్చి
[3]తిరిగాక గృహమేధ మేల యొల్లఁ
వేపదంబునఁ బొండె దిందు మూఢుండవ
కాక సంసారసౌఖ్యంబు మాని
కఱపె ది ట్లున్నకొందఱకు నారకపాత
శీలంబుఁ దగునె తాఁ జెడ్డవాఁడు
వెనకయ్యచేతికి వెస లిచ్చె ననుమాట
నిజముగా నిచ్చోట నిన్ను వంప

తే. నొరులు లే రని తలఁతేని నున్న వార
మేము గృహివి గాఁ బంచయజ్ఞేచ్ఛఁ గలిగి
నాకసుఖ మొందు మిపుడు ప్రాణాన నుండఁ
దలఁచెదేని నావుడు జనార్దనుఁడు గలఁగి. 50

---

1 పఱికట వైచి. 2 అలకువ. 3 తేదిగా.

క. భాస్కరనిభుఁ డగుమునికి న
మస్కారము చేసి నృపకుమారులతోఁ దే
జస్కారము లగునె మాన్యా
వస్కందశ్రుతికఠోరవచనము లనుచున్. 51

క. న్యాయము దప్పకుఁడీ పురు
షాయుషజీవికయు లౌకికాచారము ని
శ్శ్రేయససిద్ధియుఁ జెడు యతి
నాయకదూషణము చేసినఁ మనుజులకున్. 52

శా. నాల్గుం జెల్లెడి బ్రహ్మచారిగృహివానప్రస్థయత్యాశ్రమం
బు ల్లైవల్యవివిక్తు లంతిమపదంబుం జేరువా రిట్టిపీ
ర ల్లోపించిననంతకుండుఁ జెడుమీరా యోర్చువారిమ్మెయిన్
మే ల్లీ డాడక వీరి జేరి మనుఁడీ మీమీశుభప్రాప్తికిన్.

గీ. చెలిమి మీతోడఁ జేయుట చెట్టతనము
దానఁ గీ డెంతపుట్టినఁ దగిలె నాకు
ననుభవింపక పోవునే యక్కటకట!
వరుగుతో దాఁగరయు నెండవలసినట్లు. 54

చ. గురువులు సెప్పరే చదువుఁ గొంతవివేకము మిమ్ముఁ జేరదే
తెరువునఁ బోక నేఁ డిఁ మదీయమనోవ్యథఁ జేసెఁ బిమ్మట
హరుఁ డుపదేశ మిచ్చినదియంతయుఁ గాలబలంబునఁ మహా
పురుషులకెగ్గు సేయఁదలపోయఁగ వాయ మెపోయెఁ బాపమై.

గీ. పాయఁ దగు మిమ్ముఁ గనుమారిఁ బడఁ బొసంగు
విషము ద్రావుట యోగ్యంబు వెల్లి లోన

ముసుఁగు టుచితంబు మీ రెల్లఁ గనుఁగొనంగ
నాత్త విడుచుట చను నాకు ననుచు నడలి. 56

క. అలవడునే రాజులకుం
దులువతనము వినుము యత్నులతో నతులమతుల్
గలుషించుట చిత్తము నోఁ
బలుకుట బాంధవులుఁ దారు బ్రదుకుతలంపే. 57

వ. అనుచుఁడ నమ్మునీంద్రుండు. 58

క. కరుణయుఁ గోపముఁ గనుఁగవ
[1]నొరయఁగ నొకచంటఁ బాలు నొకచంటను నె
త్తురుఁ గురియుగతి జనార్దను
ధరణీశసుతద్వయంబుఁ దప్పక చూచెన్. 59

గీ. చూచి యిట్లను భూపాలసుతులతోడ
నన్నుఁ గనలించి బ్రదుకఁ గన్నారు లేరు
పోలిసితిరి పోలిసితిరి వేపొండు తొలఁగి
బమ్ము దరికొనుకోపంబు మ్రింగికొంటి. 60

వ. అది యెట్లనిన. 61

ఆ. చక్రధరుఁడు బారిసమర మున్నాఁడు మి
మ్మింక వేఱె కోప మేల నాకు
తేజఁగు మాలి తవుడు దిని చచ్చువానికి
విషము వెట్టువాఁడు వెఱ్ఱివాఁడు. 62

క. అనుచుఁ గదలి పో వచ్చిన
ననుమానము మాని హరుఁ డమ్మునిఁ జేప

---

1 నొరిచంటం బాలు గుఱియ నొరిచంటనునె.

ట్టినచంద మేమి చెప్పుదుఁ
బనికినకాలోరగంబుఁ బట్టుట దోఁచెన్. 63

వ. ఇట్లు పట్టికొని. 64

శా. తాను న్నిక్కమ పెద్దవాఁడు బలె నీతం డిత్తఱి న్నక్కఁబ
గ్గానం బట్టినయట్లు బిట్టు బిగియంగా నెంతసే పైన ని
చ్చోనుండఁ సమకూడునే మనకు నంచుంజించె సమ్మానికా
పీనంబుఁ నృపుఁడాజనార్దనుఁడుదప్పింపంగఁ గ్రౌర్యంబునన్. 65

ఆ. కలఁగి కన్నవారు కన్నదిక్కునఁ బాఱి
పోయి రెల్లయతులు బోగుమిగులఁ
గినుక యడర సన్నగిల్లినయొలుఁగుతో
నమ్మునీంద్రుఁ డిట్టు లనియె మఱియు. 66

గీ. చేయఁ దగనికీ డెల్లఁ జేసితిరి మీరు
చెఱుప నోపుదు శాపంబుచేత మిమ్ము
నయిన యతి నైననాకేల యాగ్రహంబు
దానవాంతకుఁ డిటమీఁదఁ దాన చెఱుచు. 67

మ. సకలోద్యోగధృతానుబన్ధుఁడుజరాసంధుండుబంధుండుమీ
కకలంకుం డతఁ డాశ్రమస్థులనునౌదాసీన్యముంజేయఁ డూ
రకపాయంగలవాఁడు నేఁడుమిముదుర్వ్యాపారులంజూచికొం
కక మీకింకిరికిం జెలంగినఁ దొలంగం బాఱుఁ బదర ముల్. 68
ధ్రు

క. పో పొ మ్మని పలుమాఱుం
గోపమ్మున హంసుఁ బలికి కొనియాడుటయుం
జేపట్టుట మెఱయఁ గృపా
నూపాపాంగుఁడు జనార్దనుని దీవించెన్. 69

క. శ్రీవల్లభుతో సంగతి
గావుత నేఁ డెల్లి నీకుఁ గలుగు సుజనసం
భావితలోకద్వ్యయసుఖ
మీవృత్తాంతంబుఁ జెప్పు మీ జనకునకున్. 70

చ. అనునెడఁ గ్రమ్మఱంగినిసి హంసుఁడునా డిభకుండుఁ దోడిదు
ర్మనుజులఁగూడి దండముఁ గమండలముం బిదలంబుఁ జిక్క
ముక్త,ముసుకొని వెండియుక్త యతులముం బగుసొమ్ములు
[1]గాల్చికాల్చిక్రొ, వ్వునఁగఱికుట్టులయ్యెడఁజవుల్గొనిపోయిరి
వేడ్కనూరికిన్. 71

క. వారివెనుక నంతంతం
జేరి జనారనుఁడు వోయెఁ జెడి రకటకటా!
వీరనుచు విధివినోదము
వారింపఁగ మనుజకోటి వశమే యనుచున్. 72

వ. ఇట్లు పోయినయనంతరంబ. 73

శా. దుర్వారోద్గమరోషపోషణము లై ధూర్తప్రలాపంబు లం
తర్వేద్యామహిమం గలంప యతు లంతం జేయ నేతేర నీ
నిర్వేదం బుడిగింప నచ్యుతుఁడ పో నిర్వాహకుం డంచు నా
దుర్వాసోమునిపుంగవుండుగద లెక్క దుఃఖాకులస్వాంతుఁడై.

క. మండఁగ మండఁగ నార్చిన
ఖండితబిదలములుఁ ద్రుటితకౌపీనములుఁ
దండములతుండములును గ
మండలుశకలములుఁ జూచి మఱికువ దోఁపన్. 75

---

1 గాల్చిక్రొవ్వున, గనుపటు లయ్యెడం జవులుగాఁ గొని.

గీ. మురవిరోధిముందట నిట మోపు గట్టి
తేరఁ బంచి సహస్రయతిప్రవరులు
తోడ రా[1]నెండ దాఁకిన నీడచోట
నిలిచి నిలిచి యహోరాత్రనిర్ణమమున. 76

వ. రేపకడ. 77

గీ. ద్వారకోపశల్యం బటు చేరి యొక్క
కొలన వార్చి దుర్వాసుఁడు గూడ వచ్చు
యతులముందట నరుదెంచి యాదవేంద్రుఁ
డాడుచున్నసుధర్మాసభాంతికమున. 78

క. అఱువుడుగావిముసుంగును
విఱిగినదండంబుఁ దునిసి వ్రేలెఁగఁగోచిం
బఱో[2]యలయినకరకమునయి
చుఱచుఱఁ జూఁడెడితెఱఁగుచూపులతోడన్. 79

ఉ. వాకిట నిల్చి లోన యదువల్లభుఁ డాడుచునుండె గోళముం
గైకొని సాత్యకిం గడవఁ గాలను గేల నమర్చి చిమ్ముచున్
లోకులునుం గుమారులును లోనుగ నుద్దుల కుద్దులైవినో
దైకపరాయణుండును ననేకవిధంబులఁ జుట్టి యాడఁగన్. 80

చ. అవసర మైన వచ్చిపణిహారులు దోడ్కొనిపోవఁజొచ్చియా
దవకులపారిజాతము నుదంచితగోళవినోదమోదితున్
నవవికచారవిందనయనద్యుతిశీతలుఁ గాంచి రాయతి
ప్రవరులుపూర్వజన్మకృతభాగ్యఫలంబునుఁబోలెనుండఁగన్.

మ. వసుదేవాత్మజుఁడుం గనుంగొనియెదుర్వాసఃపరివ్రాడ్విభున్
రసనాచూపకలాపశాపవచనప్రారంభసంభావితున్

---

1 నేర కంతంత. 2 యయినకమండలమును.

వ్యసనవ్యాప్తరిరంసహంసడిభకవ్యాళవ్యథావ్యాకులో
ల్లసనుఁ వేషవిశేషరోషవిషయోల్లాసాద్భుతభూర్ణికుటిన్.

ఉ. అంతకుమున్న యాదవు లపాయభయంబున నాసనాదిపూ
జాంతర మాచరింపు మని యంతట నంతట రా మురారి య
త్యంతవినీతుఁ డై యతికి నయ్యుపచారము లెల్లఁ జేసి వి
శ్రాంతి యొనర్చె నర్హాపరిచర్యలఁ దక్కినభిక్షుకోటికిన్. 83

వ. అట్లు సకలయతిప్రతతికిని యథోచితోపచారంబు లాచరించి
వాసుదేవుండు దుర్వాసునితో ని ట్లనియె. 84

శా. ఈరూపంబున సంస్కృతిం దొఱఁగి మీ రేచింతలం జెంతలం
జేరం గోరక యూర కున్న నిటువిచ్చేయంగఁ జేయం[1]గడుం
బారం బేదినవంతయుం గలిగెనే బాలార్కబింబంబులో
నాఁగం గూరినయంధకార మన నాహా సాహసం బెట్టిదో.85

ఉ. ఆసలఁ ద్రుంపివెట్టి హృదయం బనుకాఁగున యోగవాసనా
భ్యాసపునీరు గాఁచుటకు నాగమపావకముం దగిల్చి యా
యాసవిహారమత్కుణగణైహికశయ్యకుఁ దజ్జలంబు పైఁ
బోసిన నీశరీర మది పొందియుఁ బొందనియట్ల యూఱడున్.

చ. మఱుకువఁ గత్తరించి మదమానములం[2]జుఱవుచ్చి మెచ్చుఁజాఁ
గఱ గొని క్రోధకామముల గండడఁగించి పరోపకారముఁ-
జఱఁ బడఁ ద్రోచి వాచవులచట్టలు వాపి తొలంగి చిత్తముం
జఱపడి యున్న నీకు నొకచక్కటి నెక్కటి వేఁడఁ గల్గెనే.87

గీ. కలుగుటకు మీరు విచ్చేయుకారణమున
సందియము లేదు మీయట్టిసంయములకు

---

1 గడున్భారంబే విను నంతయుం గలిగెనే. 2 జుఱువుచ్చి.

నేమి కార్య్యంబు గలిగెనో యెఱుఁగ రాదు
తెలుపవే నాకు నిర్మలధీనిధాన. 83

క. అనుటయు భగభగ మండెడు
కనుఁగవతో నొడల నడరుకంపముతో నె
ట్టిననిట్టూర్పులతో మొగ
మునఁ దనికిన కెంపుతోడ మునిపతి యుండెన్. 89

వ. తదనంతరంబ యంతరంగంబు కొంత సంతరించికొని యతండు
నారాయణున కి ట్లనియె. 90

దుర్వాసుఁడు హింసడిభకులదుర్నయంబు కృష్ణున కెఱిఁగించుట

మ. తగునే యింత మురాంతకా తలఁపవే త్రైలోక్యముంగావ నీ
వు గదా దానవవైరివై పొడమి లావుం జేవయుం జూప రూ
పగుదై వంబు గదాధరుండ వఖిలవ్యాపారపారంగమా
ధ్వగ మావృత్త మెఱుంగనేర వనఁజిత్తం బుత్తలం బందదే.

శా. ఏఁ గాదే నడ[1]తుం జతుర్ముఖునితో నింద్రాదిదిక్పాలకుల్
మూఁగంబాఱిభవత్పదాబ్జములకుఁ మ్రొక్కంగ లేకున్న చో
నాఁగ న్వచ్చియు నాఁగఁజాలనిప్రతీహారు న్విడంబించుచుఁ
దాఁగం జోయి తలారివానియెదురఁ దాఁగంగ నీకేటికిన్.

ఉ. ప్రాఁతలమేమునీకుఁ బలుబౌములఁ బొందక యున్న నాఁటి[2]నీ
చేఁతలు గంటి[3]మిందఱికుఁజిత్తముల న్వెఱిఁదోఁచుసూఁత[4]లం
బూఁతోల నీవ యొండుదలపోఁతలు లేఁతలుమ్మునెమ్మెయిఁ
లాఁతులఁ గాఁ దలంపకు నలంపకుచాల నలంగియుండఁగన్.

వ. అని మఱియును. 94

---

1 వం. 2 విచ్చేఁతలు. 3 మిఁతటికి. 4, 5 లు.

సీ. ఏ నెఱుంగుదు నిన్ను నేల నాతోడనే
వెడమాయములు బ్రహ్మవేత్త లెఱుఁగు
రూపు రూపులలోనిరూపుఁ దోరపురూపు
చూపనిరూపు నీరూపు సూపి
వేదాంతముల నైన వెదక నంబనిరూపు
విజ్ఞానరూప మై వెలయురూపు
తేజ మైశ్వర్యంబుఁ దెలుపఁ జాలెడురూపు
ప్రణవరూపంబు గాఁ బరఁగురూపు

తే. పంచభూతసుధాకరభాస్కరాత్మ
రూప మగురూపు నీరూపు రుచిరరూప
మెఱఁగెదవె మాకు వ్రేళ్లతో మొదలు చూచి
చె ట్టెఱుఁగువారి గాకులు సిదుమ నేల. 95

క. మాకుం బుణ్యము చాలమిఁ
గాకేమి జగత్త్రయంబు గావం బ్రోవం
గైకొన్న నీవు సకలవి
వేకివి మాదుగఖ మెఱుఁగవే మధుమథనా. 96

క. అంభోజనాభ నరపతి
డింభులు భువనమున హంసడిభకు లనంగా
జృంభితు లయి యిరువు రుపా
లంభించిరి కానలోఁ జలంబున మమ్మున్. 97

ఆ. హంసపకహంసు లగునీయతీంద్రుల
పేరు సైఁప లేక పెచ్చు పెరిగి
హంసుఁ డాత్మనామహారు లని కానోపుఁ
బట్టి మమ్ముఁ జాల భంగపఱిచె. 98

క. సరకుగొనరు సురవరులను
గురుశక్తిని భీష్మబాహ్లికులఁ గైకొనరు
ద్ధురత జరాసంధుని వెగ
వరిగా మెచ్చరు మహేశవరగర్వమునన్. 99

తే. హంసడిభకులచేత నీయతులు నేముఁ
బడినపాటులు వేఱ చెప్పంగ నేల
కమలలోచన ముంజేతికంకణమున
కద్ద మేటికి నీసొమ్ము లరయ రాదె. 100

వ. అనుచుం బుండరీకాక్షుముందటం దమతెచ్చినభగ్నవస్తు
సముదయభారంబు విచ్చి చూపి యిట్లనిరి. 101

సీ. ఈకమండలుపట్టి నెటు చూతు నిట్లన్న
త్కాపమస్తంబులు వగుల కున్న
నీదండనివహంబు నెటు చూతు నిట్లన్న
ద్ధూర్తహస్తంబులు దునియ కున్న
నీవల్కలవ్రాత మెటు చూతు నిట్లన్న
త్కపటచర్మంబులు గాల కున్న
నీశిక్యసముదాయ మెటు చూతు నిట్లన్న
ద్ద్వేషణాంత్రంబులు ద్రెవ్వ కున్న

తే. నకట మోమోట లేక తా రంత చేసి
బ్రదికి పోయిరె పులి పేదవడినఁ బసుల
[1]వాండ్రి యొక్కాఁడి రనుకత వచ్చి నాకు
మునులలోపల నాలుక ముల్లు విఱిగె. 102

---

1 వాండ్రి వెక్కాఁడి రను.

తే. కలదు బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర
జాతు లాత్మకులోచితాచారపథము
నడప నాహంసడిభకు లేనాఁటి నేది
నడిపి రది చెల్లుఁ గాక వర్ణముల కెల్ల. 103

క. మా కేది దిక్కుఁ దెరువో
లోకంబులు మూఁడు నింతలో నే మగునో
నీకడు పట సర్వంబును
జేకొనవే దుష్టశిక్ష చేసి మురారీ. 104

చ. అనిన యతిం గనుంగొని మురాంతకుఁ డిట్లనుఁ దప్పుచేసితిం
గినియకుమయ్య మిమ్మొకఁడుకీడునఁ బెట్టెడువాఁడు లేఁడయెం
దని పరికింపనైతి విను మాధరణీశకుమారధూర్తులం
దునిమెద నింతలో వగలఁ దూలకుసాత్యకితోడుసంయమీ. 105

క. ఎఱిఁగి యెఱిఁగి నీముందఱి
నఱగొడ్డెము చేసి పోయి [1]రది గైకొన రీ
తెఱఁ గయినహంసడిభకులు
కొఱవిం దల [2]బరికికొన్న కొఱఁతలు గారే. 106

క. హరుఁడు వర మిచ్చె వాణీ
వరవరుణకుబేరసురపవైవస్వతు లి
త్తురు గాక నీవు గినిసిన
వరములగిరములను బ్రదుకువారే కుమతుల్. 107

క. కలఁడు జరాసంధుఁడు వా
రలకుం జెలికాడు నిష్ఠురభుజాపరిఘుం

---

1 రదె కొసరైయు. 2 కఱటికొనినకోర్కులు కావే.

డలఘుబలుఁడు సేనలతోఁ
గలయకమును వారిఁ జంపఁ గలవాఁడఁ జుమీ. 103

చ. ఎద్రిచినకాలపాకమున నీగతి నీమదిఁ గ్రోధవల్లికం
బద్రిచినవారు మన్నిశితబాణపరంపర వైవ మిణ్గులుల్
విద్రుపఁగఁ దత్ఫలంబులచవిం జరితార్థులుగా శరీరపుం
జిద్రుపలు చేరుఁ దత్సతులచేతులఁ గాకకులంబువాతులన్.

చ. అగిన మునీంద్రుఁడెంతయుఁ బ్రియంబున నచ్యుతపుండరీకలో
చన కమలాసనాదిసురసంఘశరణ్యపదాంబుజా జనా
ర్దన దనుజాంతకా కొలిచెదం బ్రణమిల్లెద సంస్తుతించెదఁ
నిను ననిశంబుననున్నుఁగృపనెక్కొనికావుము దేవనాథుడున్.

వ. అద్దేవదేవుం డిట్లనియె. 111

క. ఏమే నేమే నొడివిన
నామాటల కెగ్గుగా మనంబున యతిచూ
డామణివి నీవు దలఁపకు
స్వామీ మన్నింప వలయు సైరణతోడన్. 112

క. దానము ధర్మముఁ దత్త్వ
జ్ఞానము సత్యంబు యశము శతమఖపురసో
పానము లయినవి సయిరణ
దానకదా యతుల కది ప్రధానము దలఁపన్. 113

క. అని వేఁడికొని యతీంద్రుల
దనగృహమున నారగింప దామోదరుఁ డిం
పునఁ బ్రార్థించిన నేమియు
ననుమానము లేక వారు నౌఁ గా కనినన్. 114

తే. అలవరించి చతుర్విధాహారములను
దుష్టి చేసి దుకూలముల్ ద్రుంచి త్రుంచి
కట్ట నిచ్చిన యతులును గమలనాభు
వీడుకొని మున్ను వచ్చినజాడఁ జనిరి. 115

క. విచ్చలవిడి దుర్వాసుం
డచ్చోటన నిల్చె సంతతానందపదం
బిచ్చఁ దలంచుచు నారదు
డచ్చపుఁజెలికాఁడు గా మురాంతకుఁ డంతన్. 116

వ. హంసడిభకుల వధింపం జింతించుచుండెఁ దదనంతరంబ. 117

ఉ. క్రూరతఁ గ్రొవ్వి హంసడిభకుల్ సభకుం జని రాజ్యగౌరవో
దారునిబ్రహ్మదత్తుఁదమతండ్రిఁగనుంగొని రాజసూయమున్
ధీరతఁ జేయు మియ్యెడను దిగ్విజయం బొనరించి యజ్ఞసం
భారములెల్లఁ దెత్తు మని బాహుబలంబుఁజలంబుఁజెప్పినన్. 118

క. అతఁ డౌఁ గాకనుటయు స
న్నుతమతి యగు నాజనార్దనుండు ధరిత్రీ
పతిసుతులకు నతిహితముగ
జతురతతోఁ బలికె సహజసౌజన్యమునన్. 119

గీ. రాజసూయంబు చేయ నేరాజు దలఁచు
నాతనికి రాజు లరిగాఁపు లయిరఁ గాని
నిర్వహింపదు మన మెల్లి నేఁడు సేయు
లావు మెఱయునె ధర యింగలాలపుట్ట. 120

వ. అది యెట్లనిన. 121

చ. ఇరువదియొక్కమాఱు ధరణీశ్వరులం బరిమార్చి పేర్చి దు
ర్ధరతరసారుఁ డైనజమదగ్నితనూజుఁడు సంగరంబులో

సరిసరిఁ బోరియుం బిదపఁ జాలక యెవ్వని కోహటించె నా
పరబలభీష్మ భీష్ముఁ బెఱపార్థివు లేమనువారు పోరులన్.

మ. కురువీరాగ్రణి బాహ్లికుం డలిగినం గోదండపాండిత్య మె
వ్వారుఁ జూపంగ వలంతులే పవనజు్ఞ వైరిక్షమాపాలభీ
కరు భీముం గదలించువారుఁ గలరే కంసారితోఁ బోరిలో
సరివాఁడై యరి మీకుఁ బెట్టుట జరాసంధుండుసైరించునే

సీ. నరకాసురప్రాణనాళో త్తరణకేళి
[1]రణకేళి వలకేళి రమణఁ జూపెఁ
గంసదానవశిరఃకమల [2]కృత్తన మేలు
తనమేలుచేయి పెద్దలకు నొసఁగెఁ
జాణూరముష్టికక్షతజకీలాలంబు
నాలంబులో నెల్ల నలవు వఱపె
మురహయగ్రీవాంత్రమూలఫేనావలి
నావళిదలఁగఁ జీకాకు పఱచె

తే. వీరరససార [4]కాసారవిహరణంబు
విష్ణునకు నొప్పు నతనితో విగ్రహింప
దొరకొనిన వచ్చు మనకు మద్ధులు మునింగి
పాఱు వెంపళ్లు తమ కెంతబంటి యనుట. 124

మ. నిలువం జాలుదురే రణాంగణములో నీలాంబరాడంబరో
జ్వలవేషంబు హలాహలస్థలహలవ్యాపారదోస్సారముం
బ్రళయాంభోధరసోదరారవము నొప్పఁ దర్పమే ర్పాటుగా
బలభద్రుం డతిరౌద్రుఁ డై కదిసినం బ్రత్యర్థిభూపాలకుల్.

---

1 వలకేలివనమున కలవు సూపెఁ. 2 కృంతన మగు. 3 లీవలఁగఁ
4 సాకార.

మ. వికలగ్రాహవిధావిహస్తభట మై విధ్వస్తమాతంగ మై
శకలీభూతశతాంగ మై శరఘటాశల్యాయమానాశ్వ మై
సికతాసేతువు నిమ్నగాశయముచేఁ జిందైనచందాన సా
త్యకిచేతం బడుశత్రుసంఘము దశాదైన్యంబుసైన్యంబునన్.

వ. అదియునుం గాక. 127

ఉ. చేసినవారు మీరు గడుఁ జెట్టతనం బది యౌర్వ లేక దు
ర్వాసుఁడు వాసుదేవుఁగని వైరము తోరము చేసినాఁడు స
న్నాశ్యసులఁ గూడికొంచుఁ జని యంతకుము న్గడిద్రివ్వి మీ
యెడఁ, గాసిలియుండు యాదవనికాయము సైఁపదు రాజ
సూయమున్. 128

క. మును చేసినవైరంబును
మని చేసిన వైరమును మిముం దడవక పో
వునె వైదేశికుఁ డగువి
ప్పనిచే నివ్వార్త వింటి భోజనవేళన్. 129

క. ఒ ప్పగునో త ప్పగునో
యిప్పటికిం దోఁచుకార్య మిది నృపతులకుం
జెప్పవలె నాప్తమంత్రులు
చొప్పగునే మనకు రాజసూయము చేయన్. 130

చ. అనుటయు హంసుఁడిట్లనుజనార్దనుతో ముదిజోదుభీష్మునొం
డనఁ బనిలేదు బాహ్లికుఁడు నాతనికంటెను బంకువీరు మ
ద్ఘనభుజశక్తికిం దరము గారు దలంకక వచ్చి భీముఁడుం
గనుఁగొనలేఁడుమద్ధనుగకాండరవిచ్ఛిచండకాండముల్.

మ. కలు ద్రావం బని పూని యాదవులు ఖడ్గాఖడ్గి [1]వాదింతురే
కలఁగం బాఱుట గాక పంతములకుం గంసారి సైరించినం
గలనం బ్రాణముతోన పట్టు వడు నింకఁ సాత్యకిం గీత్యకిఁ
బలభద్రుఁ గిలభద్రునాయెదురఁ జెప్పంజొప్పుదప్పంజుమీ.

క. మనకు జరాసంధునకును
మనసులు గలసినవి ధర్మమయుఁ డాతం డీ
పని గాదనఁ డింక జనా
ర్దన యాదవనగరమునకుఁ దడయక చనుమీ. 133

హంసడిభకులు జనార్దనుని యాదవనగరమునకుఁ బంచుట

క. చని యాజనార్దనునిచే
ఘన మగులవణంబు మనకుఁ గప్ప మడుగు మే
ధనములును సరకు గా విట
చనుదెమ్మను మతని యజ్ఞసమయంబునకున్. 134

క. ఏయుత్తరంబు నెప్పిన
నీయానయ నీకుఁ జెలిమి నీతో మిగులం
జేయుట నొండన నేర న
సూయ తలంపునకు రాదు సూనినుఁ గనినన్. 135

మ. అనుడున్వోడుకతోడ వీడుకొని యశ్వారూఢుఁడై యాజనా
ర్దనుఁడే తేరఁ దదంతరంగము [2]మునీంద్రత్రాణుశ్రీవత్సలాం
ఛను నేఁడెల్లికనుంగొనం గలిగినం జాలుం గృతార్థుండఁబో
మ్మనిచింతింపఁగనాకు నేఁడొదవెనాహతీర్థముఁ స్వార్థమున్.

సీ. యదుకులాంబుధిచంద్రు నానందమునఁ జూచు
రామాదిహితచకోరములలోన

---

1 ఁబాటింతురే. 2 విచారంబార.

దనుజారిపారిజాతముఁ జేరి పొదిగొన్న
రాజన్యరాజకీరములలోన
వసుదేవసుతసరోవరములో నోలాడు
సనకాదిదివ్యహంసములలోన
గోపాలనవపుష్పగుచ్ఛంబు మూఁగిన
పరిచారికాద్వి రేఫములలోనఁ
తే. గలయఁ దొలుబాముసోములు గలఘగాన
సెలవు లేక జన్మంబులు చెడియె నాకు
మీఁద జన్మంబు గలుగ నిర్మించె నేని
కమలజునిపేర దాపటికాలబొమ్మ. 137

సీ. వెలిదమ్ములో లేఁతవెన్నెలో యమృతమో
కన్నులో చిలుకవ్వొ కనికరంబొ
గగనమో చుక్కలో గ్రహరాజబింబమో
వజ్రంబొ మౌక్తికావలియొ మణియొ
తరఁగలో ఫేనమో తరణిమండలమొ హ
స్తములొ శంఖంబొ సుదర్శనంబొ
తలిరులో కరికరంబులొ కుంకుము [1]ప్రభయొ
పదములొ యూరులో పచ్చఁడట్టొ
ఆ. యనుచుఁ గన్నులార నాజగన్నాథునిఁ
గనుగొనంగ నేఁడు గలుగుఁ గాన
తలఁపులోన మున్ను దలఁచినరూపంబు
పట్టువడుట జన్మఫలము గాదె. 133

---

1 మప్రభొ.

వ. అని వర్ణించుచుం జని ద్వారకానగరప్రవేశంబుచేసి యదు
వల్లభునగరివాకిట హయావతరణంబుచేసి తనరాక యెఱిం
గించి పుచ్చి యద్దేవదేవునియనుమతంబున సభామండపంబు
నకుం జని జనార్దనుండు. 139

మ. కనియెం గౌస్తుభరత్నభూషణు వలత్కర్వారహారావళీ
వనితాచాలితతాళవృంతపవనవ్యాధూతచేలాంచలున్
మనుజాధీశకిరీటకోటిపరిషన్మధ్యస్థసింహాసనా
కునిఁ దేజఃప్రసరప్రభాతతరణిన్ గోపాలచూడామణిన్.

సీ. బలభద్రుఁడును దాను భద్రపీఠంబునఁ
గదియ శైనేయుఁ డగ్రమున మెఱయ
దుర్వాసుఁడును నారదుండును రెండు ది
క్కులఁ దన కింపుగా గోష్ఠి సేయ
నుగ్రసేనుఁడు గౌరవోన్నతిఁ దనుఁ జేర
గంధర్వగానంబు గలసి పొలయ
నప్సరోగణనర్తనాడంబరముఁ జూచు
తనచేత నభి[1]నవధనము లడరఁ

తే. దనకునై వంచిమాగధస్తవము నిగుడ
సామవేదులు దనయందు సార మెఱుఁగఁ
దనవలన లోకు లానందధారఁ దేల
లీలఁ జెలికోలగం బున్న నీలవర్ణు. 141

వ. కని కదియం బోయి తనపేరు చెప్పి నమస్కారంబు చేసి
బలదేవునకు నట్లు ప్రణమిల్లి యథోచితస్థానంబునం గూర్చు
న్న యనంతకంబ మురాంతకుం డతనితో నిట్లనియెఁ. 142

---

1 మత.

గీ. అనఘ మీరాజు బ్రహ్మదత్తునకుఁ గుశల
మా నరేంద్రకుమారులు హంసడింభకు
లధిక భవ్యులె వరములు హరునిచేతఁ
గొన్నవారట కుశలంబు గొఱఁత గలదె. 143

క. మీజనకుఁడు శుభయుతుఁడే
రాజులు మిము గారవింతురా సుఖకరులే
భూజను లిపు డిచ్చోటఁ బ్ర
యోజనమా నీవు వచ్చునుద్యోగమునన్. 144

వ. అనుటయు నాజనార్దనుం డి ట్లనియె. 145

క. అందఱకుం గుశలమ, మా
కుం దగుమన్ననల, ప్రజలకుం బరిణామం
బిం దే వచ్చినపని గో
విందఁ యొఱిఁగింప కెఱుఁగవే విశ్వపతీ. 146

క. లోపల వెలుపల వెలుపల
లోపలఁ గా నుండు నఖిలలోకంబులకున్
నీపరతత్త్వము చిత్రము
రూపను నై నీవు లేనిరూపము గలదే. 147

ఉ. ఉండుట తప్పు వారికడ నుండమి త,ప్పిట రాక తప్పు, రా
కుండుట తప్పు, తప్పులకు నొప్పులకున్ గతి నీవ దేవ! యే
లొండొకరుండనే, పలుక కూరక నేరక యుండఁ జేయు వీ
ఱండితనంబుచేత నిసిఱింతలు వాఱెడిఁ జిత్త [1]మిప్పుడున్.

చ. అనుడు జనార్దనుం డను జనార్దనుతో విను దూతకృత్యముం
బనివడి వూని యేలికలప్రల్లద మైనను జెప్పఁ జెల్లుఁ ద

---

1 మె.

ప్పనిపలుకైనఁ బోలు విన: బంతము చల్లకువచ్చి ముంత దాఁ
చినగతి నింత-మాటువడఁ జేసినఁగార్యము గాన వచ్చునే.

క. రావలదే పంచినపని
సేవకులకుఁ బౌముకాటు సీకఁ దుడిచినం
బోవునె వా రే మనిరో
నీవేలా దాఁచె దేమినేరమి నీకున్. 150

చ. అనుడు నతండుహంసడిభకానుమతంబున రాజసూయముఁ
జనపతి సేయఁ బూని భుజసారమునఁ సడిసన్న రాజులఁ
ధనములు చాలఁ దెండని పదంపడి దేవర యున్న చోటికిఁ
ననుఁబనివంపెనిన్ను యజనంబునమున్నిడి చేయువాఁడుగాన్.

గీ. అప్పు డాహంసడిభకు లిట్లనిరి మనకు
లవణ మెంతేని నడుగు యాదవులచేత
వేగ రమ్మను శౌరి నియ్యాగమునకు
నావుడుం బని పూనితి దేవదేవ. 152

వ. అనుటయు వాసుదేవుండు రోసంబునకు మూలం బైనహం
సంబు చేసి యిట్లనియె. 153

ఆ. రాజసూయకర్త బ్రహ్మదత్తుం డట్టి
రభస మెసఁగ హంసడిభకు లట్టి
చేయఁ బంచువారు చెల్లఁబో లవణంబు
మోచువాఁడ కాక మురవిరోధి. 154

ఉ. అప్పన మెంత గావలె నహంకరణంబు దొఱంగి యిచ్చినం
గప్పము పేర నేఁడు నొడికారితనంబున మోస పుచ్చఁగా
నుప్పులు దెత్తురే సమరయోగ్యతలంబున వైరికోటితో
నుప్పనఁబట్టి లాడునెడ నుప్పులు దెత్తురు గాక యాదవుల్.

వ. అని పలికి యాదవలోకంబు నాలోకించి. 156

మ. కలరా యింతకుమున్ను యాదవులచేఁగప్పంబు దెప్పింపఁగాఁ
గలరా రాజులు గాజులుం దొడవుగాఁ గల్పించిరా కాకులం
గలకంఠంబులఁ జేసెనా కటకటా గౌరీశ్వరుం డేమిగాఁ
గలవారోయిటమీఁదహంసడిభకుల్ గర్వాంధకారంబునన్. 157

వ. అనుటయు యాదవులు దమలోన. 158

గీ. హంసడిభకులు రాజసూయంబు సేయ
మనము గప్పంబుఁ గొనిపోక మంచిమాట
నేఁడు [1]సారిస త్తెల మొనల్ వాఁడి చేసి
నోరిచొరవ భూతేశుండు వారిఁ జెఱిచె. 159

ఉ. యాదవు లుప్పుమోవఁగ మురారికి సోలలు మోవకింకఁబో
రాదు హలాయుధుంగొలువరమ్మనరైరటుగాని యాగమున్
గాదట చేయ హంసడిభకక్షితిపాలకుమారులంచు నా
బీవల కేల బోగుబడిపెద్దఱికంబునుఁ బెట్టబీరమున్. 160

తే. అనుచు నొండొరుఁ జెయివ్రేసి యపహసింప
హరియుఁ గలకల నవ్వి జనార్దనుండు
వినఁగ నిట్లను నొం డేల వీరవరుల
నలుఁగు మొనఁ గాక కప్పంబు లడుగ నగునె. 161

క. అరిఁ గరమున నేఁదా ల్చిన
నరిగరము నగేంద్రధీరుఁ డయినం జెడఁడే
యరిఁ దిరమై నన్నడుగుట
యరిది రమైకాభిలాషు లగునృపతులకున్. 162

---

1 సారెసత్తుల.

మ. వెదకం బోయినతీవ కాలఁ దవిలెఁ వేయేల దుర్వాసుచే
మొదలఁ సంచకరంబు హంసడిభకోన్మూలక్రియాకేళికిం
గుదు రై యున్నదిసాటిగాకయిటమత్కోపదండకాండోదర
ప్రదరప్రావరణాంబుదప్రకటశంపాకంపశాతాకారముల్. 163

వ. వారలతో ని ట్లనుము. 164

ఆ. ఈశువరముచేత నెవ్వఁడే నిప్పాట
శూరుఁ డైన దువ్వఁ జూచి నక్క
యొడలు గాల్చికొన్నవడువున మీరింత
లావుమాట లాడ లజ్జ గాదె. 165

ఆ. హరిగదావిహార మల్లంతఁ దోఁచిన
వరము మిమ్ముఁ గావ వలఁతి యగునె
వెట్టివార పిడుగు వ్రేసినఁ దలటొప్పి
యూఁగునే వివేకమైన వలదె. 166

క. అగునో కావో వరములు
డిగ విడువఁగ రాదు హంసడిభకులు నన్నుక్
మొగరించినహారునయినను
జగ మెఱుఁగఁగఁ దోలి తమ్ముఁ జంపెద ననుమీ. 167

క. పరపగుమోహర మేర్పను
వెరవగుచో నెల్లి నేఁడు విడిసెద మధురా
పురమునఁ బ్రయాగమునఁ బు
ష్కరమునఁ దా రేర్చికొన్న కల నగు మాకున్. 168

మ. మొగమోటంబున నీవు వారియెదుట్ముఖ్యంబు యుద్ధం
బ కాఁ, దెగనాడఁ వెఱతేని సాత్యకి సమిద్ధీరుండు నీతోన

యేఁగి గుణగ్రాహులు గాని తద్ధరణిభృత్కూటాంతరంగంబు
లం, బగులనై వ్వచుఁ గఠోరవీరవచనప్రాసప్రసారోద్ధతిన్.

వ. అని పలికి సాత్యకిం గనుంగొని నీవితనితోడ సాల్వనగరంబు
నకు హయారోహణుండ వై సన్నాహంబు మెఱసి యొక్క
రుండవ చని మదీయవచనంబు లన్నియుఁ దద్రాజడింభ
కుల యెదురఁ బలికి కలసు చెప్పి రమ్మని వీడుకొల్పిన. 170

సాత్యకి సాల్వనగగమునకుఁ బోవుట

ఉ. వేడ్కఁ బ్రణామపూర్వముగ విశ్వజగజ్జనకుఁ జనార్దనుఁ
వీడ్కొని యాజనార్దనుఁడు వేగమ కూడఁగ రా నరాతు లీ
మాడ్కిమహోద్ధతిం జెనయమావశమాయనజోడుఁ గైదువుం
జూడ్కికిఁ దోఁపశౌరియనుజుం డరిగెం దురగాధిరూఢుఁడై.

సీ. చని సాళ్వపురము చొచ్చి నరేంద్రనందన
మందిరద్వారంబునందు హయము
నవతరించి జనార్దనాంతఃప్రవేశంబు
మున్నుగా వారికిఁ దన్ను శౌరి
పుత్తెంచుటయుఁ జెప్పి పుచ్చె నాతం డట్ల
చేసి యర్హాసనాసీనుఁ డైన
పిదప రప్పించినఁ బెంపుతో సాత్యకి
యాజనార్దనుఁ డన్న యాసనంబు

తే. నందుఁ గూర్చున్న దప్పక హంసుఁ డతని
యాననంబు విలోకించి యామనోజ్ఞ
భీషణం బగువేషంబు బింబితావ
హిత్థరోషంబుఁ గనుఁగొని యిట్టు లనియె. 172

ము. ఇతఁడే సాత్యకి యిమ్మహాభుజబలం బెల్లప్పుడుం జెప్పఁగా
శ్రుతిపర్వంబగు నేఁడు గంటిమిగదా శూరుండు ధీరుండు సు
వ్రతుఁ డౌదార్యసమన్వితుం డఖిలశాస్త్రజ్ఞుండు శస్త్రక్రమా
ర్జితసారుం డనుమాటలన్ని యుఁదగుంజిత్తం బుదాత్తం బగున్.

వ. అనుటయు జనార్దనుండు. 174

క. హరిదశ్వీణభుజము సమి
ద్ధురంధరుఁడు నయవిహారదోహలి హాలికిం
బరమాప్తుఁడు సకలకళా
పరిణతుఁ [1]డీతం డలంతిపని వచ్చునటే. 175

వ. అనుటయు హాంసుండు సాత్యకితో నిట్లనియె. 176

గీ. కంసవైరికిఁ గుశలమే కామపాలు
నకుఁ బ్రమోదంబె యాదవులకు సుఖంబె
యుగ్రసేనుండు మొదలుగా నున్న సాత్వ
తులకు నెల్లను సేమమే దురితదూర. 177

క. అనవుడు సాత్యకి మోమునఁ
గొనసాగనితెలివి దోఁపఁ గుశలమ నీచె
ప్పినవారి కెల్ల ననుటయు
ననియె జనార్దనునితోడ హాంసుఁడు పిదపన్.

శా. కంటే శౌరి నతండు నీపలుకు లాకర్ణించెనే క్రమ్మఱ
వింటే తద్వచనంబు చెప్పు మనుడు న్వ్రిప్రోత్తముం డిట్లనున్
గంటిఁ గంటి దయానిధిఁ గుణనిధిఁ గారుణ్యపాథోనిధిం
గంటిన్న మ్మికఁ దమ్మికంటిఁ గొలువం గంటిం కృతార్థుండనై.

---

1 డకలంకి రాచపని నచ్చునటే.

వ. అవిరళరత్ననూత్నకనకాసనపూర్వమహీధరంబుపై
నవవికచారవిందరుచి నవ్వెడుకన్నులచాయ చుక్కలఁ
దివియలమాయఁ జేయనలువికుక్కల మ్రొక్కుల పేరమోడ్చు
యా, దవకఁ గైరవంబులకతంబునఁగంటిమురారిభాస్కరున్.

ఉ. ఉరముకౌస్తుభరత్న ముదయాద్రితటమునఁ
బొడతెంచుకలువల[1]బోటుబోటు
శిరముకిరీటంబు సురగిరినెత్తాన
రాజిల్లుసగలింటిరాజు రాజు
కటిపచ్చఁబట్టు దిగ్దంతికుంభస్థలిఁ
జూపట్టు రేయొండజోడుజోడు
చేతిశంఖంబు గర్జితగజేంద్రముకేలఁ
బరగువెన్నెలపూవుబంతిబంతి
తో. యై కొలువులోనఁ దేజోమయంబు సేయ
మాత్తికవితానమయసభామండపమున
సత్యభామాసఖీకటాక్షములగములఁ
జూఱిగొనుచున్న దేవకీసుతుఁడు గంటి. 181

ఉ. కని యద్దేవునితోడ వేడబనునం గప్పంబు గార్యంబుగా
ననుఁ బుత్తెంచుటఁ జెప్పకోడితి జగన్నాథుండు నీ విందు వ
చ్చినకార్యం బెఱిఁగింపు మన్నపిదపం జెప్పంగ నోరాడె న
వ్వనివా రెవ్వరు లేరు నాపలుకులఁ వాక్ప్రవ్వ నింకేటికిన్.

. ఏ పురుషోత్తము నుప్పు గప్పం బడిగిన నప్పు డతం డెప్పు
డెప్పు డప్పార్థివడింభద్వయంబుం జూతునో యెచటం దెగం

---

1 బోఁటిబోఁటి.

జూతునో యనుచుండి వెండియుం గొండొక నవ్వి
యవ్విభుండు నారదుతోడ మాట లాడుచు నామాటల
యెడ ననాదరంబు చేసె నవ్వాసుదేవుండు దుర్వాసుతో
వినోదంబుగాఁ గొందఱు యతీశ్వరులకు వాదుచేయించి
బ్రహ్మతత్త్వనిర్ణయంబునకు వెఱవక వారిచేత నుత్తరంబు
లిప్పించుచు నుండె నట్టియెడ నాతలంపున. 183

గీ. అకట నేకనివా రైరి హంసడిభకు
లేమిగా నిందుఁ బుత్తెంచి రే నిదేల
వచ్చి వీఱీఁడి నైతి నివ్వాసుదేవుఁ
దేఱి చూడ రాదని చాల దిగులు గుడిచి. 184

క. మానితిఁ బని యామాటలు
మాని తిరుగుఁ డింక మీరు మనమాటలకుం
బూని మఱుమాట లాడఁగ
శై నేయుఁడు వచ్చెఁ దాన చాలుం బనికిన్. 185

క. అనుటయు హంసుఁడు గమగమ
గనలి మదిం జెఱువు విడిచి కాలువఁ బొగడం
జనునే వీనికి నని యి
ట్లను ననుమానింప కాజనార్దనుతోడన్. 186

శా. ఓరి బ్రాహ్మణధూర్త నాయెదుర నోహోసాహసంబెట్టిదో
వైరిం గోరి నుతించుమాట లెటుగావచ్చెంగృతఘ్నాయిదిఁ
నోరే యెవ్వరి కెవ్వరయ్యెదరు నిన్నుం బెంచి మన్నించినఁ
గారామైయిటుచేసితే తొలగుఁ మింకంజాలునీకార్యముల్.

మ. నిను రప్పింపక మున్న వేగపడి పూనెఁ శార్ఙ్గకౌమోదకీ
వనమాలాంబుజచక్రభూమికలు గైవారంబు చేయించె నే
లిననాగారులచేత యాదవుల నోలిం గొల్చి కూర్చుండఁగాఁ
బనిచెం గేశవుఁ డైంద్రజాలికుగతింబ్రాఁతయ్యెనీకంతటన్.

చ. పిఱికివి గాక నీవు నొకప్రెగ్గడవే సభ లుండుభంగి ము
న్నెఱుఁగనివాఁడవై బ్రమసి యెవ్వరిముందర నేమిమాటలో
యఱచితి వారిజంకెనల కచ్చటఁ ద్రోపడి వచ్చి తిచ్చటం
[1]గఱవఁగ వచ్చునే బలిమి గాడిదకుం బులితోలు గప్పినన్.

శా. నాకీతఁ్ముఁడు ఖడ్గముం గలుగఁగా నాకేశుఁడుఁ్క సాటియే
లోకంబు ల్బదునాలుగుఁ్క గెలుతుఁ గల్లోలాసిలాలోలవే
లాకూపారముపారముఁం గదియఁ జేయం జాలిన్క ద్వారకం
గైకొందుఁ్క యదువృష్టిభోజనృపసంఘధ్వంసనాపాది నై.

మ. మాపట్టణమున నుండక
పో పో నినుఁ జంప రాదు పొత్తునవాఁ డై
భూపాలకుసిరి మ్రింగితి
పాపాత్మా చుట్ట మైతి పగవారలకున్. 191

మ. అని పలికి సాత్యకిం గనుంగొని. 192

మ. ఓరి యాదవ కష్టాత్మ యొక్కఁడుండ
విచ్చటికి నీవు వచ్చుట యేమిచంద
మే మనియె నందసుతుఁడు న న్నెఱఁగి యాటకిగి
కప్ప మిప్పుడు నా కీనికారణంబు. 193

మ. అనుటయు సాత్యకి యి ట్లనియె. 194

MEMORIAL LIBRARY
VIR.NARLA
D.P.R.I.
Acc. No 193

1 గఱిమము.

శా. ఆలోకించెదు శార్ఙ్గముక్తపటుబాణౌఘంబుచే నీ మొనల్
నేలం గూలఁ గపాలపాలికలలో నిండారురక్తంబులం
గ్రోలం గేలఁ బిశాచబాలికలు గైకొన్న న్మణిశ్రేణితోఁ
గ్రాలం బట్టినవెండికోరలగతిం గప్పంబు [1]లొప్పంబుగాన్.

ఉ. తెచ్చెద రెల్లి నేఁడు మముఁ దెండనిపంచినయప్పుడాకినుల్
మచ్చరికంబునం జవు లమర్చుటకై డిభకుండు నీవునుం
జొచ్చినచోటుసొచ్చి రణశూరుఁడు శౌరి కరాసిధారచేఁ
బచ్చడి చేయఁగా జమునిబొనసముం బురుడించుచోటికిన్.

శా. ఆకంసాసురభంజనుం గినియఁ జేయంజాలునీజిహ్వా హం
సా! కోయంగలవాఁడ నిత్తు నది హస్తప్రాప్తిగా భూవరా
నీకం బెల్లఁ గనుంగొనంగ నిచటఁ నీసొమ్ము నీకిచ్చెదం
గా కే నంతటివాఁడనే తలఁచినం గప్పంబుఁ దెప్పింపఁగాన్.

ఉ. మేడ్పడి రాజ్యగర్వమున మీఁదు తలంపవుగాక చిచ్చునుం
గాడ్పును గూడినట్టు మురఘుస్మరచేతులశంఖశార్ఙ్గముల్
వీడ్పడి మ్రోయ డాయఁ బదివేవురుజోదులసింహనాదముల్
దోడ్పడ వేరసాతలము [2]దూఱినమిన్నులమీఁదఁబాఱినన్.

వ. వా రెవ్వ రంచేని వినుము. 169

సీ. హలపాణి ప్రథముఁ డాహవశాలి సాత్యకి
నేను రెండవవాఁడ నిట్టివాఁడ
మొగజోదు కృతవర్మ మూఁడవవాఁడు నా
లవవాఁడు నిశరుఁ డుల్లఱిపుబిరుదు
కంహు డేనవవాఁడు ఘనవిక్రమాఢ్యుండు
వివిధుఁ డాఱవవాఁడు విజయధనుఁడు

---

1 దె; లె, రె. 2 దూఱియు...బాఱియున్.

వివిధాస్త్రనిపుణుఁ డేడవవాఁడు ప్రథనుఁ డ
ష్టమఁడు సారంగఁ డుత్సాహశీలి
తే. నవముఁ విదూరదుండు సన్నాహమహితుఁ
డుద్ధవుండు దశమఁ డింక నున్న వారి
నెన్నఁ గొలఁదిగా దిట్లౌట యొఱఁగి కృష్ణు
వెదకి తి[1]ప్పుడు పులిఁ గోల వ్రేసినట్లు.

క. హరితనయు లిరువురను మీ
యిరువురకును ముందుకప్ప మెవ్వని కెవ్వం
డరువఁ గలవాఁడు వెట్టి
సురపతిపతిఁ బాసి రాజసూయము గలదే. 201

వ. ఇంకం గార్యంబు పరువంబు దప్పె సంగరంబ పరిపక్వం
బై నయది వినుము. 202

క. దూరమునకు స్మధురయుఁ బు
ష్కరమును బ్రయాగంబుఁ దగినకలఁకులు మీ కే
[2]దుర వగు నది గొను మనె హరి
యిర వగుగోవర్ధనంబు నేన యొసఁగితిన్. 203

వ. అనుటయుం గనుంగవం గినుక నిక్క నక్కు మారయుగ
ళంబు గిటగిటాయమానదంతంబును జటులభ్రికుటివికటనిట
లంబును నిబిడదీర్ఘతరనిశ్వాసంబును నిష్పేషణభీషణకర
తలంబును నిర్గళితస్రుక్స్రజలకణకలుషితకపోలంబును నగుచు
నవ్వుడుగఁజి యి ట్లున్నభంగిన పగఱిం బరిమార్తు ననుఁ
చుండె నప్పుడు హంసుండు సాత్యకితో నిట్లనియె 204

---

1 పరున్నపులిఁ. 2 దొర పగు.

ఉ. ఓరిదురాత్మ నీకుఁ దెగ నొల్లక యుండుట నీపరాక్రమం
బారసి కాదురావెఱిఁగికాడుము దూతుఁడవధ్యుఁడెందు నీ
వీరుల నిన్నుఁ జమ్మెటనె వ్రేయుదుఁడాయుదుఁబోరశౌరికిఁ
సీరికిబాహుసార మెడసేయుదుఁజేయుదురాజసూయమున్.

ము. వినురా సాత్యకి మాట లేమిటికిరా వేదండకోదండకే
తనసంకేతనరేంద్రనూతనబలోదగ్రంబుగా మోహరిం
ప నవశ్యంబును వత్తుఁ బుష్కరసరఃపార్శ్వంబునం దెల్లిగొ
ల్లెనలెత్తింతు విరోధు లంబునిధివెల్లిం [1]డొల్లఁ జల్లింపఁగన్.

వ. అనుటయు డిభకుండు. 207

చ. విడు విడుమంచు నామొనలవీరులుపోరులుగోరుచున్న వా
రెడపడకుండ మి మ్మిచట నెన్నితి [2]కొందఱి సిగ్గు గాదటే
గొడగఁలు దప్పఁ బట్టినను గోటగ నేనిక [3]తెట్టువెట్టిన
బడుగులు మీరు చూడ హరిపాపటపై నడిదంబువెట్టుదున్.

వ. అనుటయు సాత్యకి కోపించి. 209

చ. కడఁగితి [4]దౌత్యమున్నెఱిఁగి కాన సహింపకపోదుఁ గాక నా
కడిదము చేత నుండఁగ మురారివిరోధులఁ బట్టి పూవునుం
[5]దొడిమయుఁజూపకున్న నదిద్రోహముపం దెము వేసితుండము
ల్దడఁబడకుండమిమ్ముఁ బెడఁ థారనవ్రేయుదు నేమిచేయుదున్.

వ. అనుటయుం గోపంబులు రూపంబులు గైకొన్న తెఱంగున
నాహంసడిభకులు సాత్యకితో నీ వింక సంగరసన్నాహం
బున సకలసైన్యంబుల సమకూర్చుకొని పుష్కరసరోవరం
బునకు రమ్ము చావునకుం దప్పితివి పొ మ్మనుటయుం గనలి

---

1 డొల్లి. 2 కొన్నఁగ; నీకును. 3 తట్టు. 4 ధార్ష్ట్య. 5 దొడమయుఁ.

కలకల నవ్వి కలనికి నడచి కదా మాటలు సకలలోకైకనా
థుండు సయిుంప నున్నమిమ్ముం జంపఁ దగ దనుటయు
వారు మీాయన్నం గయ్యంబునకు దోడ్కొని వచ్చిన
నీపంతం బెఱుంగ వచ్చుం బొ మ్మనుడు నాశై నేయుండు
నడిదంబు జళిపించుచు నీయకొని వెడలి హయారోహణం
బు చేసి నిజపురంబునకు రయంబునం జనుదెంచి జనార్దను
దర్శించి తనపోయివచ్చినతెఱుం గెఱింగించిన నారాయ
ణుండు మఱునాఁడు. 211

{ శ్రీకృష్ణుఁడు దండయాత్ర వెడలి పుష్కర సరస్తీరమున విడియుట }

మ. కిడఁకం బన్నఁగ నానతిచ్చెఁ జతురంగంబుల్ రణక్రీడకు
న్వోడలఁ డిండిమదుందుభుల్భుభులనఁ బ్రేయించి సైన్యంబుసం
దడిఁ బైపై నడియాలపుంబడగ లెత్తంబంచె నొక్కుమ్మడిం
బడవాళ్లం బిలిపించి చిత్తమున దర్పం బేర్పడం జేయుచున్.

వ. తదనంతరంబ సంరంభ సంభావితసన్నాహు లగు సారథులు
రథులకుఁ తూహాలంబునకు యోగ్యంబు లగు యుగ్యంబు
లమర సమరసమయంబున కమయం దగు కణయకంపణ ము
సలముద్గరపరిఘపరశ్వధకరవాల భిండివాలప్రముఖప్రహర
ణంబులు నిండ నొండొండ నడుకొన నిడి సిడంబులు ముడి
వడ వెడలించి జలనిధిలో నడయాడుచుండినయోడలతో
వీడుజోడాడురథంబులును [1]గుథంబులలోఁ బెట్టికినమెఱుఁ
గుటమ్ముల నిమ్ముల నిడి తెఱుపుల నొఱపుగా నున్న

1 నగంబుతోఁ జేరిన.

జోనులచేతిటంకారముఖరంబు లగు చాపంబులరూపంబులం
జూపట్టుపసిండికట్ల చుట్టంబు లై భుజంబులం బొలుచుకటక
కేయూరంబులం గలసి కలసి బలసినప్రభలు ముంచికొని
ఖచించినపలుదొడవులతోడఁ గూడం జూడ నలవడి వికచ
వివిధకర్ణికారపరికీర్ణవర్ణంబు లగునంగంబులం దెగడునాగం
బులును బేరు వేర భైరవమతంబు భారంగి లంగిణి కలీ
య విలాలనంబు మొద లగుఖలీనంబుల విలీనంబు లైన
ఫేనంబులు దొరుగ నిరుగడలఁ గడలుకొనుకర్ణచామరంబు
లిరుమడింపఁ గరాళింపక లాఁత చేయక పయివోవక కొ
క్కరింపక తొడుకక తొట్టింపక చెల్లక నడచి కింకిణీగణ
ఝణ ఝణ ఝుంకారాలంకార హేషారవకోలాహలంబులు
సెలంగ బంగరువు పల్లనంబులపైఁ బెల్లుఖచించిననానావిధ
నూత్నరత్నప్రభాపటలంబులతోడం జొకళింపుచు నింద్రా
యుధంబులతోడం దోడు చూపుచు గంగాతరంగంబుల
తెఱంగు దాల్చువారువనంబులను విశంకటకంకటనివిధవర్ణం
బు లుదీర్ణంబులుగా వీరరసముచితసంభాషణంబులు చెలం
గఁ గలంగక తొలంగక తెరలక మరలక నడతు మనుపం
తంబులు ముమ్మునగా నేసలుఁ గాసెలుం జిందెలు నందెలుఁ
బూఁతలుఁ జేఁతలుం జెలువుగ సురియ ముప్పిడిపిడియమ్ము
గతాకమ్ము దరువలి కొంగవా లడిదమ్ము గండగొడ్డలి కత్తి
గొంతంబు సబళం బీటె యినుకకోల సెలకట్టె పట్టెంబు సిరా
ణంబు చక్రంబు మొదలగు కైదువులు మెఱుంగులుగుఱుం
గలిండిన రవిమండలంబుతెఱంగునవజ్రవైడూర్య మణిమరీచి
మధ్యంబునం బొలుచుసింగంబులసంగడివా రగువీరభటులు

నుం గలిగి బహువిధచాతుర్యంబులు శౌర్యంబులకుఁ జేవ
యొసంగ బిరుదులతోడియాతపత్రంబులు చిత్రపాత్రంబు
లుగా నడియాలపుంబడగలు మొగుళ్లతోడం దడంబడ
వెల్లివిరిసిన జలరాశిపోలుపునం దద్బలంబు నడిచె నప్పుడు.

సీ. శార్ఙ్గనందకసుదర్శనపాంచజన్యకౌ
మోదకీకౌస్తుభములు వెలుంగఁ
బీతాంబరము గట్టి పెండెంబు డాకాలఁ
బెట్టి సన్నద్ధుఁ డై పేరురమునఁ
బద్మమాలిక గ్రాల బద్ధగోథాంగుళీ
త్రాణుఁడై వందిబృంద స్తవములు
భూసురాశీర్వాదములు మింట నంటంగ
బలభద్రసాత్యకిప్రభృతు లెల్లఁ

తే. జేరి నడతేర నరదంబు దారకుండు
గడప మాదవసైన్యసాగరము వొంగఁ
[1]వొలుత నడతెంచు [2]నిండుచందరుఁడు వోలె
రుచిరమూర్తి యై నీలవర్ణుండు వెడలె. 214

క. ఈవిధమున సేనలతో
నావిశ్వంభరుఁడు వెడలునప్పుడు దృఢసం
రావంబుచేత సకల
స్థావరములుఁ గదలఁ బొంచజన్యం బొత్తెన్. 215

సీ. పడఁకుపన్నగరాజపడగలమీఁద స
ర్వంసహాకాంత పేరణము సూప

---

1 గరిమ. 2 సల్లఁ జందురుఁడు.

నుట్టూఁత లూఁగెడునుదయా స్తగిరులతో
నాకాశలక్ష్మి కోలాట మాడఁ
దెర లెత్తి సప్తసాగరములుఁ బొరలంగ
వరుణుండు గొండిలి పరిధవింప
మొకములచాయ వేఱొకచందముగ నిల్చి
కమలసంభవుఁడు [1]ప్రేంఖణ మొనర్ప
తే. మంగలములోని ప్రేలాలమాడ్కిఁ జుక్క
లిక్కడక్కడ వడ దిక్కు లెనిమిదియును
బగులఁ బాతాళతలము [2]గుబ్బటిలఁ జెలఁగె
శౌరి పూరింప నప్పాంచజన్యరవము. 216

మ. రథవేవండతురంగ సైనికగణారావం బుదాత్తశ్రుతి
వ్యాధనిస్వానధణంధణంధణధణధ్వానంబుతో దిగ్వియ
త్పృథివీమండలమెల్ల నిండుటయుఁ దద్ధీరధ్వనిం బైకొనెం
బ్రథనారంభవిజృంభమాణహరిశార్ఙ్గ క్వాణనిర్వాణముల్. 217

వ. ఇట్లు చతురంగసైన్యసమేతంబుగా సవరణతో సన్నాహంబు
మెఱసి హృషీకేశుండు పుష్కరసరస్తీరంబున విడిసి తదీయ
జలంబుల నుపస్పర్శంబు చేసి మొన లేర్పఱిచి యున్నయవ
సరంబున. 218

హంసడిభకులు యుద్ధసన్నద్ధులయి వచ్చుట

మ. భసితాలిప్తవపుస్త్రిపుండ్రనిటలప్రత్యగ్రపద్రాక్షదా
మసముజ్జృంభితవేషు లై వరధనుర్హాహేశ్వరాదస్త్రశ

---

1 పెక్కుణ. 2 గుబ్బతులు వోవ.

స్రసమృద్ధిరథముల్ వెలుంగమునుభూతద్వంద్వమే తేరరా
జసహస్రంబులతోడ హంసడిభకుల్ సంగ్రామసన్నద్ధులై.

సీ. [1]ఉద్ధతి నిజదశాక్షౌహిణీబలముతోఁ
బడగలు గ్రాలంగ వెడలునప్పు
డవసరం బెఱిఁగి దానవు లనేకసహస్ర
సంఖ్య లేతేర విచక్రుఁడనఁగ
నై తేఁ్రండ్రుఁ డటమున్న తత్కుమారద్వయ
సఖుఁ డైనవాఁడు వాసవునితోడఁ
బో టొడ్డి గెలిపించెఁ బూర్వగీర్వాణుల
నారాయణునితోడఁ బోరిపోరి

తే. ద్వారవతియందు నొంచె యాదవులనెల్ల
నట్టి వీరుండు దోడు రా యాతుధాన
ముఖ్యుఁ డగునాహిడింబుండు మొనకు నడిచె
నైత్యులెల్లను జెదర యాదవులు సెలఁగ. 220

వ. ఇవ్విధంబున. 221

క. ఎనుఁబదియొనిమిది [2]లక్షుల
దనుజులు రాక్షసులు నడవఁ దమసైన్యంబుల్
మొన లై పదియక్షౌహిణు
లనూనగతి నడవ నడచి రాన్నృపతనయుల్. 222

సీ. కరటిఘటాకోటికటనిర్ఝన్మదా
సారంబు దొలుకారుఁ జేరఁ బిలువ

---

1 సన్నద్ధ. 2 వేవురు.

రథనేమిభిన్నపృథివీపరాగంబు
నీహారసమయంబునేర్పుఁ దెగడ
సుభటభుజోద్భటక్షురికాప్రభాభంగి
మండువేసవితోడ మాటలాడఁ
దురగధట్టఖ్రీనధుతఫేనతారకా
వళి శరత్కాలంబువరుసఁ జూపఁ

తే. బవనచంచలధ్వజపటపల్లవములు
నవవసంతంబుఁ దెలుప సన్నాహతరళ
ఖడ్గలతికలు శిశిరంపుఁగడఁక నెఱప
హంసడిభకులసేన యేఁ డనఁగ నడిచె. 223

వ. ఆసమయంబున. 224

క. బాంధవము చూడక జరా
సంధుఁడు దిగ విడిచె వారి సైరణ చెడి క్రో
ధాంధుఁడు దుర్వాసుం డను
సంధించుం దనకుఁ దగనిశాపం బనుచున్. 225

క. ఇటు నడచి రెండుబలములుఁ
బటుగతిఁ బుష్కరతటాకపార్శ్వంబునఁ జే
రుట పూర్వ [1]జన్మసుకృతము
ఘటియించుట గాక యిట్టికలనుం గలదే. 226

తే. పొసఁగఁ బుండరీకాక్షునిఁ బుష్కరంబుఁ
దలఁచినంతన పాపంబు దొలఁగుఁ జెంత

---

1 జన్మకృతసం, ఘటనమహిమ గాక యిట్టి.

నుభయమును గూడె నచ్చోట నున్నవారుఁ
జన్నవారును గైవల్యసారథనులు. 227

క. ఆకలన నుభయబలములుఁ
గైకొన కొం డొంటిఁ దాఁకి ఘటితపటహభే
రీకాహళకోలాహల
సాకారస్వైరవిహరణాహంకృతు లై. 228

వ. ఇట్లు తలపడి సాయకనికరంబులఁ గరంబుల మనికట్లుపట్లుకుఁ
దునిమిన మునుకొని కరవాలంబులు వదనంబులం గఱచి
కొని కదనంబునకుం బఱచువారలనుం గణఁగి గద వ్రేసినం
గినిసినట్లు దునిసినచరణంబులతో మరగాళ్లం దిరుగువెరవ
రులకైవడిందిరిగి యడిదంబులం బొడిపొడిగా నడుచునడజో
దుభటులును దండతండంబు లగువేదండంబులతొండంబు
లు దండెలం దగిలినంగదలనేరని తురంగంబులపై మలంగి
దంతంబులకొలందికిం దరువలికత్తులం దుత్తుముగా మెత్తి
విడిపించురవుతులు దేరులగములచేరువల సారువలు గట్టు
వారువంబులపక్కెరల పై నెక్కడఁ జూచినం గ్రిక్కిఱియ
నాటిననెఱినారసంబులు వెఱికి పిఱుందు ముందఱిగా నేసిన
విలుకాఱుచేతం జీకాకువడినరథికులును గడుపులు గాఁడం
బొడిచి యెత్తినగడలకడలం బ్రేవులు చుట్టి పట్టి దిగం బడక
వెఱిబొమ్మలం గట్టినట్లు వ్రేలియును వ్రేల్మిడి మొలలకా
రమ్ములు వెఱికి గడలు తెగ నఱికి దిగ నుఱికి పగఱిం
జిట్టుముట్టాడుసహజసాహసులును డొంకెనలం బొడిచినఁ
[1]గళ్యాలు గడచి తాళులు విఱిచి సంధులు గాఁడి ప్రక్కలు

---

1 గేళాలు గఱచి తాళాలు విఱిచి.

ప్రక్కలు చేసినం జలింపక బంకింపక జంకించి లవుడి నడిచిన
బొమిడికంబులతోడన యెమ్ములు నలిగులి యైనఁ దలలు
నుసిందెలం బొదివి కట్టి మెట్టికొని నిల్చిన యసిధారులును
గసిమసంగినమారి పిసికి పిండలివండు చేసిన చందంబున
గొండ లైనకండలలోఁ గలసి పేరినరుధిరంబునఁ దిరంబు సవి
మెట్టి యిట్టటు గదల నేరక యూరక యున్న గజంబులపై
గజిబిజింపక భుజబలంబు సూపుజోదులును నురవడించిన
యరదంబులకడనొగలు దాఁకి తలలు పగిలి హయంబులు
గూలకమున్న లవణి గలిగి లంఘించి కరవాలంబులు విసరిన
మ్రొగ్గతిలినయుగ్యంబులును దలలు దునిసిన సారథులునుం
గడిఖండంబు లైనకోదండంబులునుం గలిగి రథులతోఁ బ
లుగాఁడిపై జిరాణంబుల బారి సమరి సరిం బడినయశ్వికు
లును బలకలవారిపై బుఱులోడక పురికొల్పిన కరిఘటల
కడ్డంబు వొచ్చి మచ్చరికంబునం బచ్చడికి నటికినట్లు కొమ్ము
లు విఱిచియు నెమ్ములు త్రుమ్ములుచేసియు శుండాదండంబు
లు చిదిమియుం గుంభంబులు వగుల నేసియుం బ్రక్కలు
నెక్కలు వాపియుం బెక్కువిధంబులం జిక్కువఱిచు పంత
గాఱును మఱేయును గిరిగొన రాలినమణిభూషణంబులుం
జిద్రుప లైనమకుటంబులునుం జిందఱవందఱ లైనజోళ్లునుం
జిక్కువడినచామరంబులును నొఱగినపడగలును దఱిగినమ
స్తకంబులునుం బొరలెడియట్టలును దెరలెడితిట్టలును గట్ట
లుకొన్నకైదువులును బొడి యైనరథాంగంబులును నలిసిన
యంగంబులునుం దెలిసినమొగంబులునుం గ్రాలం గీలాలజ

లప్రవాహంబులం దేలియూడు వెలిగొడుగులును బుట్టుల
మీఁదం గాలూఁది యున్న జేతాళబాలికలు పుండరీకంబుల
మూఁగినయళికులంబు విడంబింప నిశితభల్లంబులం బెల్ల
గిల్లి డొల్లినసమా క్తికగజకుంభపాలికలు గరంబులం బూనిన
డాకినులు సుకనారీవీరస్వయంవరసమయంబున సకుంకుమా
క్షతవ్రాతపాత్రహ స్తలై [1]సువ్రతంబు చెప్పవచ్చిన సతులం
దలఁపింపఁ బ్రహారమూర్ఛాపరవశు లగువీరుల బొండుఁగలు
వ్రచ్చి పెఱికి తిగిచినం బ్రేగులు రాకున్న ముక్కల నూఁది
పట్టి వెనుకకు నిక్కి యొక్కలు విద్రుచు కంకగృధ్రంబులచేతం
జిగాలి వొడమినం దెలిసి సచేతనంబు లగుకళేబరంబులు
నుం గలిగి మఱియు నొండొరుల మెచ్చుక నీసున వ్రేసిన
యసిధారలు మండ గండుమిగిలి మెదడునం బ్రుంగి మజ్జం
బులు దలమునుకలుగ సందడిం దడఁబడ కుండ ముందల
పట్లు వట్టికొని పోట్లాడువారును మొనకయిదువుల పయిఁ
దఱియ నుఱికి సగకు సేయక వీఁపునం జెంగలువరేకులు
వెడలినయట్లు వెడలఁ గెడయువారును వీరు వా రనక
వీరావేశంబునం జేతులకసివోవం జెలరేఁగిసింహనాదంబులు
సేయుచు మోఁదువారునుం దిరుగుడు వడక తివియక
బీరంబు సెడక బీఱువోక యొడ్డగిల్ల యొదుఁగక వేసఱక
విఱుగక విబుధలోకంబునకు వెక్కసంబును వేడుకయునుం
గదుర నసమ సమరంబు సేయ మధ్యాహ్నసమయం
బయ్యె నయ్యవసరంబున. 229

---

1 చవుతంబు.

తే. దనుజవైరి విచక్రతోఁ దలపడుటయు
హలధరుఁడు హుంసుఁ దాఁకె సాత్యకి యెదిర్చె
డిభకు మార్కొని రల్లహిడింబు నుగ్ర
సేనవసుదేవనృపతు లుత్సేక మెసఁగ. 230

మ. మఱియుందక్కినవారుఁదక్కినరిపుల్ మార్కొన్న చోశౌరిడ
గ్గఱి బాణంబులు మూఁగుడెబ్బదులుపైఁ గప్పన్విచక్రుండున
త్తటి నేసెం దెగ నిండ నారసమున పైత్యారివక్షంబునం
గఱి దోఁపఁ హరియుఁ భుగుల్భుగులుగాఁగ్రక్కెన్వెసన్
నెత్తురుల్. 231

క. పదునాలుగుజగములుఁ దన
యుదరంబునఁ దాల్చి విష్ణుఁ [1]డుత్పాదకుఁ డై
తుది నుమియునాఁటిచందము
మదిఁ దలఁచె మహేంద్రుఁ డపుడు మాధవునిదెసన్. 232

చ. హరి నిశితక్షురప్రమున నాతని యొక్కెముగూల్చి సారథిం
బొరిగొని మూఁడుతూపుల నపూర్వగతిఁ హరుల న్వధించిభీ
కరతరపాంచజన్యరవగర్వము చూపినఁ దేరు డిగ్గి వాఁ
డరిదిగదం గదల్చె దనుజారికిరీటముఁ దల్లలాటమున్. 233

తే. చేరి యటు వ్రేసి దనుజుండు సింహనాద
చటులవదనుఁ డై దొడ్డపాషాణ మొకటి
శతగుణము ద్రిప్పి శౌరివక్షంబు చూచి
వైచె నది పట్టుకొని వాని వైచె విభుఁడు. 234

క. వాటునన మూర్ఛ వోయెం
బోటరిధైత్యుండు దెలిసి బొమముడి గినుకం

---

1 డుత్పాతకుఁడై.

జూటఁ గరఘటితపటుపరి
ఘాటోపము నోపి శౌరి కతఁ డి ట్లనియెన్. 236

ఉ. ఈపరిభంబు తాఁకునకు నెంతటివాఁడవు నీవు పోరిలోఁ
బ్రాపయి వచ్చి దేవతలపాల మదీయభుజాబలంబు నే
మీ పొడగానవే కొఱుక మెత్తనోకో చెడిపోయె దేల నీ
పాపము నాఁటి నీవ కద బాహులచేవయు నాఁటిదే కదా. 237

క. అనుచుం బరిభుమ్ము వైచిన
దనుజాంతకుఁ డొడిసి పట్టి తనఘున హేతిం
దునుకలుగ నటికి నీపాం
గినపుడి నెఁడుఁ బోయె ననుచు గేలి యొనర్చెన్. 237

వ. ఆదనుజుండు వెండియు. 238

శ్రీకృష్ణుఁ డాగ్నేయాస్త్రమున విచక్రుని సంహరించుట

మ. ఘనశాఖం బగువృక్షమున్ బెఱికి యాకంసారిపై వైచినన్
వనజాతుండు గరాసిధార నది ద్రెవ్వ్ వైచి చేపట్టి త
క్కినశస్త్రంబులనొంచి కొంతవడి కాగ్నేయాస్త్రముంబూన్చి
త,ద్దనుజుం గాల్చి మరల్చె నంతఁ గదిసెం దద్బాణముం
దూణమున్. 239

తే. ఉన్నవై తేయు లందఱుఁ గన్నవారు
గన్నదిక్కులఁ బోయి సాగరములోన
నడఁగి రటు నీళ్లలోనిము ళ్లైరి గాని
నేఁడు దుదిగా ధరిత్రికి నెగయ లేరు. 240

వ. అంత నిక్కడ. 241

చ. హలధరుఁ డేసె హంసుఁ బదియమ్ములనైదిట నేసెహంసుఁ డా
హలధరు నాతఁ డాశరము లైదిటనైదిట నాఁగి రేఁగి యొ

కలమున నారసంబొకటిగాఁడఁగ వానిలలాటమేయుడుఁ
సొలసి యతండు తేరిపయిఁ బొమ్మలు వోయె నచేతనస్థితిన్.

చ. తడవుగ నుండి తేఱి బలితంపుశరం బరిఁబోసి యేసి బె
ట్టడ రెడుసింహనాదమునహంసుఁడుగ్రాలఁగ నేటుగంటి[1]ను
గ్గడు వగునెత్తుటఁ దుడిసి క్రక్కెడునెత్తుటగుంకుమచ్చనిం
బడిసి హలాయుధుండు కనుపట్టెడు కింక నహంకరించుచున్.

ఉ. పూచినకింశుకం బనఁగ బుత్తడిలత్తుకబొమ్మ వోలె నా
రాచము లేడువే లొకపరంపరఁగా బరఁగించి పైపయిం
ద్రోచిరఁ దేరుఁ గార్ముకముఁ దూణముఁ గేతనముఁ బ్రాణమునింగి
దుఃఖ, ఖాచితదేహుఁ డై కడఁగి హంసుఁడు గన్నుల నిప్పు
లొల్కఁగన్. 244

తే. ఒకశరంబున బలభద్రు నచ్చి పోవ
నొకటఁ బడగ ద్రెళ్లంగ వే ఱొకట సూతు
నాస దిగఁగా రయంబున నేసి యేసె
నోలి నాలుగుగుఱ్ఱాలు నేలఁ గూల. 245

క. ఒదవినకినుకం గొదగొని
గద గొని హలధరుఁడు రథముకండ్లును నొగలుం
జదిపి పతాకయు సారథి
విదారణము చేసి మిన్ను ద్రిలఁగ నార్చెఁ. 246

ఉ. అంతటఁ బోక సూతు నదరంటఁగ వ్రేయ రథంబు డిగ్గివా
డంతకదండసన్నిభగదాతిభయంకరబాహుఁ డై పరి
భ్రాంతి యొనర్చి నిద్దఱు నపారపరాక్రమకేళిఁ దేలి రం
తంతకు నంతరంగము లహంకరణంబునఁ గొంత వింతగన్.

---

1 యుం, గడువఁగ.

వ. ఇట్లు గదావిహారంబున హంసహాలధరులు రుధిరధారాసా
రంబునం దడిసి వడిసెడక వారింపక యోసరిలక యోలంబు
గొనక పంటింపక పాదుకొనక సడలక శంకింపక సందీక
సరమగొనక వెనుక మెట్టక వేగిరపడక చటిచిపోక చాలిం
పక చలింపక చాయ దటుగక గదలు సారించియు సైరిం
చియుం జుట్టియుం దట్టియు: గదల్చియు నదల్చియుఁ
దాఁకించియు జోఁకించియుం బూఁచియుం జూఁచియు
మోపియుం బాపియు జడిసియు నొడిసియు నెత్తియు
నొత్తియుఁ దాచియుం ద్రోచియు వివిధ విచిత్రవిహా
రంబులం దిరుగ హలాయుధుండు దక్షిణమండలప్రచారం
బునం బరఁగిన హంసుండు సవ్యభ్రమణంబునం గదిసె నప్పా
డయ్యిరువురదట్టనయు ఢాకయు లవణియు లావునుం దె
గువయుఁ దెలివియు మత్సరంబును మదంబును వెరవును
వేగంబును సైరణయు సాహసంబునుం గనుంగొని సురమువి
గణంబులు వెక్కసంబున నిత్తెఱంగునసురం బింతకు ము
న్నెన్నండునుం గాన మనిరి తద్గదాధరయుగంబు వృత్ర
వాసవుల విడంబించె నట్టియెడ హంసుండు వలపలిదెసఁ
జుట్టుకొని వచ్చుటయు నాబలభద్రుండు డాపలివంకం దిరిగి
కదియుటయుం బిడుగుం బిడు గడిచినచందం బయ్యె నయ్య
వసరంబున. 248

క. డిభకుఁడు సాత్యకియుఁ బర
ప్రభావపరిభవవిహారపారీణులు సా
రభుజాబలవిభవులు లో
కభయంకరమూర్తు లగుచుఁ గలసఁ గదిసినన్. 249

సీ. సాత్యకి డిభకుపై సాయకదశకంబు
నిగిడింప నవి వాని మొగమునందుఁ
[1]జను మొనవిూఁద వక్షంబుపై నాటిన
నతఁడు సాత్యకి నేసె నయిదువేలు
నారసంబుల వాని నడుమన తునుమాడి
శైనేయుఁ డార్చినఁ జాల నలిగి
విశిఖసప్తక మేసి వెండియు లక్ష బా
ణంబులు వఱపిన నఱకి వైచె

తే. వృష్ణివీరుఁడు డిభకునివిల్లు దునిమె
నర్ధచంద్రబాణంబున నతఁడు వేఱ
వింట నిశితక్షురప్రంబు వెలయఁ దొడిగి
శినివరునినోర నెత్తురుచింద నేసె. 250

క. ఆమని మఁలు[2]మోదుగుతో
సోమించి మురాంతకానుజుఁడు నెత్తురువ
ఱ్ఱె మఱియు నఱకె డిభకుని
చేముందఱి మెఱయువిల్లు శితభల్లమునన్. 251

చ. డిభకుఁడు వేఱ వింటఁ బ్రకటించినబాణపరంపరఁ ధరా
విభులు గనుంగొనంగ యదువీరుఁడు గాసిలివానిచాపముఁ
రభసమెలర్వఁగాఁబటుశరంబున ద్రుంచి క్రమంబుతోడఁద
త్ప్రిభచెడఁద్రుంచెఁజాపములుపంచశతంబుశతంబునేకమున్.

క. ఎత్తెడువేగము విండులు
దత్తఱిమున విఱుగ నేయుతమకము నైనఁ

---

1 జనమఱి. 2 మోఁదుగుతో.

జిత్తములు గృపాణరణా
యత్తములుగ నిలకు నుత్తికి రావీరవరుల్. 253

వ. ఇట్లు ఖడ్గహస్తు లై కదిసినప్పుడు. 254

ఆ. సోమదత్తినకులసౌభద్ర దౌశ్శాస
నిప్రసిద్ధఖడ్గనిపుణవిదగ్ధ
డిభకసాత్యకులకడింది శౌర్యమునందుఁ
గానవచ్చె నట్లు గదిసి వారు. 255

వ. భ్రాంతంబు [1]విభ్రాంతంబు విద్ధం బావిద్ధంబు విప్లుతంబు విసృతం బాకరంబు వికరంబు భిన్నంబు నిర్మర్యాదం బమానుషంబు సంకుచితంబు వికుచితంబు సవ్యజానువువామ జానువు చిత్రకం బాహితకంబు క్షిప్తంబు గుడుంబంబు లంబనంబు దృతంబు సవ్యబాహువు విసిర్భాహువు సవ్యే తరంబు వృత్తంబు త్రిబాహువు తుంగబాహువు సవో న్నతంబు దాసి పృష్ఠతఃప్రసారణంబు యోధికంబు పృష్ఠితం బు నన ముప్పదిరెండు ప్రచారంబులం బరిభ్రమించి నవ సేవకులునుం బోలెఁ జొరువ లేచికొని [illegible] బోలె థార యేమఱక జూదరులునుంబోలె నండ మఱవక జ్యోతిషికులుం బోలె ముష్టి పరులఁ గొండిఁ బరిష్వంచు సట్టువులుసుం బోలెఁ [2]జాళెలు చూవి [4]యెగ్గు లాడుదువా రునుంబోలె నాసపా[4]టున నిక్కి చూర్వెత్తువాదునుంబోలె విసరి త్రాసునం దూఁచువారునుం బోలెఁ ధట్టిదారకులునుం బోలె నట్టించి పనిఁ దిరుగువెవరులునుంబోలె మసలక వడివసంతమాడెడువారునుఁ బోలెఁ జిమ్మి శకటవ్యూహారు

---

1 బుద్భ్రాంతంబు. 2 జాళ్యాలు. 3 సోగు. 4 టుం దక్కి.

లుంబోలె మెట్టుకొని విక్తవిటులునుంబోలెఁ జేయ్యాక తనిసిన [1]గవరలునుం బోలె సరకు గొనక నటమటపుఁగోమటులుచుంబోలె లెక్క సేయక పాదరసమర్దకులునుం బోలెఁ జంపం దలంప యడిదంబులు జళించిన ఝణఝణ ఝుంకారంబులుం దదీయపరస్పరఘృష్ణ క్రేంకారంబులుం దమహుంకారంబులును ముప్పిరిగొనం గొప్పరించియుం గొసరియు విచ్చియుం జొచ్చియు నదలించియుం గదలించియుం బోరు నవసరంబు సురవిద్యాధరగంధర్వదివ్యమునులు దివమ్మున నిలిచి యవ్వీరద్వయంబుం గనుంగొని వెక్కసంబున. 256

చ. ఇతని కీతండె సాటి యగు నీతసి కీతఁడెసాటి వచ్చు ను
ద్ధతిఁ జనువెంట వింట నడిగంబున నింతటివారు లే రుమా
పతికొకరుండుశిష్యుఁడురుబాహుఁడుద్రోణునకొక్కరుండు
ధీ,రతముఁడు శిష్యుఁ డిట్లిక్ష్వుర్క రణధీరతఁ జెప్పనేటికిన్.

గీ. అర్జునుండు మురారి సాత్యకియు వీరు
ముగురు జయకాంక్షు లనిమొన మోసపోరు
శక్తిధరచైద్యడింభకులు సములు వీరు
ముగ్గురు మహారథులు శౌర్యమూలధనులు. 258

వ. అనుచుం గొనియాడుచుండి రాసమయంబున. 259

మ. వసుదేవుండటె యుగ్రసేనుఁడటె నవ్వారించువారంచుఁ గ్రో
ధసముల్లాసముతోహిఁసింబుఁడు మహాదంష్ట్రాగ్రసంఛన్నసై
న్యసమూహుం డయితాఁకెనాన్నృపులు బాహాసారముంజూ
పిన్న, వెసమ్రింగెంగడుపారవీరవరులన్ విస్ఫారజిహ్వాగ్రుఁడై.

---

1 తఱువరులునుం.

వ. ఇట్లు ముందటం దలపడిన యదువృష్ణిబలంబులకు భయంక
రుం డై దొడలు గొఱుకుచుఁ దల విదుర్చుచు మిడిగ్రుడ్లు
ద్రిప్పుచు మీఁదులు చూచుచు బొరలు సాఁచుచు బారి
సమరుచుం గడు పక్కళించుచుఁ గాలం జరుపుచు మేను
వెంచుచు మెడ నిక్కించుచు నరదంబుల నరదంబులతో
నంటసిల నడుచుచుఁ దురగంబులఁ దురగంబులతోఁ దుత్తు
మురుగా మీఁటుచు దంతావళంబుల దంతావళంబులతోఁ
దలలు వగులం దాఁటించుచు వీరుల వీరులతో విటతాటం
బుగా విఱుగ వ్రేయుచుం బ్రళయకాలరుద్రుండు ప్రజల
పైఁ బరగుచందంబునఁ జటులగతిం జాలు మగలఁ జట్టలు
వాపి చవిగొనురుధిరపయఃపానంబుననుం మేదఃఖాదనంబు
ననుం మజ్జామజ్జనంబుననుం జేనమిగిలి చేరినవీరు లాహా
రంబుగాఁ గుంభకర్ణుండు వానరబలంబుల మ్రింగుభంగి
దోఁప యదువృష్ణిసైన్యంబు నిరవశేషంబు చేయుచుం గది
సిన నావృద్ధనృపతు లిద్దఱు సాహసంబునం గంఠీరవంబు
తోడం దలపడినతగళ్లకైవడి నారాకుసుతోడం దలపడి.

మ. ఖరనారాచపరంపరం బఱిపి వీఁకం దాకి పాతాళగ
హ్వారముం బోనినిజాస్యముం దెఱచి రక్షోధీశుఁడ న్నింటిని
మ్రుఱుఁడై మ్రింగి తదీయచాపములు రెండుం బట్టి ఖండించినం
దెరలంబాఱక యున్న వారిఁ గని యా దేవద్విషుండిట్లనున్.

ఉగ్రసేన వసుదేవులు హిడింబున కోడి పాఱుట

చ. ముదుకలమాంసమున్నెదడుమోదముతోఁగడుపార మ్రింగనే
డొదవెమదీయభాగ్యమున నూరకనోరుసొరుండు రండుమీ

రదవద గాక నావుడుఁ దదాననదర్శనము క్తశస్త్రు లై
మదమఱి పాఱి రానృపులు మానిసిదిండికిఁగాక భీతితోన్.
వ. అట్టియెడ హలధరుండు. 264

మ. కని కంసాంతకుతోడ హంసునికి సంగ్రామంబు హత్తించి త
ద్దనుజుం జేరొక్కనియిక్కడిక్కడ భవద్దర్పంబు గ్రక్కింతున
మ్మనుజాధీశులఁ దోలనే లనుచుఁ బల్లాఱుఁ భుజాస్ఫాలనం
బనిరుద్ధక్రియఁ దెల్వ వీతశరచాపాక్షేపుఁ డై తాఁకినన్.
చ. కనుఁగొని వీనిమేసుబలుగండల నాఁకలి పుత్తుఁ గాక నే
డని దనుజాధముండు వికృతాననుఁ డై బలభద్రుఁ దాఁకినె
ట్టన నెఱలావునం బిడికిటం బొడిచెఁ హలపాణి యొక్కము
ష్టిన తనముష్టిఘాతముహిడింబునకుంజవిచూపి వెండియున్.
క. వారింప రానిమదమున
వారిరువురుఁ జటచటారవంబులు నెగయం
బోరాడిరి వీరులుచే
యూరఁగఁ బిడిగ్రుద్దులాట నాసమయమునన్. 267
క. పిడికిటఁ బొడిచె హిడింబుఁడు
వడితో హలధరునియుష్ణము వానియురంబుం
బిడికిటఁ బొడిచెను రాముఁడు
విడువక యఱిచేత నోరు వ్రేసెం బెలుచన్. 268
ఉ. పోటున వ్రేటునం దిరిగి బోరగిలం బడియున్నదానవుం
గాటుకకొండ నెత్తువెలిగారు తెఱంగున నెత్తి త్రిప్పి చె
ల్లాటము చూపి వీఁడు [1] మొదలామనకంచుబలుండుసంగరా
ఘాటముదాఁటవైచినడిగంబడెఁ గ్రోశయుగంబుచక్కటిన్.

---

1 ముదలా.

క. వికలగతి నున్న రాక్షసు
లొకనొకనిమొగంబు గాన కూరక చని రం
తకు నరుణకిరణుకిరణము
లకుఁ బడుమటికొండపంచలం బడ వలసెన్. 270

సీ. కడపంగ రాకున్న కాలఖడ్గముచేతఁ
బగలింటితల నేలఁ బడినయట్లు
సాయంతనం బనుజాలరి జలధిలోఁ
బచరింప వల డిగ్గఁ బాఱినట్లు
పొడ వైనయాకాశభూరుహంబున సంధ్య
గోయంగ గొల [1]ద్రెవ్వి కూలినట్లు
చరమదిగ్భాతాళకరమున వరుణుండు
గడివెట్టఁ బొల పొట్ట నడఁగినట్లు

తే. క్రుంకుగుబ్బలిపారకి కొప్పరించి
పట్టజాలక వైచిన బ్రద్దపరికిఁ
బాటియగుచు ముగురపొత్తుపల్లెరంబు
భానుమండల మంతఁ జూపట్ట దయ్యె. 271

క. ముఱుముఱుచీఁకటితో నం
దఱురాజులు సమర ముడిగి తగ నెల్లిటికిం
గొఱి గలకలనగు నడవుఁడు
నెఱి వగుగోవర్ధనాద్రి నేలకు ననుచున్. 272

క. రెండుబలంబులవారలు
నొండొరులకుఁ జెప్పు నప్పు డుద్ధతమతు లై

---

1 నేలఁగూలి.

రండనఁగ హంసడిభకుల
దం డాగోవర్ధనాద్రితటమున విడిసెన్. 273

మ. హరియూరాత్రిబలంబుఁబుష్కగతటాకారణ్యమధ్యంబునఁ
వెకవారఁ విడియించి యేపకడఁ బృథ్వీనాథు లెల్లం దనుఁ
గురుసన్నాహబలంబుతోఁ గొలువఁ ధద్గోవర్ధనోద్యన్నగాం
తరభూమిఁ యమునాతటంబునసమాథానంబుగాఁబన్నినన్.

గీ. హంసడిభకులబల మెల్ల నాయితముగ
మోహరము చేసి నడచిన మొనలు రెండుఁ
దలపడి భయంకరంబుగ దారుణాస్త్ర
శస్త్రపాతంబుచేత నుత్సాహ మెసఁగ. 275

గీ చెలఁగుబలములతో నుగ్రసేనుఁ డాఁకి
బాణముల హంసుఁ డిన్నూటపడిట నేసె
డిభకుఁడును వసుదేవు నేడింట నేసె
నిరువురఁ బొదివి యాదవు లేసి రంత. 276

క. అప్పుడుపదిపదియమ్ములఁ
దప్పక యాదవుల బ్రహ్మదత్తకుమారుల్
నొప్పింప రుధిరధారలు
చిప్పిల్లనివారు లేరు సేనలలోనన్. 277

చ. తమబల మింక వీఁగు నని తత్సమయంబునఁ గృష్ణరేవతీ
రమణులు డాఁకి రయ్యరువుఁ గాసుఁరసిద్ధమునీంద్రబృందముల్
సమరముఁ జూచి మెచ్చ హరశార్ఙాసనతత్పరభూతయుగ్మముం
గ్రమమునఁదోఁచెదోడుపడ రాజకుమారుల రెండుదిక్కులన్.

మ. హరితోహంసుఁడు సీరితోడిభకుఁడుఁ హుంకారహుంకారభీ
కరశంఖధ్వని విక్రమం బమర వీఁకం డాఁకినం బొంచజ

న్యరవాడంబరముఁ గసహింపకడరెఁ మా హేశభూతద్వయం
బరవా యించుక లేక హస్తధృతశూలాకారఘోరంబుగన్.
గీ. అడరి హరిమేన శూలంబు నదుముటయును
జిఱునగవుతోడ దిసిజు లచ్చెరువు నొంద
వారితేరిపై కుఱికి చేయారఁ బట్టి
విసరి యుత్తర [1]దిక్కున వీచి వైచె. 280

కృష్ణుఁడు భూతద్వయమును గైలాసాద్రిపైఁ బడవైచుట

క. వైచిన నిరువురుఁ గైలా
సాచలశిఖరమునఁ బడి మహాద్భుతమతు లై
రాచంద మెల్ల హాంసుఁడు
చూచి హరిం గ్రోధపరవశుం డై పలికెన్. 281
ఉ. విఘ్నము చేసె దేల పృథివీపతిలోకము గప్ప మిచ్చె శ
త్రుఘ్నత రాజసూయమఖదోహలి మాజనకుండు సత్కృపా
నిఘ్నుఁ డొకింత దోడ్పడిననిన్నుముదంబునఁ జూచునీశిరో
ధఘ్నము లింకఁదెమ్ము కరదానముగాఁ గనకంపుఁగాలువల్.
ఉ. రాజుల కేను రాజ మఱి రాజశిరోమణి రాజు దేవతా
రాజికి నెల్ల నీనసమె రానెదు నాసరివాఁడుగా [2]విసీ
తేజము మాలి తంచు నతితీక్ష్ణశరం బరిఁ బోసి యేసినఁ
భ్రాజిత మయ్యె నప్డు హరిఫాలమునం దిలకంబుపోలికన్.
వ. ఇ ట్లేటు వడి విచారించి. 284
మ. ప్రకటస్యందనకేళికిం దగినసారథ్యంబు చేయంగ సా
త్యకిఁ జాలించి తదా త్తచిత్రగతిరథ్యాడంబరం బొప్ప దా

---

1 దిక్కుకై. 2 నిసీ.

రుకుఁ డేఁగం గడకాఁడిపై హుతవహక్రూరాస్త్రసంధానకా
ర్ముకహస్తుండు మురాంతకుండు పలుకుం గ్రోధాంధుఁ డై
హంసుతోన్. 285

ఉ. ఏమిర హంస కంసనరకేంధనబంధురమచ్ఛరానలం
బామిషముం గొనం గలదురా విడిపింపఁగ నిన్ను నేఁడు సం
గ్రామము చేసి నన్నడుగు కప్పము దర్పము నీకు నేల నా
నామునిబాధలం గమరినాఁడవు కాలినత్రాటిచంద మై.

క. నినుఁ బొరిగొనియెద నిదెపో
జనులు మునులు విని ప్రమోదసంపదఁ దేలక్
మనుజాధమ యని తొడిగిన
యనలాస్త్రం బేసె నదరు లంటఁగ వాఁడున్. 287

క. వారుణబాణంబున నది
వారించె మురారి యేసె వాయవ్యాస్త్రం
బారాజకుమారుం డది
బోరన మాహేంద్రబాణమున నడఁగించెన్. 288

తే. హరి ప్రయోగించె మాహేశ్వరాస్త్ర మప్పు
డతఁడు రౌద్రాస్త్రమునఁ దోన యడ్డకట్టి
నిట్లు ప్రతిబాణముల హంసుఁ డెచ్చుఁ గుందు
లేక పోరాడె శౌరి కుద్రేక మెసఁగ. 289

మ. సరిగాంధర్వము రాక్షసంబు మఱియై శౌచంబు బ్రాహ్మంబనఁ
హరియేసెఁ బరుసన్నహాస్త్రములనాహంసుండుఁ గౌబేరమా
సురముఖ్యామ్యము వారుణంబుననఁ దేజోరూపశస్త్రంబు
ల్ల స్మరలించె న్మొదలింటినాల్గిటి రణోన్మాదోద్భటాకారుఁ డై.

గీ. అచ్యుతుఁడు బ్రహ్మశిర మసునస్త్ర మేయ
హంసుఁ డాయస్త్రమున నది యడఁగఁ జేసె
నచ్చెరువు నొంది మురవైరి యమునలోన
వార్చి వచ్చి మహోగ్ర భావంబు దాల్చి. 291

చ. తొడిగినవైష్ణవాస్త్రమునఁ ద్రుంగితి పొమ్మనిహంసునేసినం
బిడుగులపిండు వోలె నతిభీకరతం జనుదేర మాఱుగాఁ
దొడుగుశరంబులే కతఁడుఁ దోరపుబెగ్గిల మెత్తివ్రేయఁగాఁ
గడువడిఁ దేరు డిగ్గి పడెఁ గాళియనాగమహాహ్రదంబునన్.

కృష్ణుఁడు హంసుని యమునలో నడుగంటఁ ద్రొక్కుట

మ. కడువేగంబున హంసుపై నుఱికి యాకంసారి కాళిందిలో
వడిఁ గాలం దలదన్నెలోకు లెఱుఁగన్వాఁడంతలోఁజచ్చెనో
చెడెనో యెక్కడవోయెనో యొకఁడునుం జెప్పంగ లేఁడప్పుడే
పడెఁ బాతాళభుజంగవక్త్రములనప్పాపాత్ముఁడండ్రెప్పుడున్.

ఉ. ఈతెఱఁ గాచరించి రథ మెక్కి మురారి ధరాధినాథ నీ
తాతపితామహుం డయినధర్మతనూజుఁడు రాజసూయవి
ఖ్యాతివహించునయ్యెడలహంసుఁడుప్రాణముతోడనున్న నే
లాతునచేరు నధ్వరము లావున వాఁ డొరు నేలకైకొనున్.

క. వరములు శరములు హరుచేఁ
దిరముగ హంసుండు వడయుదినమునఁ గాదే
ధర నవతరించె లక్ష్మీ
శ్వరుఁడు జగన్నాథుఁ డపుడు వార్ష్ణేయుం డై. 295

వ. అద్దేవుండు గలుగుటంజేసి కౌంతేయురాజసూయంబు నిర్వ
హించె నట్లు యమునమడువునం బడినహంసుండు పొడవ

డంగుట సకలగంధర్వాలు హరిచామసంకీర్తనంబున గీతంబు
లొనర్చిరి తత్సమయంబున. 296

క. హలధరునితోడ డిభకుఁడు
దలపడి పెనఁగునెడ సూర్యతనయాసలిలం
బుల మునిఁగి హంసుఁ డిలిగెం
దలఁకున ననిపలుకు వినియెఁ దత్ప్రత్యలచేన్. 297

మ. విని వేగంబునఁ బాఱుతెంచి యమునావేగంబునంబాకశా
సనశస్త్రప్రహతిం బయోధిఁ బడునాశైలంబుచందంబునఁ
మునిఁగెఁ వెంట హలాయుధుండు దఱుమఁ మోహాంధ
కారంబులో, మునిఁగెం దజ్జల మెల్లఁ దల్లడపడ న్మిప్పెట్టు
వెట్టెఁ వడిన్. 298

వ. ఇట్లు డిభకుండు యమునాజలంబుల మునింగినహంసుం
గానక యిట్లని విలాపించు. 299

సీ. నాయెల్లినీడన నరలోక మేలుదు
ననులావు వఱితిపాలయ్యె నన్న
దేవేంద్రునకు నైనఁ దేఁటి చూడఁగరాని
గౌరవోన్నతి నీటఁ గలసె నన్న
పార్వతీపతిచేతఁ బడసినదివ్యాస్త్ర
భూరిసంపద వెల్లిఁ బోయె నన్న
వలరాజునకు నైన వర్ణింపఁగాఁ దగు
తనువిలాసం బేఱు గొనియె నన్న

తే. యన్న నీయట్టియన్న న న్ననుదినంబు
గారవింపఁగ నుండ నేఁకరుదు నింక

నింకఁ జాల నెవ్వాగలచే నిచట నిలువ
నాకు నేల నీ[1]తోడిదే లోక మన్న. 300

చ. అనుచు విలాపనాలసత నాయమునానదితీరభూమికిం
జని హరిఁ గాంచి యోరి పురశాసనశిష్యుని హంసుఁ గానవే
యనుటయు వాఁడెపో యమునయందు మునింగె ననంగ
వెండియుఁ, మునుఁగుచుఁ దేలుచుఁ డిభకమూఢుఁడు
హంసునిఁ గానఁ డెయ్యెడన్. 301

క. వ్రేలెడువెండ్రుక లిరుగడఁ
దూలఁగఁ దలయూఁచుఁ దొప్పుదొప్పున నోరుం
గేల నడచికొను సెలవుల
లాలలు దొరుఁగంగ నన్నలా యని యొఱలున్. 302

క. జాలం దల యడిచికొనుఁ
నేలం బడి పొరలు లేచు నెత్తురు లుమియుం
గేలిఁ బడి రిపులు చూడఁగ
నాలుక వెడలికికొనుఁ జావునకుఁ దన్నికొనున్. 303

వ. ఇట్లు దుర్హరణంబున హంసడిభకులు వొలిసిరి తదనంత
రంబ గోవిందుండు గోవర్ధనాచలంబున బలభద్రసాత్యకి
ప్రభృతి యాదవలోకంబుతోఁ గొంతవడి వినోదించు నవ
సరంబున. 304

యశోదయు నందుఁడును గృష్ణునిఁ జూడ వచ్చుట

శా. గోపాలాగ్రణి రేవతీరమణుతో గోవర్ధనాధిత్యకా
వ్యాపారుం డయినాఁ డనంగ విని భావం బేతదాలోకచిం
తాపూర్ణంబుగ నందగోపుఁడు యశోదాదేవియున్వచ్చిభృ

---

1 లోకమగుదు నన్న.

తోఁపానీతము లైనకానుకలుదారొప్పించి రేర్పాటుతోన్.

క. ఇతరేతరసందర్శన
కృతాభివాదనుల రామకృష్ణులఁ బ్రీతిఁ
సతియును బతియుం జూచిరి
సుతులుం బితృభక్తి నెఱయఁ జూచిరి వారిన్. 306

వ. అప్పు డామురాంతకుండు నందగోపునితో నిట్లనియె. 307

సీ. పసి గ్రేపుఁ బెనుచునే? పాఁడిమొల్లం బెట్లు
మెకము దాఁటదు గదా? మేపు గలదె?
తొడకాలితఱుపుల విడుతురా తొడితొడి?
జన్నెలఁ దరివట్టుజాడ గలదె?
వెలికల్ల వైతురా వేల్పులకుడుపుచోఁ
గదుపులో నే[1]పోతు గడవఁ బాఱు
[2]సలగ[3]పన్నులు గొన్ని జట్టి చూపరు గదా
బెదరిన నిలు గూఁతఁ బెట్టఁ గలదె

తే. వల్లె వైచువా రెవ్వారు మల్లరాల
లంపు గలతొట్టులను గూయ లావు గలదె
యేర్పుదాఁటులలోఁ దొఱఁ గెఱుఁగఁబడునె
[4]పరికరము కోడె లమ్మెడుపాటి గలదె. 308

వ. అనుటయు నతండు. 309

క. నినుఁ గన్నులార నెప్పుడుఁ
గనుఁగొనఁగా లేనివగపు గల దొక్కటియున్
వనజోదర నీయాదర
మునఁ దక్కినపనుల మాకు మోదము గొఱఁతే. 310

---

1 తొట్టు. 2 సలిగ ; సలిగె. 3 పన్నులఁ. 4 పదుదరము.

వ. అనుటయు నచ్యుతుండు యశోదం జూచి యిట్లనియె.

శా. తల్లీ నిన్నుఁ గనుంగొనంబడయుటఁ ధన్యుండనై తిఁ జగం
బెల్లన్నిన్ను నుతించి మ్రొక్కిన ధనాధీశోన్నతిఁ నిత్యమై
చెల్లున్నాకుఁ బ్రియంబు చేయునదియై చెన్నొందునావారుని
న్నుల్లంబొరఁదలంచువారుపరమాయుఃప్రాపితారోగ్యులున్.

వ. అనుచు నయ్యిరువురకు యథోక్తోపచారంబు లాచరించి నిజనివాసంబులకు వీడ్కొల్పి యనంతరంబ ముద్గాంతకుండు పుష్కరసరోవరంబునకు వచ్చి యందలి మునీంద్రులం గాంచి వారిచేత నర్ఘ్యపాద్యంబులు మొద లగునుపచారంబులం బరితోషంబు నొందినపిదప వా రిట్లనిరి. 313

క. ఓహో! విచక్రుఁ జంపుట
సాహస; మొరు లైన వానిఁ జంపం గలరే?
యీహింసడిభకు లెవ్వరి
చే హతు లయ్యోదరు నీవు చెఱుపక యున్నన్. 314

వ. అని కొనియాడి యద్దేవునితో వెండియు. 315

సీ. చక్రంబు మేదినీచక్రంబు నేదేవు
దక్షిణబాహుసౌందర్య మొసఁగు
జలజంబు నొకపాణిజలజంబు నేదేవు
సవ్యభుజంబుతో సరస మాడు
రత్నంబుఁ గామినీరత్నంబు నేదేవు
వక్షస్థలంబున వన్నెమిగులు
నోఘుంబు దానవారోధ్యఘుంబు నేదేవు
చరణపల్లవసమాశ్రయము నొందు

తే. భానుమండలమును సుధాభానుమండ
లంబు నేదేవుకన్నుల లావు వడయు
దేవదేవు నద్దేవునిఁ దెలియువారు
దేవదేవునిరూపంబుఁ దెలియువారు. 316

మ. అనితన్నుంగొనియాడుసంయములనత్యానందదృష్టింగనుం
గొనితీపారెడుమాటలంజవులుపెక్కుల్ చూపి వారాదరం
బునవీడ్కొన్నయనంతరంబ మిగులంబొంగారుసైన్యంబుతో
జనియెఁ ద్వారవతీపురంబునకుఁ గంసధ్వంసి నిశ్చింతుఁడై. 317

వ. ఇట్లు విచక్రవిదారణంబుచేసి హంసడిభకవధం బొపాదించి
మునియతీంద్రనివహంబునకు మోదం బొనరించి నిజనగరం
బున నీలవర్ణుండు నిత్యోత్సవపరిపూర్ణుం డై యుండె నద్దే
వునిగుణంబులు గొనియాడుటకు సహస్రచతురాననులకుం
గొలంది గా దని వైశంపాయనుండు జనమేజయునితో
నింక నేమి విన వలతు వనుటయు. 318

ఉ. సారసనీలతామరససమ్మదకారణనేత్రనిర్మలో
దారవిహారమానసనిధాయితతాపసముఖ్యసంతత
స్మారతరార్చనాకరణపాత్ర రమాగిరిజానితంబినీ
చారుమనస్సరోజచరషట్పద రాజమరాళనాయకా. 319

క. చక్రపరశ్వథయుతదో
ర్వ్యక్రమజితదానవేంద్ర వివిధవినోదా
ప్రక్రాంతహృదయభవ్యా
శక్రప్రముఖామరౌఘసతతనిషేవ్యా. 320

మాలిని. జలధిగిరినివాసా చంచదుద్యద్విలాసా
విలసితదరహాసా వృత్తసచ్చిద్విలాసా

ప్రళయబహుళరూపా పండితాంతఃప్రదీపా
దళితవిబుధతాపా దైత్యసంహారికోపా. 321

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతం బైన శ్రీమహాభారత కథానంతరంబున శ్రీమత్సకలభాషాభూషణ సాహిత్య రసపోషణసంవిధానచక్రవర్తి సంపూర్ణకీర్తి నవీన గుణసనాథ నాచనసోమనాథ ప్రణీతం బైన యుత్తరహరి వంశంబునందుఁ జతుర్థాశ్వాసము.

పంచమాశ్వాసము

శ్రీనిశ్రేయసకాంక్షా
నూనవ్రతభార దక్షిణోదార సప
ర్యానందితచేతోనిధ్యానతనుద్యుతినవీన హరిహరనాథా. 1

జనమేజయుఁ డిట్లను న
మ్మునితో హరివర్ణనంబు మును పలుమాఱున్
విని తనియదు మది గ్రమ్మఱ
వినఁ గోరెద ననుఁడు నతఁడు వేడుకతోడన్. 2

వ. మున్ను మురాంతకుండు చేసినలాపు లెన్నియొన్ని. 3

క. ఏణాంకధరుఁడు దోడుగ
బాణుఁడు మొగరింప బాహుపంక్తి [2]శతంబుల్
క్షీణముగ నటకి వానిం
ప్రాణముతోఁ బట్టివిడిచె బలిమథనుఁ డనిన్. 4

---

1 విద్యానంతధ్యానరూప. 2. శతం బు, క్షీణగతి,

వ. అని మఱియుం గుమారుండు సహాయుం డగుటయుం బర
మేశ్వరుండు నిత్యసాన్నిధ్యంబు చేయుటయుం గాత్యా
యని జననీత్వంబు నొందుటయును నతనికి గాణాపత్యంబు
గలుగుటయు నెఱింగించి యింతవట్టును గలుగునతండు
హరిచేత హతుం డయ్యె ననుటయు జనమేజయుండు తత్క
థాశ్రవణకుతూహలి యైన నావైశంపాయనుం డిట్లనియె.

సీ. బలితనూజుం డైనబాణాసురుఁడు దొల్లి
కార్తికేయుని శూలి గారవించి
ముద్దాడునెడ సూచి మోదంబు ఖేదంబుఁ
బొడమ నెమ్మనములోఁ గొడుకు నిట్లు
పాటింపఁడేఁ దండ్రి పని యేమి కటకటా
నాతండ్రి యుండిన నన్ను నిట్లు
పాటించు నిటమీఁదఁ బరమేశ్వరుఁడు తండ్రి
గాకున్న జన్మంబుకసటు వోదు

తే.[1]తపము మెచ్చ కద్దేవుండు తండ్రి గాఁడు
గాన మెచ్చించుఁ దపముచేఁ గానలోన
నతనిఁ బంచేంద్రియంబుల కప్పగింతు
మానసంబున [2]కట తెత్తు మదనహరుని. 6

వ. అని బాణాసురుఁడీసు రోసము మమత్వాహంక్రృత్తుల్మానసం
బునకుఁ దవ్వులవైచినిశ్చలగతిఁ ముగ్ధేందుచూడామణిఁ
మునిసంఘాతశిరోభినీతచరణాంభోజాతసంభూతనూ
తనరాగద్యుతిభాసురుం బురహరుం దత్త్వస్థితింజూచుచున్.

---

1 తగవు. 2 కడఁజేర్తు.

వ. ఇట్లని స్తుతియించు. 8

బాణాసురుఁడు శివుని సేవించి వరములఁ బడయుట

ఉ. కొలువఁగ నేర నిన్ను శతకోటివిభాకరతేజు డగ్గఱిం
బిలువఁగ నేర నిన్ను మునిబృందవివేకవిమర్శదూరునిఁ
విలువఁగ నేర నిన్నుఁ బృథివీవియదంతరభిన్ను నేమిటఁ
నిలువఁ గదయ్య నాహృదయనీరజకర్ణికపై మహేశ్వరా.

[1]చ. కలఁగనివారునిన్ను మదిఁగౌఁగిటనె త్తెడువారు ముక్తికిం
దొలఁగనివారుగాఁ దెలియుదుంచలపోయుదులోననాసలుఁ
నలఁగవుహృత్పయోజసదనంబునకు న్నినుఁ దెచ్చునంతకుఁ
మలఁగఁగ దేత్రికోణమణిమంటపదీపికపై మహేశ్వరా. 10

చ. ఒరసిరి నిన్నుఁ దర్కనికషోపలథా[2]రల వన్నెఁ గాన రె
త్తరసిరి విశ్వముం గపిల య్యైనను నీదెస ముల్లు సూపఁగా
బెరసిరి బ్రహ్మముఖ్య లగుపెద్దలు [3]బచ్చులు వోలెనెల్లచో
నెరసిరిగాని ని న్నెఱుఁగ నేరరు నావళి మే మహేశ్వరా.11

గీ. అనుచు వినుతించుచున్న బాణాసురునకు
నంత కంతకు సంతోష మావహిల్లఁ
నంధకారాతి పొడసూపి యతనితోడ
నడుగు మిచ్చెద వర మన్న నతఁడు పొంగి. 12

క. కడువేడ్కతోడ నీకుం
గొడు కయ్యెడునంతకంటెఁ గోర్కి యుఁ గలదే
జడుఁ డనక నన్నుఁ గయికొని
గెడగూర్పుము నన్నుఁ గార్తికేయునితోడన్. 13

---

1 ఇది కం. పీ. ప్రతిలోలేదు. 2 రులు. 3 పిచ్చులు.

ఉ. నావుడుఁ జంద్రశేఖరుఁడు నవ్వుచుఁ బార్వతిఁ జూచి వీఁడు నీ
కోవనితా కుమారుఁడు గుహుండితనిం దనతమ్ముఁడంచు సం
భావన చేయుఁగాక యొకపట్టణ మిమ్ము విశాఖుఁ గన్నయ
ప్పావకుఁ డేలుతద్రుధిరపట్టణపార్శ్వమునం దలోదరీ. 14

చ. పడగయువాహనంబు నయు బర్హ్మాణవల్లభుఁ డిక్కుమారు నే
ర్పడఁగదియుంగుమారుఁ డునుబాయనినెచ్చెలియైచరించునా
వుడు నచలేంద్రకన్య యభవుం గొనియాడె వరంబుచేత న
క్కొడుకుమదాంధుఁడై దివిజకోటికి గీడొనరించెవెండియున్.

మ. గెలిచెం బూర్వనరేంద్రులం బఱపెనాగ్నేయావనీనాథులఁ
నలఁచెఁదక్షిణరాజపం క్తిఁజెఱిచెఁనైరృత్యరాట్కోటినా
నలవైచెఁ జరమాధిపాళి నడఁచె న్వాయవ్యభూపాలుఁడ
దొలఁగంబెట్టెనుదీచ్యపార్థివులఁబోఁ దోలెఁహరాశేషులన్.

క. గాణాపత్యము వడసెను
బాణుం డిలఁ గార్తికేయపర్వతకన్యా
స్థాణులు పొత్తున మనఁగా
శోణితనగరమున దనుజశోభనకరుఁ డై. 17

వ. ఇట్లు త్రిభువనభవనభారభరణపారీణభుజా స్తంభవిజృంభ
ణంబున సరిలేక కసిమిరిగొనుకరతలంబులతో నొక్కనాఁడు
కాలకంధరుం జేరి యద్దేవునకుం బ్రణామం బొచరించి యి
ట్లనియె. 18

సీ ఖురఖలీనాఘాతకోలాహలంబుతో
నేమినిర్ఘోషంబు నెఱుప లేదు
నఖపుంఖకోచులు నారితో సంధించి
కర్ణావతంసంబు గడప లేదు

మణికిరీటకరోటిమంజీరములు రాయ
వీరమధ్యంబులు వ్రేయ లేదు
దంతిదంతావళదంతంబు లొరయ డా
కినుల వాచవులఁ జొక్కింప లేదు
తే. లేదు ప్రతిభటబాహావలేపమహిమ
లేదు సంగ్రామభీనుకేలీరవంబు
లేదు విక్రమక్రీడయు లేశ మైన
లేదు రాజ్యంబు గలిగియు లేదు ఫలము. 19

[1]సీ. నిండారు తెగఁగొని నిగిడించుతూపుల
వైరిమర్మంబులు వ్రచ్చి వ్రచ్చి
బిగితంపుముష్టికంపిత మైనయసిధార
విమతకంఠాస్థులు విఱిచి విఱిచి
అనువొంద నల్లార్చి యందంద పెనుగద
శత్రుదేహంబులు చదిపి చదిపి
చదల వమ్ముగఁ బర్వుశక్తికూలాదులఁ
బగఱ పీనుఁగు లుర్విఁ బఱపి పఱపి
తే. ఏదినంబును వృథవోవనీసికడిమి
యొదవఁ బోరాడునాట చెన్నొందె నేని
కూడు చవి యగుఁగాక నిజోర్జిత మైన
దర్ప మూరక యూరింపఁ దరమె దేవ. 20

---

1 ఇది యెట్టాపైగ్గడ హరివంశములోనిది. ఎట్టనహరివంశము వ్రాత ప్రతు లన్నింటఁ గానవచ్చుచున్నది. ప్రాచ్యలిఖితపుస్తకశాలలోని సోమని హరివంశప్రతిలోమాత్ర మిది గానవచ్చుచున్నది. తక్కిన సోమునిహరివంశ ప్రతులలో లేదు.

శా. దేవా కయ్యముతోడివేడుకమదిం [1]దీండ్రింపమర్త్యుండు నే
త్రోవం జేతులతీట వుత్తు నని కోరుక దానవుం డైన నా
కీవే చేతులు చేసి తీకసిమి రిం కెట్లో ర్తు నో ర్తుక రిపు
గ్రీవాఖండనమండనస్ఫురదసిక్రీంకారముల్ గల్గినన్. 21

[2]క. చేతులకసి వోఁ గయ్యము
చేతవిలినయట్టివిధము చింతించి నసుక
బ్రీతుంగాఁ గరుణింపుమ
యీతఱి నెన వోల్వ రామి యీగి మహేశా. 22

ఉ. నావుడు దేవదేవుఁడు మనంబున నించుక నవ్వి వానితో
నీవు మయూరకేతనము నేలఁ బడం బొడగన్నయప్పు డా
శీవిషరాజసారభుజ సిద్ధము యుద్ధముకల్మి దాని కేఁ
గావలియున్న చోటనయకారణభంగ మనంగఁబొంగుచున్. 23

వ. నిజగృహంబునకు వచ్చి. 24

ఉ. పండినసంతసంబు ముఖపద్మవికాసవిలాస మొంద బా
ణుండు సభాస్థలంబున మనోరథసిద్ధి యొనుంగఁ జేయఁ గుం
భాండుఁడుమంత్రివర్యుఁడసురాధిపునత్తఱిఁజూచి నేఁడు నీ
వొండొకచందమై మిగులనుబ్బెదు వచ్చిన మేలుచెప్పుమా.

సీ. సహజవిగ్రహుఁ డైనశౌరిచే మెఱుఁగెక్కు
చక్రంబు ముద్దగాఁ జఱచి తొక్కొ
పాతాళగత మైనబంధుదానవకోటిఁ
బాటించి తలచూపఁ బంచి తొక్కొ

---

1 దిట్టాడు. 2 ఈపద్యమును ఎట్టినహరివంశములోనిదే. ప్రాచ్యలిఖిత పుస్తకశాలలోని సోమనహరివంశప్రతిలోమాత్ర మిది యున్నది.

సీయింటివాకిట నీలలోహితుకంఠు
గుహునికంఠ[1]ఘనుండు గొలిచె నొక్కొ
మీతండ్రిచే గుజ్జుమెణకరి గొన్నభూ
గగనంబు లేలంగఁ గలిగె నొక్కొ
తే. లవణసాగరమధ్యంబు లావుతోడ
నేలునప్పుడు మన కెల్ల నింతబంటి
న న్నెఱుఁగ నీక నీకు నేఁ డున్నయునికి
నబ్బె నెబ్బంగి నిబ్బర మయినయబ్బు. 26
వ. అనుటయు నద్దనుజుం డమాత్యున కిట్లనియె. 27
[2]చ. ఇనసమతేజ వింటివె యతీవభుజక్రమవిక్రమక్రియా
ఘను లగుపోటుబంటులకు గాఢతరప్రతిపక్షపక్ష భం
జనహృదయైకరంజన విశాల మహాహవమూల మైనయ
య్యని మొనఁగాకికల్గునెసమంచితకీర్తియుఁ ధైర్యమూర్తిఁయున్.
ఉ. లావున వైరిదర్పము వెలార్పక [3]యేఁకరి యున్న చేతులఁ
భావభవారిపాదములు పట్టి పరాక్రమకేళిఁ గోరితిఁ
[4]తావుననుండి యన్న మిలిటక్కెము గూలినయప్డు సంగరం
బేవల నైనఁ గల్గుననియెఁ హారుఁడొండొకమోదమేటికిఁ. 30
వ. అని మఱియును.
ఉ. నెయ్యము లేనిసంగతియు నిక్కము లేనివచోవిలాసముఁ
వియ్యము లేనివైభవము విందులసందడి లేనిముంగిలిం
దియ్యము లేనిభాగమును ధీరత లేనియమాత్యకృత్యముం
గయ్యము లేనిశూరతయుఁ గైకొనియూరక మెచ్చవచ్చునే.

---

1 నుఘునుఁగొలిచితొక్కొ: 2 ఈపద్యము ప్రాచ్యలిఖితపు స్తకశాల లోనిప్రతిలోమాత్రమున్నది. 3 యాకలిగొన్న. 4డేవునమండి... టెక్కెము.

క. అని మాటలాడుచుండఁగ
దనుజకులాధీశురాజ్యదర్పము వ్రేఁగై
తునిసినగతి హరు చెప్పిన
పని తప్పక నెమలిపడగ బల్లున విఱిగెన్. 32

చ. విఱిగినఁ బొంగె నద్దనుజవీరవరుండు మనంబులోపలఁ
వెఱపునుఖేదమున్వోఁగువిస్మయముంబొడమంగమంత్రియు
క్లేఁగి యెఱింగి మారిఁదనయింటికిరమ్మనువానికేమియుం
గఱపిన నొప్పనే విధివికారము దప్పనె యిట్లు ద్రిప్పనే. 33

వ. అనియె నట్టియెడ. 34

శోణితపురమున దుర్నిమిత్తములు పొడచూపుట

క. బాణుండు నెలఁగ దనుజ
ప్రాణంబులు దల్లడిల్లఁ బ్రతిభయతర మై
శోణితపురమున నెల్లను
శోణితవర్షంబు గురిసె సురపతి యలరన్. 35

క. మార్జాలంబులు చెలఁగుచు
గర్జించెను గొబల నుండి కంపించె బవు
స్ఫూర్జితసినదముతో ధర
వర్జితపర్వ్వఁ డయి రాహు వడిఁ బట్టె రవిన్. 36

గీ. విడువ కెప్పుడు పెనుగాలి వీవఁ దొడఁగెఁ
దోఁచె దక్షిణదిక్కున ధూమకేతు
వసురకన్యలు పూజింప నరుఁగుతోడ
సున్నతం బైనరచ్చమ్రా నొఱిగి కెడసె. 37

కృత్తికలయందు వక్రించికీడు [1]సూపె
మంగళుండు దివాకరమండలంబు
వ్రచ్చికొని చుక్క వడె నెల్లవారిఁ గలఁచెఁ
గ్రూరనిర్ఘాతపాతంబు గుండె వగుల. 38

రచ్చమ్రాఁకుల నెల్లను రక్తధార
లుద్భవించెఁ బ్రభాకరుం డుక్కు మడుపఁ
గడఁగి బాణునిజన్మనక్షత్ర మైన
భరణి వీక్షించె నది దనపక్షమైన. 39

తెలుపుఁ గెంపును ప్రక్కల వెలయ నలుపు
మెడ బెడంగుగఁ గొంతంపుమెఱుఁగువోలె
మూఁడువన్నెలతో నొక మొండె మెగసి
సాంధ్యసమయంబునందు భాస్కరునిఁ గప్పె. 40

అయ్యవసరంబునం గుంభాండుఁ డిట్లని విచారించు. 41

వేయుచేతు లిచ్చి వెట్టిఁ జేసినశూలి
బాణుఁ జెఱుపఁ దలఁచి భండనంబు
గలుగఁ జేసె నింక వెలుగు చేన్దేసినఁ
గాచువార లెందుఁ గలరె జగతి. 42

త్రిదశపతిఁ జయించి జగతీతల మంతయు నేలుబాణుఁడే
మదిమది నుండి దానవసమాజము చేటునకై త్రిలోచనుం
గదనము వేఁడె మున్ను బలి గట్టువడెఁ దనకంఱెఁ దక్కువే
యిది విధిపో నిమిత్తములు నేమియు నొప్పవు గీడుదప్పనే. 43

అట్లుంగాక యద్దనుజేంద్రుం బొడగన్నయప్పుడు. 44

---

1 సెదర.

చ. హరుఁడు గుమారకంటెఁ గొనియాఁడుఁ గుమారుఁడు చా
లఁగూర్చునా, హరుఁడుఁ గుమారుఁడుఁ బ రణసహాఁయులుగా
నడతేర వీని పై, నొరులు పరాక్రమించుటకు నోపుదురే
చెడుకాల మైన నె, వ్వరిదెస నేవికారములు వచ్చునొ
యింత విచార మేటికిన్. 45

క. తమచేసినదుష్కృతములు
తముఁ జెఱుచుం గాక వేఱ తడవంగలదే
తమచేసినసుకృతంబులు
తముఁ గాచును రెండు నేల దైవంబునకున్. 46

గీ. అనుచుఁ గుంభాండుఁ డరిగె బాణాసురుండు
దనుజసుందరీసహితుఁడై మనసులోనఁ
గెరలియాడుచు మధుపానకేళిఁ దేలి
యాహవమునఁ గోరుచుండె నయ్యవసరమున. 47

ఇందుధరోపాఖ్యానము

మ. ఒకనాఁ డిందుధరుండుఁ బార్వతియు లీలోద్యానకేళీసరి
న్నికటానేకవిహారదేశముల నై తేయేంద్రకన్యాప్సరో
నికురుంబంబులు పారిజాతకుసుమానీకంబు నైఁ జల్ల ద
ర్పకబాణంబుల కెల్లనెల్లయగుసౌభాగ్యంబుతోనాడఁగన్. 49

వ. అట్టియెడ.

సీ. కిసలయంబులతోడఁ గెంగేలు దడఁ బెట్టి
విరులపై నఖకాంతి [1]విజ్జరాల్చి
లేఁదీఁగలకు దనూలీలఁ గానుక యిచ్చి
గుత్తులుఁ బాలిండ్లు గొలిచి చూచి

---

1 విజ్జు.

చలిగాలి నిశ్వాససౌరభంబుల నాఁగి
యలిపఙ్క్తిఁ గురులతో నలుక దీర్చి
పుప్పొళ్లు [1]సెలగంధములు వియ్య మందించి
పూఁదేనెఁ జెమటల బుజ్జగించి
తే. తొడలు ననఁటికంబంబులు మెడలుఁ బోఁక
బోడెలు నెలుంగులును బరపుష్టరుతులు
మాటలును గీరభాషలు మక్కళించి
చిగురుఁబోఁడులు వనకేళి చేయఁ జేయ. 50

వ. వారిలో నొక్కర్తు. 51

మ. సహకారాధిపుఁ గౌఁగిలించుకొని వాసంతీలతాకాంత సా
రహరిద్రారసగౌరకేసరములఁ రంజిల్లు మాధ్వీకవా, ర్లహా
రిస్వేదము చూపఁ బట్టపగ లేలా [2]యింతటఁ సిగ్గులే, ద
హహాయంచుఁదొలంగినవ్వేఁజెలిమాఁకై ముద్దరాలయ్యెడన్.

మ. ఒకరామాతిలకంబు రత్నరుచితో నొప్పారుమందారకో
రకముం గర్ణవతంసత న్నిలుపుచుఁ రాఁగాలతాసక్తచూ
చుకచేలాంచలయైమలంగివిడుమంచుంగేలు[3]సాఁచెఁ సపా
యకమారిన్దెగగొన్నమన్మథుని ప్రత్యాలీఢపాదంబు[4]నాన్.

చ. ఒకచపలాక్షిలేఁజిగురుటూయలఁ గోయిలరాచవారి ని
ఱక్కకు నెలయింప వచ్చుకలకంఠికటాక్షము [5]తెక్కటారుస్రు
క్కకపలుమాఱుఁజూపఁ జెలిక [6]త్తెలు [6]ముద్దనబావపొమ్మనఁ
మొకముసగంబువాంచెమణిముద్రికలం జిఱునవ్వుగప్పుచున్.

---

1 నొసలిగంబురు. 2 యింతలో. 3 సారించెసా. 4 లఁ; గఁ.
తెక్కదాఁ. 6 ముద్దులపాప.

చ. లలన లతావితానముల లత్తుక రేకులచాయ చల్లుచే
తుల [1]సెలగొమ్ములందికొనఁ దోరపునవ్వులు పిక్కటిల్ల నె
చ్చెలులుచెలంగిమూవిరులు చెందొవలయ్యె ననందడంబడం
దలిరులుగోయురాచిలుకడాఁటులఁదేఁటులునాసచేయఁగన్.

సీ. సుడిగొన్నచిగురాకుజొంపంబు గెంపారు
తలమోఁద మల్లికాదామ మడఁచి
నిడుదతామరతూఁడు నెట్టెంబు సుట్టి పైఁ
బటికంపుఁగడియంపుభాగ మదిమి
తోన యాక్రేవఁ జెందొవఁజేకు హత్తించి
మెడచక్కఁ గస్తూరి [2]మెదిచి పూసి
పాయ గొమ్ముల నల్లఁబట్టు దగిల్చి య
కొనయాకుపై వెండికోర వెట్టి

తే. ధవళకేతకిధూళిగాత్రమునఁ [3]జెరివి
మోకమామిడి కొకకాంత మ్రొక్కి నిలిచి
యొడలిలోఁ జక్కసగము నా కొసఁగు మనుడు
నద్రికన్యక తలవాంచె హరుఁడు నవ్వె. 56

వ. తదనంతరంబ. 57

చ. నడపుతెఱంగు మాటజతనంబునపాంగవిలాసముఁ బుసుం
గిడినబెడంగు ముద్దుమొగ మించుక వంచినసిగ్గుఁ బార్వతిం
దడఁబఱుపంగ నొప్పెసఁగె దర్పకవైరికి నాసపాటుగా
నడరుచుఁ జిత్రరేఖ యనునచ్చరనెచ్చెలులిచ్చ మెచ్చుఁగన్.

క. అద్దేవుండుం బైపడ
గద్దింపుగ శైలకన్య కను గీఁటంగా

---

1 సెలగొమ్మ. 2 మేది. 3 జఱచి.

బెద్దవడి నటించుచు న
మ్ముద్దియ చిఱునగవుతోడ మ్రొక్కుచు నిలిచెన్. 59

చ. నిలిచినచిత్ర రేఖఁ గని నీలగళుండు మొగంబు వాంచినం
గలకల నవ్వు నంబిక వికాసముతోఁ జెలికత్తె లింక సి
గ్గులుదగ మానుమంచుఁబఱిగొంగెడలింపనపాంగరోచులం
గలఁపెఁ బురారి శైలసుతకన్నులవెన్నెలగాయుమించులన్.

వ. ఇవ్విధంబున. 61

క. సర్వర్తుక మగువనమున
సర్వజ్ఞుఁడు కేలి సలిపె సలిలక్రీడా
గర్వము మనమునఁ బొడమ న
పూర్వగతిం దటిసె నేఱు పొలఁతులుఁ దానున్. 62

వ. అప్పుడు. 63

చ. తరుణులవీరమద్దియలతాఁకునఁ జిందఱవందఱైన మ్రొ
న్నురుగులతోడ శైవలము నూలుకొనంగ నితంబపంక్తిపై
బొదలుఁ దరంగరాజి పిరిపూవులవీడినకుంతలంబులం
బరగుపదంబులం దెఱఁగి పైపడ నేర్చువిటాళికైవడిన్. 64

చ. తలిరులఁజోఁకెనో డొనలఁదాఁకెనొ తొండపుఁబిండు బ్రాఁ
కెనో, పులినము లెక్కినో కనకపుంగలశంబులు మ్రొక్కినో
మెఱుం, గులగమిఁ జిక్కినో యనఁదగుం దలఁపంగఁ దరం
గమాలికల్, మెలఁతలయంగసంగతులమీఁదికి మీఁదికి నా
సచేయుచున్. 65

సీ. అరుణారవిందంబు లని మ్రొక్కినో కాని
చిగురుటాకుల నింత సేర రావు

పులినంబు లని చాల బుజ్జగించెనొ కాని
మరుచక్రముల నింత మరిగి రావు
చక్రవాకము లని సవరించెనో కాని
కరికుంభముల నింత గదియ రావు
గండుమీ లని చాల గారవించెనొ కాని
పూవుఁమాఁపుల నింత వొంసి రావు
తే. తరఁగ లాత్మీయధనములదాయ లైన
చరణములు నితంబములును జన్నుఁగవలుఁ
గన్నుఁగవలుఁ దోతేర శృంగారజలధి
తరఁగ లింతులు పైకొన్నఁ దలఁకినట్లు. 66

చ. అలఁతితరంగలుం దఱులునంబురుహంబు మొగంబుషట్పదం
బులు నలకంబులుఁ సుడియుఁ బొక్కిలి నెక్కుడు వేడ్కసే
యఁగా, నెలఁతుకసంగడిం [1]గమలి నింగిని జొట్టెడుమిన్ను నీ
రిపైఁ, గొలిచి భవాని చేర్చెఁ జనుగుబ్బలజోడుగ జోడు
జక్కవల్. 67

చ. కరఁగినపూఁతచేఁ గనకకందుకకాంతి వెలుంగుచన్నులం
[2]బిగిగొను దొడ్డము త్తియపుఁబేరులు వాయఁగ మన్మథాంక
ముల్, దరుణుల నంబికావిభుఁడు దారొఁకుచోఁగనుచా
టు మాటుగాఁ, దరఁగలు చల్లుశీకరవితానము మానము
గావ కుండునే. 68

చ. తరళతరంగమాలికలతాఁకున కొగ్గికొనంగఁ గామినీ
కరములు దాఁకి శీకరనికాయము దత్కుచకుంభరాజిపై

---

1 కమలినిం గని చుట్టెడు నీరుమిన్నుపై. 2 బెరిఁగిన.

బరఁగినఁ దోఁచె భావభవుఁ బట్టముగట్టునెడం బ్రవాళభా
సురముఖపూర్ణకుంభశుభసూనకనిర్మలమౌక్తికాక్షతల్. 69

క. కరసరసిరుహాంబున నొక
సరసిరుహాంబమర వదనసరసీరుహాముఁ
బడిమళవశమున మోపుచు
ధరణీధరతనయ దొంతితామరఁ జూపెన్. 70

ఉ. చెందొవరేకు ఫాలమునఁ జేర్చి ప్రఫుల్లపయోరుహాంబుచే
నందముగా బిసావళి భుజాంతరముం గదియించి యుత్పలా
మందమరీచిమేచకచమత్కృతిచామరగళోపచారయై, సుం
దరియోర్తువచ్చిహారుచూపులకుఁ హారుఁడయ్యెనయ్యెడన్. 71

వ. మఱియును గొందఱు దెఱవలు పలుదెఱంగులం గఱకం
ఠుకైవడి విడంబించునెడ మృడాని ముఖవికాసంబువిలాసం
బునకు విలాసం బొసంగ నెసంగినయాసపాటుచే నాసన్నస
మాసీనయై బాణాసురకన్య యగునుషాకాంత యిట్లని
వితర్కించు. 72

సీ. సల్లాపనవసుధాసారంబు చెవిఁ గ్రోల్వఁ
జెలికత్తెఁ బుచ్చి మెచ్చించువారు
నానందమకరంద [1]మందంద పైఁ జిందఁ
గడకంటిచూపులఁ గప్పువారు
ఘర్మాంబుబిందుముక్తాఁవిభూషణము లు
ప్పతిలంగఁ జేసేతఁ బట్టువారు

---

1 మడరి పైఁ జిమ్మంగ. 2 భూషణము లుప్పతిల్లంగఁ జేసేతఁజల్లువారు.

మఱుపుమున్నీటిలో [1]మానంబు లూటాడ
బిగియారుకౌఁగిట బెరయువారుఁ
తే. బొలయలుకఁ బాసి తెలచినఁ బొందువారుఁ
జతురతకవిహారంబులు సలుపువారుఁ
బ్రథవఃజన్మంబునం దెంతభాగ్యవతులో
మగలు మన్నింపఁ బెంపారుమానవతులు. 73

వ. అని విచారించి చెలికత్తెలతోఁ దనతలంపు వెడల నాడుట
యును. 74

చ. విని చలిగొండచూలు గడు వేడుకచూపుల గారవించి య
ద్దనుజతనూజతో నభిమతం బొడగూడెడు నింత వంతకుం
బని గలదే మనోభవునిపట్టము గట్టికొనంగఁ జాలుజా
ణని మగనిం గవుంగిట ననారతమఁ గొనియాడెదోచెలీ. 75

ఉ. నావుడు నాసరోజముఖి నమ్మికతోడ భవాని కిట్లనుఁ
దేవి మదీయవాంఛితము తెల్లముగా నొడఁగూడునంటి నా
కావిధ మెన్నఁ డబ్బునొ దయామతి నానతి యిమ్మనంగనో
ర! వలరాచవేగిరము రామకునంచుఁ జెలంగి నవ్వుచున్. 77

వ. అద్దేవి యిట్లనియె.

కీ. కడఁగి వై శాఖశుక్లపక్షంబునందు
ద్వాదశి దినాంతవేళ సౌధంబుమీఁద
మదనకేళికిఁ గలలోనఁ గదియు నిన్ను
నెవ్వఁ డాతండ మగఁడు నీ కిందువదన. 78

క. అన విని మనమునఁ బెనఁగొను
మనోరథము చేరినట్ల మానిని దొలఁగం

---

1 మానసంబులు దేల.

జని సంతసిల్లె దేవియుఁ
బినాకియును జెలులు నిష్టభృత్యులుఁ గొలువన్. 79

క. వనకేళిని జలకేళిసి
వినోదములఁ దేలి తనిసి వీణావేణు
ధ్వనులును గాయకపాఠక
నినాదములు వినుచుఁ దూర్యనిస్వనములతోన్. 80

వ. పురంబునకు మరల నానతి యిచ్చి నిత్తెఱింగున. 81

క. దివసావసానమున భవ
భవానులుం జెలులుఁ దురగభద్రేభరథా
దివిధయానము లమరం
దివిఁ గొందలు నరుగ నరుగుదెంచిరి పురికిన్. 82

వ. వచ్చిన కతిపయదినాంతరంబున. 83

ఉషాకన్య స్వప్నముం గని పరితపించుట

శా. ఆవ్రై తేయతనూజు నింగి వ[1]డునాహార్శ్యంబుపై నొక్కనా
డేదిక్కుం జెలిపిండు మెండుగొనఁగా నేకాంతనిద్రారతి
మోదింపంగలలోఁగుమూయఁడొకఁడేమోచేసినం దాల్మి పెం
పేదఁ దిగ్గన మేలుకాంచి నయనోదీర్ణాశ్రుసిక్తాస్య యై. 84

క. ఎలుఁ గెత్తి యేడ్చుఁ దనకుం
దొలుసవఁ[2]డిత నిక్కమైన [3]దురపిల్లుఁ గటా
కుల మిటు దూషిత మగునే
చెలులు నగం దనగుణంబుచే నని వగుచున్. 85

వ. అట్టియెడం జిత్రరేఖ యనుచెలిక త్తె పొడచూపి యుపా

---

i డఁగా. 2 రతి. 3 దురుపిల్లు.

కన్యకచేతం దద్భీతికారణం బెఱంగి యల్లన బుజ్జగించి
యక్కాంతతో నిట్లనియె. 86

చ. నలినదళాక్షీ నీవు బలినందనుకూఁతుర విట్టినిన్ను మొ
క్కలమున నొక్కరుండు దనకొఁగిటఁజేర్చునె!యిట్లుకన్ను నీ
రొలుకఁగవెట్టివే! వెఱువ [1]గోడక నొంపఁగ వానికెఁదలఁ
గలవు విచారహీనవయి కంపము నొందకువే తలోదరీ. 87

వ. అట్లు గాక. 88

చ. గెలిచినవాఁడు నేఁడు రణకేళిఁ బురందరుఁ దద్గజేంద్రమున్
వెలిచినవాఁడు దేవతల వెట్టికిఁ బట్టినవాఁడు ధూర్జటిన్
విలిచినవాఁడు భక్తిమయవిత్తమునన్ ధర నేకవీరుఁడై
నిలిచినవాఁడు శౌర్యమున నీజనకుండు భయం బిడేటికిన్.

క. ఏయెడ భయమెఱుఁగరు వై
తేయాధిపకీర్తులు సతీ జగతిజనుల్
మీయింట నీకు నవమతి
చేయుదురే యొరులు నిప్పుఁ జెద లంటు నటే. 90

వ. అనుటయు నయ్యశోకాంత యిట్లనియె. 91

సీ. మాతండ్రికొలువులో మానినీతిలకంబ
రమ్మనునాపేరు వమ్ము వోయె
నాతోడినీడవై ననుఁ బిన్న పెద్దగా
సవరించుమీచూపు జాఱుహాఱేఁ
[2]బ్రతిదేవతలు నన్ను బయల నెత్తినదివ్వె
యఱచేతిమానిక మనుట దప్పె

---

1 గోడకు నెవ్వగడేల యెవ్విధిం, గలవు; ...నొంపఁగ నేరికేఁ దగిల్, గలవె. 2 పతి దేవటలు; పరిజనంబులు.

నల్లపొ ల్లెఱుఁగనినాకులం బనుమంచి
మడుఁగుజీరకుఁ జాల మైల సోఁకె
తే. నింక మెచ్చునివారు మో మెత్తి చూడఁ
గూడు చవిగాఁగఁ గుడుచుట గూడు నమ్మ
నమ్మ కిటమీఁద నేను బ్రాణానఁ గలిమి
చెలిమి మఱువక తలఁపుమీ చిగురుఁబోఁడి. 92

క. అని వెక్కి వెక్కి యేడ్వఁగ
వనజాననఁ జేరి సఖులు వల దుడుగవకా
నిను నెవ్వ తెఁగాఁ దలఁచితి
వనదయునుంబోలె నేల యలమట గుడువన్. 93

ఉ. ఇంతకు మున్న యిచ్చెలువ లెవ్వరుఁజూడరు నిన్ను నేఁడకా
వింతగ వచ్చితే కతలు వేయును నేటికి నన్యసక్త మై
చింతయు భాషణంబులును చేఁతలు నీత్రివిధంబు నీడు గా
కింత దలంక నేల కల నెవ్వఁడు డగ్గఱె నేని నెగ్గమే. 94

క. మనమున నొరుఁ దలఁపవు మా
నిని నియతమ బ్రహ్మచారిణివి నీచరితం
బునఁ గీడు గలుగఁ జేసెదు
కనుఁగొన నెవ్వరికి వశము కాలము గడవన్. 95

క. అని చెలులు వలుక నేమియు
నన నేరక యూర కున్న యసురేశ్వరసం
దనఁ గనుఁగొని కుంభాండుని
తనూజ యగుచిత్రరేఖ తా ని ట్లనియెన్. 96

చ. ఎఱిఁగితి నీతెంగువిను మిందుముఖీ యొకనాఁడు ముగ్ధలం
దఱిమును గూడియాడఁగ సుధాకరశేఖరుకాంత నీమదిఁ

నెఱిసినకోర్కి దీర్ప నొకనేర్పరి నీకల వచ్చు నంటకుం
దటీయివిలోదినంబునుసుధాభవనంబునుఁబ్రొద్దుఁ జూడఁగన్.
క. మఱచితిగాక లతాంగీ
కఱకంఠునితోడ నాఁడు కాత్యాయని నీ
[1]నెఱి నెఱిఁగి నాఁడు సెప్పిన
తెఱఁ గిది సమకూడె నింక దిగు లేమిటికిన్. 98
వ. అనుటయు నబ్బోటి చిత్తంబున వాటం బయిన పరిభవాభి
మానంబు విరిసినఁ గన్నీరు దుడిచికొని కొనలు సాగుకో
ర్కులు గులుకుతలంపులఁ దమకంపు మొలకలు వొడమం
గడమ పడినలజ్జ కడకన్నులం బెకయ నుండె నప్పుడు. 99
మ. పరపయ్యెం బరిభోగవాంఛవడవం బాలయ్యె నిద్రారతుల్
పొరపయ్యెంబలుదాల్మివింతవగపుంబ్రోవయ్యె నాలాపముల్
నెరపయ్యె న్మదనానలంబు వరుస న్నీరయ్యె నాలేపముల్
[2]సొరపయ్యెన్దనువల్లి బాణసుతకున్ సోలింతలం దూలుటన్.
క. లోఁగిటికి రానిమోపముఁ
గౌఁగిటికిఁ రానిపొందుఁ గారింపంగా
మూఁగినకుసుమశరంబుల
చేఁ గఱకుఁ గండె నతివచిత్తం బాతన్. 101
వ. ఇట్లు హృదయరంబునం గదరినమదనానలంబుచే నుడిలగొని
యాసువతి చిత్రరేఖ కిట్లనియె. 102
చ. ఉడిగి మడింగి మైమఱచి యున్నతటం గలలోనఁ జేరె నె
క్కడిమగవాఁడొకో! యనుచుఁ గందఁగ మేలొకానుచో
నతండ యి,ప్పుడు మగఁ డంచుఁ గోరుటకుఁ బొందుగ జె

---

1 నెఱి యె. 2 సొరువయ్యెఁ.

ప్రితి ముల్లు పుచ్చి కొ,ఱ్ఱుడఁచినచంద మయ్యెఁ గమలానన
యీవిరహానలంబునన్. 103

క. నీముడిచినముడి విడువఁగ
నేమెవ్వరు నేర మింక నీసౌభాగ్య
శ్రీమహితునిఁ బతిఁ గూర్పం
గామిని నీకంటెఁ జెలులు గలరే చెపుమా. 104

చ. అనుటయుఁ జిత్ర రేఖ దనుజాధిపనందనతోడ నిట్లనున్
నినుఁ గలలోనఁ బ్రైపడిన నేర్పరిమ్రుచ్చు నెఱుంగుదేని న
య్యనుపరిరూపుఁ గైవడియునన్యాయముంజరితంబుఁ జెప్పుమా
వినిప్రియుఁడా ర్చెదఁ బ్రపుసము వేడుకఁదీర్చెదఁగామునోర్చె
దన్. 105

వ. అనుటయు నక్కన్యకారత్నం బిట్లనియె. 106

క. కలలోనఁ గన్నరూపముఁ
గలలోనన కౌఁగిలింపఁ గంటిఁ బిదప నో
లలనా నీపలుకుల నో
లల నాడితిఁ గాని పతిఁ దలంప నెఱుంగన్. 107

క. ఏదంపతులకుఁ బొడమెనొ
యేదేశమునందుఁ గీర్తి కెక్కినవాఁడో
యేదెసవాఁడో యెఱుంగను
మేదిని నిత్తెఱఁగు కూరిమియుఁ గలదె చెలీ. 108

వ. అనుటయుఁ జిత్రరేఖ విచారించి.

గీ. [1]ఆలజాలంబు నీరిలో నాడుజాడ
గాలిపడగ యాకసమునఁ గ్రాలుత్రోవ

---

1 ఆలలజాలంబు నీరిపై!

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

నిదురలోపలఁ గలఁ దోఁచునీడ[1]విధము
గాన వచ్చునె యప్పుడ కన్నఁ గాక. 110

వ. అనుటయు. 111

చ. వెలిచినకన్ను నీరుజడి వెచ్చనిచన్ను లమీఁదివేఁడియుం
దొలకరిఱువ్వతోయములతోఁగలసెన్తెయి వ్రాను పాటుతో
నెలుఁగున రాలుపా టొదవె నెక్కుఁవివర్ణతతోన లోపలం
గలగొనెనారటంపుఁబులకంబులతోఁబొడ తెంచెఁగంపమున్. 112

వ. ఇవ్విధంబున మవ్వంబు గందినపువ్వును బోలె నవ్వనిత
నివ్వటిల్లినయాయల్లకంబు మల్లడిఁ గొలుప నిలుపోప కున్న
విన్న నగు నచ్చెలులు మెచ్చ నచ్చిత్ర రేఖ చిత్ర లేఖనన్తైపు
ణ్యంబు మెఱయ నిఁయ తఱి యని విచారించి యచ్చపు
నెయ్యంబున నచ్చపలలోచన కిట్లనియె. 113

మ. వనితా యెల్లజగంబులుంబటమునఁ వ్రాయంగ నేర్తుఁసుప
ర్ణనరాహి ప్రముఖస్వరూపములుచిత్ర ప్రాప్తిమెఁ జూపెదం
గని నిస్నుం గలలోనఁ బైపడినయాకళ్యాణరత్నాకరుఁ
మనవాఁ డంచునెఱింగి పట్టి మదినీమన్నించినఁ మెచ్చవే. 114

క. ఏడుదినంబులలో నీ
రేడుజగంబులును వ్రాసి యిత్తుఁ బటము నీ
వేడుకకుఁ దగినవానిం
జూడు మతనిఁ దెత్తు నన్నుఁ జూడు లతాంగీ. 115

వ. అని బుజ్జగించి యజ్జోటి నొడంబఱిచి నిజమందిరంబునకుం
జనియెఁ ననంతరంబ విరహానలంబు ముప్పిరిగొన్న నప్పువ్వుఁ
బోఁడి తనలోన. 116

---

1 పిదప.

సి. చెలులు బొమ్మలపెండ్లి చేయుచో లజ్జింతు
మగనికై యే నేల మరులుకొంటిఁ
గలలోన నొకనిఁ జక్కనివానిఁ బొడగని
వెలిఁ జూడ కే నేల వెట్టి నైతిఁ
దగువరుం డని తార తడవి కూల్పకమున్న
బంధుల కే నేల పలుచ నైతి
గతి మాలి బిగియూరకొఁగిలి లేనియా
అడికూర్మి కే నేల అట్టు వడితిఁ
తే. గదిసి పాసినచవి చూడఁ గలిగెఁ గాని
పాసి కదిసినచవి చూడ బాగు గాదు
తలఁపునకు జక్క నుండెడితలఁపు లేదు
లజ్జఁ బోఁద్రోవ లజ్జకు లజ్జ లేదు. 117

వ. కలఁ గన్న తెఱంగు విచారించి. 118

చ. అకటకటా కటాక్షముల కందియు నందకపోయెఁ గాక వం
చకుఁడయి వాఁడు నేఁడుదనచక్కఁదనంబు మనంబులోనని
కొకపరి చూపెనే నచట నుప్పరవీది రథంబుఁ దోలుచున్
మకరపతాకుఁడుగ్రకుసుమప్రదరంబులపాలు చేయఁడే. 119

వ. అనుచు నచ్చపలలోచన వెచ్చ నూర్చుటయును. 120

చ. కడలఁ దొలంగెఁ దుమ్మెదలు కట్టెదురం బొడసూపనోడి పు
ప్పొడిఁబొగలుప్పతిల్లె మొగముంగమలంబును మోచియున్నయ
య్యెడలెటులోర్చెనో చిగురులోర్వ్వుఁదెనదేల వెన్నెల
వడఁదుమఁదమారుతమువామవిలోచనవేఁడియూర్పులన్.

వ. మఱియు నమ్మెలంత మేనిసంతాపం బంత కంతకు మిగుల
నప్పుడు. 122

ఉ. శూలివిశోకనానలముసోఁకు రతీశుఁ డెటుంగుఁ గాన య
బ్బాలమనంబులో విరహపావకదాహము నోర్చె నన్న న
ట్లేల పొసంగు దేహము దహించినయంతటితో మనోజుఁడై
గాలియచిక్కఁగానచెడఁగాలఁడువోయెటువంటిమంటలన్.

వ. అత్తఱిం దత్తాపంబు సయిరింపక యత్తలోదరి యుల్లంబు
డిల్లంబు గాఁ దొడంగినం గీడ్పడం దలంచి తనలోన. 124

చ. కీసలయపత్రికఁ మకరకేతన నూతన వార్త లన్నియుం
బొసఁగలిఖించియందుఁదలపూవులుఁ దమ్మయునాసచేయునా
ళొసరు తెఱుంగెఱింగి కుచకుంభములంబ్రఁదాల్చి నన్నుసం
తసమున వ్రాసియిచ్చినఁగదాచెలిక త్తెలకేను మ్రొక్కుదున్.

వ. అనుచుఁ బరిభోగవాంఛానిరత యయ్యె నయ్యవసరంబున.

క. నీహారముపేర సఖీ
వ్యాహారము విన్న నలుగువారుఁ దనువుగా
నేహార మఱుతఁ బెట్టిన
నాహారము దొరుగుఁ దొరుగు నాహారంబున్. 127

వ. ఆసమయంబునం బతిం దడవం దలంచి వెడవెడ మదనో
న్మాదంబు వొడమిన నప్పడంతుక యిట్లనియె. 128

ఉ. నాఁటెఁగామునమ్ములకు నాఁటుట వైళము సిగ్గుఁ జిత్తముఁ
వాదులు వెట్టుకొన్న[1]యవి వాడిన నెవ్వరికైనముందు రా
రో దయితుం గనుంగొన సరోరుహలోచనలారయింతకుఁ
జాదులయిల్లు చొచ్చి సెకఁ జల్లెడివెన్నెల వెట్టికొందునే.

వ. అనునెడఁ బిరిగొన్నయారటంబు పొరింబొరిఁ గారింపఁ దొ
డంగిన. 130

---

1 నవి వాడినకెవ్వరికీను ?

తే. ఎసఁగుసంతాపభరమున నిట్టునట్టుఁ
బొరలు శయ్యాతలంబునఁ బువ్వుఁబోఁడి
తివురువిరహానలంబున దివ్వె లెత్తఁ
జిత్తజాతుండు వత్తిఁ దాల్చినవిధమున. 131

వ. తదనంతరంబ యంతరంగంబు సంతాపంబుచేతఁ జేతనార
హితం బగుచు వచ్చిన.

ఉ. డెందమువిూఁదఁజెందొవకు డెప్పర మేమియు లేదు చన్నులం
జిందదు ఘర్మవారి చెవిఁ జేర్చినలేఁజిగు రించుకంతయుం
గందదు నాసికాగ్రమునఁ గన్నుల బాష్పము లూరవింక నీ
సుందరిఁగావనేరఁడు ప్రసూనశరుండని యార్తమూర్తులై.

వ. చెలికత్తె లున్నంత
శా.ముల్లోకంబులమూర్తులంబటమునఁ బ్రీంచినే ర్పెల్ల రా
జిల్లఁ మెల్లన చిత్రరేఖ చనుదెంచె న్నిండుప్రాణంబు సం
ధిల్లఁ బాణతనూజకుం జెలులఁకుఁ దిక్కెవ్వరుఁ లేరు నా
తల్లీవచ్చితె యంచునెచ్చెలులు మోదంబందడెందంబునన్.

వ. ఇట్లు వచ్చి యక్కాంత యంతకు మున్న యంతంత వింత
గా సంతరించిన శశికాంతజలశీకరశిశిరతరశయనాంతరంబున
నప్పటికప్పటికివెలయ పుప్పొడుతిప్పలును గప్పురంపుఁగుప్పలు
నుప్పతిల్లినశీతకరమణిశిలాతలంబుల నెడనెడ జాలకంబుల
జడిగొన్నఁ బొడకట్టువెన్నెలచేత నట్టువడిమణికుట్టిమంబు
లు దుడిచి తుడిచి కడ గానక చిడిముడి పడి యెండొండ
బొండుమల్లెలు నిండ నత్తెఱపుల నొఱపుగాఁ బఱపుకొండ
ఱు దెఱవలముద్దరాలితనంబునకు మెఱుం గిడినతెఱఁగున
మెఱియుచతురవనితాకీలితవితతధాతుపటయవని కావితానం

బులం గుఱుచకుఱుచకుఱువేఱనం బరువం బగువఱువంబు
నం గసుగందనిబిసంబుల నుప్పరిగలో శారికాశుకపికంబులు
చడిసప్పుడు డెప్పరమ్ము చేయకుండం జలిచప్పరం బిడి మల
యానిలంబుమలయ పలుచనిఠావులకు వలయుచెరువులు
చెరివి మివులం బొరువున నురిలినకుసుమకిసలయకేసరవిసరం
బుల నందంద యరవిందకర్ణికాపీఠంబులఁ గందర్పపూజ
చేసినం జెలువొందు నిందీవరంబులుఁ జెందొవలుఁగందువల
సంవడించు నిండిందిరంబులకు విందులుగా సమంచితాకుంచి
తాలకంబు లగునలికంబులు వంచి పంచబాణశరంబు లని
ప్రమాణంబు విచారించు విరహాపరితాపపరిహరణనిపుణ
పురంధ్రీగణంబులఁ గన్నకన్నచోటఁ జెన్నమరినకన్నియలు
విన్నసై యున్నయన్నాతికన్నీరు దుడిచి తుడిచి పన్నీరునం
జేఁ దడిపికొన వలసి రజతవీటికాపటలంబు వెడలం దిగిచి
కులికి కులికి చుట్టం దొలంగ వైచినచిందంబులతొడం బురు
డించుచందనలిఖిత చంద్రమండలసమర్చనాసమయసముచిత
పరివారదేవతాయమానతారకానికరంబుల మఱియుం గద
లీదళవీజనంబులఁ గస్తూరికాకర్దమంబులఁ గనకకరండభరిత
మకరందంబుల మణికలశపూర్ణమలయజతోయంబుల విన్యస్త
వివిధకుసుమస్తబకవిశాలశాలాంగణంబుల విగతవీణావినో
దాదివిహారదేశంబుల విచ్ఛిన్నవిభ్రమోపహారవిచారవిచ్ఛం
దకాదిమందిరంబుల మూకీభూతశుకశారికానికాయంబులం
గల కన్యాంతఃపురంబు గలయం గనుంగొని. 136

క. ఏ నొకటి చేయుఁ దలఁచినఁ
దా నొకటి దలంచె విధి లతాతన్వికి నా

పూనినపని తుదిముట్టం
గానిక యీనైతి [1]నైతిఁ గపటంపుఁజెలిన్. 137

వ. అనుచు వచ్చి యచ్చిత్ర రేఖ యమ్మచ్చెకంటి పచ్చవిలుతు
రచ్చపట్టయినపాన్పునం బవడించి యున్న నచ్చోటికిం బో
యి తప్పక కనుంగొని. 138

ఉ. నవ్వక నవ్వునెమ్మొగమునన్నిగుఁడారెడువింతకాంతియ్యు
మవ్వపుఁగ్రొమ్మెఱుంగులకుమాఱటలైనకటాక్షరోచులుం
జివ్వలు చేసిచేసి యిటు చిక్కునె వెన్నెలవెల్లివేఁడికిం
బువ్వులవాఁడికిం జిగురుఁబోఁడికి నేమనవచ్చు నీయెడన్.

వ. అని పలుకుచు సప్పాలంతి కలికి కన్నులకొలుకులం గీలుకొ
న్నకజ్జలజలకణంబులు దనపై దుకూలాంచలంబుల మెత్తమె
త్తన యొత్తియ త్తరళలోచనకుచంబులపైఁ ద్రెపుసరంబు
లు నులి చక్కఁద్రోచి యాచంద్రముఖియళికదేశంబునం
గలయఁబడిన యలకంబులు నూలుకొలిపి తెప్పిఱిసచందం
బెఱింగి చిత్రపటంబు దెచ్చితి నిదె చూడుమని యిట్లనియె.

సీ. సుదతి నీమదిలోనిసొర దోఁకి మదనుండు
తన కొండుచో టింకఁ దడవుఁ గాక
కాంత నీపలుకులు గరజాణచిలుకల
వెదకి నాలుక ముల్లు విఱుచుఁ గాక
పడఁతి నీమాపు లుప్పనఁబట్టి లాడించి
చెలులవక్త్రములఁ బూజించుఁ గాక
మెలుత నీయడుగులు మెలఁగ నేర్పుట చూచి
యందెలతో మాట లార్తుఁ గాక

---

1 ఁబటముఁ గపటపుఁజెలిన్.

గీ. నాకతంబున వచ్చిననవ్వుఁబాటు
మాటు వడఁ జేసి నీకూర్మిమగనిఁ దెత్తు
నిత్తు నీచిత్రపటమునం దెవ్వఁడైన
మెత్తు గాక నీచెలిక త్తెమేటినేర్పు. 141

మ. అనుచుఁ జిత్రపటంబు దెచ్చిహృదయాహ్లాదంబుగాఁజూపినం
గనియక్కాంత జగత్త్రయంబుసుమనో గంధర్వయక్షోప్సరో
దనుజాదిత్యుల సిద్ధసాధ్యవసురుద్రవ్రాతముఁ మారుతా
శనసంకీర్ణరసాతలాశ్రితుల నాశాపూర్ణలై దాఁటుచున్.

వ. ఇత్తెఱంగునం ద్రిదివపాతాళంబులయందుమహానుభావులుం
గల రని మునుముట్టం దడవి నిజమనోరథసిద్ధి వడయనేరక
భూమండలం బవలోకించి భరతఖండంబున. 143

సీ. పాంచాల పాండ్య బర్బర కిరా తాభీర
కురు విదేహ విదర్భ కుకుర గౌళ
గాంధార మగధ కొంకణ కళింద పులింద
సింధు సౌవీ రాంధ్ర చేర చోళ
సాముద్ర సాల్వ కోసల కళింగ కుళింగ
వత్స సౌరా ష్ట్రాంగ వంగ మత్స్య
సూరసేన సుధేష్ణ సుహ్మ కాశ కదూశ
లాట కర్ణాట మాళవ వరాట

తే. కుంత లావంతి [1]ఘూర్జర కుహ్మక త్రి
గర్త బహుధాన యవన టేంకణ దశార్ణ
పుండ్ర బాహ్లీక ద్రవిడ కాంభోజ హూణ
కేకయ వసాతి కాశ్మీర కేరళములు. 144

---

1 కానూపఘూర్జర త్రి.

క. మొద లగుననేకములు జన
పదములు గనుఁగొనెఁ దదీయపతులను మఱియున్
హృదయం బేమూర్తులఁ జే
రద రమణి మనంబులోనిరమణుఁడు లేమిన్. 145

క. తదనంతరంబ చూపుల
కొదవె మహారాష్ట్రపశ్చిమోత్తరభూమిన్
యదుకులనాయకునగరము
సుదతికి నచ్చిత్ర రేఖ చూపెడుచోటన్. 146

వ. అందుఁ గొందఱు యాదవులం గడచి చని. 147

గీ. కనియె నక్కాంత యంతటఁ గమలనాభు
సిరిఁ బ్రద్యుమ్ను సాత్యకిఁ జేరి వారి
సరస ననిరుద్ధుఁ జూడ మై జాదుకొన్న
పులకములతోడ జల్లనఁ బొడమెఁ జెమట. 148

గీ. మనసు మ్రుచ్చిలి చొచ్చినమత్తికాఁడు
వీఁడు గొమ్మని చే సాఁచె వెలఁది యపుడు
కాముఁ డటమీఁద ననిరుద్ధుగాత్రమునకుఁ
జిగురుఁబట్టెంబుఁ జేర్చుట చెప్పినట్లు. 149

వ. ఇట్లు చిత్రరేఖాదర్శితం బయినచిత్రపటంబునం దనమనో
రమణుం గనుంగొని యుషారమణి రమణీయం బైనతదా
కారంబునం దవిలి తదన్వయనామధేయంబు లెఱిఁగింపు
మనుటయు నచ్చిత్రరేఖ యిట్లనియె. 150

మ. వనితా వాసవవైరిమర్దనుఁ డనఁ బర్ణింప నొప్పారఁ జనా
ర్దనుఁడ ద్దేవునిమున్ను వింటిమిక దాతత్పుత్రుఁ బ్రద్యుమ్నుఁగం

తునికంకొంగొనియాడఁగాఁబొసఁగుతత్సానుండునీకోరువాఁ
డనిరుద్ధుండిటుచిక్కనేసమతనీయనోశ్యాయోగాశ్యకృతుల్.

క. ఇక్కన్యకు మగఁడే యితఁ
డక్కట యీమగని కేటియా లిది యనుచుం
జిక్కొట్టు వలదు చెలులకుఁ
బెక్కేటికి నూరు మెచ్చఁ బెండిలి గలిగెన్. 152

క. వెఱపకు కలలోఁ జేసిన
కొఱగామికి వగచుచోట గుణరత్నము చే
కుఱ్ఱె నీకు నలిగి తన్నినఁ
బఱపుపయిం బడినయట్లు పద్మదళాక్షీ. 153

వ. అనుటయు నవ్వనజానన యిట్లనియె. 154

శా. ఈరూపే కలలోపలం గలసె న, న్నేరూపునం జేరు నా
కీరూ, పింతటిమేటిరూపసికిఁ దా నిల్లాలుగా నోమున
గ్గారా మేలలితాంగికిం గలుగు, నింకం జాలు నెవ్వారికిం
జేరఁ రానిమహానిధానమునకుం జే సాచితిం దొయ్యలీ.

వ. అట్లుం గాక. 156

ఉ. ముద్దియ ముద్దరా ల్వానుక ముందట నొండొకకీడు లేదనం
బెద్దలకెల్లఁ బాటి నయి పెట్టినపీఁటన యుండ నైతి నా
బుద్ధులు దప్పె నేమిటికిఁ బోయినసీళ్లకుఁ గట్ట వెట్ట నీ
యద్ధములోనినీడ కెటు లాస పడం బొసఁగుం దలోదరీ.

ఉ. ధీరుల నింద్రముఖ్యు లగుదిక్పతులం గుతి[1]లాలఁ బెట్టిన
వీరుఁడు బాణుఁడేమిటికివియ్యపు[2]టిచ్చకుఁ దెచ్చుమర్త్యలఁ

---

1 లంగలంచు. 2 టంచుకు.

దూరపువారిఁ దన్నిఁ గన నువ్వులఁ గండ్లను నోరఁబోసికొ
న్నారము కాఁ దలంపు లలనా కెలనాడెడుప్రాణ మేటికిన్.
గీ. దనుజకులవైరి శౌరి నందనులు నట్లు
రక్కసులు మనవారు వారలకు మనకు
బొసఁగునె నడుమఁ బెట్టినపూరి గాలు
నేల చిత్రరేఖా తుది నింతసణుగు. 159

వ. అట్లు గాక నామీఁదినెయ్యంబున నీవు విచారించిన తెఱంగు.
మ. వనితా నీపతితోడఁ గూడ వలతే వారేల వీరేల నీ, కని
నన్నాయనిరుద్ధుఁడున్నయెడ కెట్లైన వెలార్తినిఁ బో,యిన
నాతండుకులాభిమానఘనుఁడై యేయూరికేఁ ద్రోవయం, చనుఁ
మానించినఁ ద్రోవ నగొఱవిఁ జేయం జూచెదే క్రమ్మఱన్.
వ. మఱియు నొక్కతెఱంగు వినుమక్కుమారు నిక్కడకుం
గొని వచ్చి తన్నుం గలుపుసామర్థ్యంబు గలదేని. 162
క. కలసెదఁ బతి నతఁ డిచ్చట
మెలఁగుట మాతండ్రి విన్న మే లగునే ప్రే
వులలోన సురియఁ ద్రిప్పిన
కలపనఁ [1]బిం డైనఁ జెలిమికత్తెలు నగరే. 163
ఉ. నావుడుఁ జిత్రరేఖ వదనంబున బింకముమీఱఁ బల్కు నా
లావున నిప్డు దెత్తు నబలా విభు నింపెసలారఁ గూఁతి సం
భావన చేయవే చెలులు ప్రాణమునం బరికించునట్లు ర
హోవిధ మాచరింపు మనసౌధములందు సిగూఢభంగులన్.
వ. అనుచుం దద్దనుజేంద్రకన్యకం దనవచనచాతుర్యంబునం
గార్యంబునకు నొడంబఱచి చిత్రరేఖ యదువీరనగరంబు

---

1 బిం డైనఁ.

కుం బోయినయనంతరంబ యాబింబాధరపరితాపంబు గొంత
డింపఁబడిన యనంతరంబు 165

క. [1]వెల్లి యగువగలత్రోక్కున
నిల్లిగ్గులు గానవచ్చుహృదయములోనన్
మల్లామడి యగుమదనుఁడు
మెల్లన కూర్చుండెఁ దాల్మి మినుమినుకనఁగన్. 166

ఆ. అట్లు చిత్రరేఖ యదువీరనగరంబు
చేర నరిగి యక్కుమారవరునిఁ
బట్టి తెచ్చుతెఱఁగు భావించి మాయాబ
లంబు దప్పనొండులాగు లేమి. 167

వ. చింతించి. 168

చ. ఒకకమలాకరంబునకు నొయ్యనఁ జేరిన నందు నారదుం
డకలుషయోగనిశ్చలత నచ్యుతుఁ జిత్తమునం దలంప బా
లిక రచితప్రణామముకులీకృతపాణిపయోరుహాళిమా
లిక కుటిలాలకాలిక వలీభవదాకృతి యయ్యె నయ్యెడన్.

వ. ఇట్లు మ్రొక్కుచు వినమ్రవదన యయి యున్న యన్నలిన
లోచనతోఁ నారదుండు. 170

క. ఓరమణి నీవు వచ్చిన
కారణ మెఱిఁగింపు మనుడుఁ గడువేడుక నిం
డారినమదితోఁ ని ట్లను
నారమణీతిలక మమ్మహామునితోడన్. 171

మ బలిధ్వంసవ్రతనూజుఁడొప్పుజగతిఁ బాణుండుతత్పుత్రియై
కులదీపం బనఁగా నుషారమణి మాకుం బ్రాణమైయుండు నా

---

1 లొల్లి.

లలనారత్నము బార్వతీవరవచోలబ్ధాత్మకుండై యొకం
డలయించెం గలలోనమానసగృహైకాకారుఁడై వేడుకన్.

క. వాఁ డెవ్వఁడో యొఱుంగదు
పోఁడిమి చెడ లజ్జ గోలు పుచ్చె ననుచుఁ బూఁ
బోఁడి వగచునెడఁ జెప్పితి
వేఁడి[1]కొనఁ మగఁడు నీకు వీఁడని పిదపన్. 173

క. వరునిపొడ [2]పొట్టిఱుంగక
విరహానలశిఖలచేత వేఁగెడు చెలికి
న్వారవారఁ జిత్రపటమున
సుర నర పన్నగుల వ్రాసి చూపితి నంతన్. 174

వ. అందులోన. 175

క. అనిరుద్ధునిఁ జేపట్టెను
మును గలలోఁ గన్నరూపమునకుం జో ద్యై
యునికిఁ దెలిసి యాతనిపయి
మనోజరాగంబు మిగుల మరగించుటయున్. 176

మ. పరితాపంబునఁ బొందు నప్పాలఁతికిం బంతంబు నే నిచ్చితిం
దరుణీ తెచ్చెద సీమనోరమణుఁ జింతాభార మింతేల యం
చురహస్యంబుగ నిక్కమూరవడుఁగొంచుంబోవనాత్రోవఁగా
నరు తక్కెవ్వరు శౌరికిం బిదపఁగానం జేయు మీసంయమీ. 177

వ. అత్తెఱం గేల యను తలంపు గలదేని నవధరింపుము. 178

ఉ. బాలుఁడితండు మార్కొనిన బాణుఁడు గెల్చు మురారియైననా
భీలభుజుండు దద్దనుజు భీమబలుం బరిమార్చు నంతలో, నా

---

1 కొనిన. 2 మట్టి.

లలితాంగినిర్భయవిహారములం జరియించు వానిహ్మ, చూచ్చ
లముగాక యున్నె మనుజుండుఁదనూజయుఁ గేలిసల్పఁగన్.

వ. కావున నవశ్యంబు యుద్ధంబు సిద్ధంబు. 180

ఉ. నావుడు వామలోచనకు నారదుఁ డిట్లనుఁ గయ్యమన్నసం
భావనగన్న చందమునఁబాఱుదుఁ [1]బయ్యరమూదినై ప్రమో
దావహ మైనయీపని రయంబునఁ జేసినఁజాలుఁ దెచ్చెదం
బో వసుదేవసూను ననుబోఁటికిఁ గన్నులపండు వొప్పదే.

వ. అనిన విని చిత్రరేఖ వెండియు నొక్కతెఱంగు విన్నవించెద
నాకర్ణింపు మని యిట్లనియె. 182

క. తనమనుమనిఁ గొనిపోయిన
మనమునఁ గోపించె నేని మధుసూదనుఁ డే
మని శాప మిచ్చునో నా
కనుతలఁకున నీకుఁ జెప్ప కట పో వెఱతున్. 183

గీ. కెలనివారికి నెంతటికీడు వుట్టి
నేని తొలఁగించు హరి దన కెగ్గు చేయు
వెడఁగుఁ జెఱుపండె యెదిరి కిన్కడఁచువాఁడు
దనకుఁ దగరంబు చఱచు నెంతటిభరంబు. 184

క. మునినాథ నీవు మునుము
ట్టనె చెప్పినఁ జాలు మఱి కడంగఁడు నాపై
గినియ విని యతఁడు దర్పిత
దనుజకృతం బని రణంబు దడవ్రుం బిదపన్. 185

వ. అనుటయు నారదుండు గలహాసంపాదనవిశారదుండుగావున

---

1 ఖయ్యక దూల నై.

నమ్ముదితతో ని ట్లను నిది నీకుం బని గాదు నాచేసిన
సంవిధానంబున నీవు నిశ్చింతంబుగా ననిరుద్ధుం గొనిపొమ్ము.

మ. అనినం బొంగి లతాంగి యాదవనగర్యంతఃప్ర వేశంబు చే
సి నభోమండలహారిసౌధమయతం జెన్నారు ప్రద్యుమ్ను హ
ర్ష్మనితాంతాంతికభూమి చేరి కనకప్రాసాదమధ్యంబునం
దనిరుద్ధు న్విభవప్రసిద్ధుఁ గనియెన్ హాలామదాలంకృతున్.

సీ. లలితనూతనలతాలంకారముల మెచ్చి
మొగమిచ్చులేమావిమోక వోలెఁ
బరివారతారకాపటలంబుతో నవ్వ
దొరకొన్న పిన్నచందురుఁడు వోలెఁ
గమలినీకలికావికాసంబు లెజ్జోగి పె
[1]వ్రాలెడు తేఁటిరాచూలి వోలెఁ
సరళసౌదామనీసల్లాపముల మేను
గరుపాటుమిండ మేఘుంబు వోలెఁ

తే. నంతకంతకుఁ జిట్టింటు లంటి యంటి
చెలువలకు యౌవనము విందు చేయ నున్న
మానగుణబద్ధు మన్మథమంత్రసిద్ధు
రుచిరరసవిద్ధు నాయనిరుద్ధుఁ జూచి.

క. మును విద్యాధరసంతతి
యనఁగా వివిధంబు లగునుపాయంబుల మీ
ఱినతనమాయాబలమున
ననిరుద్ధుం బొదివె విస్మయాపాదిని యై. 189

---

1 జూటాడు; జూటాడు.

చిత్రరేఖ యుషాంతఃపురంబున కనిరుద్ధుం డెచ్చుట

చ. పొదివి నభోవిహారమునఁ బువ్వునుఁ బోలె నలంగకుండ న
మ్మదనసమానుఁ బట్టికొని మానవదానవదేవకోటికిం
గద లెఱుఁగంగనీక చని కాంచెసుషాసతిఁ జిత్రరేఖ యా
ముదితకు రాకపోక [1]లొకమూఁడుముహూర్తములయ్యె [2]ని

క. ఇది నీకోరినఫల మని [యయ్యెడన్.
సుదతికి ననిరుద్ధుఁ జెలువ చూపి యిటు లనుఁ
మది సొచ్చి నీకుఁ గూరిమి
మదికినవలరాచచుట్ట మవునో కాఁడో. 191

చ. అనుటయుఁబూర్ణచంద్రసుఖునాదటఁ జూడఁజకోరనేత్రకుం
గనుఁగొన నెమ్మనంబు శశికాంతశిలాతలమయ్యె నంతలోఁ
దనియకమున్నకన్నుఁగవతామరజోడు తెఱుంగుదాల్చెముం
చినపరితాప మంతయును జీకటితోఁ బురుడించు నత్తటిన్.

గీ. చిత్తమున బాణాన్యక చిత్రరేఖ
చేత లన్నియు నత్యంతచిత్ర మనుచు
సంతసము నొంది యనిరుద్ధు నంతిపురము
నందుఁ బెట్టించె నేకాంతమందిరమున. 193

వ. అక్కుమారుండు. 194

క. ఏమగునప పట్టికొనెనో
యేమిటికిం దెచ్చెనో యి దెక్కడిపాటో
యేమీ యెఱుఁగఁడు మది మఱి
తామసి యనువిద్య తొలుతఁ దనుఁ బొందుటయున్. 195

---

1 యొడ. 2 జూడఁగఁ.

వ. ఇట్లు మాయామోహితుం డైనప్రద్యుమ్నతనయుండు పా
న్పుపైఁ బవ్వడించి యున్నతరి నత్తెఱవ చిత్రరేఖ కిట్లనియె.

క. ఇరునెవి యొఱుఁగక యుండం
దరుణీ సుఖ మనుభవింపఁ దలఁచిన బవివే
వురకన్ను లెదుటఁ బడితిని
సరివా రెల్లిదము చేయ జాణెత నయితిన్. 197

క. జలజాత లబిండు వయినా
మెలఁకువ వెల్లినిరి యైన మేలగునే ని
ర్మలచరితుఁ డయినబౌణుం
డలుగఁడె ప్రాణముల కింతయపరాధమునన్. 198

వ. అనినం జిత్రరేఖ యిట్లనియె. 199

క. ఏ మనఁగ లాఁతివార మె
నీమన నె ట్లట్ల కాక నీరజవదనా
యేమిటికిఁ [1]దలఁకె దల్లిం
దామరయును బోలె నుండి తగవు విడుతురే. 200

వ. అనుచు సఖీజనంబులమనంబులకు రహస్యంబు వెలిపుచ్చం
దగమి దోఁపం బలికి వారిం దమతమవినోదంబుల నెప్పటి
యట్ల నిలువం బంచినయనంతరంబ. 201

చ. పడఁతి కుమారచంద్రకరపల్లవముం దనచన్నుదోయిపై
నిడి పులకించికన్నుఁగవయించుకయించుకమోడ్చి వెండియుం
జిడిముడిపాటునొనతనిచెక్కులుగ్రుక్కుచుమోవిబ్రేళులం
బుడుకుచు నుండెఁ దాల్మిగడివోయిననించుక లజ్జలావునన్.

వ. ఇట్లున్న యక్కన్నియ కన్నెజింగి చిత్రరేఖమథుమథనుమ

---

1 తలఁకె దల్లీ, తామర.

నుమనిం బొదివినమాయామోహంబు నెడలించి పరిబోధ
పరచిత్తుం జేసి యత్తరుణితో రాత్రి కడచన్నకొలంది చెప్పి
ప్రొద్దువోయెం బోయి వచ్చెద నని వీడుకొని వెడలె నా
సమయంబున. 203

చ. [1]ఒదికిలి పాన్పుపైఁ బతికి నొయ్యన కేలు దలాఁపు చేసి క
ట్టెదురుగఁగౌగిలించికొనియెత్తుచునొత్తుచుమోముమోము
తోఁ, గదియ నమర్చి పేర్చిపయిఁగా లిడినేరిమి లేనినేర్పులం
బొదలెడియూర్పులంగరువవోసినభంగిలతాంగియుండఁగన్.

వ. ప్రద్యుమ్నతనయుండు.

క. బిగువుఁజనుంగవతాఁకును
జిగురుంగెమ్మోవి మోవి చేరుటయును సూ
డిగములచేతలగడయును
మగువ కవుంగిట నొకర్తు మరగుటఁ దెలుపన్. 206

వ. కనువిచ్చు నప్పుడు. 207

అ. మెఱుఁగుఁదీవవోలె మెలఁతుక కౌఁగిట
మేలుకట్లక్రింద మేడమీఁద
రత్నదీపమధ్యరాజితం బగుతల్ప
తలమునందుఁ బొందుతన్నుఁ జూచి.

క. కలగన్న చందమో మది
కలఁగుటయో యైంద్రజాలికవినోదంబో
తెలియఁగ నేర నటంచును
దలఁచును నిజమైన నేన ధన్యుఁడ ననుచున్. 209

---

1 ఒదకిలి.

క. నాకనకప్రాసాదము
నాకొలువువిలాసినులు నాచుట్టములుఁ
లేకున్న నేమి కొఁగిట
నీకామిని యున్నఁ జాలు నెల్లచవులకున్. 210

వ. అనుచు నయ్యనిరుద్ధుండు నిద్దర లేమి నక్కామినిపొందు
నిక్కంబుగాఁ దెలిసి. 211

సీ. తెమలించి కురులొయ్యఁ దివియ [1]లే కటమున్న
కదిసినకెమ్మోవి గమిచి కమిచి
[2]వెడవెడ సోఁకి పై నడర లే కటమున్న
యలవడ్డకొఁగిట నదిమి యదిమి
వలు వెడలింపఁ [3]జే వాటు లే కటమున్న
పైకొన్నజఘనంబుఁ బ్రాఁకి ప్రాఁకి
తమకించి కొసరుపంతంబు లే కటమున్న
[4]కదిసినచిత్తంబు గరఁచి కరఁచి

తే. తుది మొదలికంటుఁ దుదికంటె మొదలు చాలఁ
జవులగను లైనరతులకుఁ జనవు లిచ్చి
పూవిలుతుచేతిజంత్రంపుబొమ్మఁ జేసె
మానినీతిలకంబుఁ గుమారవరుఁడు. 212

వ. ఇవ్విధంబున మదనకేళిం దేలి యక్కులపాలికాతిలకంబు
చేతం గలలోపలం గన్నది మొదలుగాఁ గొఁగిటిలోనున్న
ది తుదిగాఁ దనవృత్తాంతం బంతయు విని యనిరుద్ధుం
డుషాసౌభాగ్యనిరుద్ధుండయి కొన్నిదినంబులొరులెఱుంగ
కుండ వర్తించునెడ నొక్కనాఁడు. 213

---

1 క యటమున్న. 2 వెడ సోఁకినంత మై. 3 బైవాటు. 4 కరఁగిన.

క. ఆవసథశోధనమునకు
సావాసులు వచ్చి కనిరి సౌధముపై సం
భావితుఁడై దనుజసుతా
సేవితుఁడై యున్నమనుజసింహుఁ గుమారున్. 214

మ. కని యకోకమలికిం గుమారునకు సంగం బంగజాయత్తమై
యునికిక బాణునితోడఁజెప్పఁజని వారొండేమియుఁశంకలే
క సరుం డొక్కఁడు దేవ నీనగరిలోఁ గన్యాజనాంతఃపురం
బుననున్నాఁడుభవత్సుతావిభుతనిప్పాంబియ్యకొన్నాఁడవే. 215

ఉ. నావుడు రోషవహ్నివలనం బొగ రేఁగినభంగి మోమునం
గావిరి పర్వ నంగమునఁ గంపము నివ్వటిలంగ బాణుఁడ
త్యావిలచిత్తుఁడై మనుజుఁ డట్టి మదీయపురంబు చొచ్చె న
చ్చేవయ కాక నానగరు చెర్చె నిసీ మగమాట లేటికిన్. 216

క. [1]ఏ నటె నాకూఁతురి నటె
మానవుఁ డటె నగయ చొచ్చి మాకులమునకుఁ
హాని యొనరించెఁ గన్నులఁ
గానఁడు దలయొత్త రోఁత గాదే నాకున్. 217

క. మనుజాంగనలం బట్టుట
దనుజులకుం జెల్లుఁగాక దనుజాంగనలఁ
మనుజులు పట్టుటకును దొర
కొనిరే బెండులు మునింగి గుండులు దేలెన్. 218

అనిరుద్ధుం బట్ట బాణుఁడు తనకింకరులఁ బనుచుట

క. అని తనకింకరసైన్యము
ననిరుద్ధునిమీఁదఁ బనిచె నదియు భయోత్సా

---

1 ఏ నీ నటె నాకూఁతును.

దనగతిఁ బట్టుఁడు కట్టుఁడు
తునుముఁ డనునెలుంగు లడరఁ దోలెంచె వడిన్. 219

క. అప్పులుకుల కలుకలు మది
నుప్పర మెగయంగ నెసఁగె నుల్లాసము మై
నొప్పారఁగ బరిగోలల
నొప్పించిన భద్రగజము నూలొక్కన్నగతిన్. 220

వ. అక్కుమారకంఠీరవుండు. 221

క. ఆతరుణి వలదు వలదని
భీతిం దనుఁ బట్టఁ బట్టి భీకరతరని
ర్ఘాతరవసింహనాదుం
డై తత్సౌధంబు డిగ్గె నవుడు గఱిచుచున్. 222

క. ఇట్లు డిగ్గి తదంతఃపురద్వారంబున నిలిచి దారుణతరం బగు
పరిఘుంబు పుచ్చికొని. 223

మ. తనఘూర్ణధ్వనికిం గలంగఁబడుతత్తైన్యంబు దైన్యంబునం
దునుకొందంబరిఘుంబుపై విసరుచున్ దుర్వారుఁడై పైపయి
న్నునుఁగం బౌఅశరాసిముద్గరగదాముఖ్యాయుధశ్రేణిచేఁ
గినియం జేసిన వేసవిన్ రవి దివిన్ గ్రీడించుచందంబునన్.

క. మండి పదాతులఁ గొందఱఁ
జెండాడిన నున్నవారు చెడి పాఱిరి బా
ణుం డున్నయెడకు నొడళ్ళుల
నిండను నెత్తురులు గ్రమ్మ నిట్టూర్పులతోన్. 225

వ. అప్పు డద్దనుజేం ద్రుండు. 226

క. వెఱవకుఁడు పాఱకుఁడు చిం
దఱనందఱు గాకుఁ డేల ధైర్యముఁ దూలన్
మఱచితిరె కులమునుఁ గీర్తియు
బెఱుకులగతి నింత వలదు బీరము చెడఁగన్. 227

ఉ. పాఱెడుత్రోవ మీకు నలవాటుగఁ జేసినవీరుఁ డెవ్వఁడో
మీఱి యనేకయుద్ధముల మీరు జయించుట లెల్లనింతలోఁ
దీఱె ననుం గనుంగొనుఁడు ధీరతఁ దోడ్పడ రండు నాకునుం
బాఱుఁడు పాఱుఁ డంచుఁ బరిపంథుల నోర్వఁడు చాలు మీపనుల్. 228

వ. అని వారి నడకించియు నదలించియుఁ బొదుపు చేసి పోరికిఁ
బురికొల్పి మఱియు మహావీరులం బవివేవురుం బవివేవురు
గాఁ బలుదెఱంగుల మూఁకలు చేసి ప్రమథగణంబులం
గలపి పంచిన. 229

శా. నేలం గొందఱు మింటఁ గొందఱు గజానీకంబుఁగీలాలము
జ్జ్వాలంబుం బురుడింప నంచితమదోత్సాహంబు దేహంబులం
జాలం గ్రాల నిశాత హేతిలతికాసౌదామనీదామభీ
మాలంకారము బీరముం దెలుప సుద్యద్విక్రకుక్రీడతోన్. 230

వ. వచ్చి నిలు నిలు మని యదల్చి తాఁకిన. 231

క. ఒక్కనికిఁ బెక్కు మొనలకుఁ
దక్కక పో రగుట యరిది దానవబలమై
క్రిక్కిఱిసినతిమిరమునకు
స్రుక్కక యాదవకుమారసూర్యుఁడు నిలిచెన్. 232

వ. ఇట్లు నిలిచి తనచేతిపరిఘుంబు కంధరంబునం జేర్చి. 233

తే. పరిఘతోమరాదులఁ దన్నుఁ బరులు వైవ
వారివారికైదువులన వారి వైచె
మఱియుఁ దనతోంటిపరిఘుం బమర్చి చేత
నాసురారాతిసేనపై నడరె నపుడు. 234

వ. ఇట్లు. 235

శా. ఇరువదినాలుగువేవురు
వరభటులు గింకరుల నవారణఁ బోరం
బరిమార్చి విక్రమక్రమ
ధురంధరుం డయినవిజయదోహాలి మఱియున్. 236

శా. పలకయుఁ గరవాలముఁ గొని
పాలికలనం గెలనఁ జదలఁ బొదల మెఱుంగుల్
వల నొప్పారఁ బ్రచారం
బులు ముప్పదిరెండు నిండు మొనలకుఁ జూపెన్. 237

వ. ఇట్లు వివిధవిక్రమవిహారంబులకు సారంబు లగుకరవాలధా
రాప్రహారంబులఁ బరబలంబులం బొరిగడిగి యదుకుమార
కుంజరంబు పంజరంబు విడివడినసింగంబునంగంబులవణి ననుఁ
కరించుచుఁ గరటిఘటాఘాటవిఘటనంబునం జటులవలాహా
కపటలవిపాటనంబునఁ దురగపరంపరాపరాఙ్ముఖీకరణనైపు
ణంబునం దరళతరంగపాళీపలాయనప్రతివాదనంబున నిబిడ
స్యందనసందోహావిదారణంబున విచిత్రయానపాత్రవిధ్వంస
నంబున సముద్భటభటసముదాయఖండనంబునం బటువిటపి
వాటిమోటనంబునఁ బ్రచండపవమానప్రతిమానుండగుట
యుఁ దత్సైన్యంబు చాఁపకట్టునడిన నందుంగొందఱువిఱిగి
పాఱుచోసందడిమ్రందియు సంగడివారింబ్రందియు నెత్తురులు

గ్రక్కియు నిగుడ లేక చిక్కియుఁ డాఁకి పడియును దల్లడ
పడియును వ్రేళ్ళులు గఱచియు వెనుకవారికి వెఱచియుఁ గై
దువులు వైచియుఁ గ్రంతలు చూచియు బడిపాఁతఱలం ద్రె
ల్లియుఁ బలుకకు మని గిల్లియు నిండ్లు దూఱియు నెడదవ్వు
వాఱియుఁ బీనుఁగులలో డాఁగియుఁ బేరుకొన్న రేఁగియుఁ
బోరాక మరలియుఁ బోటు లేక పొరలియు నంతంత
విచ్చియు నతివలమఱుఁగు చొచ్చియు విరథు లై కోలు
కొనలేక పఱచి రప్పుడు గొందఱు నేలయొడ చాలక
నింగికిం దొలంగిన. 238

క. చెడి విఱిగినసైన్యంబుం
బొడగని బాణుండు లోన భుగభుగ మండెన్
విడువక సమిదాజ్యహుతు
లడరింపఁగఁ బఱఁగునధ్వరానలముగతిన్. 239

వ. అప్పుడు. 240

శా. కుంభిస్యందనవాజిసైనికపరిక్షోభంబు వారించుచుం
గుంభాండుండుసహస్రవాహయుతముంగోదండముఖ్యాయు
ధారంభోదగ్రముఖడ్డచక్ష్మవృతముఁ రత్నాఢ్యముంగాసుసం
రంభుండై దశనధ్వజోగ్రరథముం బ్రాంతంబునన్ నిల్పినన్. 241

ఉ. దానవనాథుఁ డారథ ముదగ్రత నెక్కి సహస్రబాహులం
బూనినశస్త్రజాలము నభోజలదంబున కింద్రచాపసం
ధానము చేయ బీరపుటదల్పులతోఁ గవచాంగుళిత్రగో
ధానికరంబుతో శరవితానముతో నెదిరించి నిల్చినన్. 242

క. కనుఁగొని చిఱున వ్వొలయఁగ
ననిరుద్ధుఁడు పూర్ణశశినిభాననుఁ డై మా
రొక్కన నరుణలోచనుం డై
దనుజుఁడు సిలు నిలువు మనుచుఁ దాఁకెం బెలుచన్. 243

వ. అప్పుడు. 244

క. ప్రాణము ఝల్లన నుష క
ల్యాణనిధిం బ్రియునిఁ జూడ నతఁడు గుఱీయునా
బాణకరనికరఖరతర
బాణంబులకుం గటాక్షబాణంబులకున్. 245

తే. తండ్రిఁ గనుఁగొన వెఱచి సౌధంబులోన
మఱుఁగుపడు నింతి పతిఁ జూడ మఱియు వెడలుఁ
జిన్నఁ బోయినమోమునో జిత్రరేఖ
తనకు వచ్చినచే టవి తల్లడిల్లు. 246

వ. అట్టియెడ బాణాసురుండు. 247

క. దనుజసుతాసురతోత్థిత
మనోజచిహ్నాభిరామమండన మగునా
యనిరుద్ధుమేను గనుఁగొని
తనుత్రరహితంబు సుకరదారణ మనుచున్. 248

క. అడిదము గొని నాతోఁ దల
పడియెడుసీపడుచుఁ జంప భరమే యని పై
నడరించె వేయిచేతుల
జడిగొనఁ గైదువులు మఱియు శరనికరములున్. 249

వ. తదవసరంబున. 250

మ. పలకక బాణపరంపరల్ జడియుచుం బ్రద్యుమ్నసూనుండు
మొక్కలుఁ డై యేనుఁగుఁ జంప నాది గొనుసింగంబు న్వి
డంబించి మఁ, డలవిభ్రాంతి నహర్పతిం జెనయుచుఁ డా
సె ఁదవంగంబు న, మ్ములచే రక్తమయంబు చేసి దిశల్
మూసెఁ సురారాతియున్. 251

క. శరములు దాఁకిన నెత్తురు
దొరిగిన సంగరవిహారదోహలి యై ని
ర్భరరోష మడర బాణుని
యరదముసకుఁ జిత్రగతుల నతఁడు గదిసినన్. 252

వ. అక్కుమాకసింహాంబుమీఁద నసురేశ్వరుండు పరిఘుపట్టిస
ముసలముద్గరప్రాస ప్రముఖంబు లగువివిధాయుధంబు లొ
క్కుమ్మడి నడరించిన నతండు చలింపక సందీప్తక్రోధుండై.

క. గగనమున కెగసి యరదము
నొగ దెగి పడవ్రేసి ఖడ్గనూత్తనగతు లొ
ప్పుగఁ దిరిగి తురగములఁ దన
మగతన మమరంగ యసురుమాఱుఁడు వ్రేసెన్. 254

ఉ. వ్రేసిన నింద్రవైరి యసువీరునిపై ముసలాసిముద్గర
ప్రాసగదాది హేతినికరంబు ముసుంగుగ వైచె నప్పు డా
యాసురసైన్య మార్చె నతఁ డంతటఁ బోక విచిత్రఖడ్గవి
న్యాసముతోరథంబు కెలనఁ మెఱుఁగై మెఱి చెందళుక్కనన్.

వ. అట్టియెడ నద్దనుజేంద్రుండు సముద్ధతక్రోధుండై శక్తివైచిన.

శా. ఘంటాటంకృతితోఁ గృతాంతలగుడాకారంబుతో దిక్కు
ల, మింట స్మంటలు గ్రమ్ముకొమ్మెఱుఁగుతో నెగ్గొన్న

యాశ్వకిపై, కొంట నేను మలంచి పట్టికొని కోకొమ్మం
చు వ్రేసెఁ వెర్వ, వెంటఁ గీజి ధరిత్రి దూలి నతఁ డ
వ్వీరుండు మూర్ఛిల్లఁగన్. 257

తే. అంతలోనన తేజినయసురనాథుఁ
జూచి కుంభాండుఁ డిట్లను శూరుఁ డైన
యతనితో నింక నీవు గట్టిదుర నిలిచి
పాడిమై నని చేసిన బ్రదుకు కలదె. 258

క. ఆయుధము దాఁకు టెఱుఁగఁడు
పాయము బలియించి తింతవడి మనల నితం
డాయతభుజుండు మ్రింగును
మాయాబలమునన కాని మడియఁడు నీచేన్. 259

వ. అనుటయు నతండు రోషదహనదందహ్యమానమానసుం
డై యొండు పాయంబు చేయ నేరక మాయ నైకొనం
దలంచి. 260

క. ఉరగము నెర గొను గరుడని
వెరవున 1నరు నణఁతు నని దివికి వెసదాఁటెన్
సరథంబుగ సధ్వజముగ
సరథ్యసాహస్రముగ ససారథికముగన్. 261

వ. ఇవ్విధంబున. 262

క. ధీరుఁడు బాణుఁ డదృశ్యా
కారుం డయి పోయి కలను గయికొని ఖడ్గ

---

1 నపు డతఁడు గగనవీథికి దాఁటెఁ.

ప్పారప్రచారపరుఁడగు
నారాయణపాత్రు నేసె నాగాస్త్రములన్. 263

వ. అయ్యస్త్రంబులచేత. 264

క. సందానదందశూకా
స్పందితసర్వాంగుఁడయినప్రద్యుమ్నసుతుం
జందనగంధులు చూచిరి
చందనధరణీరుహాంబుచందాన ననిన్. 265

వ. కట్లు పాములచేతం గట్టువడి నేల కొఱగినకుమారుం జేరి
యరదంబుమీఁదనటెక్కెంబుకామపై నొఱగి బాణుండుఁ
గుంభాండున కిట్లనియె. 266

క. పులకన్యాదూషకులం
దల గోయక యున్న నేల తగ వగు వీనిం
బొలికలనికి బలి యిమ్మని
పలికినఁ గుంభాండుఁ డసురపతి కిట్లనియెన్. 267

ఆ. కలనఁ బడినవారిఁ గయికొని [1]కొని పోయి
ప్పుండ్లనోమి మగుడఁ బుచ్చు టొప్పుఁ
బంత మడిగి మగుడ బవర మిచ్చుట యొప్పు
నించునేని దాన యేలు టొప్పు. 268

వ. వినుము చెప్పెద. 269

క. భుజగర్వ మడఁగఁ జుట్టిన
భుజగాస్త్రము లిట్టు నట్టుఁ బొరలంబడినన్

---

1 పోట్లపుం, డ్లోమిమగుడఁ బుచ్చుటొప్పుఁ బంత, మడుగ మరల బవరమిచ్చుట యొప్పుఁ గా, కించు.

గజబిజి లేదు మొగంబున
మజ బాపురె వీనిఁ బోల మగలుం గలరే. 270

గీ. వేయిచేతులవాఁడవు వివిధసమర
విజయశాలివి వై తేయవీరవరుఁడ
విట్టినీతోడఁ బోరాడ నెవ్వఁ డోపు
విక్రమక్రీడ సరిలేనివీఁడ కాక. 271

చ. ఇతనికులంబుఁ బేరు విని యేలఁ దలంచిన నేను మేలు నీ
కతిబలుఁ డైనబంటు హృదయంబున రోషము పట్టితేని వ
ధ్యతకు విధింప నేల యితఁ డాఁకకుఁ బాత్రమునీవెఱుంగవే
ప్రతినయునాజ్ఞయుందగవుఁబంతము రాజులుదప్పరెన్నఁడున్.

మ. అనినం బండులు గీటికొంచు హృదయం బల్లాడబాణాసురుం
డనఘూ నీపలు కేను దాఁటుదునె వీఁడన్యాయకార్యంబు చే
సిన సైరింపక యుంటి పంశమునకుం జేటైనయీకొలఁదే
రునిఁ గన్యాకులటాసమేతముగఁ జేర్తుం గాక కారాస్థితిన్.

బాణాసురుఁ డనిరుద్ధునిఁ జెఱసాలం బెట్టించుట

గీ. అనుచుఁ జెఱసాలవారికి నప్పగించి
యాదవకుమారుఁ గూఁతును నసురవిభుఁడు
మనసులోపల సెగ్గించి మరలి పోయె
నాత్మమందిరమునకుఁ గుంభాండుఁ గూడి. 274

క. అంత నిట హరినగరిలో
నంతఃపురకాంత లెల్ల ననిరుద్ధుని సౌ
ధాంతరమునందుఁ దడవుచుఁ
జింతించుచు నింక నేమి చేయుద మనుచున్. 275

సీ. చెందమ్మివిరులలోఁ జెందుతేనెలు వోలెఁ
గన్నుల బాష్పాంబుకణము లడర
వలుదచీఁకట్లలో వ్రాలుచుక్కలు వోలె
వేణీభరమ్ములో విరులు వ్రేలఁ
దూలుతీఁగెలవెంటఁ దూగుతేఁటులు వోలె
నసదునెన్నడుముల నారు లొలయ
[1]రావుజక్కవలఁ జేరనిచంద్రికలువోలెఁ
జన్నుల ముత్యాలసరులు పెనఁగ

తే. ముద్దుమోము లల్లార్చుచో మూఁపులందుఁ
గర్ణభూషణజాలంబు గళవళింప
మార్చిమార్చి చేతుల వ్రేళ్ళ మడఁచికొనుచు
నింక నెట్లమ్మ యంచు నయ్యింతు లేడ్వ. 276

వ. అందుఁ గొందఱు. 277

సీ. చక్కనివారిలోఁ జక్కనివాఁడు దాఁ
[2]గడుఁ బిన్నగాని వేగంబు వీడు
బంటు నొచ్చిననోరఁ బలుకండు నెఱివాది
సుఖభోగి చుట్టాలసురభి రాచ
బిడ్డ యై యుండి గబ్బిదనం బెఱుంగఁడు
గరగర నై యుండుఁ గలయ నేర్చు
నూఁపరలాఁడు గాఁ డుపకారి నవ్వు మే
లము గాని తనవారు లాఁతివా ర

---

1 కేయిజక్కవలఁ జేరిన. 2 గడుఁ బిన్నగాన వేగంబ వీఁడె.

తే. నఁడు గడాసిబంగారురత్నంపుబొమ్మ
ముంగిటినిధాన మమ్మలముద్దు దమ్మ
లన్న యీతనిఁ గనదేని కన్నతల్లి
కడుపు మసిగాదె దయ్యమ! కరుణ లేదె. 278

వ. అని మఱియుం గొందఱు. 279

సీ. అఖిలలోకాధీశుఁ డగుచక్రధరునింట
నొకకీడుమూట నేఁ డొదవె నమ్మ
బాల్యంబునంద శంబరుఁ జంపెఁ బ్రద్యుమ్నుఁ
డతనిలా వెల్లిద మయ్యె నమ్మ
[1]కీడు లే దన దేవకీదేవిబలఁగ మొ
ప్పిఁ బాలలోఁ బండ్లు పిసికి రమ్మ
యదువీరులు ప్రమత్తు లని మున్ను మెచ్చని
చుట్టాలు నగ నేగి చూపె నమ్మ

తే. చెడఁ దలంచిరి గాకేమి సిలుగు చింత
లేని యివ్వీటి కొరు లింత పూని రేని
గడచె నింక మారతిదేవికడుపు చల్ల
నగుట [2]విధి యిన్ని గలిగించె నక్కటకట. 280

క. మధుమథనక్రోధానల
మధికముగా మండ నూఁదునవ్వెంగటికిఁ
విధి యలుగక [3]మును మృత్యు
ర్ధాత్రివ్యాతాస్యపదవికోటి యలుగదే. 281

---

1 గెడలేదనఁగ. 2 విధి గన్నికలు చెసె నక్కటకట. 3 మృత్యువునకు.

సీ. అనిరుద్ధసింహాంబు నంటి చావునకుఁ ద
ప్పిన కరి హరితోడఁ బెనఁగ కున్నె
యదుపుంగవున కింత యపకార మొనరించి
దేవతావిభుఁ డైన దిగులు చొరఁడె
మురవైరినీడన మూఁడులోకంబులు
బ్రదుకంగ మన కేల పలవరింప
నద్దేవుమనుమని నద్దిరా యొటు చూతు
ననక [1]కేరడ మెవ్వఁ డలవరించె

తే. వెఱవ కోడక యొకరుండు వ్రేలఁ జూప
నెంతవాఁ డక్కుమారు నోరంత ప్రొద్దు
గలసి పాసి పోఁ జాలనికతన మనకు
నేలతలఁ గాళ్లు నిలువమి నిజము గాక. 282

ఆ. ఆసుచు నుండ లేక యార్తస్వరంబున
నేడ్చి రంతిపురమునింతు లెల్లఁ
బురజనంబు లెల్లఁ గురరీనినాదమో
యంగనారవంబొ యని తలంప. 283

వ. అట్టికొడ వీరభటులు గడురయంబునం జనుదెంచి యొక్కొ
డొక్కఁడ యనువారును నే మేమి యనువారును నెవ్వ
రెవ్వ రనువారును నిలు నిలు మనువారును బోకు పో క
నువారును నగుచుఁ గళవళించి యక్కామినులచే ననిరు
ద్ధుం డూరక యదృశ్యం డయ్యె నని యొఱింగి విస్మయం
బున. 284

---

1 కోఱడ మె.

గీ. హలధరుండును హరియు సాత్యకియు మఱియుఁ
బేరు గల దొరలందఱు బెరసి సభకు
నరిగిరి పురంబులోఁ వీరు లంతవట్టు
నెఱుఁగ సన్నాహభేరి ప్రేయించి పిదప. 285

క. ఇత్తెఱఁగున సభలోపల
దత్తఱమునఁ గూడఁబడినదర్పితసామం
తోత్తములలోన విపదుఁడు
మత్తద్విపలీల మనసు మండ నిటు లనున్. 286

చ. ఒకఁ డనిరుద్ధుఁ బాపుటకు నుల్లములో వగ లేదు నాదుసై
నికులఁదలంప కిందు రజనీసమయంబునఁ జొచ్చి యెవ్వఁడో
మకుటముదన్ని నాశిరమునూనికముం గొనిపోయెనంచు ని
ప్పుకలఁబొరల్చినట్లుమదిపొక్కెడు నెక్కుడుభంగపాటునన్. 287

క. కన్నుండఁ గంటిపాపం
గొన్నట్లు మొఱంగి బాలుఁ గొనిపోవుటకై
యన్నిచు బంధుయుతముగ
మన్నిగొనక యున్న నేటిమాటలు మనకున్. 288

క. నావుడు సాత్యకి యిట్లను
దేవా కుఱఁగటనె పెనకి తెలియఁగ వచ్చుం
జూవే చోరులఁ జారుల
చే వీటికి దవ్వు వోరు చిక్కుదు రింతన్. 289

ఆ. అనుడు దనుజవైరి యాహరుకుఁ బంచిన
నతఁడు చరులఁ బంచె నాక్షణంబ
గజతురంగరథనికాయము లెక్కిచే
యరుగుదెంచి వాక లరసి యరసి. 290

గీ. కలయఁ దిరిగిరి రైవతకం బనంగ
మఱి లతావేష్ట మన వేణుమంత మనఁగ
బుఱువంత మనంగ మహీధరముల
నంతఁ బోక యుద్యానంబులందుఁ జొచ్చి. 291

వ. అరయుచుండి రాసమయంబున సేనాపతి యగుననాదృష్టి
వెఱచి వెఱచి నారాయణున కిట్లనియె. 292

క. ఏ నొకటి విన్నవించెద
దానవకులమథన పెద్దదడవున నుండిం
బూని వినిపింపఁ గలపని
యానో కాదో విచార మది దెలియఁ దగున్. 293

క. [1]దెస చెడి మైందద్వివిదులు
నసిలోమపులోములును హయగ్రీవుండుఁ
[2]వసి మాలి సౌంభసాల్వులు
నిసుంభనరకులును జెడిరి నీఖడ్గమునన్. 294

గీ. మఱియుఁ గొందఱు నీచేత మడసి రందు
మిడి యడఁగఁ జొచ్చి తమసూడు దడవలేరు
పారిజాతంబుఁ దెచ్చుచో బ్రదికి పోయె
నిర్జరాధీశుఁ డొకరుఁడు నిన్నుఁ దాఁకి. 295

శా. నాకుంజూడ మనంబునం గుటిలుఁడై నాకేశుఁ డిబ్బాలుఁదా
నేకొంపోయినవాఁడు వాఁడు దగువాఁడే గౌతమస్త్రీరహా
స్సీ స్వీకారాదులు తచ్చరిత్రములు నాచేఁ గ్రొత్తగా నేల క
ర్ణాకర్ణిం గథలందు మున్ను వినమే నానాప్రకారంబులన్.

---

1 కస. 2 నసి మాలి.

వ. అనుటయు దనుజవైరి విచారించి నిట్టూర్పు నిగిడించి. 297

క. నాతండ్రి సురపతిపై
నేతప్పును లేదు మన మనేకవిధములఁ
దై తేయవధము చేయుట
యాతనికార్యంబ మనల నతఁడు విడుచునే. 298

299

వ. అట్లుం గాక.

గీ. ఉత్తముండు హితము చేసి యూరకుండు
మధ్యముండు హితముచేసి మాఱు వెదకు
నధముఁ డొరుచేయుహిత మైన నఁచి పుచ్చు
హితమునకు నెగ్గు చేయువాఁ డెవ్వఁ డగును. 300

క. చేసినమే లెఱుఁగుఁడు రొరు
గాసింపరు కుచ్చితంపుఁగఱిన లెఱుఁగ రి
త్యాసక్తసౌహృదులు [1]స
త్యాసీనులు సురలు వార లపకారకులే. 301

క. ఇప్పుడు నీపలికినపలు
కొప్పదు ప్రద్యుమ్నతనయు నొక్కఁ తె వలపుం
ద్రిప్పులఁ బడి కొని పోయెను
దప్పెం బుంశ్చలికి నేటితగవుం గిగవున్. 302

వ. అని చింతించుచున్న మురాంతకునకు నక్కూరు [illegible]

క. మనపని దనపని దనపని
మనపని గా నడతు మతఁడు మనము నొఁకఁడు మో
చినమో పిందఱు మోచిన
యనువున నీతోడుపడుట యతనికిఁ గీడే.

1 స, త్యాసికు లగు.

MEMORIAL LIBRARY V.R.NARLA D.P.R.I. Acc. No 304

ఉ. ఎట్టికుబుద్ధి యైనఁ దనయిష్టసహాయుని కెగ్గు చేయునే
పట్టెడుచోటుగాల్చుకొనుబాలిశుఁడుం గలఁడే సురేశ్వరుం
డట్టె యతండు నిన్నుదనుజాంతకుఁడంద్రు విరోధమేటికిన్
బుట్టెడు నిద్దఱుం ద్రిదివభూతలరక్షణ మాచరింపఁగన్. 305

క. దేవతలఁ గావ మానుష
భావంబున నవతరించి పని పూనినయా
దేవాదిదేవుఁడవు నీ
వేవిధమున వారు నీకు నిటు చేయుదురే. 306

వ. అనుటయు నచ్యుతుండు. 307

శా. గంధర్వామరయక్షరాక్షసుల కీకార్యంబు సిద్ధించునే
[1]బంధక్యాహృతుఁడైనవాఁడుదలఁపం బ్రాద్యుమ్నిదైత్యాధి
పస్కంధావారవిహారిణుల్ గులట లీచందంబు గావింతు రీ
[2]బంధు భ్రాంతివెలార్చెదఁ మనుమనిం బ్రాగ్వృత్తికిం జేర్చె

క. అనుటయు నచ్యుతుపదిఁపు [దన్.
మనంబునిలుకడకు వందిమాగధగణముల్
వినుతించినఁ గైవారము
లనర్గళంబుగఁ జెలంగె నాస్థానములోన్. 309

వ. తదనంతరంబ మున్ను వోయినచారులు. 310

ఆ. కూడి గిరులుఁ దరులుఁ గొల్లంబుఁ బల్లంబు
నరసి మిట్టఁ బుట్ట నడవిఁ దడవి
యోపి తొలలు సెలలు నోలంబుఁ గూలంబుఁ
జూచి క్రంత గ్రుంతఁ జొచ్చి వచ్చి. 311

---

1 బంధవ్యాహృతుఁ. 2 బంధ.

వ. మధుసూదనుసభామందిరద్వారంబున నిలిచి యిట్లనిరి. 312

క. తిరిగితిమి గాలి కైనం
జొరఁ గూడనిచోటు లెల్ల సూర్యమారీచుల్
పరగనిసెలవుల చూచుట
యరుదే యనిరుద్ధుఁ జూడ నలవడ దయ్యెన్. 313

తే. ఇంక నేదిక్కుఁ దడవుదు మెఱుఁగఁ జెప్పుఁ
మనుచుఁ గన్నీరు దొరుగంగ నవుడు గఱచి
కొనుచు బొమగంటు వెట్టుచుఁ గొంద అచట
నొండుపాయంబు నేరక యున్నయంత. 314

మ. చెలఁగెం దూర్యరవంబు శంఖములు మ్రోసెఁ శౌరిచిత్తం
బునం, దళుకొత్తంగఁ బ్రమోద మట్టియెడ నాదైత్యారి
యే కార్యముఁ, నిలుప న్నేరనివాఁడ యై మనుమనిం దేఁ
బోయెదఁ వార్ధిలో, పల నున్నఁ మను గొంత జాడ
యెఱిఁగింపం జాలువాఁ డెవ్వఁడో. 315

వ. అనుచుండె నాసమయంబున. 316

శా. పారావారనగాధిరాజతనయాపాంగేక్షణోదంచిత
శ్రీరాజత్పులకావళీవరతనుప్రీతిప్రకాశాంతరా
కారుణ్యామృతవర్షిభాషణవిధాకళ్యాణకల్పాకరా
దూరీభూతతరాంతరాయనివహా దుష్టాత్మశిక్షాపరా. 317

క. దోషాకరజయభూషా
దూషితనిశ్శేషితారి దురితపరాళీ
భీషణఘోషాధ్యా యశః
పోషణనిత్యాభివృద్ధ పుణ్యసమృద్ధా. 318

మాలిని.—

నిగమనివహారంగా నిత్యమానాంతరంగా
విగతజననసంగా వీతభేదప్రసంగా
ఖగహిమకరనేత్రాగౌరనీలాభ్రగాత్రా
జగదధికృతపాత్రా సమ్మదోదగ్రచరిత్రా. 319

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతం బైన శ్రీమహాభారత కథానంతరంబున శ్రీమత్పాలభాషాభూషణ సాహిత్య రసపోషణసంవిధానచక్రవర్తి సంపూర్ణకీర్తి నవీన గుణసనాథ నాచనసోమనాథ ప్రణీతం బైన యుత్తరహరి వంశంబునందుఁ బంచమాశ్వాసము.

షష్ఠాశ్వాసము

క. శ్రీకలితమోగిహృన్నా
లికాంతర్నిజనివాస లేఖాధిపసం
ధ్యాకాలమూలజపన
స్వీకారోంకారరూప హరిహరినాథా. 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

చ. తెలతెల వేగునంత నరుదెంచు నభోమణివోలె నారదుం
డలరు మొగంబుతోఁ సభ రయంబునఁజొచ్చినఁ గంసవైరియ
క్కొలువువమించియు న్మనసుగుందఁగఁ బీఠమడ్గియమ్మునిం
బలుకుల గోప్రదానమధుపర్కములంబరితృప్తుఁ జేసినన్. 3

చ. అతఁడు సితాంబరావరణ మైనమహామణిపీఠ మెక్కి య
చ్యుతు నిజసింహపీఠగతుఁ జూచిముఁరాంతకయొంతచిన్నవో
యితి మది నెంత వంత గల దీయదువీరులు నేల చాల ధీ
రతఁ దరలించి చిత్తముల రాఁజెద రన్నముఁరారి యిట్లనున్.

క. మునినాథ చెప్పఁ జిట్టలు
మనయనిరుద్ధుండు నిన్న మగువలు గొలువం
దనయింట రాత్రి నెమ్మది
నునికి గలిగెఁ బిదప నున్నయునికిన యడఁగెన్. 5

నారదుఁడు శ్రీకృష్ణున కనిరుద్ధునివృత్తాంతము చెప్పుట

ఉ. నావుమ నారదుండు యదునాయకవీరులఁ జూచి యద్భుతా
రావరణంబు చూచితిమి రాత్రి నిజం బనిరుద్ధబాణబా
ణావలిచేత నాదితిసుతాత్మజకై చెలి చిత్ర రేఖ సం
భావన నక్కుమారవరుఁ బట్టుటనయ్యుష వాని ముట్టుటన్.

క. బలివాసవులును బోలెం
దలపడి రనిరుద్ధబాణదైత్యులు వేచే
తులవాఁడు రెండుచేతుల
చెలువునిచేఁ జిక్కి మాయ చేకొని భీతిన్. 7

చ. తనచతురంగసేనలు శతంబులు వేలును గోట్లునుర్వ ధరం
బెనఁగొనఁగూల్చెవీఁడుగడు బెట్టనుచుం బెనుఁబాముకట్టునర్వ
దనువు మునుంగఁ గట్టె విసుదానపసూదనయింతభంగమే
మనుజుఁడునోర్వఁడన్నఁదరమాపరమాత్మజయాభిలాషికిన్.

చ. అని మునిచెప్పినన్వినిముఁరాంతకుఁడంతకుభంగి దైత్యులై
గినిసి ప్రయాణవస్తువులు కింకరకోటికి నప్పగింపఁబో

యిన నగి నారదుం డసుర యిచ్చటికిం బదునాల్గువేలయో
జనములనున్న వాఁడఁరుగఁజాలునెమానవలోకయానముల్.

క. గరుడనిఁ దలఁపుము పగరం
బొరిగొని కీర్తియును విజయముం గొను మనుడున్
హరి నుబ్బఁ జేసె మునిభూ
సురపుణ్యాహములతోన సుదతులసేసల్. 10

సీ. తలఁచె నాగాంతకు దానవాంతకుఁ డంత
నతఁడును దోఁచెఁ గెంపారు మేనుఁ
[1]గుంతంబు లన నొప్పుగోళ్లును భుజములు
రెండు రెండులు రెండు రెండ్లు మెఱయ
నన్ని వేదంబులు నాఱంగములతోడఁ
జదివి శ్రీవత్సాంకజలజనేత్ర
రుచి మీఱఁగా నూర్ధ్వరోమముఁ డై సమధిక
కరశాఖుఁ డై కెంపు గలుగుపాణి

తే. తలము లమరంగ గౌరునిద్ధపుఁబెలుంగు
దనర సింహాసంహాననుఁ డై తరణికోటి
దీప్తిసుముఖుఁ డై యాజానుదీర్ఘ బాహుఁ
డై తరుణసుకుమారుఁ డై హర్ష మెసఁగ. 11

వ. తదనంతరంబ. 12

క. భూతముల కాత్త యాత్తకు
భూతంబులు దాన యగువిభుం డితఁ డనఁగా
నీతం డష్టవిభూతి
ఖ్యాతి వడసెఁ బ్రీతుఁ డగుప్రజాపతిచేతన్. 13

---

1 గుంతలంబులు నొప్పుగోళ్లును.

గీ. సాధ్యులకు దేవతలకుఁ బ్రజాపతులకు
శాశ్వతుఁ డితండ యని దివ్యసంయమీంద్ర
సూతమాగధవందిసంస్తుతులు చెలఁగ
శ్రీనిభుం డాసుపర్ణునిఁ జేర వచ్చె. 14

క. దేవుఁడు సాత్యకిఁ గనుఁగొని
నావచ్చినయంతదాఁక నగరమునకు నీ
కావలి సుమ్మని సుతబల
దేవసహాయుఁ డయి వైనతేయుని నెక్కెన్. 15

క. గెలువుము బాణుని వానికిఁ
గలవారిని విజయలక్ష్మిఁ గయికొను టరుదే
కలనఁ బదాఱు మొగంబుల
మలయుదు నీవనుచుఁ జెలఁగె మాగధరవముల్. 16

{ గరుడని నెక్కి కృష్ణుండు బలభద్రప్రద్యుమ్నులతో
దండయాత్ర వెడలుట }

గీ. ఆకసంబున వేంచేయుహారికి సిద్ధ
సాధ్యచారణగంధర్వసంయమీంద్ర
వివిధసంస్తుతుల్ చెవులపండువులు చేసె
జయజయారావములతోడ సకలదిశల. 17

తోదకవృత్తములు.—జయజయ మంగళసంగతరూపా
జయజయ పావకసంభృతరూపా,
జయజయ కల్పితసాగరతాపా
జయజయ ఖండితశంకరచాపా.
జయజయ మస్తకశస్తకలాపా
జయజయ కౌస్తుభచారుకలాపా,

జయజయ కాళియసారదురాపా
జయజయ కంసన్యశంసహాకోపా.
జయజయ ధౌతవిశంకటపాపా
జయజయ మోహనిశామణిదీపా,
జయజయ పాదలసత్సరిదాపా
జయజయ విక్రమశాసితభూపా. 18

చ. జయజయ శంఖచక్రధర శార్ఙ్గగదాధర శ్రీధరాధరా
జయజయ భక్తిభావితనిశాచరఖేచరచిత్తగోచరా
జయజయ కిల్బిషాపనుద శాంతహృదాస్పద చిత్తసమ్మదా
జయజయ భూతభావన ప్రజాకలితావన లోకపావనా. 19

మ. జయ నారాయణ పుండరీకనయనా శార్ఙ్గి జగన్నాయకా
జయ పీతాంబర భక్తవత్సల విరించస్తోత్ర పాత్ర క్రియా
జయ జంభారివిరోధివిక్రమకథాశ్లాఘావిధూతక్రమా
జయ గోవింద ముకుంద మందరధరా శౌరీ మురారీ హరీ.

వ. అని యివ్విధంబునవవ్వుదవ్వుల నివ్వటిల్లుదివ్యలజయజయా
శీర్వచనంబులు దుర్వాసదుర్వగర్వంబు నిర్వహింపం జేయ
నజేయవిక్రమధురంధరుం డయినవిశ్వంభరుండు. 21

క. హరితేజము హరికాంతియు
హరివిభవము హరిభయంకరాకృతి హరివే
గిరము హరివిక్రమంబును
హరి యనుపేరిటికి లక్ష్మి నాపాదింపన్. 22

చ. గరుడనికాంతికిఁ హరి పొగడ్త యొనర్చు నిజప్రభాపరం
పర పరగించురూపము గృపానిధి గైకొని యొప్పె నప్పుడో

నరవరచంద్ర నాఁటిజతనంబు మనంబున నాఁటి నేఁటికిఁ
బొరిఁ బొరిఁ దృప్తి లేదు ననుబోఁటికి వేఱితలంపు లేటికిన్.

వ. ఇట్లు దివ్యరూపధరుండై. 24

క. విలు నమ్ము సంకుఁ జక్రముఁ
బలకయుఁ గౌమోదకంబుఁ బాశము గదయుం
గల యెనిమిదిచేతుల దాఁ
పల వలపలఁ దాల్చి శౌరి బాణునియనికై. 25

చ. పడగలు వేయి చేసి బలభద్రునికిఁ హరి పాఁపలాగుతో
నొడలును వేయిరూపముల నొప్పఁగ నప్పుడు వైనతేయుఁడై
విడిసిన వేయిశృంగముల వెండినగంబును నంజనాద్రియుం
దడఁబడఁజేసి రిద్ధయు నుదంచిత భానుయుగంబుచాడ్పునన్.

శా. ఉదయద్విక్రమకేళికిం గలన నుద్యోగించువాఁడైన యా
ప్రద్యుమ్నుండు సనత్కుమారతనుఁడై భాసిల్లెనమ్ముద్వ్యర
మాదవ్యల్లీల ధరించి దాఁటెను గరుత్మంతుండు విద్యాధరీ
పద్యావిద్యదనర్ఘ్యానిలదురాపస్వర్గమార్గంబునన్. 27

వ. ఇట్లు పన్నగారి నగారినగరిపోరువు తెరువునం జనునప్పుడు
చప్పుడుచే తెక్కలమొక్కలంబుచే రేకులవీకులచే గగన
గంగాభంగంబుల భంగంబులకు నెలవు లవురవంబుల జవం
బుల లవంబులం దెలుప నవ్వినతాతనయుండు తనతమ్ముఁ
డగుటం దెలుప నిలుపరాక పరాకయినయయనూరుండు
రెండుకరంబుల సురంబులావునం బగ్గంబు లగ్గలంబులుగాఁ
గుదియింప నది యింపక వ్వెరవున సరకుగొనక యణ
కలు వైచిన పచ్చమావులయొచ్చె మావల నీవలఁ
గావలి నడచుమాతరుండు కఠోరవచనంబు లాడినఁ

బింగళుం డంగలార్చినదండుండు దండించినం జక్రంబడమిఁ
దనయెడమిఁ దానడిమిఁదడిమి నిజంబుగా రవి గారవించి
గోచరు లగుఖేచరుల నడిత్రోవం ద్రోవక ననువు చెల్లింప
నిలింపదంపతులనగవులు చలింప నప్సాలుఁగు తేనిగఱులనెఱు
లలోఁ జిక్కిన చుక్కలు లెక్కలు గడవం బొడవునసుండి
పడి పొడవడంగి వడివడి జడివడం గడివోయినవీరుల
సురలించుసురతరువులశాఖలరేఖ లెఱుకలకుం గఱపన(త్తెఱు
పిన)ప్పు డప్పత్రిపతిపత్త్రివైచిత్రి చూచి వెఱపున మై
మఱపునఁ బఱపనేరక యూరకయున్న యన్నభోగమనుల
విమానంబులు చిందఱవందఱ లయి ఘంటలు వెంటలు
గొన రాలియుఁ బడగ లెడ గలుగఁ బడలు వడియునుం
దల్పంబులు శిల్పంబులం బాసియుం దలుపులు వెలుపలం
గెడసియుఁ జెంచులయంచులమించులు మంచు లయ్యనుం
జెదర మఱీయుఁ గాకోదరవిదారి యాకసం బెల్లఁ బెల్లగిల
దిశలు దుర్దశంబులుగ నిర్జరులు జర్జరులుగా మేఘుంబులు
మోఘుంబులుగాఁ గిన్నరులు గన్నరులుగా భూతంబులు
భీతంబులుగా రయంబుగండరువును జయంబుబండరువును
సయి యరుగు నట్టియెడ రేవతీరమణుండు రుక్మిణీరమణు
నితో ని ట్లనియె. 28

సీ. బాలార్కబింబంబు పరగించి రేయెండ
మనమీఁదఁ జల్లినమాయ లేదు
కొంతంబు మెఱుఁగులు గుప్పించి మెఱుఁగులు
మనమీఁదఁ [1]జిలికిఁమహిమ లేదు

---

1 బొలసిన.

హారజటామండలం బడరించి క్రొమ్మించు
మునమీఁదఁ జిమ్మినమమత లేదు
కమలభవాండంబు గదలించి సలిలంబు
మనమీఁద ముంచినమహిమ లేదు

ఆ. పసుపునిగ్గు వోలెఁ బ్రద్యుమ్ననకు నాకు
సీకుఁ జాయ మేన నివ్వటిల్లెఁ
గనకభూధరంబుఁ గదిసినవారమో
కాక వేఱె తెఱఁగొ కమలనాభ. 29

చ. అనుడుఁ బ్రలంబవైరికి మురాంతకుఁ డిట్లను నిగ్గిరిప్రజం
బునగరంబు గాచికొని యాహవనీయము మండుచుండు న
య్యనలముచాయఁ జూవె మన మందఱము న్వరవర్ణినీఘున
స్తనవరవర్ణినీమ్యతికిఁ దావల మైతిమి ప్రీతి మీఱఁగన్. 30

శ. నావుడు నీలాంబరుఁ డ
ద్దేవునితో దీని కెయ్యది యుపాయంబో
నీ వెఱుఁగుదేని వేగమ
కావింపుము ప్రతివిధానకరణం బనినన్. 31

మ. వినతానందనుఁ బ్రీతిఁ జూచి పలికె న్విశ్వంభరుం డిప్పు డీ
యనలం బార్పు మనంతరక్రియ నిరాయాసంబునం జేత నా
పని యన్నఁ గరుడండు రెండెఱఁకలఁ భాగీరథీవారిఁ గై
కొనియయ్యాహవనీయమాఱుగురిసెంగోలాహలోత్పాదియై. 32

క. నరనాథ యపుడు నీలాం
బరుఁడును బీతాంబరుండుఁ బ్రద్యుమ్నుఁడు ము
ప్పురు మూఁడుజగంబులుఁ జా
లరె సాధింప నని నాతలంపువఁ దోఁచెన్. 33

వ. తదనంతరంబ. 34

తు. దహనం బాఁటుడుఁ బట్టినాథుఁడు మహోత్సాహోత్తరం
హస్తినూ,రహంఁ జై సాగిన నాగిరివ్రజములో రుద్రాజ్ఞఁ
దద్రాజధా, ని హితాపాదకు లైనయయ్యనుచరాగ్నిశ్రేష్ఠు
లొం డొండ దఁ,స్సహారోషావృతచిత్తు లై దశదిశాజాజ్వ
ల్యమానాంగు లై. 35

వ. తమలోన. 36

ఉ ఎక్కఁడివారొకో గరుడుఁ డెక్కుడుగాఁ గలవారు వీరపో
యెక్కుడువారు లోకుల కనేకవిభాకరభీకరాకృతుల్
ముక్కుటమూఁపురిక్కడకు మొక్కలు లై యరుదెంచిరంచుఁ బే
రుక్కునయాదవత్రయరణోద్భటు లై చటు లై కవిక్రముల్. 37

వ. పురారియనుచరాగ్నులు పరాక్రమించుసమయంబున. 38

క. దానవుఁ డొకఁడు మనోజవుఁ
డానెఱి విని బాణుచేత నారణము లెఱుం
గేసు విన వలతుఁ గనుఁగొను
మా నా కెఱిఁగిం తనుఁడు సమాలోకించెన్. 39

గీ. మంటజోదుల కలనఁ గల్మాషకుసుమ
దహనతృషితమహాబలతపను లనఁగ
నుద్భటులు స్వాధికారాశ్రయులు మురారి
తోడఁ దలపడి యేగురుఁ దొలఁగి చనిరి. 40

వ. మఱియును. 41

కృష్ణుఁడు గిరివ్రజపురరక్షకు లగునగ్నుల గెలుచుట

క. పోరిరి మురారితో రణ
పారంగతు లయి పతంగపటహస్వర్ణాం

గారభ్రిములు స్వాహా
కారాశ్రయు లేవు రనలకాయు లజేయుల్. 42

క. అహతము లయి జ్యోతిష్టో
మహావిర్భగములు రెండు [1]మంటలు వపుష
స్మహిమ మయి నడవ నడుమను
సహాయుఁ డయి యంగిరుఁ డనుసంయమి నడచెన్. 43

చ. అరదముపై నుదగ్రుఁ డగునంగిరసుం గని నెమ్మొగంబునఁ
దరహాసితంబు చెన్నెసఁగ దానవసూదనుఁ డల్ల ని ట్లనున్
మరలు మునీంద్ర నీకు వసమా యసమాయుధకేళి గేలికిం
దరమె మదీయసాయకవితానము మానము గోలు పుచ్చదే. 44

మ. అనుడుం గోపము రూపమున్ బడిసిన ట్లమ్మౌనినాథుండు మో
మొనినారాయణు ప్రాణముల్ రణములోఁ గోడాడఁ జూడంజ
నార్దనుఁ డాశూలము నర్ధచంద్రవిశిఖవ్రాతాహతిం ద్రుంచి
య, మ్మునిపక్షంబు మహాస్త్రహాసుఁ కీరదసృఙ్ముద్రాతిరాద్రం
బుగాన్. 45

శా. స్థూణాకల్పనిశాతబాణనిహతిం దూలించి సోలించినం
బ్రాణత్రాణపరాయణుల్ హతవహుల్ బ్రహ్మత్మజుల్ నల్వుర
బ్బాణుం డున్నెడకుం గళేబరముఁ జూపం దెచ్చిరాలోడిత
క్షోణీభాగపరాగధూసరపరిక్షుణ్ణాంగశృంగారమున్. 46

క. [2]అంగిరుఁడు పెల్లగిల్లిన
సంగరజయ మమరఁ బాంచజన్యముఁ బూరిం
చెం గంసవైరి ముందటి
మ్రింగినశశి నుమియునీల మేఘుమ పోలెన్. 47

---

1 మంటల పురుషుల్. 2 అంగిరసుఁడు పెల్లగిలిన.

చ. భయరసమగ్నులం బ్రథనభగ్నుల దుర్భరదైన్యభగ్నుల
నయనవిలగ్నుల న్వివసనాయితనిర్వృతనగ్నుల బరా
జయపరినిగ్నులం బ్రణతిసారవలగ్నుల నగ్నులం బిలే
శయశయనుండు చూచి నడ సాగె గిరివ్రజరాజథానికిన్.

మ. బలివిధ్వంసనుఁడుం బ్రలంబరిపుఁడుం బ్రద్యుమ్నుఁడుఁ శంఖ
ములో, పెలుచం బట్టిరి పన్న గాంతకగరుత్పేటీస్ఫుటూరావ
ముఁ, గలసెం దచ్చతురర్ణవీరవసపక్షధ్వాన మవ్వీటిలో
పలఁ గోలాహలదోహలంబయిగత ప్రాణుండు బొటుండనన్.

వ. అట్టియెడ మిట్టిపడి గిరివ్రజంబు గజిబిజించినచందంబున గిరి
వ్రజంబు గజిబిజి భజించెఁ దదనంతరంబద్దై తేయపతిపదాతి
వ్రాతం బనోశ్వసైన్యసన్నాహంబులు దేహంబులయుల్లా
సంబులు రోసంబులమోసంబుల నోసరింప నిలింపారి పారిష
దపరంపరాపరస్పరశంఖనాదంబుల మోదంబులు నలుమ
డింపఁ జలము డింపక యంపకట్టలు తిట్టలు గొనం బేర్చియు
నార్చియు నట్లు పలుగోట్లం గూర్చియు నేర్చియుఁ దరవరుల
వెరవరుల కిచ్చియు మెచ్చియుఁ గొంతంబును పంతంబు
లతోఁ బట్టియుఁ దట్టియు నత్తళంబుల కత్తళంబులవారిచేఁ
బోరించియు సారించియుఁ బరశువులు పరశూరుల కొసం
గియుఁ నెసంగియుఁ జక్రంబులు వక్రంబులు వలుకక సవరిం
చియు విపరించియు బల్లెమ్ములు బెల్లెమ్ముల విఱువ నసు
ర్చియుఁ జెమర్చియు సెలకట్టియలు నెలకట్టియల నిలిపియుఁ
దెలిపియు నడిదంబులు బెడిదంబులుగఁ గదలించియు ముద
లించియు కూలంబుల మేలంబులం జూపియు మోపియు
గదలు జోదలు మెచ్చం బాటించియుఁ దాటించియు పరి

యలు పరియలు గొన వైచియుఁ ద్రోచియు ముప్పిళ్లు
నప్పిళ్లు వదలకయుఁ గదలకయుఁ గఠారువులు వఠారుల
కొప్పించియుఁ దప్పించియుఁ బిడియమ్ముల గడియమ్ములం
బన్నియు నెన్నియు భేరీభాంకారంబుల దూరంబుల వారిం
చియు వేరించియుఁ జిందంబు లందంబులుగా మొరయిం
చియు బెరయించియు గజంబులకు ధ్వజంబు లెత్తించియు
జొత్తించియు హయంబులకు జయంబు లాశీర్వడించియు
ముడించియు స్యందనంబులకు వందనంబులు జేసియు డాసి
యుఁ గాలుబలంబులకు మేలుబలంబు లెక్కించియు నిక్కిం
చియు సవరణల సవరణ లక్షణాబు లక్షణంబునం బొడమం
గడమ వడనికింక రానీకంబునుం గింకరలోకంబును యక్ష
రాక్షసదానవగణంబులు గణంబు లై యొయ్యి కదసి నడవ
నారాయణుం డాఁకె నయ్యవసరంబున. 50

క. ద్వారదంబులు నరదంబులు
హారులు నరులు నిక్కు నుక్కు నలవు న్నెలవుం
బురుడున గరుడున కలుకలు
బెరయ నెరయ శౌరి సీరిఁ బిలుచుక బెలుచన్. 51

శా. ధారాస్ఫారకృపాణబాణపటలీధారాహతిం దచ్ఛతు
[1]ర్ధారిశ్రోణితఫాణితద్రవసిపీతప్రీతు లై తన్నుఁ జె
న్నారం బన్నగయక్షరాక్షసు లమర్త్యవ్రాతచేతస్స్ఫురత్
స్ఫారస్ఫోరవిహారఘోరనటనారూఢాటస్ఫుటాటోపు లై. 52

క. తమనలువురరుధిరంబును
సమరంబునఁ గ్రోలు బాణసైనికుల భుజం

---

1 ర్థిరీశ్రోణితఫాణితద్రవసపీతిప్రీతులై తన్నుఁజె.

గమయక్షరాక్షసులఁ గని
రమారమణుఁ బిలిచి నిలిచి రాముం డనియెన్. 53

క. ఆలంబులోన రక్కస
మేలంబులు గలవె మనలమేనులరుధిరం
బేలా క్రోలఁగ నిచ్చెదు
బేలా భూతములఁ బఱపు భీతంబులు గాన్. 54

వ. అనుటయుఁ బాంచజన్యధరుండుఁ దత్తై నన్యంబు దైన్యంబు
నొందింపం దలంచి యాగ్నేయాస్త్రంబు ప్రయోగించిన. 55

మ. అసురారాతిశరాసనాకరణిజ మై యాగ్నేయబాణంబు బా
ణసురారాతిపతాకినీస్ఫురదరణ్యానిం [1]భృతాశాశాట
శ్వాసనానేకపకర్ణతాళపవనవ్యాఖ్యాతసఖ్యంబ యై
భసితాకారత నొందఁజేసె హలి యుబ్బం బెల్లగిల్లం దిశల్. 56

వ. ఇవ్విధంబున నవ్విధంబునం జిందఱవందఱ లై యనీకంబు
లనేకంబులు పొడవడంగి నిక్కినభయంబునం దక్కినరయం
బునం గలబలంబులు గళవళించి మగిడి నిగిడి నగరంబు
చొచ్చిన వెనువెంట నంటం దటేమి వైనతేయుం డజేయుం
డయి తోడన చొచ్చె నట్టియెడ. 57

క. నానావిధాయుధంబును
నానావిధసైన్యరవము నానావిధభ
ద్రానేకపఘోటకరథ
సైనికమును నైనప్రమథసైన్యము దోఁచెన్. 58

చ. పలకలునొడ్డనంబులును బాసటచేయఁగఁ గత్తిగొంతముల్
బలుసబళంబులు న్వెనుకఁ బన్నిన విండ్లవారు పైపయిం

---

1 బతాకావళీ.

దలముగఁ దోఁప వారువపుఁదండమునేనికపిండు దేరుమూఁ
కలుఁ బరిపాటిమై సమరకౌతుక హేతుక మై చెలంగఁగన్.

సీ. నిస్సాణములమ్రోఁత నింగి ముట్టి మురారి
పాంచజన్యముతోడ బాదరింపఁ
గరులతొండములసంగడి నిక్కి తాలాంకు
వలుఁదనాఁగటితోడ వక్కలింపఁ
దురగఖురోద్ధూతధూళి దిక్కులఁ బ్రాఁకి
భుజగారిఱెక్కలఁ బూజ సేయఁ
గరవాలరుచులు భాస్కరకరంబులఁ ద్రోచి
ప్రద్యుమ్నశరములఁ బంత మడుగఁ

తే. నరదములు గాల్బలంబుల కడ్డ మైనఁ
గ్రింద మీఁదనుదెరువు లై క్రిక్కిఱియఁగ
డెక్కెములుఁ గొంతములు జల్లెడెలు మలంగఁ
బ్రమథ్దై తేయసైన్యంబు బయలు మెఱసె. 60

క. మున్నాకసమున సేనలు
పన్ని హరిశరాగ్ని చేత భస్మిత మగుటం
గన్నారఁ జూచి మఱీయును
సన్నాహముతోడ నడిచె సైన్యము ధరణిన్. 61

వ. అట్లున్న సేనలం గనుంగొని నీలాంబరుండు పీతాంబరున
కిట్లనియె. 62

ఉ. ఈచతురంగసేనపయి నెక్కుడువేడుక నిక్కి నామదిం
జూచెదవా యొకింతపడి శూరులఁ దేరులతోడి వ్రేసి వే
లాచలవీచు లట్లు కరుల హరుల గదియించి నుగ్గుగా
వైచెద వైజయంతువిలు వంచెద బాణనిలజ్జ చించెదన్.

వ. అనుటయు విశ్వంభరుండు. 64

శా. నాచిత్తంబున నిత్తెఱంగె పొడమెఁ నాగారి మున్నైనచనం
బ్రాచీదిఙ్ముఖుఁ డైననాకుసరసం బ్రద్యమ్నుఁడు న్నీవు హే
లాచాతుర్యము దాపలఁ వలపలఁ లావై పచారింప థా
త్రీచారంబున మోహరింతము పురారిం జేర లేఁ డిమ్మెయిన్.

వ. అనుటయుం బతంగపతి వసుమతికి నవతరించి వసుదేవ
సుతునితలంపున కనుగుణంబుగ నడచి కడచి ముంగిలి యై
జంగిలివెలుచుగోపాలుపోలికిం బ్రతిబలంబులం గదలించియు
నదలించియుఁ గడంగి యాటడంగి తాళఫలంబులు డులుచు
పెలుచనం బొదివి పెల్లొదివి హస్తికులమస్తకంబుల ధర
నురలించియుఁ బొరలించియు ముంచి మెయివెంచి మించిన
తురగదళంబులం బొలియించియు నలియించియు నరదం
బులు చెక్కలు వాయ తెక్కల విద్రిచియు న్రచియుఁ
జేరెలమిం దలపడినవీరుల నారెలం జీకి నారులు వోసినట్లు
చేసియు మెండుకొని యున్నశుండాలంబులతొండంబులు
వట్టికొని గుండెలు వగులం దన్నియుఁ గడిమిఁ గడచన్న
పన్నగ యక్షరాక్షసులఁ బెడచేత వ్రేసియు డాసియుఁ
బాసియు లాసియు వాసి చెడక కలకలంబులు సేయుపల
కలవారి నుంగుటంబుల నింగికిం జిమ్మియు పటిపటిగా నఖం
బుల వ్రచ్చియు విచ్చియుఁ జొచ్చియుఁ బెచ్చు పెరిగి
పచ్చిచేతాంళంబులం బాతాళంబు సొర నడిచియుఁ బిడిచి
వైచినచందంబున మడఁచి త్రోచియు సరసాన బెరసినం
గసాన నొరసిన వెరవు చేసియు గేడించినఁ గూడించి
యడంచియుఁ బెల్లగిల్లిన మల్లడి గొలిపియు ననేకప్రకారం

బులం జీకాకు పఱిచె నట్టియొడ. 66

శా. ఈషాదండము సీరతుండమునని క హేరాళమై మూఁకలా
ఘోషింపంగ విహంగమాధిపనఖాంకూరంబు ధీరంబుగా
శేషాహిం గొనివచ్చి నొచ్చిరిపులం జెండాట సూచింపఁగా
రోషోద్రేకముఁజూపుచుండె బలభద్రుం డుల్లసద్రౌద్రుఁడై. 67

ఉ. నాఁగలి సాఁచుచుం దిగుచు నాగరథాశ్వభటావళిం గదక్
జాఁగరగొన్నజక్కులఁ బిశాచిక లాచిఱుసుగ్గు[1] లెక్కఁకై
రేఁగినచోట్లనుం దెలుపు రెండునుమూఁడునునాలుగైదుగాఁ
గౌఁగిటఁగొమ్ములున్నొగలుఁగాళ్ళులవ్రేళ్ళులుఁబట్టిచూపుచున్.

శా. ద్యుమ్నంబు న్నికషంబు వోలెఁ బగఱిక దోఃఖడ్గమఁక
రాయఁబ్ర,ద్యుమ్నం డాహవకేళి సేయునెడఁ దోడ్తో
భూతముల్ ప్రీతితో,నామ్నాయాగతభూతమాంసములు
చేయారంగ[2]ఁ గూర్చుక వెఱక, నిమ్నోత్తానతలంబులో
కఁ మొగిగా నిండా[3]ర బండారమున్. 69

శా. ప్రద్యుమ్నప్రచరంబు లాబలములం బైపై నివారింపఁగా
విద్యుద్ధామపురస్సరాంబుధర మై విస్ఫారముం బాంచజ
న్యోద్యద్ధ్వానముగర్జితంబులుగ దైత్యుల్ భీతిఁ జక్రాంగచం
చదాస్యనంబునఁ బెల్లగిల్ల వెలిచెం జక్రాయుధుం డుద్ధతిన్.

చ. నలుగురచేత నిత్తెఱఁగున న్నఖలాంగలసాయకాంబకా
ద్యలఘుమహాయుధప్రహత మై దితిజాధిపసేన పాఱినఁ
జలజదళాక్షుఁడో త్తెజలజప్రతిమాన్యము బాహుమధ్యసం
చలదుపగూహనాకలితసాగరకన్యముఁ బాంచజన్యమున్. 71

---

1 వేఱుచో. 2 మార్చుక. 3 రు...ముల్.

శివజ్వరము వచ్చి బలరాముని దాఁకుట

ఉ. అట్టియెడం గడంగి ప్రమథాధిపుపంపున సీరపాణికిం
గట్టెదుర న్మహాజ్వరముగాళ్లుశిరంబులుమూఁడుమూఁడుగా
ముట్టినతేవ నిక్కముగమూఁపులుమూఁడయివచ్చితాఁకిము
చ్చుట్టును బాఱి యార్చె నతిఘోరతమైభసితాయుధస్థితిన్.

చ. తటిమి సహస్ర మేఘములు దాఁకి పరాక్రమకేళిచూపఁ బై
నుటిమినభంగినార్చి వినుమోరి హలాయుధ బుద్ధిహీన యి
ట్లైజోఁగియెటేంగి నన్నుఁ గినియించితి ప్రాణముతోడ నింక నె
ట్లైఱుగునఁ బోయె దీమదము ద్రెవ్వఁగఁ జెక్కుదు మేను
నొక్కుదున్. 73

క. గదరాజ నేను నీవును
గదరాజపు నిలువు నిలువు కాని మ్రానుచుం
బొదు లైనబొణవృష్టుల
గదునిమునంబునకు వెఱపు గఱపుచు నడచెన్. 74

మ. బలభద్రుండును వేయిమండలము లొప్పం గ్రమ్మఱన్వేగముం
బలముం గాంచిమహాజ్వరం బెడమచే భస్మంబుమం త్రించిపైఁ
జిక్కింపంగ నొకింత సోఁకెను రమాశేషంబు బంగారుగు
బ్బలియందొక్కెడఁ జిందినం దరికొనెఁ భస్మావశేషంబుగాన్.

వ. ఇవ్విధంబున నమ్మేరునగంబునం దొక్కమోరు నీ ఱగుటయుం దదనంతరంబ. 76

క. బలదేవుమేను సోఁకిన
వెలిమిడిచే వేఁకి సఱచి విటతాటముగా
నిలుగుటతో ములుగుటతో
నలమటతో నావులింత లంతంతకుఁ గాన్. 77

క. జడనుం దాపము నిద్రయు
నిడువెండ్రుకతోడ నెగయునిట్టూర్పులు సం
దడి గొని వడి గొని మదిలోఁ
జిడిముడి పడి కన్నుఁగవయుఁ జిడిముడి వడఁగాన్. 78

వ. తదవసరంబున గదుండు సగదుండయి గదాధరున కిట్లనియె.

క. ఓకృష్ణ కృష్ణ చిక్కితిఁ
జేకొను మభయంబు నాకుఁ జేయుము నాతం
త్రీ కాలఁ దొడఁగె నొడ లిదె
లోకాధిప నీకృపాబ్ధిలో ముంపఁ గదే. 80

క. నావుడుఁ గడురయమున వసు
దేవతనూభవుఁడు రేవతీరమణుని సం
భావనఁ గౌఁగిటఁ జేర్చిన
నావిర్భూతజ్వరాపహరణం బయ్యెన్. 81

వ. ఇవ్విధంబున. 82

శా. రాకాచంద్రికఁ దేల్చినట్లు ఘనసారంబుం బయిం గూర్చిన
ట్లాకాశాపగనీర వ్రాల్చినటు లాత్మానందయోగామృతం
బేకాంతస్థితిఁ గ్రోల్చినట్లు హరిచే నింపారునాలింగన
స్వీకారంబున శీతలాంగధరుఁడై సీరాయుధుండుండఁగన్. 83

క. ఉభయగదమధ్యమునఁ గై
టభమర్దనుఁ డుండి యచ్చట రణమున్కై
యభిముఖునిఁ జేసె నొక్కని
విభు నొక్కనిఁ జేరి వింత వేడుక చూపన్. 84

క. బాహు వెత్తి చటిల్లనఁ బరిఘవించి
దేవదేవుఁడు పలుకు నత్తెవులు పెనిఁ

దఱిమి నీశక్తియెంత యంతయును నేఁడు
నెఱిపుమీ యని గర్వంబు నింగి ముట్ట 85

క. ఆమాటలు విని రోగ
గ్రామణి గోపించి కుడికరంబుల రెంటఁ
డామోదరునురమఁపయిఁ
వేమఱు మిడుఁగుఱులతోడివెలిమిడి చల్లెన్. 86

వ. ఇట్లు చల్లుటయును. 87

ఉ. మంజ్వభిరామజైత్రమగుమూఢవుగాత్రముదైన్యపాత్రమై
సంజ్వర మొందఁగఁధరవెసం దనచేతులు మూఁడునెత్తివే
సెం జ్వరుఁ డంతఁ బోక తులసీవనమాలికపచ్చ గంద మం
టం జ్వలనంబు రాఁబిడికిటం బొడిచెం దదురఃకవాటమున్.

వ. ఇట్లు వ్రేటునుం బోటునుం జూపి మఱియును. 89

చ. అదరులు వాఱ నూఁదికొని హస్తయుగంబునఁ గంసవైరిఁగ
ట్టెదుర నురంబు వ్రేసి పెరయూఁగగతిం గఱచె న్మురాంతకుం
డది చిఱునవ్వునం దెగడి యాననముం జదియంగ మోఁదినఁ
జెదరక వ్రేటుపాటు నెడఁపెట్టిగదంబుమదంబు చూపఁగన్.

శా. వైతేయారిఘనంబు గర్జిలి భుజాదండాహతిం జూపి య
త్యాతంకం బగురౌద్రతాపమును మూర్ధాధిత్యకఁముట్టిని
ర్ఘాతవ్రాతమువైచి నొంచె [1]నిటుప్రారంభించె ఘోరాభిసం
పాతం బష్టభుజత్రిబాహుల కపూర్వాస్త్రపాత్రంబుగన్.

గీ. పురుషసింహంబు లిమ్మెయిఁ బోరి ముప్పి
ఘట్టనంబుల నదలించుదట్టనలకు

---

1 నటనప్రారంభఘోరాజిసం, వ్రాతం బైనభుజత్రిబాహుల.

వెక్కసంబుగ నిర్జరుల్ వెఱచి యింత
వలదు వల దంచు నించుకపడిఁ దలంక. 92

క. సరి సరి ముహూర్తమాత్రం
బరితో హరి పెనఁగి చంప ననువు గని భుజా
పరిఘముల నొక్కిఁ గనకా
భరణంబులతోడ వానిబరులు నొగ్గులన్. 93

తే. జ్వారుఁడు మృత్యుఁ డయ్యో నని భుజావలయమున ని
మీలితాక్షుఁ డైయున్న యమ్మేటిమగని
నెత్తి యల్లంత వైచిన నెగసి వచ్చి
లోకనాథునిహృదయంబులోను చొచ్చె. 94

వ. అట్టియెడ ముకుందుండు. 95

క. గడగడ వడఁకెడు మేన
న్నిడువెండ్రుక వెట్టి నెదుర నిదుర చలింప
మెడ మడఁచు నావలించుం
దడఁబడుఁ బడఁబోవు నిలుచు ధరఁ గూర్చుండున్. 96

వ. అట్లు గూర్చుండి. 97

కృష్ణుఁడు తన్నుఁదాకిన శివజ్వరముపై విష్ణుజ్వరమును బనుచుట

ము. తనలోఁజొచ్చినశాంకరజ్వరముపై దండెత్తఁ గల్పించె న
ద్దనుజారాతి ప్రతిజ్వరంబునది యాత్తస్వామిడెందంబులోఁ
గని హస్తాంఘ్రిశిరస్త్రయాన్వితుని నాకర్షించి హర్షించెఁ గే
లునుమస్తంబులుఁగాళులుందనకు నాల్గున్నాల్గునాల్గుందగన్.

వ. ఇట్లు వైష్ణవజ్వరంబు నిజతేజఃప్రభావంబున శాంకరజ్వరం
బుం బుండరీకాక్షుఁడెందంబున నుండ నీక వెలికి వెడలించి.

శా. సాహాయ్యం బఖిలాయుధంబులు నిజస్వామిప్రభావంబునఁ

బాహాదండములందుఁ జేయుఁ గలిగెఁ బ్రత్యర్థికిఁ భస్మస
న్నాహం బాయుధహీనతం దెలుప విన్నాణంబు గైకోలుగా
నూహింపం గదిసెఁ హరిజ్వరముపై నుగ్రజ్వరం బుద్ధతిన్.

గీ. అటు గదిసి మూఁడుచేతుల నడిచి మగుడ
నతఁడు ప్రేసిన వాపోవు నవసరమున
మదనరిపుబంటు మందులమారి మఱియు
విష్ణుకింకరు వెజ్జును వీపుఁ గఱచె. 101

శా. ప్రేటుంబోటునుగాటు నిత్తెఱఁగునఁ వేమారు సైరించి వీ
రాటోపంబున వైష్ణవాస్త్రయవిభుం డాకోపతాపాప్తిపుం
ద్రాటం బెబ్బులిఁ గట్టిన ట్లొకట దోర్దండద్వయిఁజుట్టి మో
మోటంబించుకలేక తక్కినభుజాయుగ్మంబునఁ ప్రేయుచున్.

క. రాఁ దిగుచు నెగుచు నగుచుం
బోఁ దట్టుం బట్టుఁ దిట్టుఁ బొరిఁ బొరి రోఁదుఁ
మోఁదు మెడ ద్రొక్కఁ నెక్కఁను
మీఁదికి నెగయించు వంచు మెయి సారించున్. 103

గీ. ఎంత చేసిన నంతఁత కెక్కఁ డైన
బలముఁ జలమును జూప శాంభవరుజావ
రుండు రుక్మిణీవరుజ్వర [1]రోగరాజు
భుజము లుద్ధతిఁ బుతపుతఁ బోవఁ గఱచి. 104

వ. విడిపించికొని మగుడం దలపడి కేశవరుగ్వల్లభునకు. 105

క. తలఁ దలతోఁ దాఁకించినఁ
దలమీఱుం గాలు గాలఁ దాఁకించిన మి
క్కిలి కాలు గలుగుఁ జేతులఁ

---

1 రోగరాజ, భుజగభుజములు పుడపుఁ బోవఁ గఱచి.

గులికినఁ దనచేయి మీఁదఁగూ ర్చేటునకున్. 106

ఉ. హ త్తినచోట నేడుదలలొ [1]నలువాయిఁబెనఁగవ్రేయుచో
నె త్తినఁజేతులేడును బయింబొడగానఁగ వచ్చు మెచ్చుగా
ను త్తర[2]దోఃకరంబు సరి నొ త్తినఁ గాళులు నేడుదోఁచు నే
ర్పొ త్తరణంబులుం దలఁపఁగూడవు వేఁకులరాచపోరిలోన్.

వ. ఖవ్వితంబునం గ్రొవ్వున నివ్వటిల్ల డిల్లంబులు గాక మల్ల
యుద్ధంబు సిద్ధంబుగాఁ దొడంగినగడంగిన మహాజ్వరంబులు
జ్వలనజ్వాలాకలాపంబులు రూపంబులు గైకొన్నవిన్నను
వునఁ గన్ననువు చూప అగ్గింప బగ్గింప నెగ్గించియుఁ బోరు
నెఱ నారాయణజ్వరంబు గరంబు గినిసి కవిసిన పరువంబు
గరువంబున నుండనీక ఖండపరశుజ్వరంబు బట్టి మెట్టుకొని
పదంబున మదంబునఁ దాఁచియుఁ ద్రొచియు మడమల
వెడమలించియు నలంచియుఁ బిక్కల మొక్కలంబునఁ జప్ప
రించియు నుప్పరించియు జానువు నానువున నదిమియుఁ గది
మియుఁ దొడల నొడ లరికట్టియుఁ జుట్టియుఁ జేతుల వాతు
లడిచియు విడిచియు మనికట్ల విజీచియుఁ జఱిచియుఁ
గొప్పరంబుల దెప్పరంబుల దెలిపియు నిలిపియు సందుల
బొందులఁ గలయనొ త్తియు హ త్తియుఁ గారించియు సారిం
చియుఁ దూలించియు సోలించియున నయ్యదుకుంజరుని సన్ని
ధికిం దెచ్చి పెచ్చు పెరిగి మెచ్చింపం దలంచి యిట్లనియెం.

క. విఱుతునొ క్రింగుదునో తల
దఱుగుదునో యేను జ్వరుఁడ డాసిన జ్వరుఁ డా
కఱకంఠ నేయ వి ల్లిగు

---

1 ననువాయు. 2 డొక్కరంబు.

చెఱుకుం జెఱు కైన వంటచెఱుకుం జెఱుకే. 109

వ. అనుచుఁ గేశవజ్వరంబు సింహనాదంబుఁజేసి విజృంభించిన.

మ. పరసేనావనదావపావకుఁడు సంబద్ధాధికక్రోధుఁ డుత్కర
వాతోద్ధురభూషణుండువిలసత్కాలాంతకాకారుఁ డ
గారాతిపతాకుఁ డుజ్జ్వలజవాత్యగ్రుండు మాహేశ్వర
జ్వరముం బట్టి వధింపఁ జూడ సుమనస్సంభావనాప్రాప్తయై.

చ. ఒకయశరీరి యిట్లను మహోదయమూర్తి మురారి దేవదే
వ కుటిలదైత్యదానవనివారణకారత శాంభవజ్వరం
బకట వినాశ మందఁ దగునయ్య తగం బ్రతిపాలనంబుచే
వికలము గాకయుండ యదువీరవరాగ్రణి కావునావుడున్.

శా. సంతోషించి మురాంతకుండువిడువన్ శంభుజ్వరం బప్పు డా
పంతం బ్రతిగణ్యరూప మగుచుం బాదప్రణామక్రియా
త్యంతం బైనసపర్య శ్రీవిభునిఁగా నాత్మం దలం పొందఁగా
శాంతిం బొంది సుతిప్రకారవిలసత్సాంద్రోక్తిసంభావనన్. 114

వ. ఇట్లు స్తుతియించె.

శా. కృష్ణాంగాయ నమో నమో మురభిదే కేశిప్రహర్త్రే నమో
నిష్ణాతాయ నమో నమో బలిజితే [1]నిస్పాపభర్త్రే నమః
కృష్ణేష్టాయ నమో నమో మధుభిదే శ్లేషానుశాస్త్రే నమో
ధృష్ణోక్తాయనమోనమోయనంగశుభముల్ దీపించుమా కెప్పుడున్.

మత్తకోకిల. ఈశ్వరాయమహాత్మనే దనుజేశపంకవివస్వతే
శాశ్వతాయ ధరాధృతేంబుజచక్రశార్ఙ్గగదాధరా
యాశ్వమేధఫలైకసంస్తుతిహారివాజ్మనిరతీర్ణకే
విశ్వరక్షణహేతవే ప్రభవిష్ణవేఽస్తు నమో యనున్. 116

---

1 నిష్పాపపాత్రే.

ఉ. సురమర్త్యోరగవిష్టపత్రితయసంక్షోభంబు గావించుచుఁ
విరసాధిక్యనిశేషపోషణమిళద్వీర ప్రలాపంబులఁ
సరి లేకంచుఁ జెలంగుదైత్యవిభునిఁ స్తంభంబులోఁబుట్టి శ్రీ
నరసింహాకృతితోఁ వధించిననిను న్సంభావనఁ జ్రొక్కెదన్.

సీ. తాటకాజీవనస్థైర్యంబు శరభాను
సంచయప్రభలకుఁ జవులు చూపి
ఖరదూషణానీకవరపత్త్రినివహాంబు
నాశుగపఙ్క్తిఁ జీకాకుపఱచి
రాజత్తరకబంధరాక్షసు జంఘూల
పత్త్రిసంఘంబులపాలు చేసి
పౌలస్త్యవరశిరఃపద్మసందోహాంబు
దనశిలీముఖములఁ దవులఁ జేసి

ఆ. రాఘవత్వమందు రణసరోలీలలఁ
గ్రాలు చున్ననిన్నుఁ గన్నులార
జూడఁ గంటి జన్మసుఖమెల్లఁ బొడగంటి
ముదముతోడఁ జేరి జ్రొక్కఁ గంటి. 118

వ. అనుచు బహుప్రకారంబుల వినుతించి సాష్టాంగంబుగాఁ
బ్రణమిల్లి శాంకరజ్వరంబు నారాయణున కిట్లనియెఁ. 119

శ. దనుజాధీశవినాశన
వనజాతభవజ్జ్వరంబు వారించి మహి
న్ననుఁ గరుణతోడఁ జూడుము
వినుతించి నమస్కరింతు వీరవరేణ్యా. 120

ఆ. అనుఁడు గైటభారి యతిశుష్కహృదయుఁ డై
యట్లు కాక మజ్జ్వరాధివిభుఁడు

నిదె యడంగు మీర లీద్దఱు లోకంబుఁ
బీడ సేయఁ జంపఁ బెంపు గలిగి. 121

క. నీవు మదీయజ్వరమును
దావీవాపృథివీప్రసిద్ధతావైభవనా
నావిధచరిత్రములతో
నీవసుధం బరగుఁ డనుఁడు నెంతయు నెమ్మిన్. 122

వ. శాంకరజ్వరంబు జనార్దనునకిట్లనియె. 123

మత్తకోకిల. నేను దైత్యసిషూదనుం డగునీలకంఠకృతుండనై
యేనయంబును లేక మర్త్యుల యేపు మాపి చరించి దు
ర్వానివానై పిదపఁ భవజ్జ్వరరాజనిర్మథనస్ఫుర
త్తానవవ్యథ నొంది కింకరదైన్య మొందితి నావుడున్. 124

క. హరియును ముదమున గిరిశ
జ్వరరచితమదీయవినుతివచనప్రజముఁ
నరుఁడు పఠించినఁ దలఁచిన
జ్వరరహితుం డనుఁడు జ్వరుఁడు సంతస మొదవన్. 125

వ. నారాయణునకుఁ బునఃప్రణామం బాచరించి సంగరంబు
వెడలెఁ దదనంతరంబ సంరంభవిజృంభితుం డై పీతాంబ
రుండు నీలాంబరప్రద్యుమ్ను లిరుదెసల బలసి నడువ నసుర
బలంబుఁ గడసిన. 126

కృష్ణ ప్రద్యుమ్నబలభద్రులు రాక్షసవీరులతోఁ బోరుట

మ. గరుడస్కందను లైనమూఁపురకు రక్షశ్శూరసైన్యంబుతో
సురసంఘావృతజంభశత్రవసభాశోభాఢ్యరంభాంగనా
వరమఖ్యామరభీరుభాసురమనోవైదగ్ధ్యరోధోత్సుకో
ద్ధురతాలాలితమోఘవిక్రమమిళిద్యుద్ధంబు సిద్ధించినన్. 127

క. కరులును హరులును దేరులు
నరులు దెరలఁ బోర శౌరి నలఁచుం గలఁచుం
గరములు నురములు శిరములు
సరములుగాఁ గ్రుచ్చు మెచ్చు జరగుం బరగున్. 123

వ. ఇట్లు బడబానలకీలాకలాపసద్మశంబు లగుశరంబులం బర
బలంబులం బఱపి తత్సైన్యంబు దైన్యంబు నొందించి సింధు
కన్యాధవుండు పాంచజన్యం బొత్తి రోహిణీనందనుండు
సనందనుం డై శంఖంబు పూరించె నప్పుడు రమావల్లభ
భల్లప్రహతంబు వై డొల్లుభటులతలలు తాలఫలంబులం
బోలం దదుపరిన్యత్యమానకంకగృధ్రపర్ణంబులు పర్ణపుటం
బుల నసుకరింప మధుమథనప్రదరదళితంబు లగుమకుట
మాణిక్యంబుల మెఱుంగులగములు నిజజయలక్ష్మీనీరాజన
దీనప్రభారాజులుగాఁ దదనురూపంబులయి ధరం దొరుగు
సితాతపత్రంబులు రజతభాజనంబులు గాఁ బీతాంబరాంబ
కభీతనిశ్వాసత్కారికరశీకరాసారంబు గగనమందాకినీబిందు
సందోహంబులం దనకు శిశిరోపచారంబులు చేసినచందంబుఁ
దెగడఁ దదుచితంబు లయి మీఁదికి నెగయుకుంభికుంభ
ముక్తాఫలంబులు సురముక్తసుమనోవర్షశోభాకర్షణంబు
చేయ ననోక్షశ్వబాణఘట్టనంబున నెగసి మింట నటుమం
టలు సురనారీవీరకరగ్రహణహోమంబు విడంబింప నివ్వితం
బునం బ్రథనకుశలుం డై సమంగళుం డై నయనంగజనకుం
జూచి మనంబున మెచ్చి పెచ్చు పెరిగి బలభద్రుండు రౌద్ర
కారుం డై సహోదరసహాయుం డై లాంగలంబున మతం
గజంబులం బడఁ దిగిచి సూతరక్ష్యసహితంబుగా రథంబులు

చనిసినఁ గదిసినకడంకతోఁ బ్రధనప్రవీణకథికులు పలుగాఁడి
బ్రద్దసందుల డిగ నుఱికి చింత విడిచి పంతంబులు కలిగి
వశాతితనంబునం గశారువు వెఱికికొని యొదిర్చినం జూచి కసి
మసంగి ముసలంబునం గైదువులు విఱుగవ్రేసినం డసుకలు
దమయంగంబులు నాటిన సొలసి తెలిసి విబుధవధూటీకర
గ్రహణనిషేధక్రోధంబునం దనకట్టెదుర నిలిచిన సురనగ
రంబున కరుగంజేసి తత్పర్యంతయుధ్యమానహాయూరోహా
కులు తనపైఁ దఱిమి యఱిమిన నీసున వ్రేసి గాసిలం జేసి
మొదలం దనచేతం దెగినస్యందనారోహాకులకు విందులు
సందడించునట్లుగా మ్రుంచించి చిందఱివందఱి చేసి సానం
దుం డైనకందర్పపాలుం జూడి యతనికి బాసట యై ప్రద్యు
మ్నుండు చాపంబు గుమసుపడం దిగిచి పరివేషాభిమం
డలచండఖద్యోతద్యోతమానసముద్యద్దేహుం డై కాలాం
తకునకు వింత యగుపంతంబు గఱపువాఁడునుంబోలెఁ
బురదహానంబునాఁటిరుద్రునకు భద్రరౌద్రంబు నేర్పరింప
నేర్పు గలిగి కౌశికజాజ్వల్యమానజ్యజ్వాలామయయూఖరేఖా
నర్గళప్రేంఖోళనభాసుకుం డయి యసురబలంబునకుంజలంబు
నం బ్రదరంబుల దరంబులు పుట్టించియుఁ గరంబులు దట్టిం
చియు రూపు మాపియు నేపుఁ జూపియుఁ గరంబులు ఖండిం
చియు శిరంబులు తుండించియు గజంబులం బఱపియు ధ్వజం
బులం జెఱపియు సంభ్రమంబున విజృంభించుననసరంబున.

సీ. యంత్రకుఁ డాడించి యసనిఁ ద్రోచినవ్రాలు
బొమ్మలగతి రథపూగములును
నిర్ఘాతహతిచేత నెఱి దప్పి కూలిన

కుధరాళిచాడ్పునఁ గుంజరములు
శైలయేటికయమున నిలమీఁదఁ బడ్డగం
డశిలలభంగి ఘోటవ్రజంబు
[1]ధాతృశిల్పాగారపాతభిన్నాంగు లై
పడియున్న రూపులపగిది భటులు
తే. వికటముగఁ ద్రెళ్ళ నొరగెను వచ్చి పఱిచేఁ
దొరిగెఁ బృథ్వీతలంబున దునుక లయ్యెఁ
జండశారశరాసనశాతవిశిఖ 130
జాలముల నేయఁ జలమునఁ జక్రధరుఁడు.
ఉ. లోఁగక సంగరస్థలములోనఁ బరాక్రమకేళి చూపుచుఁ
మూఁగినదైత్యదానవుల మొక్కల ముక్కునఁజక్కఁ చేసితా
నీఁగలతిండిగాఁ జదిపె నేపున సచ్యుతపూర్వజుండు పై
నాఁగలి సాఁచి రాఁ దిగిచి నాగరథాశ్వపదాతిసంహతిన్.
శా. ప్రద్యుమ్నుండుపడెో నినిమ్నుఁడు మహారావంబుసంధిల్లఁ
గా, సుద్యద్బాణపరంపరానవరతోద్యోతాతిపర్షంబుచే, వి
ద్యుత్ప్రతిమానమూర్తి యగుచుఁ వీరాభ్రులంగప్పఁగా
నుద్యోగింతురుదివ్యకాంతలువివాహోత్సాహసంభావనన్.
శా. కాష్ఠాలిక శిఖి ముట్టికొన్నకరణిం గామఁండు బాహాస్ఫుర
న్నైష్ఠుర్యాతిశయంబునం బరబలౌన్నత్యం బనిత్యంబుగా
ద్రైష్ఠాస్త్రంబులనేసి వారల సురస్త్రీరత్నకామ్యత్సుధా
గోష్ఠీతత్పరతాసమంచితులఁ గాఁ గోపించి యేసెఁ వెసన్.
వ. మఱియు ననేకసాయకంబులు పరగించిన నసురసేనచెనకం
జాలక మొనలకుం దలంగియు గలంగియు నరదంబులలో

---

1 ధాతుశిలాగార.

దాఁగియుం దూఁగియు ద్వీరదంబులలోఁ జిక్కియుం
జొక్కియుఁ దెరువునఁ బో వెఱచియుఁ బఱచియుం దరు
వులలోఁ దూఱియుం బాఱియుఁ బోటువడి పారలియుం
గెరలియు వాటువడి తెరలియు మరలియు బహుప్రకారం
బులం బఱవం దొడంగె నయ్యసురసంబున. 134

మహాప్రగ్ధర. శతసాహస్రాశ్వపంక్తుల్ సమయఁగ దశలక్షల్
భటుల్ ద్రెళ్లఁ దేరుల్, శతీఁ గూలం గోటిసంఖ్యల్ గెడ
యఁ గరివరాశీతిసాహస్రసంఖ్యల్, హతశేషానీక మూజిత
వ్యథఁ బడ ముసలాద్యాయుధంబుల్ ధరఁ వై,చి తొలంగం
బాఱఁ బోరం జిడిముడి వడుచుం జిక్కుచుం బాఱుచుండన్.
వ. బాణుండు వారలతో ని ట్లనియె. 136

ఉ. మానితమాన [1]దైర్యకులమందిరసుందరకీర్తివిస్ఫుర
ద్దానవవంశజాతు[2]లరు దారుణశాతమహాస్త్రసంహతిఁ
స్థానముఁ గీర్తియుం గిరిశసంగతియుం బెడఁబాసి పోదురే
మానముకంటెఁ బ్రాణములుమంచివియేతలఁపంగ నక్కటా!

సీ. అనిమొనఁ బావకు నైన నాహుతి చేయఁ
దివిరెడుమదిలోనిధీరగుణము
తమలాపుకొలఁదులు దా రెఱుంగర యంచు
జను లెల్ల మిముఁ జేయుసంస్తవంబు
మిన్ను వైఁ బడినను మెలుపుతో నటిచేతు
లొగ్గఁ జాలుటకు నై యోర్చులాపు
మానిసిగందంబు మాటు వల్చె నటించు
నాజిలో వైరుల నడఁచులాగు

---

1 ధైర్య. 2 లయి.

ఆ. పాఱి విడిచి మీకుఁ బాఱింగ నగునయ్య
వితతశౌర్యులార వీరులార
సతతనిశితశస్త్రసందోహధరులార
దళితవిమతూలార దనుజులార. 138

సీ. వేలుపుజడదారి విం దారగించుచో
నానందబాష్పంబు లడ్డపడును
రక్తనిమ్నగ ననురాగంబు సంధిల్ల
నుబ్బి భూతావళు లోలలాడు
నిర్జరకామినీనిలయాంగణంబులఁ
బచ్చతోరణములు పరఁగుచుండు
స్యందనకుంజరహయభటవ్రజములు
తునుక లై ధరమీఁదఁ దొరుగుచుండు

ఆ. మొదల మీరు గెల్చుకదనంబులం దెల్ల
నిత్తెఱింగులావు రిత్త వుచ్చి
తిరుగఁ దగునె మీకు ధీరతఁ బెడఁబాసి
వినుతశౌర్యులార [1]దనుజులార. 139

సీ. సంగరం బనిన నుత్సవము కేఁగినక్రియ
సొలవక చనియెడిశూరులార
శంకరుఁ డెప్పుడు సంభావనలు చేయ
నుల్లసిల్లుచు నుండు యోధులార
గాత్రఖండములు ధరిత్రిపైఁ దొరుగంగ
శత్రుల గెలిచెడిజైత్రులార
[2]సమితిలో సేనాసిశౌర్యంబు మెచ్చక

---

1 వీరులార. 2 శివగణసమితి...మెచ్చకతిరిగెడి.

మిన్నక తిరిగెడు మేటులార
ఆ. ప్రకటులార మాన్యబలులార విశ్రుత
విక్రమప్రభావవితతులార
ప్రమథులార దైత్యపతులార మీకును
బాఱు టర్హమయ్య బవరమండు. 140
వ. అట్లుం గాక. 141
క. ఏనుండఁగ నీలోపల
మానవుల జయించు నెంత మానము మీఱఁ
మానుఁడు పలాయనక్రియ
దానవవరులార యనినఁ దదనీకంబున్. 142
చ. విడువక పాఱి పారిషదవీరులుఁ గొందఱు యాతుధానులుం
దడఁబడుచిత్తములో రయముదక్కినబీరముమీయ్యమందఁగాఁ
జిడిముడిపాటుపాదములఁజెందఁగ మోములదైన్య మొంద
గాఁ, జెడియునుఁ 1జెడ్క కయ్యమునఁ జేరఁగఁ జిత్తము
నిల్పి రయ్యెడన్. 143
వ. కుంభాండుం డారూక్షస్యందనుండై బలంబులతో నిట్లనియె.
ఈ. బాణుఁడు వీఁడె మంత్రయుతబాణుఁడు దానవశూరసైనిక
త్రాణుఁడు శంకరస్తుతిపరాయణుఁ డుజ్జ్వలరోషదీప్తదృ
క్కోణుఁడు సంగరస్ఫురితకోపపరాభ్ధఘటావళీజగ, త్ప్రా
ణుఁడు యుద్ధవిశ్రుతపరాక్రమరౌద్రరసప్రమాణుఁడున్.
క. గిరితనయాధిపపాణ్ణా
తురముఖ్యబలంబు లివి యొ2దురొక్కన్నవి కే
తురజోవిసరాంతర్హిత

---

1. జెడ్డకయ్యమును జేయఁగ. 2 దూరోన్నతకే.

హరిదశ్వసురాయనంబు లై క్రొవ్వలరన్. 146

వ. మీ రింక సాధ్వసగ్రస్తులైన నగునె ధీరమనస్కు లై సమరంబునకు నమరుం డనునవసరంబున సర్వజ్ఞుం డఖర్వసమర గర్వపర్వతారోహణనిర్వక్రపర్వ నిరాహక నిర్వేదనపారిషదవీరపరివృతుండును నమందానందకందళితవందారుబృన్దారకబృందసందోహసందీయమానమానసుండును సమరజయజయారావమనోహరుండును రణశ్రమనివారణకారణశ్వేతాతపత్రాయమాణశర్వరీనాథశంకాసముత్పాదిజటాజూటతటతటినీతామరససురభి సరసవాత్యానిహాయస్సముత్థిత పరాగవిస్తార ప్రభావిభాసితుండును నందీశసందానితస్యందనవందనమాలికాసందేహసర్వతఃప్రసర్వ్య మాణ త్రిశూల విశాలమరీచిద్విగుణితతరణికిరణుండును వితతభుజబలయుత సకలగణభటసముదయవిలసదసిరుచిరరుచివిరాజితమయూరరాజవిచిత్రగతిచాతురీచతురసమ్మదసేనానీ సైన్యసేవ్యమానుండును నైజనార్దనుండా కినిలునిలుమనియదల్చిమఱీయును.

శివకేశవులయుద్ధము

శా. చతురంభోనిధిమేఖలావలయభూచక్రంబు గంపింపఁగా
శితికంఠుండు విశేషరోషవిలసత్సంహారవోద్యుక్తుఁ డై
శతనారాచము లేసినఁ హరియుఁ బర్జన్యాస్త్రమేసె న్వోస
శతరూపంబయితచ్ఛరంబు శివునిఁ సైన్యంబులం గప్పఁగన్.

గీ. అట్లు పొదివినఁ గుపితుఁ డై యంధకారి
యగ్నిదైవత్యశరమున నసురవైరి
నేసె నేసిన నాయస్త్ర మెల్లకడల
మంటమొ త్తంబుతో దివి మాఱు మలసె, 149

శా. ఆయస్త్రం బతిఘోర మై పొదువ దైత్యారాతియుఁ రా
ముఁడుఁ, మాయాపల్లభుఁడుం బతత్రివిభుఁడు న్నాకీష
ణాగమ్యు లై, ఛాయాహీనత నొంది రగ్నివిశిఖాజాజ్వ
ల్యమానాంగు లై, పోయెం బో యదువంశ మంచుఁ[1]
గలఁగఁ భూతావలుల్ భీతితోన్. 150

గీ. అట్లవస్థాంతరప్రాప్తు లైనవారిఁ
జేరి దనుజులు చేసిరి సింహనాద
మగ్ని బాణశిఖావృతుం డైనవానిఁ
బొలిసె ననియెంచి మాధవుఁ బొదివె హరుఁడు. 151

ఉ. అంతట నంబుజోదరుఁడు నబ్జిపదైవతశస్త్ర మేసినఁ
సంతతవారిధారలను జారుతటిల్లతికావితాన మ
త్యంతమహానినాదసతతాద్భుతభీషణగర్జితంబులఁ
సంతసమందఁ జేసె సురసంఘముఁ దనుజుల్ చలింపఁగన్.

క. ఆశస్త్రదహనుఁ డాతిన
నీశానుఁడు రోషవహ్ని నేసెఁ గ్రమమునం
బైశాచము రాక్షసమును
నైశం బాంగిరస మనుమహాస్త్రముల హరిన్. 153

వ. వాసుదేవుండునుం దదస్త్రనివారణంబు చేయం దలంచి. 154

సీ. వాయవ్య సావిత్ర వాసన మోహన
ముఖ్యాస్త్రముల నేసి మురవిరోధి
యాత్మాస్త్ర మేసిన నాయస్త్రదీప్తిచే
నసుర ప్రమథభూతయక్షగణము
బాణునితోఁ గూడఁ బాఱె నల్దడలకు

---

[1] జెలఁగెఁ భూతావళుల్ ప్రీతితోన్.

నంధకారం బయ్యె నఖిలజగతి
విశ్వేశుఁ డప్పుడు వెలుఁగుచు నుండెను
నంది మహాదేవుస్యందనంబుఁ
ఆ. గానఁ డయ్యె శివుఁడు గైశవాస్త్రం బేయ
నాత్మ బాణ మగుట నచ్యుతుండుఁ
దూణముందుఁ బెట్టఁ దొడి యేసె రుద్రుండు
పాశుపతము నదియ కేశవుండు. 155

వ. ప్రయోగించిన నయ్యస్త్రంబులు గగనమధ్యభాసురంబులై
చండమరీచిసంశ్రితంబు లై తరణిమండలంబు ననుకరించి
చిత్రభానుత్వంబునను శిఖావత్త్వంబునను హవ్యవాహన
సమానంబయి యుగ్రప్రకటితత్వంబునను జ్యోతిష్మయత్వం
బునను గైలాసోపమానం బయి క్రూరసత్త్వసమగ్రత్వంబు
నను మహారావత్వంబునను బారావారప్రతిమానం బయి
సువనఃప్రియత్వంబునను సూర్యమండలాశ్రయత్వంబునను
సువర్ణధరణీధరసంకాశం బయి యివ్విధంబునుం గాక యొ
క్కొక్కయెడల నెగసి మింట నంటు మంట లంటినవేఁడి
మికి సైరింపం జాలక ప్రభాకరుండు త్వరితంబున రథంబు
నడుపు మని జంకించిన శంకించి యసూరుండు రయంబున
నుంకించియు హయంబుల నంకించియుఁ బగ్గంబులు సడల
విడిచిన ననుసూత్యతలాలాజలంబు లగువక్త్రగహ్వరంబులు
గలుగుహరిదశ్వంబుల జవంబులకు నోర్వక యిక్కడక్కడ
వడినచుక్కలును దిరుగుడువడిన దివ్యవిమానంబులపయిం
బొల్చుపతాకాపటసముదయంబులఁ జూచి విహాయసకూ
లంకషానుమానంబున సలిలవినోదాగతసురముగ్ధవరవర్ణినీ

శరీరవిరాజమానవరవర్ణనీవైభవంబు ననుకరించు సర్వతః
ప్రసరన్మయూఖశిఖాజాలంబునను సరలమహీధరంబులును
సువర్ణాచలంబు లయినం దదీయకనకలతాకుంజంబుల విహా
రించు సురకామినీప్రేమానుభావంబులగుశయ్యాతలంబులం
బరఁగుపుండరీకంబులకు సువర్ణత్వం బాపాదించి జాజ్వల్య
మానం బై శైవాస్త్రంబు నిగిడె నట్టియెడ. 156

గీ. తోఁచె నల్లడ ధూమకేతుప్రజంబు
పడె నకాలపుఁబిడుగులు పుడమిమీఁద
మాఁగువాఱెను మార్తాండమండలంబుఁ
బరఁగెఁ జుక్కలు దివమున బయలు మెఱసి. 157

క. ప్రమద ముడిగి దిక్సంఁజే
రమసంఘము బృంహితములు ప్రకటితములుగాఁ
దమదెసలు విడిచి పాఱెను
దమయంతన దానవారి [1]ధారలు దొరుగన్. 158

క. అవ్వీబుధజగతిలోపలఁ
గ్రొవ్వు దఱిఁగి సురగణంబు క్షోభము నొందెఁ
ఇవ్వీధమున సుత్పాతము
నివ్వటిలం దొడఁగుటయును నిష్కరుణతతోన్. 159

క. అవియును నొకటొకటికి నె
త్తు వోవక పెనఁగిన గని మధుత్రిపురహరుల్
సవరణతో మగుడంగాఁ
దివిచిరి ఖేచరగణంబు నివిరి సుతింపన్. 160

క. దహనానిలవిధుమాధవ

---

1 తరువులు విఱిగెఁ.

మహాస్త్రముద్భవము ద్రిపురమథనాస్త్రముఁ గా
మహారుండు ప్రయోగించెను
నహితునిపై సురలు కలఁగ నసురలు చెలఁగన్. 161½

శా. డొన్నత్యస్ఫురదంశుదీప్త మగునాయస్త్రంబువీక్షింపుచున్
వెన్నుం డాత్మఁ దలంచె నీశరముచేవిశ్వేశుఁడుతోఁపుఁడై
తన్నుంజంపఁదలంచెనంచు మహితౌదార్యంబవార్యంబుగా
నున్నిద్రాబ్జదళాక్షుఁడుండె సమరోద్యోగానవద్యాకృతిన్.

క. అంభోజనాభుఁ డహిత
స్తంభవిరచనప్రవీణతావైభవుఁ డై
జృంభణశర మేసిన సం
రంభపిజృంభణము దక్కఁ ప్రమథాధిపుఁడున్. 163

క. తడఁబడుచు నొడలు నులుచుచు
వడిఁ దూఁగుచు నావులింత వచ్చిన సొలయుఁ
బుడివడుఁ గాళ్ళులు నిలువక
పడఁ బోవుం బడగకామపైఁ బడి యొఱిగున్. 164

వ. ఇవ్విధంబున. 165

చ. మనుజవరాగ్రణీమహితమార్గణజృంభణసారభీతుఁడై, ధన
దసఖుండు వ్రాలిన నుదారమణిశ్రితవక్షుఁ డుల్లస, ద్వ్యానజ
దళాక్షుఁ డొత్తె రవధన్యముఁ బౌరసమూహమాన్యముఁ
బనుజచమూమనోరచితదారుణశైన్యముఁబాంచజన్యమున్.

శా. ఆయంభోజదళాక్షుఁ డుగ్రతరపంచాస్యారవం బొప్పఁగా
మ్రోయించెన్విశిఖాసనంబుహృదయామోదంబునిండార ర
థ్యోయక్షప్రమథేశసైన్యములు సంక్షోభంబు నొందంగఁబా
ణాయత్యుద్భటశక్తిబాణుఁడుగతాహ్లాదంబుతోఁబాఱఁగన్.

క. తక్కినసైన్యము లనిలో
ఁ జిక్కి పరాఙ్ముఖతఁ దొలఁగె శివుఁడును భీతిం
బొక్కుచు నలసతమెయి న
ల్దిక్కుఁ దిరిగి నిలిచి యావులించుచు నుండెన్. 168

వ. తదనంతరంబ. 169

మ. నియతామర్షముతోడ బాణసవివానీకంబు నుద్యన్మహా
హాయసంబంధముజైత్రమంత్రవివిధాయత్తాస్త్రసంఘోద్భవ
స్తయసైన్యాన్యనృత మైనస్యందనముఁ గ్రౌంచద్వేషి యొక్కొ
న్నేసఁ, లయకాలాంతకసన్నిభుం డయి రణోన్మాదంబు సం
ధిల్లఁగన్. 170

కుమారస్వామి కృష్ణబలభద్రప్రద్యుమ్నులతోఁ దలపడుట

ఉ. కయ్యములోనిదైత్యులు వికారవపుఃప్రమథవ్రజంబు లా
యయ్యకు నెక్కుడీతనిమహాద్భుతవిక్రమమన్నఁ బొంగి తా
నయ్యోడఁ బార్శ్వతీసుతుఁ డహంకృతితోశతముల్ సహస్ర
ముల్, చయ్యన నేసెఁ బాణములఁ జక్రధరుఁ బలభద్రుఁ
దత్సుతుఁ. 171

శా. నిమ్ముం డైశరజుండు సంగరమిళన్నిష్కంపరోషంబుతో
నామర్షాయత్తుని వేయిబాణములచే హాలాప్రియుఁ
నూటిటఁ, దుయ్యమ్నస్థూథరవాసు లచ్చెరువునం దూఁగాడ
నిశ్శంకుఁ బ్ర, దుయ్యమ్నుం బెక్కు సహస్రబాణములజేఁ
దూలించి మించె న్వేసఁ. 172

173

వ. ఆసమయంబున.

ఉ. అంచితరక్తదేహులుమహాయుధభీషణులయ్యదూద్వహుల్
నొంచిరివాయువహ్నిఘననూత్నమహాస్త్రములం బ్రణోపులై

సంచితకోపదారుణవిశంకటబాణకృతారిమారణుఁ
గ్రౌంచవిదారణుం బ్రమదకారణు నుజ్జ్వలశక్తిధారణున్.

క. ఆనలినాయతనేత్రుఁడు
నానీలాంబరుఁడు మరుఁడు నధికముదముతో
నానావంత్రసమన్విత
సేనానీశరగణంబు చేసిరి మాయన్. 175

వ. అట్టియెడ. 176

ఉ. దేవగణంబు డెందముల ధీరత దక్కె విమానపంక్తి నా
నావిధపద్మలం బొలఁగె నాకనివాసినులోల్లసన్మహీ
జావళి గూలె విద్రుతము లయ్యె దిశాకరు లుగ్రభంగి సీ
భావభవారినందనుఁడు బ్రహ్మశిరం బనునస్త్ర మేసినన్.

క. ఆదిత్యశతద్యుతి దా
మోదరుఁడు సుదర్శనముఁ బ్రయోగించి తదస్త్రాదృతదీప్తిం జెఱిచెను
గాదంబిని తపసుకాంతిఁ గప్పినపగిదిన్. 178

వ. తదనంతరంబ తదస్త్రంబు తిరస్కృతౌఘుం బగుటయుం బటుచటులభుగ్నికుటికుటిల విశంకటభలాటతటనికటవికటపటీ యస్వేదోదబిందుసమభివ్యక్తీకృతరోషావేశుం డై విజృం భుండు సంబద్ధఘంటాసమూహదీర్ఘఘుర్ఘురనిర్ఘోషంబును వితతసువర్ణప్రభాశిఖాజాలంబును జయలక్ష్మీవినిర్మితనారా యణనీరాజనక్రియ ననుకరించు హేమమయం బగుశక్తిం బ్రయోగించిన. 179

శా. శంకాకీర్ణమనస్కదానవరిపుల్ చక్రాయుధుం డింతతోఁ
గ్రుంకెంబో యని భీతులై రి యచటం గ్రోధాప్తదీప్తిమహా

హుంకారంబున శక్తిఁగూల్చెవిమతపూర్ణాహంబుభీతిల్ల నా
తంకంబుం బెడఁబాసి విష్ణుఁడు జగత్ప్రఖ్యాతచారిత్రుఁ డై
ఆ [1]అంతఁ బోక శౌరి యగ్రజుండును దాను
జక్రమును హాయంబుఁ జటులగదయు
భుజములందుఁ దాల్పఁ బొరిఁబొరిఁ గదిరెడు
భీతి మానసమునఁ బిచ్చలింప. 181

వ. గుహుండు చేయునది లేక తిరుగంబడినం బూర్ణజయుతుం
డై (పూర్వగీర్వాణుం డగుబాణు నజేయు) హృషీకేశుండు
సమయింపం దలంచి వెంటం దగులునవసరంబునం గోటవి
యన నొక్కయుచ్చమల్లి వచ్చి యడ్డపడిన నగ్నికం జూచి
నారాయణుండు మాఱుమొగంబు వెట్టికొని యప్పుడు
ద్వాదశవర్షంబులు నన్నుం గొలిచినఫలంబు ని న్నొకమరి
చూచినం జెడు నని శపించె నది మొదలుగా నానగ్నిక
డిగంబర యై యుండె నవ్విధంబున. 182

మ. జ్వరుఁడుకశంకరుఁడుంగుమారుఁడుమహా[2]సైన్యంబుసన్నా
హిలీలం డిగఁద్రావి దానవవిభుశ్రేయోవిశేషాదిక [హసు
స్ఫురితశ్రీఁ బెడఁబాసి సంతతమహాశౌరాగ్రణీసద్యశ
స్సరణుల్ బెండువడందొలంగిరి మహాసంగ్రామరంగంబునన్.

వ. ఇవ్విధంబున సగుహజ్వరుం డై ఖండపరశుండు పాతిన సుర
పదాన్వితరాజమానామరనిర్ఝరిణీ ప్రవాహశంకాసంపాదన
నిదాననిరంతరవై జయంతీసంతానంబును ననవద్యవిద్యోతిత

---

1 అంతఁబోవకశౌరియు నగ్రజుండు, చక్రమునుశార్ఙ్గముహాలంబు చటులగదయు, భుజములందుఁ దాలుపబొరిఁబొరిఁ దిరిగెడు, భీతిచేమానసం బులు పిచ్చలింప. 2 సైన్యాఖ్యసన్నాహసు.

వివర్ధితతర తరణికిరణపర్వతోజాజ్వల్యమానా ఖర్వనిర్వక్ర
సర్వతః ప్రసర్పన్మయూఖ యుద్ధవిలోకనాగతదర్వీకర సార్వ
భౌమఫణామండల మాణిక్యమరీచి విడంబనాపండిత తేజః
కృపాణప్రముఖశస్త్రాస్త్రంబులం గలుగుస్యందనంబులును
బరాభూత భేరీభాంకారభయానకఘుటాపటలగ్రైవేక బృం
హితా రావంబులును నధఃకృతఘనాఘనక ళేబరచ్ఛాయా
చ్ఛాదిత దిగంతరాళంబును గరవినిర్గతశీకరాసారకృతదుర్ది
నంబును నవిరతగళన్మదోదకధారాపటలచటులకటంకటీయ
ద్వి రేఫ రాజావరోధవధూమాధుర్యధుర్యధ్వానసమాకర్ణ
నానందంబును నవ్యోధంబును గాక నభోవీథియుం బోలె
నక్షత్రమాలాలంకృతంబై పారావారంబునుంబోలె మహా
సత్త్వసమగ్రంబై త్యాగిగృహాంగణంబునుం బోలె దాన
ధారామనోహరంబై ధారాగృహంబునుం బోలెఁ జారు
ఘటాంకితంబై మలయశైలంబునుం బోలె విషధరప్రకాశం
బై త్రిలోచనాస్థానంబునుంబోలె శక్తిధరాధిష్ఠితంబై చతు
రాననముఖపంక్తియుం బోలె సామోదబనస్థానంబై శరీరం
బునం బొల్చుసిందూరంబును ధారాధరసమయసాయంతన
సంధ్యాసందేహసంపాదనకారణం బగుమతంగజపంక్తియు
నతిత్వరితగమనవేగతిరస్కృతసమీరణంబులును ఖురదళిత
ధరాధూళిపాళీవికచితాపరసర్వంసహంబులును చరణజనిత
పవనంబులును వదనగహ్వారనిష్క్రాంతలాలజలంబులును
పలాణఖచితనూత్నరత్న తేజోవికాసంబులును బాదమధ్య
విలీనగగనంబులునై పంచభూతాత్మకత్వంబునను హరినామ
ధేయానుగుణగణంబులను శక్రతురగవిలోకన కౌతూహలం

బునం బోలె నభంబు నాక్రమించి శ్రుతతడీయజలధిసంభవ
పాదంబులం బోలె నర్ధాక్రమణనివృత్తంబు లై ప్రభాకర
హయంబు లసహాయంబులై జరగం జాల వని జనంబు
లాడువచనంబులు వినీ స్వకీయవినయజనిత లజ్జాయుతం
బులుం బోలె నమితాననంబు లై గమనవిస్తారితచామరంబు
లై పునస్సంజనితపటుంబులుం బోలె మనోజ్ఞంబు లై యివ్వి
ధంబునుంగాక కైలాసనగరంబునుంబోలె నీశ్వరప్రియంబు
లయ్యును దుర్వర్ణమంజులంబులై మేరుగిరినితంబంబునుం
బోలె దేవమణినివాసంబు లయ్యును నసురాధిష్ఠితంబు లై
సాగరంబునుంబోలెఁ బ్రకటితనిఖిలావర్తంబు లయ్యును
జడమయంబులై యతిరచయంబునుంబోలె దీర్ఘప్లుతప్రచా
రంబులయ్యును హ్రస్వంబులయి విలసిల్లుఘోటకంబులును
నఖిలరత్నఖచితమకుటకోటిప్రభా ప్రహసితతరణిమండలం
బులును గోపావేశవిశంకటభ్రుకుటిచటులలలాటదేశంబు
లునుం బరస్పరక్రపాణఘట్టనప్రభావిహాయస్సముత్థితస్ఫు
లింగ ధూమకేతుసముపలక్షితానిమిత్తంబులును శింజినీటం
కారపాదస్థితబిరుదకటకధ్వాన సింహనాదవిడంబితనిస్వాణ
నిస్వానంబులును మతీయునుం గోదండంబు లుద్దండులై ధరి
యించియుం జరియించియు గదలు ప్రాదలు చెలంగం
బట్టియుం దట్టియు శరంబులు గరంబుల నమర్చియుం జెమ
ర్చియు శక్తులు శక్తులకు నిచ్చియుం బుచ్చియుఁ గతారం
బులు గుతారంబుల కొసంగియు నెసంగీయుఁ బట్టసంబు
లట్టహాసంబులతోఁ గదలించియు ముదలించియు బల్లెమ్ములు
బల్లెమ్ముల విఱుచ సవరించియు వివరించియుఁ జంద్రహాసం

బులు మంచహాసంబులతో జల్పించియు దల్పించియుఁ
దోమరంబులు చామరంబులతో నొనర్చియుం దనర్చియుం
బ్రాసంబులు రోసంబులతో సారించియుఁ గారించియు సబ
ళంబులు సుబలంబులుగా నొత్తియు నెత్తియు శల్యంబులు
తుల్యంబులుగా ధరించియు భరించియు నారసంబులు సార
సంబులతోఁ దిట్టలుగొనం గూర్చియు నేర్చియుఁ బలకలు
పులకలు నెగయఁ బాటించియుఁ బాఁటించియుఁ గంకటం
బులు సంకటంబు లని తమయేలికల నడిగియుం దొడిగియు
నలుదెసలం బరఁగుకాలుబలంబులును గూడం జనుదేర
విమతపతాకినీ ప్రతిభయమూర్తి యగుబాణాసురుండు
బాహుసహస్రధృత నిఖిలశస్త్రాస్త్రసందోహుం డై నారా
యణుం డాకె మజీయను.

శా. ఆరూఢోరగవైరి యైనశతపత్త్రాక్షుం బ్రపీడించి దు
ర్వారక్రూరమదాభిమానవిలసద్వైషమ్యసంపాదనో
దారస్ఫారభుజాబలాతిశయితాతారుణ్యభాస్వద్యశ
స్సారవ్యాప్తచతుఃపయోనిధిగృతత్ర్యోమండలాభోగుఁ డై.

బాణుఁడు కృష్ణునితోఁ బ్రతాపోక్తులు పలుకుట

క. బాణుం డిట్లను నిన్నుం
బ్రాణముతో మగుడ నీను పట్టణమునకుఁ
రేణూకృతతనుఁ జేసి ప్ర
వీణత మైఁ బరఁగువాఁడ వేయను నేఁగా. 186

క. తూణోద్ధృతశితవిలస
ద్బాణపరంపరలు వొదువ ధారాస్యాతో
చ్ఛోణితవాహినిఁ దేలుచు

శోణితనగరమున మడియఁ జొప్పడె నీకున్. 187

క. ద్వారకలోపలఁ జుట్టలు
సూరెల నినుఁ గొలిచినట్లు సుమనోనగరి
సూరిజనంబులు గొలిచెడి
చారుక్రియ చేయువాఁడ జలజదళాక్షా. 188

ఉ. నీ విపు డష్టబాహుఁడవు నేను గఠోరసమస్తశస్త్రసం
భావితదోస్సహస్రరుచిభాసురదేహుఁడ నాకు సాటి యీ
భూవలయంబునం బొడమఁబోలదు[1]నీవట నాకు సాటియే
యీవియమున్న తింబులుఁగునెక్కినయంతనెయింతనేమగున్.

వ. అట్లుం గాక. 190

క. నీనిశితబాణతతికిని
మానసములు దల్లడిల్ల మగిడి చనంగా
నేను జ్వరుండను హరుఁడను
సేనానిని గాను నన్నుఁ జెనయఁగ వశమే. 191

క. నిన్ను సువర్ణాచలమున
సన్నుత మగువనములోస సరసిజనేత్రల్
మన్నింప నొదవు వేడుక
మన్నిశితశరాగ్ని చేత మరిగింతుఁ జుమీ. 192

క. నావేయికరంబులుఁ గడుఁ
జేవ మిగిలి కోటిసంఖ్యఁ జెన్నెసలార్చ
నీవసమె నన్నుఁ గెలువను
దేవతలకుఁ జూడరాదు తిరమై నన్నున్. 193

వ. అని యప్పుడు. 194

---

1. తానట.

క. దనుజుం డాడెడువచనము

లనేకపకరాగ్రశీకరావళిబోలెఁ
ఘనవాత[1]తరంగముల జ
లనిధినడుమ నుండునేఱులం బోలె వెసన్. 195

క. అప్పుడు జగములు గాల్పఁగ
నుప్పొంగుచు నున్న నిర్జరోత్తమబింబం
బొప్పు వెసఁ డాల్చె దనుజుం
డప్పరుసున నాడుచుండ నతనినయనముల్. 196

వ. తదనంతరంబ సరోషసంభ్రమోత్సాహదీపితుండై నారా
యణుం డతని కిట్లనియె. 197

ఉ. ఏమిర బాణ క్రీడనవిహీనభయోద్ధతమానసుండ వై
యేమని పెక్కులాడెద విదేటికి మాటలచేత[2]నిష్ఫ సం
గ్రామము గెల్వవచ్చునె వికారపుమాట జయంబు[3]యేని నీ
కేమెయినేలభాషితము లెక్కడుగాఁ బచరింపుమాజిలోన్. 198

క. ఈచంద మైనవిజయము
నీచే నగుఁ గాక యున్న నిక్కపుజయముం
జూచెద వైనను నోరీ
నాచే జిక్కుఁ డగుము గెలువు నన్నును నీవున్. 199

కృష్ణబాణాసురలయుద్ధము

క. అనుచు నిశాతాశుగములు
దనుజునిపై నేయ నతఁడుఁ దచ్ఛరములకుఁ
మనమున విస్మయ మందుచు
ననేక బాణముల నేసె నంభోజాక్షున్. 200

---

1 తరంగంబుల, నెనయ జలధినడుమ నుండు నేఱులఁ బోలెన్. 2. నీవు సం. 3 యైన నిం, కేమియు నేల.

వ. మఱియు ననేకాయుధంబులం బొదివి యెనిమిదిచేతులతో సహస్రబాహు వగుతనతో సరిసరిగాఁ బోరినం జూచి విస్మయాకులితచిత్తుండై బాణుండు కోపించి తొల్లి హిరణ్యకశిపుండు బలికిచ్చినయగ్నేయబాణంబుం బ్రయోగించినఁ గల దిశాజాజ్వల్యమానం బయి విజృంభించిన దామోదరుండు.

క. పర్జన్యబాణమేసిన
నార్జితవర్షంబుతోడ నున్నతరథా
రాజ్యము గాఁగ నప్పుడు
నిర్జించెను దనుజశేఖరము నిఖిలవిబుధులున్. 202

క. కొనియాడిరి నారాయణు
వినుతించిరి ముదముతోడ వేడ్కలు దొలఁకన్
మునమున నప్పటి కప్పటి
కనూనవాక్యములఁ బొగడి రంభోజాక్షున్. 203

వ. తదవసరంబున గరుడమయూరంబులు సమరకాంక్షమాన సంబులతోడం దలపడిన నప్పుడు గరుడంబు దక్షిణపక్షంబు నవ్రేయం బూనిన సంకుచితశరీరంబై మయూరంబు సవ్యభాగంబునకు నెగసి ముక్కునం బొడిచి తొక్కల నడిచి తదుపరిభాగంబునకు నెగసినం జూచి తానుఱుం దోడన యెగసి తదీయదేహంబు చరణంబుల నిటికియు మటియు గగనంబునకు నిటికియు దిరుగంబడి నీలకంఠశిరంబు చంచుపుటంబునం గీలించి తదీయపక్షంబు గోళ్ల గీకియుఁ జాళ్లు వాఱియు నయ్యాయోధనశిక్షితుం డగుపతత్రిపతి తనదక్షిణపక్షంబున నడిచి మహిం బడ విడిచిన నామయూరకా జర్ఘపదపాతజనితజ్ఞానుండై క్రమ్మఱ నెగిరి యురపున నూఁకి

యు వెరవునం దాఁకియుఁ దుండంబు సారించియుఁ బ్రచం
డంబుగాఁ గారించియు మెక్కల వ్రేయఁం బూఁచియుఁ
బ్రక్కలు డాయునఖంబులఁజూఁచియు బహుప్రకారంబుల
గారించినం గనుంగొని సుఁర్ణుండు విజృంభించి సువర్ణపర్ణ
సంకీర్ణకిరణసముదాయవాన్హ్తనభోమండలుండై పత్త్రం
బులం జిత్రంబులుగా మయూరంబు వ్రేసియు నీసునం బో
నీక గాసిచేసియు మఱియునుం దనువు లేక లేఖలోకంబు
వెక్కసం బంద నక్కాకోదరవిదారి యగువైనతేయుండు
తదీయోదరంబు ప్రచ్ఛి రణభూమికి బలి చేసిన. 204

క. అప్పుడు బర్హ్వా ణ మోడిన
నుప్పాంగెను[1]దివ్యవినుతు లుడువీథిఁ దా
నప్పరసున బాణాసురుఁ
డప్పటి కప్పటికిఁ దలఁకె నధికభయమునన్. 205

ఉ. పుట్టెను దైత్యసేనల నపూర్వతరం భగుణోకభారముం
గట్టిరి దేవసంఘములు కాంచనతోరణపఙ్క్తి లెల్లెడం
బట్టణవీథి నయ్యెడరుబాణుఁడు చూచుచు భీతి నొందఁగా
నట్టియెడఁ గిరీశవచనాజ్ఞ నంది రథంబు దెచ్చినన్. 206

క. ఆయరద మెక్కి బాణుం
డాయుధచయవితతదోస్సహస్రరుచిరుఁడై
తోయజలోచనుఁ దాఁ కెను
నాయతశరవర్ష మొప్ప నతివేగమునన్ 207

శా. జ్వాలాంతం బగు బ్రహ్మశీర్షకమహాస్త్రం బేసినం గేశవుం
డాలోనఁ భ్రుకుటీవిశంకటలలాటాభోగుఁ డై సంచర

---

1 దివ్యగణము లుడుగణవీథిఁ, అ.

లీలాపాటితదైత్యచక్రము లసత్తేజశ్చాయావక్రముం
గాలత్రాసవిభాసదైత్యరుధిరేఖానక్రముం జక్రమున్. 208

శి. అటు ప్రయోగించి యాయస్త్ర మంతఁ జెఱిచి
పుష్పకారూఢహరిహయపూర్వనిబుధ
సంస్తవాధికవర్ధితసమ్మదుండు
కృష్ణుఁ డిట్లను సంగరతృష్ణతోడ. 209

శా. ఓరీ దానవధూర్త! నీదువచనోద్యోగంబు లెట్లేఁగెరా
రారా యింకిట నేమి చేసెదవురా క్రౌర్యంబు శౌర్యంబు స
ద్వీరత్వంబును గల్గెనేని దనుజా తెల్లంబుగాఁ జూపుమం
చారాజీవవిలోచనుండు వచనవ్యాపారపారీణతన్. 210

వ. మఱియును. 211

ఉ. తొల్లి సహస్రబాహువులతోఁ గృతవీర్యతనూభవుండు గ
ర్వోల్లసమానమానసహితోదయమానసుఁ డైదశాస్యహృ
త్ఫుల్లసరోజసోముఁ డయి భూరిముఖప్రథితాభిమానుఁ డై
చెల్లియు రేణుకాతనయుచేఁ జెడఁడే మదిలోఁ దలంపవే.

ఉ. నిన్నును నత్తెఱుంగునని నేఁడు కరద్వయయుక్తుఁ జేసి ద
ర్పోన్నతి మాన్చి నీదుసుహృదుద్ధతి గీటడఁగింతుఁ బాఱకి
ట్లున్నగతిం జెలంగుమని యుద్ధవిశారదుఁడై మురారితాఁ, జె
న్నొందవఁ జూడుసుదర్శనముఁ జేతనమర్చెఁ బ్రయోగకాంక్షతోన్.

వ. అట్టియెడ. 214

క. శశిసూర్యశక్రహరపా
శినమనసద్దిప్తితతి వసించెం జక్రా
కృశమూర్తి లోన నప్పుడు
విశాలలోచనుండు సకలవిస్మయకరుఁ డై. 215

క. చక్రము వైవగఁ బూన్పన
వక్రముగాఁ జెలఁగె విబుధవరమునివినుతుల్
చక్రుండు వినుతి జేసెఁ ద్రి
విక్రమునిం ద్రిదివవీథి వివిధక్రియలన్.

చక్రప్రయోగము చేయఁ దివురుకృష్ణునియెదుట నగ్నిక నిలుచుట

క. అత్తెఱఁ గంతయు నగ్నిక
చిత్తమునం దెలిసి విష్ణుసేవాపర నై
యిత్తఱి బాణాసురునిం
దత్తఱపడ కుండఁ గావఁ దగదే యనుచున్. 217

గీ. దేవదేవ జగన్నాథ దివ్యమూర్తి
కావవే దనుజేశ్వరుఁ గరుణతోడ
ననుచుఁ గోటవి యెదురుగా నరుగుదేర
మోము చూడక కన్నులు మూసికొనుచు. 218

క. దనుజాధీశునిచేతులు
తునుకలు గాఁ గినుకతోడఁ దోయజనయనుఁ
డనవరతనిశితధారా
జనితవిమతచిత్తభయముఁ జక్రము వైచెన్

వ. ఆసుదర్శనంబు. 220

క. సమసెను బాణాసురుఁ డని
యమరులు సంతోష మొంద నఖిలోజ్జ్వలమై
యమరారిభుజము లన్నియుఁ
గొమరారఁగ నటికి నటికి కుప్పలు వెట్టన్ 221

ఖా. మేదోలిప్తశరీర మై ఘనమహోమిశ్రంబు చక్రాయుధం
బాదైత్యాహితుఁ జేర వచ్చి త్రిజగత్ఖ్యాతకీర్తిశిర

V.R. NARLA MEMORIAL LIBRARY D.P.R.I. Acc. No.

శ్చేదానుజ్ఞకు నానతిమ్మన యదుశ్రేష్ఠుండు రాజన్మనో
మోదంబారఁగ నట్లుచేయఁదలఁపఁ భూతేశ్వరుండంతలోన్.
శా. వైరూపాక్షీ ధరాత్మజాజ్వరగణవ్రాతంబు లంతంతటం
జేరంగాఁ జనుదేరఁ గోటవిపిశాచీశాకినీనాయకుల్
ప్రారబ్ధిథితోఁ జెలంగి చన నత్యాశ్చర్యసంపాది యై
యారాజీవదళాక్షుముందటి మనోహారిస్తవం బొప్పఁగాఁ.
ఉ. దేవునిచెట్టి పట్టికొని దేవ యదూద్వహ సర్వలోకసం
భావితకీర్తిమూర్తియుత భానుసహస్రసమప్రకాశ నా
నావిధవిక్రమాధిక వినాయకనాయక పారికాంక్షిసం
సేవిత వైరిరాణ్మథనసిద్ధవినోదన బాణుఁ గావవే. 224
చ. అనుడు మురాంతకుండు ప్రమథాధిప బాణసురారి నీవుగా
చినక్రియ నేనుఁ గాచితిని సిద్ధము నావచనంబు దీని కిం
తనఁ బనిలేదు మీఁదటిప్రథానపుఁగార్యము దీర్ప నీయను
జ్ఞను విలసిల్లఁ బోయెద విశంకటసత్కరుణార్ద్ర శంకరా.
మ. అనుచుంగృష్ణుఁడువోయినంబిదపబాణామర్త్యవైరీశ్వరుఁ
ఘనచక్రాయుధనిష్ఠురక్షితగళద్రక్తార్ద్రసర్వాంగు న
భ్యనుభూతాప్రతిమప్రగల్భపరివాదాంతర్హితోద్వ్రక్రమున్
జనితాస్త్రాధికవేదనాప్రకటమూర్ఛాపారవశ్యోత్తునిన్. 226
క నందీశ్వరుఁ డిట్లను నా
నంద మొదవ నసురనాథునకు సమ్మోహా
స్పందితమానసునకు దో
స్పందోహవిహీనదేహసరదస్రునకున్. 227
శా. పోయెన్ విష్ణుఁడు లెమ్ము లెమ్మనుచు నుద్యోభాధిక ప్రజ్ఞుఁడై
యాయుగ్రాక్షుపదాబ్జసేవకుఁడు బాణామర్త్యవైరీశ్వరుం

డా మాసాంగుఁడు మాధవాస్త్రవినిభూతాస్రాక్తసర్వాంగుఁ
డై, మాయాత్యక్తమనస్కుఁడై గతరణోన్మాదంబుతోలేచినన్.
వ. నందికేశ్వరుండు పురారిముందట నృత్యంబు చేయ నియో
గించిన. 229

క. తాండవము చేసె బాణుఁడు
ఖండసుధాకిరణమకుటకరుణాపరుఁ డై
చండహరిశస్త్రనివహో
ద్దండక్షతగళితశోణితము తొడవులు గాన్.

క. జనితవరకాంక్ష బాణుం
డు నర్తనము చేయ హృత్పటుతరప్రియుఁ డై
త్రినయనుఁడు వరము వేఁడుము
దనుజాధిప యనుడు నతఁడు దద్దయు నెమ్మిన్. 231

సీ. అజరుండు సమరుండు నగువర మడుగంగ
హరుఁడును నవ్వర మతని కిచ్చి
క్రమ్మఱి నడుగు వర మ్మన్న నతఁడు నా
దేవరముందటఁ దివిరి నాదు
కరణి నృత్యము చేయఁ గల్గనవారికి
నిమ్ము పుత్త్రుల నన్న నిచ్చె హరుఁడు
సత్యక్షమార్జవాచారు లై వర్జితా
హారులై మద్భక్తి యతిశయిల్ల

ఆ. నాకు నెదుర నాడునరులు పుత్త్రులఁ గాంతు
రింక నడుగు వరము శంక దక్క
యనిన విష్ణుచక్రహతిజాతనిష్ఠుర
బాధ మాన వరముఁ బడసె నతఁడు. 232

క. క్రమ్మఱ నడుగుము వర మన
సమ్మదమునఁ బ్రమథనాథసైన్యాధ్యం డై
నెమ్మి మహాకాళుం డన
సమ్మదుఁ డయి యుండఁ బడసె జగములలోనన్. 233

వ. మఱియును. 234

క. తనయొడలు రెండుచేతుల
మును పొందినయొప్పుతోడఁ బురడించెడుస
జ్జనుతశోభసు వెలుఁగఁగ
ననూనవర మీశువలన నసురుఁడు పొందెన్. 235

వ. ఇత్తెఱంగున. 236

ఉ. పంచవరప్రదానమున భర్గుఁడు బాణకృతప్రమోదుఁ డై
సంచితనూత్నపారిషదసారసమూహకృతస్తవక్రియా
దంచితకీర్తిపూరితదిగంతరుఁ డై నికటప్రవర్తన
క్రౌంచమహీధ్రవైరి గిరిరాజసుతాభజనాతిమోదుఁ డై. 237

వ. అంతర్ధానంబు చేసె నంతట.

శ్రీకృష్ణుఁ డనిరుద్ధుని విడిపించుకొని పోవుట

చ. గరుడని నెక్కి కేశవుఁడు గ్రక్కునబాణ [1]గృహంబుచేరఁగా
నరిగినఁ బశ్చిరాజుఁ గని యచ్యుతపౌత్రునిఁ జుట్టికొన్నయ
య్యురగము లెల్ల నల్దెసల నూడనిఁబాడినఁ జూచిసంతత
స్ఫురితసుఖాతికంటకితసుస్థిరమానసుఁ డై ప్రియంబునన్.

క. అనిరుద్ధమేను దనచే
తను నిమిరె మురాంతకుండు దర్వీరాజ

---

1 గృహాంతరంబుకై. యరిగినఁ.

ద్ధనుజవినాశనపటుతర
సునిశితచక్రాయుధాతిశోభితకరుఁ డై. 240

మ. అనిరుద్ధుండుఁ బితామహస్తుతివచోవ్యాపారపారిణుఁ డై
తనుఁ బట్టీంద్రునినెక్కుఁ డన్న నతఁడుఁ బై తేర్మేంద్రకన్యాస
ఖుల్, దనతోఁగూడ సుపర్ణు నెక్కఁ బిదప దామోదరుం
డెక్కినా,యనయేఁగె న్వివిధప్రచారముల నత్యాశ్చర్య
యానంబునన్. 241

క. గరుడుఁడు నడువఁగ దూరము
జరగి హరియు సలిలపాలుసన్నిధి బాణా
సురగోగణములయునికియు
స్థిరముగ విని యతనిదిక్కు చేరఁ దలఁపునన్. 242

వ. సుపర్ణున కిట్లనియె. 243

క. దనుజునియావుల వరుణుఁడు
తనదిక్కున నునిచినాఁడు తత్కార్యముకై
మనకుం బోవలె నద్దెస
కనఘూ చనఁ దీఱునేని యరుగు మచటికిన్. 244

వ. అనుడు మురాంతకునకు నాగాంతకుం డిట్లనియె. 245

క. నాకును గార్యం బేలా
నీకుం బనిచేయఁ గలుగ నీరజనాభా
యేకడకు నైన జనియెదఁ
బ్రాకటవిజయాభిరామ పాపవిరామా. 246

క. అనుచుం బశ్చిమశేలా
వనమునకుం బక్షివిభుఁడు వరుణునిపురికిం
గొనిపోయె సమ్మదించుచు

వననిధిమధ్యంబు చొచ్చి వనజదళాక్షున్. 247

వ. గోగణంబుఁ జేరఁ జనువవసరంబున. 248

ఉ. అక్కడ నున్న వారుణభటాళులు మొక్కలులై రణంబులో
నుక్కున నొండొరుఁ బిలిచి యుగ్రతరాగ్రహవిగ్రహోచ్ఛ
నల్,నిక్కులకుం జెలంగుదృఢధీరరవంబులు నింగిముట్టఁగా
నెక్కడయొక్కడంచువిహగేశ్వరవాహనుఁదాఁకిరయ్యెడన్.

ఉ. మనముఁ దన్నుం జెనయఁగఁ
బనిలమితోఁ జేరినట్టి ప్రాచేతసులై
నన్యదృఢభటాలిదవాగ్నులఁ
బ్రదరంబులజల్లు గురిసి పాఱఁగఁ దోలెన్. 250

వ. తదనంతరంబ. 251

సి. నిస్సాణరావంబు నింగి ముట్టి భటాళి
శంఖనాదంబుల సవదరింపఁ
గరికరశీకరకణములు విక్రాంత
మకుట ముక్తారుచి మక్కలింపఁ
దురగహేషావలోద్ధురత యోధవ్రాత
సింహనాదంబుతోఁ జెలిమిసేయ
శకటనేమినిభిన్న సర్వంసహాధూళి
భటభూషణరజంబు బాదరింప

తే. సకలదిశలును నిండి సైనికులు గొలువఁ
దన్నుఁ గొనియాడ నమరగంధర్వగణము
ప్రకటరుచితోడ ధవళాతపత్ర మొప్ప
వరుణుఁ డరుదెంచె విక్రమోద్ధురత మెఱయ. 252

క. కొడుకులు మనుమలుఁ గొలువఁగ

విడు విడు మని శూరగణము వేగిరపడఁగా
గొడగులు గగనము గప్పఁగ
జడనిధిపతి వచ్చి నిలిచె సమరతలమునన్. 253

వ. ఇట్లు నిలిచి దివ్యనివహ జేగీయమాన నూనచారిత్రుం డై పరుణుండు బహుశరంబులఁ బొదవినం గైటభాంతకుండు స్వకీయధనుర్విద్యాకౌశలంబునఁ దదీయసాయకంబులు ఖండించి మఱియును వైష్ణవాస్త్రంబు ప్రయోగించినం దదీయానుసూత్కృతజలధారాసమూహంబు వైష్ణవాస్త్రంబు నుపశమింపం జేసె నట్టియెడ. 254

మహాస్రగ్ధర. జలజాక్షుం డంత రోషజ్వలితహృదయుఁ డై
సంచితౌదార్యతేజో
బలవిస్తారోద్ధతారిప్రకరగజఘటా
ప్రఖ్యజీమూతరాజీ
కలితోద్యత్కోటిరత్నోద్ధృతకుయభయదమహా
కార్యవాతోరుమూర్తిక్
విలసద్దిక్పార్ణకీర్తిక్ పిసృమరమహితో
ద్వృత్తివిద్విట్కృతార్తిన్. 255

క. చక్రము వైవఁగ బూన్పఁగ
విక్రమకేళికిఁ దొలంగి విస్మయభీని
ర్వక్రవ్యాపృతచేతో
పక్రాంతానందుఁ డైనపాశాయుధుఁడున్. 256

ఉ. దేవునిముందట న్నిలిచి దేవ యదూద్వహ సీదు దాసకృ
త్యావహనప్రవీణమతి నట్టియకీర్తిసమృద్ధి నొందితిన్, దేవ
ర యింత చేసిన విధేయులకుం జొర నెద్ది చోటటం, చా

వరుణుండువచ్చి వినయంబునమ్రొక్కుచుఁబల్కె గ్రహ్మజున్.

క. తామసరాజసగుణములు
నీయనమునఁ బొందఁ బగునె నీ వాద్యుఁడవుగ
మేము వికారగుణంబులు
సేమంబునఁ గన్న మమ్ము శిక్షింపఁ దగున్. 258

క. నీకు వికారము దగునే
మా కెల్లను బుద్ధి చెప్పి మముఁ బ్రోవంగాఁ
జేకొని యున్నాఁడ వనుచు
నాకృష్ణుని నాదిమూల మని జగ మెఱుఁగన్. 259

క. వరుణుఁడు గొనియాడిన విని
సరసిజనేత్రుండు మెచ్చి సమ్మదమునఁ ద
త్కరములు మోడ్చుచు నప్పుడు
సురరిపుగోగణము డెచ్చి చూపు మనవుడున్. 260

క. ఆసాగరవిభుఁ డిట్లను
బాస వలికినాఁడ నేను బాణునితోడ్త
నీసురభుల నే నసువులఁ
బాసినపుడు గాని యొసఁగలపాలికిఁ బోవన్. 261

క. ఈనంటిఁ గాన నను నను
మానము లేకుండఁ జంపి మఱి గోగణమున్
సీనేర్చినట్లు గొనిపో
మ్మోనలినదళాక్ష త్రిభువనోత్తమమూర్తీ. 262

క. అనుడుం గరుణారసమున
మన మభిషేకంబు చేయఁ బాశధరునికిన్

దనుజానియాఁవుల నిచ్చెను
జనియొఁ బురికి వరుణుఁ డంత సంతస మెసఁగన్. 263

వ. ఇవ్విధంబునం బురంబు చేరం జనునప్పుడు. 264

సీ. గంధర్వజయజయగాననాదంబులు
శంఖారవంబులు సాము చేయ
ముత్యాలసేసల మొల్లంబుతోఁగూడ
సురపుష్పవృష్టులు సొబగు మీఱి
ద్వారభాసురమణితోరణపంక్తితో
విబుధజూటప్రభ వియ్యమంద
బర్హిర్ముఖారూఢభద్రసామజములు
కేళిశైలంబుల గేలి సేయ

ఆ. సురభియుక్తధార సుకుమారమకరంద
సక్తియుక్తచిత్తషట్పదాళి
మధురనినదకలితమాన్యతరూద్యాన
మైనపురము చొచ్చె నచ్యుతుండు. 265

సీ. మానినీమంజులమంజీరకరరవ
కేళీసరోహంసకీలితంబు
కామినీకాముకకలహప్రసాదన
పండితశారికాభాసురంబు
సరసకథాలాపసంగీతసాహిత్య
చతురశుకస్తోమసంచితంబు
అంగనాగండూషహాలాలసద్గంధ
వకుళపుష్పావళీప్రకటితంబు

ఆ. విలసదగరుగంధవిస్ఫుటతరగంధ
మైనవివిధమందిరాంగణంబు
చూచి నెమ్మనమున సుడిపడ నానంద
మంత కంత కుబ్బె నచ్యుతుండు. 266

క. ద్వారావతీపురంబున
శౌరిఁ గొలిచి వచ్చునట్టిసౌరగణము త
త్ప్రేరితసుమనోవర్ష ము
పారముగా మోఁదఁ జేసి ప్రస్తుతితోడన్. 267

ఉ. నారాయణునకుం బ్రణామం బొచరించి సమ్మదాక్రాంత
మానసు లై తొలంగి చూచుచుండిరి తదనంతరంబ. 268

సీ. గళితమదోదకగండస్థలీసంగి
మధుపఝుంకారాత్తమత్తగజము
హేషారవోద్ధతిపోషితనిస్వాణ
పటహ భేరీధ్వానబహుళహయము
పాకారచితరత్నబహువిధతరథామ
లిప్తసౌధసమూహదీప్తతలము
ఫాలస్థలీకృతప్రకటితాంజలిపుట
పరిచారికావళీభాసురంబు

ఆ. ద్వారఖచితరత్నతోరణోపాంతావ
లంబిమాక్తికోపలసిత మైన
నగరి చొచ్చె శౌరి నానావిధానూన
వినుతిలసితహృద్వివేకుఁ డగుచు. 269

ఆ. విష్ణుఁ గొలిచి వచ్చువిబుధగణం బెల్ల
మృగమయూరగజతురగధవళప

తత్త్రినివహాదృష్ఠరథంబులు డిగి విష్ణు
వెనుక నగరిలోనఁ జనిరి యంత. 270

క. వసుదేవుని నావాహకు
వెస సాంబుని నుల్ముకునిని విపృథుని శైనే
యు సభాక్షకు నందకునిని
నసమానబలాఢ్యు శైనయదువుల నెల్లన్. 271

వ. ఆలింగనంబు చేసి వారలతోడ నిట్లనిరి యీతం డసా
ధ్యుం డైనబాణాసురునిం గరదవ్యయసమేతుం గావించి ము
హూర్తమాత్రంబున ద్వారకానగరంబునకు వచ్చె ననన్య
సామాన్యం బైనదైవం బితండ కాఁడే మీభాగ్యంబున
నితండు యదువంశంబునం బుట్టె నని బహువిధంబుల నా
రాయణు విసుతించి దేవత లమరావతి కరిగి రని వైశంపా
యనుండు జనమేజయునకుం జెప్పి సకలచరాచరక్షేమంకర
క్రియాలంకరణం బగునీహరిస్తోత్రంబు తలంపు మని యతేని
కీర్తనంబు వివరించె నని సూతుండు శౌనకాదిమహామునీ
శ్వరులకుం జెప్పినఁ. 272

ఉ. భావుకకారణా భువనభారకదారణ శస్త్రధారణా
పావనచారణా సుహృదపాయనివారణ సత్కథారణా
భావవినోదకా పరమభక్తకమోదక వైరిభేదకా
సేవకవారిజాసన విశేషకృపాసన దైత్యశాసనా. 273

క. కల్పాంతషహితవిలస
చ్ఛిల్పవిదాభరణహరణచిత్రచరిత్రా
కల్పితపన్నగతల్పా
కల్పానల్పప్రకాశకమసీయయశా. 274

మూలిని.—

దరవిరహితమూర్తి తారగౌగోరుకీర్తి
పరిహృతవిబుధార్తి భవ్యసంపత్తిపూర్తి
ఫణిరగశేయనభూషా యోగిసంతోషభాషా
చరణశరణపోషా జంతురక్షాభిలాషా. 275

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర బొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతం బైన శ్రీ మహాభారతకథానంతరంబున శ్రీమత్సకలభాషాభూషణ సాహిత్యరసపోషణసంవిధానచక్రవర్తి సంపూర్ణకీర్తి నవీన గుణసనాథ నాచనసోమనాథ ప్రణీతం బైన యుత్తరహరి వంశంబునందు షష్ఠాశ్వాసము.

ఉత్తరహరివంశము సంపూర్ణము.

చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.

ఉత్తర హరివంశము

	గద్యపద్యములు.
ప్రథమాశ్వాసము—నరకాసురవధ. ...	191
ద్వితీయాశ్వాసము—హరిహర వర్ణనము. ...	224
తృతీయాశ్వాసము—పౌండ్రక వాసుదేవ సంహరణము చక్రప్రభావము. ...	162
చతుర్థాశ్వాసము—హంసడిభకోపాఖ్యానము. ...	321
పంచమాశ్వాసము—అనిరుద్ధచరిత్రము 1 వ భాగము ...	319
షష్ఠాశ్వాసము—బాణాసురసంహారము. ...	275

ద్వ్యక్షరవర్ణదర్పణమున నుదాహృతములైనవి.

1. అరిగరమున అరుదు - వింత.	4-162
2. ఒరిచన్ను - ఒక చన్ను. శరణయుఁ గోపము.	4- 59
3. చిరుగులు - శిథిలమగుట బ్రద్దలగుట, చొరని బిలంబులుఁ,	1-131
4. తరము - పురుషాంతరము - శక్యము, క్రమంబు అరదమునై నుదగ్రుఁడగు.	6- 44
5. తెర - తరంగము. తెరలెత్తి సప్తసాగరములు పొరలఁగ.	4-216
6. పెరుగుట - తెగుట. కరఁగిన పూతచేఁ	5- 68
7. పొరలఁటి - పరివర్తించుట. తరుణులు పొంగి పొరలుట.	
8. ఆరఁగూరుట - లెస్సఁగా నాటుట.	4- 85
9. నోరు - వక్త్రగహ్వరము. ఓరీబ్రాహ్మణధూర్త.	4-187
10. జరుగుట - కడచుట వెడలుట. గరుడఁడు.	6-242
11. సరస - సమీపము. కరితురగ.	4- 21
12. సరకు - వస్తువులు. నరకుఁడు.	1- 10
13. సరకు గొనరు - లక్ష్యము సేయరు. సరకు గొనరు	4- 99
14. జొరావల రాచవేగిరము	5- 77
15. అరచే రెండు బలంబులందు.	3- 71
16. సరకు - గొనరు.	4- 99
17. ఓరీ.	6-210

18. వీరు - వీరలు. వారిపిరుందన యంతరించి. 4- 72
19. ఇరువురు - ఇతనికితండెసాటియగు. 4-257
20. ఇరుచెవి - ఇరుచెవి. 5-197
21. ఆర - అరచందు. 1-153
1. అఱిగొట్టెము - సాహసకృత్యము. ఎఱిగి యెఱిగి. 4-106
2. మ్రొకటిల్లు - ఆర్చి యెడవంక. 3- 65
3. చాగఱిగొనుట - చంపుట. మఱికువ గత్తరించి. 4- 87
4. చెఱికు - విఱుతును మ్రింగుమును. 6-109
5. చిందఱి వందఱి - చెఱివకుఁడు. 5-227
6. ముఱి ముఱి చీకటి - ముఱి ముఱి. 4-272
7. పఱిపు - శయ్య చెఱివకు కలఁగొ. 5-153
8. పఱిగలు - ధాన్యాదుల నూడ్చుతావు ఎఱుగరుగాక. 4- 49
9. మఱికువ - మఱిచితిగాక లతాంగీ. 5- 98
10. ఱట్టు - గతిమాలి. 5-117
11. తాఱుట - వేఱొక చాపమెత్తి. 3- 58
12. పుఱియ - పుట్ట. పురు. 2-125
1. ఊరపు - సమీచీనము, మురమునకు మధుర. 4-203
2. దొరగంట - అరిజూచుచుఁ. 1-162
3. నెఱియుఁట - ఎఱిగితి నీతెఱిగు. 5- 97
4. పెరుగుట - తిరిసిన కూడు. 4- 46
5. పెఱిగిన - పెఱిగితికాక. 4-189

కఠినపదముల కర్థములు

కొత్తళము - కోటబురుజు. అట్టళ్లు - బురుజుపై నిండ్లు—ఏకవచనము అట్టడి. ఆళువరి - కోట గోడ. వసికొయ్య - కొన చెక్కిన కొయ్య. దంచ ణము - పెద్దఫిరంగి. దద్దడము - చిన్నమిద్దె. పలుగాఁడి తలుపులు - పసుల కొడ్డి లోనగువాని తలుపులు. సోదనదీవె - సందుగొందులను కనపఱచు దివిటీ. మరులు ఱేఁడు - పిశాచరాజు. జమిలివేల్పు - హరిహరమూర్తి. మండుసెల - వసంతఋతువు. పెచ్చాలితనము - మాటలు విశేషముగ నాడుట. కరదీపము -

వైద్యగ్రంథములు.

	ప్రతి	1-కి	రూ.	అ.
అమావాస్యాతర్పణము	...		0	2
ఆపస్తంబగృహ్యాసూత్రములు	...		0	3
ఆంధ్రద్రావిడసంధ్యావందనము	...		0	3
ఋగ్వేదశ్రాద్ధప్రయోగము, చిన్నసైజు	...		0	6
ఋగ్వేదసంధ్యావందనము, సటీక	...		0	3
తిథిమంత్రములు, (ఆరాధ్యులది)	...		0	3
దేవతార్చన, చిన్నసైజు	...		0	2
పంచసూక్తములు, సస్వరము	...		0	3
పంచోపనిషత్తులు, తైత్తిరీయము, సస్వరము	...		0	12
పంచోపనిషత్తులు, బ్రహ్మమేధసహితము	...		0	6
పితృతర్పణము, చిన్నసైజు	...		0	2
బ్రహ్మాయజ్ఞము, సస్వరము	...		0	3
మహాన్యాసము, సస్వరము, చిన్నసైజు	...		0	12
మంత్రప్రశ్నములు, మూలము	...		0	3
డిటో సస్వరము (ఏకాగ్నికాండ)	...		0	6
తైత్తిరీయ ఆరణ్యకోపనిషత్తులు, పితృమేధము, మంత్ర పన్నములు సహా, సస్వరము.	...		3	0
మంత్రపుష్పము, సటీక	...		0	2
యజుర్వేదసంధ్యావందనము, మూలము, సస్వరము	...		0	3
శ్రీవైష్ణవాహ్నికము, చిన్నసైజు	...		0	8
యజుర్వేద అబ్దికమంత్రములు, మూలము	...		0	8
యజుర్వేదసంధ్యావందనభాష్యము	...		0	12
డిటో పురుషసూక్తము, శ్రీసూక్తము, ఆంధ్ర టీకా తాత్పర్యము.	...		0	6

		ప్రతి l-కి రూ.	అ.
ఋగ్వేదపూర్వప్రయోగాదర్శము	...	3	8
శ్రీవైష్ణవశ్రాద్ధప్రయోగము	...	0	6
రుద్రము—నమకము, చమకము, సస్వరము	...	0	3
రుద్రాధ్యాయము, భాష్యటీకాసహితము	...	1	8
సూర్యనమస్కారము, చిన్నసైజు	...	0	2
సత్యనారాయణవ్రతకల్పము, క్రొత్తకూర్పు	...	0	8
వ్రతరత్నాకరము, ప్రథమభాగము	...	0	12
,, ద్వితీయభాగము	...	1	21
వ్రతచూడామణి, (సంస్కృతము) చక్కనిప్రతి	...	2	8

జ్యోతిషగ్రంథములు.

60 సంవత్సరముల పంచాంగము (1867-1926) వరకు...		10	0
అష్టకవర్గు, సాంధ్రతాత్పర్యము	...	0	4
ఆరూఢరత్నసిద్ధాంజనము	...	0	12
కాలామృతము, టీకాతాత్పర్యవ్యాఖ్యానసహితము	...	2	0
కృష్ణవాస్తుశాస్త్రము, అను వాస్తుసారసంగ్రహము	...	1	0
జలార్గళశాస్త్రము, ఆంధ్రటీకాసహితము	...	0	6
జాతకచంద్రిక, గోపాలరత్నాకరము, సాంధ్రతాత్పర్యము		0	12
పుష్పబంధము, సాధారణప్రతి	...	0	8
బృహద్యోగరత్నాకరము, తెనుగువచనము	...	0	12
బృహజ్జాతకము, ఆంధ్రటీకాతా॥ వ్యా॥ సమేతము	...	3	8
మయవాస్తువు ,,	...	0	4
భృగుసూత్రములు ,,	...	0	6
నష్టప్రచూడామణి, చక్కనిప్రతి	...	0	6
భావార్థచంద్రిక, ఆం॥ టీకా॥ తా॥	...	1	0

-716

మహసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA102B108
పుస్తకం పేరు	ఉత్తరహరివంశము
తారీఖు	31 December 2025
ముందు అట్ట	no yes
వెనుక అట్ట	no yes
మొత్తం పేజీలు	333
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	no
లేని పేజీలు	no
తయారు చేసినది	M. Raji
పేజీలు విడదీసినది	M. Raji
స్కాన్ చేసినది	(Anusha)
పరీక్ష చేసినది	anusha
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good